PUBLISHED BY
V. Venkateswara Sastrulu
of V. Ramaswamy Sastrulu & Sons,
AT THE 'VAVILLA' PRESS
MADRAS.

ఉపోద్ఘాతము

ఈ ద్విపదకావ్యము క్రీ. శ॥ 1868 సంవత్సరమున చెన్నపట్టణములో నేలటూరి సుబ్రహ్మణ్యముగారి విద్యావిలాస ముద్రాక్షరశాలయందు పిల్లారిసెట్టి రంగయ్యశాస్త్రివారిచే ముద్రింపఁబడి ప్రకటింపఁబడియెను. ఆప్రతి నామిత్రులగు శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు నా కిచ్చి యందలి చరిత్రాంశములఁగూర్చి వ్యాసమును వ్రాయఁగోరిరి. తర్వాత గ్రంథపీఠికభాగమును జదివి, ఆంధ్రపరిషత్పుస్తక భాండాగారములోని తాళపత్రగ్రంథములను పరిశోధించి, లేఖకప్రమాదములను గొన్నిఁటి సంస్కరించి పరిషత్పత్రికసంచికలో (ఫిబ్రవరి-మార్చి-1937) నొకవ్యాసమును వ్రాసితిని.

రత్నాకరాన్వయుఁడైన ఈకవి భట్టుకులజుఁడు. తండ్రిపేరు కృష్ణమరాజు. తనకులగోత్రములను గ్రంథమునందు చెప్పకపోయినను, ఈ రత్నాకరవంశజాలు భట్టుకులమువా రని రత్నా

కరము సుబ్బరాజు రచించిన కృష్ణభూపాలకాభ్యుదయములోని యీ క్రింది సీసపద్యము వల్ల గ్రహింపనగును.

సీ. పృథుయజ్ఞవాటి [illegible]
[illegible]
బహువిధాశ్వమేధ [illegible]
భుజశాఖ [illegible]
శ్రీ [illegible] కటాక్ష
[illegible] బ్రాహ్మణ
నవకవనరసికతా కవిపుంగవులను
గ్రహపాత్ర [illegible]

గీ. యట్టి రత్నాకరము వాని యన్వయమునఁ
బ్రభవమునుబొంది దామరప్రభులవలన,
నగ్రహారాదిబహుమతు లందినట్టి
యాశ్వలాయనుల మావారి నభినుతింతు.

ఈకవి ద్వితీయభాగవతమును, సకలలక్షణసార సంగ్రహమను వ్యాకరణగ్రంథమును రచించెను. సకలలక్షణసారసంగ్రహముయొక్క ప్రాతప్రతి పరిషత్పుస్తకభాండాగారములో నున్నది. కాని ప్రతి

శిథిలము. మొదలును తుదయు గ్రంథమునందు లేవు. ఈగ్రంథములోని గద్య యిట్లు గలదు.

"శ్రీమద్వేంకటాచలాధ్యక్ష కరుణాసంలబ్ధాసాధారణ ప్రజ్ఞావిచక్షణాక్షీణ ప్రబంధాంకాంధ్ర శబ్దజాలలక్షణబహుచిత్రకవిత్వరచనాచమత్కార రత్నాకర కృష్ణమరాజ గర్భరత్నాకరసుధాకర గోపాలసత్కవిరాజ ప్రణీతం బైన సకలలక్షణ సారసంగ్రహం బను గ్రంథంబునందు" (పరిషత్పుస్తక భాండాగారగ్రంథసంఖ్య 3471 ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక ఆరవసంపుటము పుట ౪౮౩)

భాగవతము దశమస్కంధము

పూర్వభాగముప్రతి ప్రాచ్యలిఖితపుస్తక భాండారమున నున్నది (సంఖ్య 784) ఈగ్రంథములోని అవతారిక భాగము నిం దుదాహరించుచున్నాను.

" శ్రీశఠమూర్తి దేశికచక్రవర్తి
భట్టమ శ్రీచెన్నభట్టామి బాగకి

గట్టిగా వాదిమకవులు గీర్తించ
దిట్టఁడై మాకవులు నీమనం బెంచి
రత్నాకరాన్వయరాజితకీర
రత్నాకర సుధాకరత్వభాసితుండు
రాజిల్లు కృష్ణమరాజసంభవుఁడు
రాజిత సకలకళావిచక్షణుఁడు
గోపాలసత్కవిపుంగవుఁ డనఁగ
క్షేత్రజ్ఞ మహిలోన నింపొందువాఁడు."

ఇందలి శైలినిమిత్తము కొన్నిపద్యముల చూన్నాను.

"పలుకోత సవుపూవు ఉపితపశాల
పటినాతిమండలోన్నతసౌధచయము
తారాపథోన్నత కమనీయహార
సార భాసురరత్నసౌధజాలములు
కమలానివాస సత్కల్పానిక్షవ
రమణీయమందిరారామభూములును
అరుదైన వేదశాస్త్రాదివిద్యలను
పరమేష్ఠి మెచ్చని బ్రాహ్మణోత్తములు
మంత్రతంత్రోపాయ మహిమలదేవ.
మంత్రిని మెచ్చని మంత్రిపుంగవులు"

పై రెండు గ్రంథములు నముద్రితములు. భాషో
ద్ధారకులు ముద్రింతురుగాక.

గ్రంథ ప్రాశస్త్యము

కృతికర్త యగు రావిళ్ల లింగభూపాలుఁడు కమ్మకులతిలకుఁడు. వెల్లుట్లగోత్రసంజాతుఁడు. ఈ లింగభూపాలుఁడును, ఇతని తండ్రి తాతలును, విజయనగరసామ్రాజ్య మేలిన సాళువ, తుళువ, ఆర్వీటి వంశనరపతుల సామంతులుగ నుండి, గజపతులతోడను, అశ్వపతులతోడను, వారొనర్చిన సంగ్రామములయందు సహాయులై, విజయములఁ జేకూర్చుచుండిరి. బాహుబలదర్ప శౌర్యసంపన్నులగు ఈకమ్మసామంతనాయకుల యుదంతము తత్కాలమువారే గాక అఖిలాంధ్రలోకమును ప్రశంసింపఁదగినది.

కుమారధూర్జటి కృష్ణరాయవిజయమునందీరావెలవారినిఁగూర్చి ప్రశంసించెను. రాయలు కళింగదిగ్విజయయాత్ర వెడలినప్పుడు తోడ్పడిన వీరనికాయములో రావెలవంశీయులు గలరు. వీరు

రాయలపక్షమునవుండి సమరరంగమున గజపతి దళములతోఁ బోరాడినవిధము ఈక్రిందివిధమునఁ గవి వర్ణించెను.

ఉ. తీరగ నా కుమారుడు గడించినకీర్తి వెలుగోటివారలా
రావెలవాడఁ గూడుకొని రాత్రి పగల్ చతురంగసేనతో
సేవగఁ జూచితే తెలియనెంతయుఁ శక్యముగాని దుర్గమా
భూవరులోఁ గాంచి యొకపూలునె చేసెద నంచు ను

[గు. క్షై. (3-59)]

విశ్వనాథనాయనిస్థానాధిపతి వ్రాసిన రాయవాచకములోఁ గమ్మనాయకుల ప్రస్తావన గలదు (పుటలు 65;84)

సౌగంధిక ప్రసవాపహరణమునందు కవివర్ణించినవిషయములు గొన్ని విజయనగర సామ్రాజ్యమేలిన సాళువ తుళువ ఆర్వీటువంశనృపాలురు కృతులందిన ఆంధ్రకావ్యములందును వర్ణితములయ్యెను. లింగభూపాలుని మూలపురుషుఁ డగు మల్లభూపతి గుడిపాటి సమీపమున కుతుబుషాహీ బలముల నెదుర్కొని పోరాడించి రాయలచే

బిరుదు లందె నని కవి వ్రాసియున్నాఁడు. ఈగుడి
పాడు పూర్వము కొచ్చెర్లకోటసీమలోని యొక
గ్రామము. (ఈగ్రామ మిప్పుడు నెల్లూరిజిల్లాలో
ఆత్మకూరు తాలూకాలో నున్నది) పూర్వ మీకోట
సీమ విజయనగరాధీశులచే రాచెర్లవారు మన్నె
రికముగా గ్రహించి, గుడిపాడులో నగర్లకోటను
గట్టించుకొని యిప్పటివంటివియే యాసీమను
పాలించుచుండిరని దువ్వపాడు కైఫీయతులో
నున్నది.* సాళువ నరసింహరాయ లొకవంక
గజపతులతోడను, మఱియొకప్రక్క అశ్వపతుల
తోడను యుద్ధము లొనర్చినసంగతి చరిత్రప్రసి

---

*ఈతాలూకాలు విజయనగరంవారు రాచెర్లవారు అనే
కమ్మవారికి మన్నెరికానకు యిచ్చి, యింకా కొన్ని తాలూ
కాలు వారిస్వాధీనం చేసిరి గనుక వారు యాదువ్వపాటి
పూర్వాన్న నాలుగు క్రోసులమీద కోటసీమలో గుడిపాడు
అనే గ్రామంలో కోటపెట్టించుకొని, నగళ్లు కట్టించుకొని
యాదువ్వపాడు తాలూకా ప్రభుత్వం చేసినారు (కైఫీయతు
వ్రాతప్రతులు 15-6-19)

ద్ధము. ఆతనికాలములోఁ దెలింగానా బహామనీ సుల్తాను సామంతుఁడుగ కూలీకుతుబుల్ముల్కు అనునాతఁడు పాలించుచుండెను. ఇతఁడు క్రీ. శ. 1495 సంవత్సరము మొదలు క్రీ. శ. 1512 సంవత్సరమువఱకు సామంతుఁడుగనుండి, తర్వాత సుల్తానుని ద్రోహిరాజని ఆఁడపటిసంవత్సరముననె కుతుబుశాహా యనునామమును దాల్చి స్వతంత్రుఁడై గోలకొండనుండి పరిపాలన మారంభించెను. ఆ కాలమున బీజపూరు, బీదరు, తెలింగానాలను బాలించెడు నవాబులందఱును విజయనగరరాజులతోఁ దఱచుగాఁ బోరాడుచుండిరి. మల్లభూపాలుడు పోరాడినది యీకుతుబుశాహాతోనై యుండును కుమారుఁడగు తిప్పభూపతియు సాళ్వనరసింహరాయలపక్షమున గజపతులతోఁ బోరాడి యుండును.

ఈమల్లభూపాలుని పరాక్రమము వర్ణించు చాటువులు గొన్ని కలవు.

ఉ. అల్లవె కష్మమూఁకలఁట నావల రావెలవంశచంద్రుఁడా
మల్లయభూపదుర్ధర సమగ్రబలంబులు మండలాగ్రమల్

ఘూర్జరప్రతతి వెలయ భువన శంకరుఁడెక్కెను భూమిసీమ హా
వల్లభ మన్నెభూపాలుఁడు నగుచు నెర్రెత్తి ప్రాత్రిలోకున్.

చ. గొబ్బురులరాజ! రాజకులశేఖర! తాళ సార్వభౌమ! వి
శ్వసకటాంగాల సమాదర చిత్రపటీకర్ణపిశాల మన్నె మూఁ
గలకలగుఁ మగండ! హంస కల్మషకాంత! కాణ్వ ఝక్క నీ
కలశపయస్త్ర పుత్ర మజి లోక్షస! రావెల మల్లభూపా!

సీ. దురమునందు నరిపరకరిఘటలను గన్న
బాని డొక్కలు చిన్నపాడిచి మెఱసి
సమరక్షాత్రవ వీరసైంధవములఁ గన్న
కొమ్ములపాలు మ్రాంచు గ్రుచ్చిపొత్తి
మాగొన్న పరశ్వరామన్నె గిబ్బలకనుల్
భువనప్రకాశకరజస్ఫురణ నడఁచి
మూఁప గులాములై మాఱొడ్డు నరిరాజ
వృషభంబులను నెక్కుటెత్తఁ జేసి

గీ. బందులగు మన్నెగిబ్బలవాని దయుంచి
రంకె లిడుచుండు నీవృషశంకరుండు
సమరరఘురామ! రావెళ్ల సార్వభౌమ
వైరిహృద్భల్ల! యుద్ధాంధ వీరమల్ల!

సీ. గర్గోలురాయని గహ్వరంబే చాలు
  సహితభూపతిగర్వ మపహరింప
ప్రతిపక్షపార్థివభూపతిమాత్రమే చాలు
  గడెసుగ్గమున వెల్ల ఘనముగఁ జూప
జగతి గోపాల నీసాహసంబే చాలు
  వైరుల ప్రాణములఁ జూఱలాడ
గండరగండదర్పండె కాఁగనే చాలు
  వికటించు మన్నీల పెచ్చుఁదన్న
గీ. అనుచు నృపతులు మూఁడుసింహాసనముల
  ప్రస్తుతింతురు దేవ నీపౌరుషంబు
  సమర దక్షుఁడ రామ ! రాచవెళ్ల సార్వభౌమ !
  వైరిహృచ్ఛల్ల ! యయ్యంబదేవమల్ల !

అయ్యపభూపాలునికుమారుఁడగు తిప్పనృపతి కందనవోలు ఆదవనికోటలను ముట్టడించి గెలుపొందె నని కవి వర్ణించియున్నాఁడు. అళియరామరాయలతాతయైన రామరాజు పాళ్వనరసింహరాలసామంతుఁడుగ నుండి యతని దండనాయకుఁడై యాతని యాజ్ఞానుసారముగ కర్నూలుకోటను ముట్టడి వేసినట్లు చరిత్రవల్లఁ దెలియు

చున్నది.* పై విషయమై రామరాజీయవసుచరిత్ర
కావ్యములందును, ద్విపద, పద్యబాలభాగవతము
లందును వర్ణితము. రామరాజీయములో,

సీ. మదకరి కొకటి కిర్వదిగుఱ్ఱములు గట్టి
మంచుచు విలుకాండ్ర మొనగాండ్ర నిచ్చ
కత్తులవాలికాండ్రట్ల పత్తిళ్ల
నిట్టి యేనుఁగులను జుట్టి మూఁడు
వేలమోహరాలు సుప్రవృత్తిఁ నడపంగఁ
గందనో ల్సాధింపఁగాఁ దలఁచి
మొనద్రుంచి గట్టిగా ముట్టడి విడిసి తా
బిబ్బివి మిక్కిలిఁ దుబ్బణంచి

గీ. ప్రకటసప్తాంగములఁ గొని రామవిభుఁడు
కందనోలాధిపతియుఁ గాఁగ వసుమ
తియుఁను నేలె మహాహవదీక్షఁ బూని
బలిమి కలిమి నాశావనీపతులఁ దెమల.

వసుచరిత్రములో,

గీ. అకలఁడు మతిమంతుఁ డతిశాంతుఁ డతికృతాంతుఁ
దనుమహాస్వాంతుఁ డాశ్రితవనవసంతుఁ

---

* Kurnool District Manual, P. 24

దనుజాంతరకందర్పకోటి మహాప్రకీర్తి
శాంతుఁ డగు రామమేదినీకాంతుఁ డలరు.

ద్విపద బాలభాగవతములో,

ఆమన్నృపాలుండు రాజేంద్రుఁ డౌడు
....
అంచు నెప్పఁగఁ జాల సిద్ధకార్యముగ
నందనవారి దుర్గంబులోనుండి
గొక్రయ రామక్షమాక్షుండుఁ జెప్పిన ప్రతులు
నెక్కొన యిది యని యెన్నంగఁజాలి
పిసల దెబ్బది పేర్వరాక్షసుల
చేసి కొల్లంగవచ్చిన నవి కలవె
కలకంఠి పంచబంగారంబు నేడి
గొప్పఁ దచ్చుదకంబు గీర్తింపవరమె. !

పద్యబాలభాగవతములో,

శా. గబ్బిన్ డెబ్బదిపేర్వరాక్షసులు
చేర్చన్ గొల్లఁగాఁ గొక్ర వె
వ్వబ్బిన్ గప్పఁగఁ గందనోలు కొను
చేర్చన్ జొట్టుమట్టన్ నను

చిప్పి నబ్బణగించితోశె నరి
రాడ్మీ మూంచు...........
..................ఋక్క
భూవిభుని రామాధిశుఁ డాహో యనన్.*

లింగభూపాలునికుమారు లగు కొండన్నృప తియు, అయ్యపనాయకుఁడును, తిమ్మరాజు అతని కుమారుఁడు అళియరామరాయలకాలములో సామంతదండనాయకులై మహామ్మదీయవైరినికాయములఁ జెండాడుచుండి రని తెలియుచున్నది. కొండనృపతి మానవపురి చెంత నేదులఖానుని జయించినట్లును, అయ్యపనాయకేంద్రుఁడు రామరాజచత్త్రకిరీటరమ్యభూషణుఁడై నట్లును కవి వర్ణిం

---

*రామరాజీయము పుట. 33, 39; పద్యము 209.
వసుచరిత్ర ఆశ్వాసము. 1. పద్యములు 29, 30.
ద్విపదబాలభాగవతము. ప్రథమస్కంధము. ప. 191-195.
శ్రీ వేలటూరి వేంకటరమణయ్యగారు పద్యబాలభాగవతమునుండి వ్రాసినపద్యములు భారతిపత్రిక. సంపుటము 6. సంచిక 6.

చినాఁడు. ఇట్లే అళియరామరాయలతండ్రియైన తిమ్మరాజు మానవపురికడ నేదులఖానుని జయించి నట్లును, ఆనవేఁదుర్గమును సాధించినట్లును ద్విపద, పద్య, బాలభాగవతములందును వర్ణింపఁబడెను.

ద్విపదబాలభాగవతములో,

“రాజచంద్రుండు రామరాజు తిమ్మయ్య

....

కడిమిమైఁ మానవకడపరణసేఁజి,

గద్దరి నేదులఖాను జయించె

విక్రమంబున నానవేదిదుర్గంబు

విశ్రాంతు మిన్నంగ వేవేగ సాధించి”

పద్యబాలభాగవతములో

సీ. మానవకడ సవాయిఖాను రణంబరా

జయము నొందించెనే కార్యశాలి*

....

---

*ద్విపదబాలభాగవతము చెన్నపట్టణములో వేదము అందుకొంటిసేవారు వారి విజ్ఞానగ్రంథమాలికలో ముద్రింప

పై విషయమే ముక్కుతిమ్మనార్యకృతపారిజాతాపహరణమునందును జెప్పఁబడినది. కృష్ణదేవరాయలతండ్రియైన ఈశ్వరనరసింహారాయలు మానవేంద్రు నోడించినవిషయము ఈ క్రిందిసీసపద్యముపాదమున మనోహరముగా, కవి వర్ణించియున్నాఁడు.

" పాండ్యక్షితిపు గొనగ్ర్తోనయుక్సెంబుఁ
దొలగించె మానవదుర్గసీమ."

కృతిభర్త - లింగభూపాలుఁడు

ఈలింగభూపతిని భాస్వద్భుజావీర్యనిర్దళితారాతునిగాఁ గవివర్ణించెను. ఇతఁడు సుల్తానిఅబ్దుల్ పాదుశాహానుజయించి యతనిని పెనుగొండ వలికును దఱిమివేసె ననియు, డాబాలు పైబడి

బడినది కాని అసమగ్రము. ఇది భూర్తిగ మంత్రిరామమంత్రి భారము భాషోద్ధారకులగు శ్రీ వేంకటేశ్వరశాస్త్రి గారిచే నున్నది. పద్యబాలభాగవతమునుండి కొన్ని పద్యములు శ్రీ వేంకటరమణయ్యగారు రచించిన బాలభాగవతమునుండి గ్రహింపఁబడినవి. (భారతిసంపుటము. 6. సంచిక. 6.)

డాగులుచేసె ననియు, దళవాయి వేంకటధరణీ
శుచే మెప్పులువడసె ననియుఁ దెలియుచున్నది.
ఇతఁడు నరపతిసింహాసనస్థాపకుఁ డనియు, నరపతి
దత్త నానారత్న భూషకరితురంగళశాంగఘన
భాగ్యుఁ డనియు వర్ణింపఁబడెను. పైని జెప్పఁబడిన
సుల్తాని, గోలకొండనవా బగు అబ్దుల్లా. ఇతఁడు
గోలకొండను క్రీ. శ. 1612-1670 వఱకును
పాలించెను. పైని నుడువఁబడిన నరపతి పెను
గొండ నేలిన పెదవేంకటపతిరాయలు క్రీ. శ.
(1630-42). సుల్తాని అబ్దుల్ పాదుషాహ, దక్షిణ
దేశముపై దండెత్తివచ్చి క్రీ శ. 1638-42 ప్రాం
తముల ఇప్పటి నెల్లూరుజిల్లాను, బూర్తిగజయించి
తన మాండలికుల నియమించెను. ఈతఁడె పెను
గొండ నేలుచుండిన పెదవేంకటపతిరాయలపై
దండెత్తిరాఁగా రాయలసహాయార్థము లింగభూ
పాలుఁడు దండువెడలి, సుల్తానుని బలాయసు
గావించి, రాయలను పెనుగొండలో సుస్థిరముగ
నిలిపియుండవచ్చు నని యూహించుచున్నాను.

కయ్యములో లింగభూపాలుఁడు దళవాయి వెంకటధరణీశుచే మెచ్చుకొందె నని కవి వ్రాసి నాఁడు. ఈ వేంకటధరణీశుఁడు వెలుగోటి వెంకటపతినాయనింగారు గానోపు. నెల్లూరు ఉదయగిరి సీమలు నీతఁడు పెదవెంకటపతిరాయలచే సమ్మాముగ బడసెను.*

* Nellore District Gazette Vol. I. Page 63. లేదా వెంకటధరణీశుఁడె పెదవెంకటపతి రాయలు గావచ్చును.

ఈ పెదవెంకటపతిరాయలు, కొండపరాయలకు (1614-1630) సామంతుఁడుగ తిరుమనాకుప్పిఖండము నేలుచుండెను. మొదటి వెంకటపతిరాయలు సింహాసనమునధిష్ఠించిన కుటుంబకలహా, రాజకీయవిప్లవములందు, రామరాయలకు వెంకటపతిరాయలు సహాయుండై, యాతనిరాజ్యమున స్థిరముగఁ బ్రతిష్ఠించియుండవచ్చును. ఆకాలముననే సుల్తానితో యుద్ధము ప్రసంగించియుండును. కాని యీయుద్ధము మూఁడవ శ్రీరంగరాయలకాలమున సంభవించియుండు నని యు, సుల్తాని, రాయల పెనుగొండను స్వాధీనపఱచు

క్రీ. శ. 1640 తర్వాత నీప్రాంతమంతయు గోలకొండ నవాబు వశమయ్యెను. (నెల్లూరు జిల్లా) ఇప్పటి అనంతపురము, చెంగల్పట్టు, కడప, తిన్నవెల్లి, మైసూరు ప్రాంతములు వేంకటపతిరాయలపరిపాలన క్రిందనే యుండెను.

లింగభూపతి "డాబాలుపై బడి డాగులుచేసెనని" కవి వర్ణించెను. ఈడాబాలు అనునది పశ్చిమతీరమునను్న డాబుల్ (Dabul)పట్టణ మేమో యని సందేహము గలుగుచున్నది. ఆకాలమున ఆపట్టణము పోర్చుగీసువారివశమున నుండెను. ఆ పట్టణముపై దండువెడలుటకును, పోర్చుగీసువారికిని, విజయనగరసామ్రాజ్యాధీశులకును పోరాటమేల సంభవించెనో తెలియదు. ఈవిషయము పరిశీలింపదగినది.

కొంటుకుందు సహాయుండై వచ్చియుండునని శ్రీవెంకటరమణయ్యగారు తలంచుచున్నారు.

(Sources of Vijayanagar. Vol I. P. 369)

శాసనములందలి రావెళ్లవారిచరిత్ర

నెల్లూరిజిల్లా శాసనసంపుటములనుండి రావెల
వంశీయులగు మఱికొందఱు కమ్మనాయకులచరిత్ర
తెలియవచ్చుచున్నది. రాజరాజదేవుని పంద్రెండవ
పరిపాలనసంవత్సరమునందొక రావిళ్లనాయకుని
ప్రస్తావన గలదు. ఇదియు రావిళ్లవారినిగూర్చి
చెప్పెడి యత్యంతమైన ప్రాచీనశాసనమును, ప్రథ
మశాసనమునై యున్నది.*వీరిలోఁ గొందఱు
నెల్లూరు జిల్లాలో నుదయగిరి, పొదిలి, కొచ్చెర్ల
కోట సీమలఁ బాలించుచుండిన సామంతనాయ
కులు గలరు. వీరును వెల్లుట్లగోత్రులే. పొదిలి
సీమను బరిపాలించిన రావెల తిప్పానాయకుఁడును,
ఉదయగిరిసీమను బాలించిన రావెల కోనేటి చిన
తిమ్మానాయకుఁడును ముఖ్యులు. సౌగంధికప్రస
వాపహరణములోని రావెలవంశీయులకును, పై
శాసనములందలి రావెలవారికిని బరస్పరసంబం
ధము వీరివంశావళినిబట్టి నిర్ణయించుట దుర్ఘట

---

* B. V. Nellore Inscriptions. S. (6)

ముగా నున్నది. భావిపరిశోధనమునఁగాని బయలు పడదు.*

కర్నూలు జిల్లాలో శ్రీగిరిమండలమేలిన మఱి యొక రాజవంశీయులు గలరు. వీనివంశ మీ దిగువ నీయఁబడినది.

మల్లభూపతి
|
పెదపనాయకుఁడు
|
మల్లభూపతి

ఈకడపటి మల్లభూపతి కర్నూలుజిల్లా వెంకటాద్రి పాలెమునందు క్రీ. శ: 1612 లో వ్రాయించిన శాసనమునుబట్టి, యితఁడు శ్రీశైలప్రాంతమును బరిపాలించుచుండె నని తెలియుచున్నది. ఈశాసనములో నితఁడు తనపూర్వులు మన్నెరికముగా సంపాదించిన కొచ్చెర్లకోటసీమలోని సిం

* నెల్లూరిజిల్లా శాసనసంపుటములలో నీక్రిందిశాసనములఁ బరిశీలింప నగును. D. 35; G. 52; G. 84; N. 33; N. 124; G. 112; P. 19.

గాడికొండ, బట్టిపాడు అను రెండుప్రాంతములును, వెంకటాద్రిపాలెములోని (ఇప్పటి మార్కాపురముతాలూకా) చెన్నరాయస్వామివారి యుత్సవముల నిమిత్తము దానముచేసె నని తెలుపఁబడినది.* సౌగంధిక ప్రసవాపహరణములోని మల్లభూపాలునివంశమునకును, ఈమల్లనాయకునివంశమునకును సంబంధ మున్నట్లు గనఁబడదు.

చెన్నభట్టరు - దేశికశిఖామణి

ఈకవి రంగనాయకపాదరాజీవయుగ్మసేవకుండగు శ్రీచెన్నభట్టరాచార్య గురువరేణ్యుం బొకనిని స్తుతించెను. ఈ చెన్నభట్టరాచార్యుఁడు లింగమగుంట తిమ్మకవియు, నతనిసమకాలికుఁ డగు తెనాలి రామకృష్ణుఁడును వారివారిగురువుగావర్ణించిన చిక్కభట్టరాచార్యదేమోయని తలఁచెదను.

క. గురురాయపట్టభద్రుని
నరమారు శ్రీరంగనాయకాంశభవుక్ భ

*Para 55 of to Epigrapical report 1923-1924. *Vide* No. 423 of 1923.

ట్టరు చిక్కాచార్యులు మ
ద్గురుఁ దలంచుచు నడుగులకు నతుల్గావింతున్.

తిమ్మకవి—చతుర్వాటికామాహాత్మ్యము

క. వాక్కాంతాశ్రయభట్టరు
చిక్కాచార్యులు మహాత్మ శ్రీగురుమూర్తిన్
నిక్కపుభక్తి భజించెద
నిక్కావ్యకళాకలాప మీడేఱుటకున్.

రామకృష్ణకవి—పాండురంగమాహాత్మ్యము.

పాండురంగమాహాత్మ్యము క్రీ॥ శ॥ 1565 ప్రాంత మున రచింపఁబడెనని శ్రీరామకృష్ణకవిగారు నిర్ణయించినారు. క్రీ. శ॥ 1584 సంవత్సరమున రచింపఁబడిన కామందకకృతిలో దత్కృతికర్తలగు వేంకటరామకృష్ణకవులు పై చిక్కాచార్యుని గృతిపతి సంబోధనమునఁ జేర్కొనిరి.

క. శ్రీచనచద్భట్టరు, చి
క్కాచార్య-వర్యశిష్యయతులితకార్య
ప్రాచుర్యవీర్య, గుణర
శ్నాచలజయలలితధైర్య నయతత్త్వనిధీ.

గోపాలకవియు దేశికచక్రవర్తి యగు గురువు నీక్రింది విధముగ స్తుతించెను.

"సకలశాస్త్ర దేశికచక్రవర్తి
దేశాచార్య స్థాపక పావరాజీవయుగ్మ
శ్రీరంగ తమయుహృద్యుపద్భంపదీక
భట్టను శ్రీవన్న భట్టరాచార్య"

ఈ దేశికచక్రవర్తి పదునాఱవ శతాబ్దాంతము వఱకు నివసించి యుండవచ్చును. రత్నాకరము గోపాలకవియు బదునాఱవశతాబ్దాంత్యమునుండి (1575) పదునేడవశతాబ్దమధ్యమువఱకు (1650) నివసించియుండెను గనుక, పైచిక్కభట్టరునకు శిష్యుండై యుండనోపు. ఇది యూహా. భావిపరిశోధనలవల్లఁగాని తెలియదు. కడపటి యార్వీటి యుర్వీపతులు వారిసామంతులు వైష్ణవగురువరేణ్యుల బోషింపుచుండిరి. ఇట్టి దేశికశిఖామణుల మతాభినివేశమే, ఉద్భటారాధ్యచరిత్రకారుఁడగు రామలింగకవిని, రామకృష్ణకవిగాను, పాండురంగమాహాత్మ్య కృతికర్తనుగా నొనరించుట సంభవించినది. ఆకాలములో నీవైష్ణవదేశికశిఖామణుల ప్రతిభయుఁ బలుకుఁబడియు ప్రబలముగా నుండెను.

రావిళ్ల వారివంశవృక్షము

మల్లభూపతి

తిప్పభూపాలుడు = పెద్దమాంబ

అయ్యప్పనాయుడు = లక్ష్మమాంబ

వెంకటాద్రి

తిప్పభూరమణుడు = వెంగమాంబ

లింగనృపతి = సిద్ధాంబిక

అయ్యపనాయకుడు

కొండభూపాలుడు = వెంగమాంబ

కొండనృపతి

వేంకటనృపాలుడు

లింగభూపాలుడు = [illegible]

ముద్దులనాయడు =
తిరుమలాంబ

రామభద్రుడు

వెంగనృపతి.

కథ - శైలి.

సౌగంధిక ప్రసవాపహరణమును గూర్చిన విషయము మహాభారతములోని అరణ్యపర్వమునందు గలదు. (ఆంధ్ర మహాభారతమున, అరణ్యపర్వము, తృతీయచతుర్థాశ్వాసములు) మూలములోని కథను బెంచి, కవి మూఁడాశ్వాసములలో నీయితివృత్తమును రచించెను. హనుమద్దర్శనమును, యక్షరాక్షసులతోడి యుద్ధమును మణిమద్వధయు మొదలైన వృత్తాంతములు నందును నిందును గలవు. భారతములోని కథచెప్పిన ధనంజయుఁడీసమయమున నమరావతియందుండెను. ఈకథలో నర్జునుఁడు దేవలోకమునుండి వచ్చుటయు, యక్షనాథునితో యుద్ధ మొనర్చుటయుఁ, గౌరవులు పాండవులకుఁ దోడ్పడుటయు, నారదాగమనము, హరిహరాదుల పోరాటము, చతురాస్యుఁడు సత్యలోకమునుండివచ్చి శివకేశవుల శాంతింబు బొందించి, హితులైనవారిని బ్రదికించి, యుద్ధము విరమింపఁ జేయుటయు, మొదలగు నూతన విష

యములను గవి కల్పించి, మనోహరముగ వర్ణించి నాఁడు. కవి రసజ్ఞుఁడు. కవిత నిర్దుష్టము. ఈకా వ్యము కవితాకల్పనమున గోపరాజుప్రధాని ప్రణీత ద్విపద కృష్ణార్జున సంవాదమునకన్న మిన్నయైనది. కావ్యశైలిని దోసేరు కోనేరు కవికృత బాలభాగ వతమున కించుకేనియుఁ దిసిపోవదు. లింగభూపా లుని కీర్తికాంతావర్ణనము (పుట 43) సూర్యా స్తమయవర్ణనము (పుట 141) రసవత్తరములు.

ద్విపద సౌగంధిక ప్రసవాపహరణకావ్యము ను గోపాలకవివంశమువాఁడైన గల్నాకిరము అప్పప్నకవి పద్యకావ్యముగ రచించెను. కాని కవిత్వము పేలవముగా నున్నది. ఈగ్రంథము చెన్నపట్టణములోని హిస్టువార్డు కంపెనీవారిచే క్రీ. శ. 1887 సంవత్సరములో ప్రచురింపఁబడి నది. పీఠికలోని సీసపద్యభాగము నిందిచ్చు చున్నాను.

సీ. రత్నాకరాన్వయరాజశేఖరుఁడైన
మహ్య్వశక క్షితనిస్థానథ్రుఁడు

గోపాలరాజుచే రూపింపఁబడినట్టి
దివ్యసౌగంధికద్విపదకావ్య
మప్పుడుపద్యకావ్యంబుగా రచియించెఁ
వలఁచి భూసురులకు పండువొనఁగి

... ...

కృతజ్ఞత.

రత్నాకరగోపాలకవినిగూర్చి మొట్టమొదట శ్రీనిడుదవోలు వేంకటరావుగారు విజయనగర కళాశాలవారిమాసపత్రిక (1928) సంపుటము 7, 2-వ సంచికలో నొకవ్యాసము వ్రాసిరి. తర్వాత తద్గ్రంథములోని చారిత్రకవిషయముల1937 సంవత్సరములో నాంధ్రపరిషత్పత్రికయందు బ్రకటించితిని. వావిళ్ల భాషోద్ధారకులగు శ్రీవేంకటేశ్వర శాస్త్రిగారు నాకోర్కెపై గ్రంథమును బ్రకటింతుమని 1939 సంవత్సరము జనవరినెలలో నాకొకలేఖ వ్రాసియుండిరి. ఇంతలో యుద్ధమారంభమగుటయు, కాకితములకు గటి వేర్పడుటయు, సంభవించెను. శ్రీవేంకటరావుగారు ఉద్యోగదేశ

మునకుఁ జెప్పకట్టిణమునప్పుడయు, గ్రంథప్రకటన
ముకు సుహృత్తులైన శ్రీశాస్త్రిగారికి గ్రంథముద్ర
ణముకూర్చి ప్రోత్సాహముగలిగించుటయు సంభవిం
చినది. వెంటనే గ్రంథముముద్రణముప్రారంభించి,
వారు నాకెరుకకలిచిరి. భాషోద్ధారకనామమును
వారి కన్వర్థనామ మగుట కట్టికార్యములే గదా
కారణములు! ఈపీఠిక వ్రాయుటకు నాకు సాయ
మొసఁగినవారు శ్రీ వేంకటరావుగారును, శ్రీ సోమ
శేఖరశర్మగారును; శ్రీ నేలటూరి వేంకటరమణ
య్యగారి వ్యాసములును నా కుపయోగపడినవి.
కృష్ణచరిత్రకారులగు శ్రీ క్రొత్తభావయ్యచౌదరి
గారు వారు రచించినచరిత్రలో నా మొదటివ్యా
సములోని విషయములు గ్రహించి, యావిష
యము గ్రంథములలో నుల్లేఖించిరి. ఈపీఠికరచన
యెడల వారి గ్రంథమును బరిశీలించితిని. పై వారి
యందరికి నానమోవాకములు, పరిషత్పుస్తక
భాండాగారములోని తాళపత్రప్రతులనొసఁగి,
అడిగినతట్షణము నాకు కావలసినవిషయసామగ్రి

కార్యాంతరవ్యగ్రుఁడయ్యును బోధించుచుండిన, పరిషత్కార్యదర్శియు, నామిత్రుఁడు నగు రాఘవాచారి (ఎం. ఏ, బి. యల్.) గారికి నమస్కారములు.

లేఖకదోషములు, ముద్రణాస్ఖాలిత్యములు సవరించుటకు అవకాశము నాకు లభింపలేదు. ఈ ప్రమాదము మానవప్రకృతి పాఠకులు మన్నింతురుగాక! దోషములు రెండవముద్రణకాలమున సంస్కరించెదము.

5-2-1949. కుందూరి ఈశ్వరదత్తు.

విషయసూచిక

ప్రథమాశ్వాసము

విషయము. | పుట.

ద్వితీయాశ్వాసము

విషయము.		పుట.

తృతీయాశ్వాసము

విషయము. పుట.

విషయము. | పుట.

శ్రీ ర స్తు.

సౌగంధికప్రసవాపహరణము

పీ ఠి క

శ్రీరామచంద్రుఁ డాశ్రితవత్సలుండు
తారకబ్రహ్మావతారుఁ డచ్యుతుఁడు
సుమశరాసనుగన్న సుందరాంగుండు
నముచిసూదనముఖ్య నానాదిగీశ
రాజకాంతివిలాసరాజితపాద 5
రాజీవుఁ డంభోజరాజవంశజుఁడు
నీలాతసీసూన నీరదశక్ర
నీలవర్ణుఁడు దయానిర్మలాత్మకుఁడు
జానకీచిత్తాంబుజాతమిత్రుండు
భూనుతమాణిక్యభూషణాన్వితుఁడు 10

పరిపంథి దైతేయబలభేదనుండు
హరివర్ణితుఁడు శరణార్తరక్షకుఁడు
దశరథధారుణీతలనాథగర్భ
విశదాబ్ధిచంద్రుఁడు విశ్వంభరుండు
విలసితసామ్రాజ్యవిభవసంపదలు 15

సలఘుసద్వస్తువాహననికాయములు
సతులితోదగ్రజయప్రతాపములును
వితతసౌఖ్యంబులు వేడ్కతో నొసఁగి
రాపిన్నలింగ భూరమణశేఖరుని
భూవరసుతునిగాఁ బోషించుఁగాత. 20

తలఁబ్రాలవేళ నెంతయు సిగ్గుదోఁపఁ
దలవంప గళరత్నతారహారాగ్ర[1]
మానితమాణిక్యమధ్యభాగమున
నానామరస్తుత్యు సవ్యచారిత్రు
మకరకేతనకోటి మహితలావణ్యు 25
సకలలోకాధారు జగదేకవీరు

---

1 తలవంచుగళరత్నతారహారాగ్ర. (క)

భూమండలాధ్యక్షుఁ బుండరీకాక్షు
రాముని సుగుణాభిరాముని మదిని
భావించి చూచి సంభ్రమమునఁ బొదలు
పావనగుణధామ భామాలలామ 30
సీతామహాదేవి చెలువంపుఠీవి
ఖ్యాతిగా సకలసౌఖ్యములు సంపదలు
రాజిల్లు సిరు లిచ్చి రావిఘ్నలింగ
భూజాని ననయంబు బోషించుఁగాత.
చక్కెఱకవణంబు చవిగొని మెక్కు 35
జక్కి నెక్కినజోదు సమయించు వేల్పు
వలిగట్టుపట్టికి వలపులు గులుక
నెలమి దేహం బర్ధ మిచ్చినదాత
పాపబువ్వాకు బుట్టు బలియు సోదరుని
చేపట్టి కోర్కె లిచ్చినదయాజలధి 40
సోలపుచీఁకటిగుంపు సొంపులచెంపు
చలివేఁడి వెలుఁగుల జరుగుచక్రములు
దుక్కైదువబూను దొరబిడ్డతమ్ముఁ
దక్కునఁజేర్చిన యబల పెద్దన్నఁ

చెలఁగుచు రాజుగాఁ జేసిన యతని 45
కలకంఠకంఠినిఁ గన్న కర్ణంబు
సిరియింటఁ బుట్టిన చిన్నిబాలకుని
గోరకు వెన్నుని ముద్దుకొడుకు టెక్కెంబు
[illegible] నాల్గు [illegible] వేల్పు మునిమి
యమునా [illegible] నిచ్చు నుత్తమాశ్వములు 50
కలవి లోకములు పరాభవంబులును
మెలఁకువతోడ నడ్పించుసారథియు
[illegible] జేజేలకు మునికైన వెలఁగు
[illegible] వన్నెలబంగారువిల్లు
తొగవై విశదను భ్రమించువా మున్ను 55
తగగన్న మిన్న మేతలుగొన్న నారి
యంచొప్పటఁ దలఁచిన నెందుఁ జూచినను
వచ్చుట వెలుగొందుసట్టిసాయకము
గలిగి చెన్నొందినగంగాధరుండు
విలసిత బహుభాగ్యవితతు లొసంగి 60
గాయకోవాళుని కలితకేళాది
రాయని వల తతిరాజసన్నిభుని

శ్రీలచే జగతి రాజిలు లింగధరణి
పాలని దుర్గాధిపతిఁ జేయుఁగాత.
ప్రాణనాథుని జటాబంధంబు మాన్పి 65
మానిత నవరత్న మకుటంబు దాల్చి
పేరైన పులుకలపేరులు దిగిచి
భూరి నక్షత్రకహారములు పొసంగించి
పన్నుల విసుపాము కడలకు వైచి
సన్నుత దివ్యభూషణము లమర్చి 70
పూవిల్తుభస్మంబు పూత బోఁదుడిచి
తావులు గులుకుగంధంబు మై నలఁది
గజచర్మపటము చక్కఁగఁ దొలంగించి
రజతాంబరంబు తీరంబుగాఁ గప్పి
గ్రక్కున పులితోలు కాళ్ల నల్లించి 75
తక్కక కెంబట్టుదట్టి పొంకించి[1]
జోగివేషము బాపి సొగసైనపుట్టు
భోగిరూపంబు సొంపుగఁ బొసంగించి

---

1 తక్కక కెంబట్టు దట్టి పొందించి (వ)

హరుచేత నలరొన్న యచలేంద్రకన్య
కరిమితో బసువశంకరబిరుదాంకు
గురుతరపల్లుట్లగోత్రపావనుని
గండరగండని ఘనశౌర్యధనుని
గౌరడధాత్రినాథు కూర్మినందనుని
ఘనుని కాపిళ్ల లింగమహీతలేంద్రుఁ
గనికరం బొదవ వేట్కలఁ బ్రోచుఁగాత.
కళలు గుల్కెడు తమ్మిగద్దియమీఁదఁ
బలుకుతొయ్యలిఁ గూడి పరమహర్షమునఁ
గొలువుండ బ్రహ్మాండకోట్ల నిర్మించి
యలరుచు నున్న యాయండంబులందు
స్థావరతిర్యక్ప్రచారజంతువుల
దేవదైత్యగ్రహాదిక్పాలవర్య
తారకాద్రిపయోనిధానకాంతార
భూరిచతుర్దశభువనభూతముల
బోవరఁ గల్పించి యాయాప్రమాణములు
నమరొంద లిఖియించి యాహారవిధులు
నద్భుతక్రీడావిహారసంగమము

లుచ్ఛ్వాసప్రాభవోద్యోగములు పెక్కు
పరిపూజలును ధర్మమర్మకర్మములు
శౌర్యధైర్యోదారచాతుర్యమహిమ
లలరుచు రచియించి యబ్జజాండముల 100
వెలుపల లోపల వెలయుచుఁ బంచ
రింపుచు మెలఁగు విరించి నెయ్యమున
ంపుష్పకము నాకసంబు లుప్పతిల
నాయురారోగ్యంబు లతులితమతియు
శ్రీయు సుపాయంబు జెలువొంద నొసఁగి 105
రాపిల్లకొండ భూరమణుని లింగ
భూవల్లభుని దయఁ బోషించుఁగాత.
సకలవిద్యలకెల్ల సాక్షి వా నగుచు,
సకలంకమహిమ రాయంచపై నెక్కి,
మతిలేనివారికి మతులు గల్పించి, 110
కృతిలేనివారికిఁ గృతులు గల్పించి,
యిలమతికృతులచే నెల్లభాగ్యములు,
కలితసత్కీర్తులు గలుగంగఁజేసి,
వరజిహ్వ నటియించు వాణి మ్రొక్కి

యిరువంద నాదిగ న్సైశ్వర్యభవ్య 115
బిరుదాంకునకు పింగళికృష్ణపశ్రేష్ఠునకు
సరసచమత్కార చాతుర్యనీతి
విమలత స్వజ్ఞానవిభవంబు లొసంగి
కొమరొందు కృతినాయకునిఁ జేయుఁగాత.
అని పయోరుహాక్షైకవాక్షలోచనుని 120
వనజాసనాది గీర్వాణమాణిక్య
మకుటకోటిప్రభామండితమృదుల
వికసితపాదారవిందు ముకుందు
వర్ణించి సేవించి వరహిమశైల
వర్ణని గజరాజవదనుని నేక 125
దంతుని శంభునందనుని గీర్తించి
సంతతకరుణారసస్వచ్ఛహృదయ
సకలవేదపురాణశాస్త్రాధికారు
వికటమహోద్దండవేదండసింహా
వరుడైన బ్రహ్మాస్త్రధారిరోహణాఢ్య 130
చిరతరకీర్తి దేశికచక్రవర్తి
రంగనాయకపాదరాజీవయుగ్మ

సంగతపటుహృదంచితచంచరీక
భట్టుపుత్త్రీచెన్నభట్టరాచార్యు[1]
పట్టిభద్రులపాదపద్మములు దలఁచి 135
పరమశోధనాలు గీర్వాణాంధ్రకవుల
సతతంబు గుణుతించి నేర్పు వహించి
చాటు వాక్ప్రౌఢలక్షణలక్ష్యశబ్ద
నాటకాలంకార నవ్యప్రబంధ
సారార్థసంగ్రహ సర్వజ్ఞమూర్తి 140
కారుణ్యసుకవి ముంగరశాసనకవి[2]
చంద్రు చారిత్రము జననాథ సభల
సాంద్రమతిస్ఫూర్తి సన్నుతిఁ జేసి
బహువిధాలంకారసద్గుంభనములు
మహితశయ్యాపాకమార్గవైఖరుల 145
నవరసనాయకనాయకీభావ
వివిధలక్షణముల విలసిల్లు నొక్క

---

1 సంగరహృదయాబ్జ సచ్చంచరీక భట్టరు శ్రీచెన్న భట్టరాచార్యు (క) 2 కారుణ్యసుకవి ముంగరశాసనకవి(క)

రమణీయకావ్యము రచియింపఁ దలఁచి
విమలచిత్తమున భావించుచుండఁగను

కృతిపతివర్ణనము

తనకీర్తి సకలబాంధవమిత్ర సుకవి
జనచకోరములకు చంద్రిక గాఁగ
తనప్రతాపాగ్నిదీప్తి శాత్రవాళి
వనసంతతికి దవవహ్ని[illegible] గాఁగ
తనదయ శరణాగతనిపోషితతతికి
ఘనతరం బగువజ్రకవచంబు గాఁగ
తనరి శాతకరాసిధారవిరోధి
మనుజేంద్ర దేవతాయత్తకామినులఁ
దోలఁగఁ బొంచించు మాలిక గాఁగ
లలిత శృంగారవైభవులఁ జెన్నొందు
తన మహోన్నతసౌధధామంబు భాగ్య
వనజమందిరకు నివాసంబు గాఁగ
జననాథు లెన్న విశ్వంభరవెలసి
ఘనుఁడు రావిళ్ల లింగమహీశ్వరుండు
ధనికాగ్రగణ్యుండు రావిళ్లలింగ

వసుధాధిపతి సాంద్రవైభవభాగ్య 165
వినుతసంపదలచే వెలయుచునుండి
యనుపొంద నొక్కనా డరుణోదయమున
మేలుకువచే నిద్ర మేల్కాంచి లేచి
వెలనొప్ప దంతధావనము గావించి
మెచ్చుగా పన్నీట ముఖమజ్జనంబుఁ 170
జెన్నొంద నావి లక్ష్మీనాథుఁ దలఁచి
భాగవతోత్తము ల్బహుశాగతుల
భోగిశయనుని పుణ్యకీర్తనలు
వినుపింప వీనులవిందుగా వినుచు
తనరంగ నామతీర్థంబు గావించి 175
గరిమ మీరంగ శుద్ధగంగోదకముల
సురుచిరంబుగ భూమి శుద్ధిచేయించి
విహితంబుగా నందు వివిధవిచిత్ర
మహనీయరత్నకంబళము వేయించి
యమనియమప్రముఖాష్టాంగప్రాప్త 180
లమరంగ పద్మాసనాసీనుఁ డగుచుఁ
బరఁగ హస్తికపాలభాతిధారులను

ధరణి నీటియు చిచ్చు గాలి యాకసం బనగ
నలరు పట్టెడు భావకింపుమను
పటికోక్ష్మతాణ బాలాంధకములు [1] 185
నెుంపవైన వశవిధంబులముద్ర లెలమి
గదియించి యిడయును పింగళ సుషుమ్న
మణిపూరకాదిస్థానములు గమనాళ్లు
నోపల సున్నాడులు వివేచించి
శీతలా ప్రముఖ భస్త్రికమూర్ధ్న గేన 190
లాతత్వ క్షేపనాది నామముల
గలయష్టవిధకుంభకము లేర్పరించి
కలకివలపు కుంభకముల గుంభించి [2]
లీలతో నాసనలింగవ్యాప్తి
కాలుమూలలలాటతటములయందు 195
నాధారమణిపూరకాదినామముల
సాధారణంబులై సరస వర్ణింప
పరువడి నాల్గారు పది పది రెండు

---
1 పటికోద్ధిమాణ బాలాంతరములం (క)
2 కలకేవలపు కుంభకములు గుంభించి (క)

విరివిగా పడియూరు వేలపత్రముల
నలరుచు నుండెడి నాడపద్మములఁ 200
తెలువొంద పవనునిచే మేలుకొలిపి
నాభిపద్మంబు క్రిందట సుష్మ్నాల
శోభిల్లు బాహ్యండ సుసూచిరంధ్రైన
గంభీరనాభికాకాండంబులోన
గుంభించి యనిలుగొని దానిచేత 205
నాధారకమలమధ్య త్రికోణాంత
రాభీలరేఖాంతరాతతానలము
వెలుగించి వాయువు వెస నందు నిలిపి
పొలుపొంద నెనిమిదిముఖములక్రిందఁ
దనరు పశ్చిమనాడి తలక్రిందుజుట్టి 210
వెసఁబాము బలునోరు వెడలంగఁజేసి
వలుపుగా పశ్చిమనాడిలో నునిచి
వెలయు వేట్కా లనేకవింశతిమణులఁ
బెనఁగొని సంతాపభేద్యమై యలరి *
వనజాసనేశవిష్వక్సేనవామ 215

* బెనగొని సంతతాభేద్యమై యలరి (క)

ములు గలుగులిశంబు ముదఁప్రస నున్న
యలఘుగ్రంథిత్రయం బెలమి భేదించి
తలఁప నాపైని సహస్రముఖాంబుజంబు
దలక్రిందుచేసి యందలిసుధారసము
తలకొని హృదయపద్మమున గోన నునిచి 220
మలయుచు యోగసామ్రాజ్యసౌభాగ్య
గరిమచే సకలజగన్మయాకారు
పరవస్తు సత్యసుజ్ఞానస్వరూపుఁ
బరమాత్ము భ్రూమధ్యభాగనివాసు
శరజాప్తశతకోటిచటులప్రకాశు 225
మానితమతి నాదిమధ్యాంతరహితు
ధ్యానించి హృదయపద్మంబున నునిచి
హరిహరభక్తుల కాచార్యులకును
నురుభక్తిహితవందనోపచారముల
జాంబూనదాంబరసద్భూషణములు 230
తాంబూలయుతముగా దానముల్ సేసి
యాచార్యముఖ్యుల కభివందనంబు
లాచరింపుచు వినయంబునఁ బనిచి

హితబాంధవులఁగూడి యిష్టభోజనము
లతిమోదమునఁజేసి హస్తముల్ గడిగి 235
పాలుపొంద ఘనసారముల ముగ్గులిడిన
విలసితవిధుశిలావేదికమీఁద
రాజిల్లు నూతనరత్నకంబళము
పై జీనిచాఁపంబట్టు పరుపుపై వేడ్క
వసియించి యిరుమైలవనితలు గొల్వ 240
కుసుమసాయకులీల గొలువున్నవేళ
నేమంబుతోఁ జెంత నిలిచి వేరొక్క
భామిని కర్పూరభాగంబు లొసఁగఁ
జిత్తంబు రంజిల్లఁ జేరి వేరొక్క
మత్తకాశిని యాకుమడుపు లందియ్య 245
సొలపుల వలపుల సొంపుల నొక్క
పొలఁతుక పరిమళంబుల మేన నలఁది
హావణికెగా నొక హరినీలవేణి
నవరత్నమయభూషణములు గీలింప
నేరుపుతో నొకనీరజవదన 250
తీరుగా కస్తూరితిలకంబు దీర్చ

సిరిమీఱ నప్పు డొక చిగురాకుఁబోఁడి
కరువలి జాళువాపాగ గిలుఁక
జనకులం బగుబుఱుసాపచ్చడంబు
వనిత యొక్కత వలెవాటుగాఁ జేర్చ 255
ఘన మూపు డాయ సగంధ పిండాక
మచ్చప్రాణ నొక లేమ యందీఁ గీలింప
పొంగలించిన వేట్కఁ బై నప్పు డొక్క
యంగనామణి సిల్కుటద్దంబుఁ బూన
కలితశృంగారముల్ గైకొని లేచి 260
కలకంఠికంఠులు కైదండ యొసఁగ
కమనీయరత్నకంకణములు మెరయ
రమణులు వింజామరంబులు వీవ
రమణీయకక్ష్యాంతరంబులు గడచి
కొమరుమీరిన కొల్వుకూటంబుఁ జేరి 265
హితులు పుత్త్రులు పురోహితులు సేనాధి
పతులు సామంతులు బంధువర్గంబు
మన్నీలు గురికాండ్రు మండలాధిపులు
సన్నుతికెక్కిన చతురంగబలము

కవిబుధగాయకగాయనీవంది 270
వివిధనటీనట విలసితఘటన
అఘటనాఘటనాఖ్యఖడ్గప్రవీణ
పటుతరోపాయులై పరఁగుమంత్రులును
తగురాయబారు లెంతయుఁ జేరి కొలువ
నగణితనవరత్నసింహాసనంబునను 275
వెలయు సంగీతాదివిద్యల వినుచు
వలయు నాట్యప్రభావములు గాంచుచును
శ్రీయుక్తుఁ డగుచు రాజిల్లు వేఁకల
వేయిగన్నులుగల వేల్పుచందమున
రావిళ్లలింగభూరమణచంద్రుండు 280
కోవిదవినుతుఁడై కొలువుననుండి
నామీఁద కృప నుంచి నన్ను రావించి
ప్రేమతో లాలించి పెంపుఁజేయించి
తాంబూలయుతముగా ధనమణిహార
జాంబూనదాంబరసైంధవాంధోళి 285
కాదుల తగునగ్రహారంబు లొసఁగి
నాదిక్కు వీక్షించి నయ మొప్పఁ బలికె.

అనుపమరత్నాకరాస్యయాధ్యక్షు
ఘనుఁడ గోపాలసత్కవిసార్వభౌము
నరసుతవాఙ్మయనైపుణ్యములవి 290
పరపుచాతుర్యలక్షణలక్ష్యశబ్ద
నాటకాలంకారనవరసభావ
పాటవంబులను నేర్పితివలె జగతి
సరినిరోష్ఠ్యంబుల నిరసువాసికల
గుర్జైనశతకముల్ గూర్చిన మేటి 295
పనునాసికాష్టవర్ణావళి చేరని
గొనబులాక్రావళి గూర్చిన ఘనుఁడ
నలకొమిరికిని దీపాంధ్రశబ్దంబు
తెలిపి విరాజఁగ రచియించు నేర్పరివి
కవు లెన్నఁగా చెక్కుకట్లమార్గంబు 300
లవలీలఁ జెప్పిన యట్టి ధన్యుఁడవు
మహనీయ బహుళవిమర్శచాతుర్య
మహిమలు దెలిసినమాన్యుండ వీవు
భవ్యసౌగంధికప్రసవాపహరణ .
కావ్యంబు దీపదగాఁ గడు విస్తరించి 305

తనను వేడ్క మదంకితముగా నేయఁగలయు
ననిన హర్షించి నే నానంద మొంది
సంశయం బెడలించి సత్కృతినాథు
వంశావతారంబు వర్ణింతు నెలమి.

కృతిపతివంశానువర్ణనము

తులఁగరతనపట్టి తొలుతటిచికిలి[1] 310
ములికిలో నుండి కల్ముల నీనురాణి
వాసంబు నేవేళ వక్షంబునందు
గాసురోన్నతి నుంచు భక్తవత్సలుఁడు
పాల మున్నీట పాపని లీలఁ దాల్చి
మూలనున్నయ్యసొమ్ములు మెక్కుఁజక్క 315
పై నెక్కి విహరించు పరమపావనుఁడు
దీనశరణ్యుఁడు దిక్పాలనుతుఁడు
సర్వవిద్యాకళాశాస్త్రపురాణ
పర్వతాంభోనిధి బ్రహ్మావతార
తారకాయుధభూతదంతిదిగబ్జ 320

---

1 తొలఁగక తనపట్టి తొలంకటిచికిలి (క)

వారిజహిత [illegible]
[illegible]
[illegible]
[illegible] బొల్చు
[illegible] 325
[illegible] గలుగు [illegible]
[illegible] నాగప [illegible]
[illegible]
[illegible] సాహసపరోన్నతుఁడు
[illegible] ప్రపంచములఁ బొగడ 330
నలంకృతిఁ బొల్చు సజ్జనావనుఁడు
నలఘ నాశ్రీహరి పాదపద్మమున
[illegible] ద్రకులంబు

కమ్మకులము

కలిగె వారలలోన కమ్మకులంబు
బలశౌర్యధైర్యప్రభావచాతుర్య 335
వరదానధర్మదుర్వారసంపదల

తరుతటాకాదిసంతానవైఖరుల
సుకసత్యవాక్యపరోపకారముల
పరగుచు సకలబాంధవాశ్రితుల
నలవడఁ బ్రోచి విద్యాకహాస్యములు 340
తెలిసిన సర్వజ్ఞప్రతిష్ఠ వహించి(?)
పరిసంధిపీసల బంధించి వైచి
శరణాగతశ్రేణి సత్కృపఁ బ్రోచి
మానితవర్ణాశ్రమములవారలను
భూనుతంబుగ కల్పభూజంబు లనఁగ 345
కరుణ కాధారమై ఘనతరకీర్తి
బిసరుహసంపదలచే పృథివిపై వెలసె

— మల్లభూప మణుఁడు —

ఆకమ్మవంశసుధాంభోనిధియందు
రాకానిశాకరరమణ చెన్నొంది
యనుపమాటోపసాహసవిక్రమార్యుఁ 350
డనుచు రాయకుమారు లభినుతించఁగను
విమతరాడ్బృందమై విస్మయం బగుచుఁ

గోమఠాంధగురిపాటకోట వెంగటను
గుతలాధిపతులెల్లఁ గొనియాడి మెచ్చఁ
గుతుబుసాహాలబలంబు ఘోరించి నరికెఁ 355
చెల్లుగా రాయలచే నిచ్చుబిరుదు
లెల్లఁ గైకొని మహాహితరాజహృదయ
భల్లప్రతాపరుద్రభూపుఁడై పేర
మల్లభూవరుఁడుండు మహిఁ గీర్తి నించె.
వినుతులు గాంచు రావిళ్ళ వరమల్ల 360

— పెద్దభూపతి —

జననాథు చంద్రవంశంబున నలరి
ఘోరావహాకిరీటి గుణరత్నమేరు
వీరాగ్రగణ్యుండు వితతపుణ్యుండు
పరబలసమవర్తి పటుధర్మవర్తి
నిరుపమకీర్తి మన్నియచక్రవర్తి 365
చంద్రార్కనయనపూజావిధేయుండు
సాంద్రసత్యవ్రతాచారవర్తనుఁడు
రవివంశమున శ్రీరామచంద్రుండు

భువి నుద్భవం బైనపోల్కి జన్మించి
జననాథు లెన్నఁగా జగతిపై వెలసె　　370
ఘనుఁడు తిప్పక్షమాకాంత శేఖరుఁడు.
ధీయుఁ డారావిళ్ల తిప్పభూభుజుఁడు
హేరాళముగ ధాత్రి నేలుచు నుండి
భుజబలోద్దండులై పొదలుచువచ్చు
జగపతిదళములు గవిసి చెండాడి　　375
వికలంబుగాఁ జేసి వెన్నంటి తఱిమి
యకలంకబిరుదధ్వజావళుల్ పట్టి
గొడుగు లందలములు గొనబుపల్లకులు
బెడిదంపుభేరులు పెద్దబూరుగలు
వన్నెవన్నెగుడార్లు వాజులు కరులు　　380
చెన్నొందఁ గైకొని సిరులచే వెలసి
తనకీర్తి సకలదిక్తటముల నింపి
జనపాలు రెన్న రాజ్యము చేయుచుండె.

తిప్పభూపతిభార్య పెద్దమాంబ

పరమసాధ్వీమణి పటుశీల యనఁగ

బరఁగు పెద్దమాంబాగర్భమునను 385
హరిహరసదృశులై యలరిన సుతుల

తిప్పభూపాలసమాఖ్యుఁ డతఁ డప్రధానాయకుఁ డావిర్భవిస్త్రి

నిరువురఁ గాంచె సుకీర్తిసన్నుతులు
బలశౌర్యధనునయ్యప్పలనేంద్రు
నలఘుతేజుని వేంకటాద్రిభూవిభుని
నరయ నాయిరువురయందు నగ్రజుండు 390
పరమపావనుఁ డయ్యప్పలనేంద్రుఁ

{ అయ్యప్పనాయకభార్యా లక్ష్మమాంబా: సమాపన్న తిప్పనాయకం. }

దతిశీలవతి లక్ష్మమాంబికయందు
సుతుని శ్రీతిప్పవసుంధరాధిపునిఁ
గని పెంచి సకలభూకాంతులు గొలువ
సముఁడ తనయుని పట్టంబుగట్టి 395
ధాత్రి నెంత వారికి జెల్లని బిరుదు
లతిశయంబుగఁ దాల్చి యలరఁ బట్టించి
నాగలు గర్గోలురాయ హాజీరుఁ డనుచు[1]

---

1 నాగలు గర్గోలురాయ హజీరుఁ డనుచు (క)

ముగురుదునేపాళ్ల మొగి ప్రస్తుతింప
బాపురే మాయయ్య భళిభళీ యనుచు 400
గోపాలరాజు చేకొని మాచి మెచ్చ
నళుకు బెళుకును లేక నాహవభూమి
తెలుఁగుబిజ్జలుమాడ్కి తెగువతోఁ జొచ్చి
మొనసి కందనవోలి ముట్టడి యెల్ల
మునుమున్న విడిపించి మోహరంబైన 405
బలుదునేదారుల భంజించి వైచి
పొలుపొంద గంధేభముల నుగ్గుఁజేసి
పొదలుగ నీబుల పొంగణగించి
యెదురుపఠాణీల నెల్ల మట్టాడి
చెలరేఁగి యెగసి వజీరులఁ జెనకి 410
కలదక్కనీలఁ జీకాకుఁ గావించి
దేశాలబ్రాహ్మళ్ల తెగ నరికించి
కోరి భాండారముల్ కొల్ల లాడించి
తనపేరు వారికందనవోలికోట
యనురాగమున సొచ్చి యారాజుచేత 415
మెప్పులు గైకొని మేటిపతులు

నిచ్చలు జూచి నృపులెల్ల నితఁడె
గెలుపులరాజని కీర్తించి పొగడ
విలసిల్లు రణకేళి విహరించె నెలమి
అతనితనూభవుఁ డగుతిప్పనృపతి 420
కుతలాధిపతులెల్లఁ గూర్మితో మెచ్చ
ధరణి వేరైన యాదవని దుర్గంబు
సురతాణి లగ్గగా మూఁక లాఁడించి
తగుపటీకుల దునేదాసులఁ జంపి
పొగరు తురుష్కులఁ బోనీక త్రుంచి 245
కలహావైరాంగ్ల చీకాకు గావించి
చెలరేఁగి జయలక్ష్మి చేకొనివచ్చి
చల్లనివాఁడని జనులు నుతింప
నెల్లమహీస్థలి యేలుచునుండె
అంగనాజనమణి యలినీలవేణి 430

{ తిప్పభూపాలభార్య వెంగమాంబ;
కుమారుఁడు సింగభూపాలుఁడు }

సింగారవతి యనఁ జెలువొందినట్టి
వెంగమాంబికయందు వితరణకర్ణ

లింగభూపాలు లాలితయశోధనునిఁ
గనియె నాలింగభూకాంతశేఖరుఁడు
తనదానధారావితానవాహినులు 435

వనధికి కల్యాణవైఖరుల్ నెరప
తనభుజంబున భూతధాత్రి యేవేళ
ఘనరత్నకేయూరగరిమ రాజిల్ల
మనుజాధిపతులు నెమ్మది కానుక లొసఁగ
ధరణి యేలుచునుండెఁదగుమహార్తమున 440

{లింగభూపాలునిభార్య సిద్ధాంబ; కుమారులు
కొండభూపతి, అయ్యపనాయఁడు}

పరఁగ నత్రావుల పర్వతాధిపుని
కన్నియ సిద్ధాంబి కరుణావలంబ
నెన్నఁగాఁ బెండ్లియై యొసఁగుచునుండి
నీరజాక్షప్రభానిసితాసివిజిత
ఘోరాహితనృపాలు కొండభూపాలు 445

సతతవదాన్యప్రసన్నసత్కాంతి
జితచంద్రునయ్యపక్షితినాథచంద్రుఁ

బుత్రులుగాఁ గాంచి పొలుపు వహించి
ధాత్రీపతులు మెచ్చ ధరణి [illegible]
అకుమారులలో [illegible] రాజవర్య [illegible]

[illegible]

[illegible]
[illegible]
జలరాశి యింక గంభీర [illegible] రాజు[1]
[illegible]
[illegible] [illegible]
గండర గజసింహ గండర పండ
గండరగండపఖ్యాతకేళాది
రాయదేవాసి దుర్గవిభాళ [illegible]
గాయగోవాళ [illegible] [illegible]
శంకపసర్వేశ [illegible] 460

వెంకభూపతి

వెంకభూపాలుని విపులచారిత్ర

---

1 జలకేలాటంకకుంభ [illegible] (క)

సంగరాటోపప్రచండాధిరాజ
పుంగవప్రాభవభుజగర్వహారణుఁ
గరుణాకరయోనిధి గాయగోవాళి
బిరుదాంకుఁ డగులింగభృత్క్షితీంద్రు 465

లింగభూపతి

గద్దరి తిప్పపేరిగంగసింహామూర్తి

ముద్దులనాయఁడు

ముద్దులనాయని మోహనాకారు
నిటువంటితనయుల నిరవొందఁ గాంచి
పటుసత్యశీలుఁడై ప్రబలుచు నుండె *

* సంగర నిశ్శంకశౌర్యహంవీర
కంకణహస్తసంగడిదళపాల
శత్రుమహీనాథ సముదయాకార
చిత్రతాంగదభీమసింహాలలాట
పటుశౌర్యముఖ్యనానాభవ్యబిరుద
ధరితుఁడు కొండభూపాలశేఖరుఁడు
తనకీర్తి భువనభాంతరములు నిండి
ఘనులు భూజనులు సత్కవులు పొగడ

బలియుం[illegible]కొండభూపాలసోదరుండు 470

[illegible]

[illegible]
[illegible]లాహాయిండు
[illegible]
[illegible]
[illegible]భూపాలుండు 475
మనసిజాకృతి [illegible]మలమారకార
ఘన[illegible]దాంకుండు కలితతేజుండు
[illegible] నయ్యపనాయకేంద్రుండు
ధరణీశు లెన్న భూస్థలి వార్తకెక్క
ఆమోద మెసగ నయ్యపనాయకేంద్రు. 480

[illegible]

భామిని వెంగమాంబామణి గన్న

[illegible]
[illegible] (3)

మంతుకెక్కిన మేటిమన్నీలతోడ
పంతము ల్గలధాటిపాలురతోడ
బలువిడి చతురంగబలములతోడ

—— శ్రీకృష్ణభూపాలుని ప్రయాణక్రమము ——

వలనొప్పు పలువైభవములతోడ
ఖరకరదీప్తులకరవాలుఁ బూని
సరిలేని చికిలిపచ్చలబాకుగట్టి
కరకుకెంపుల బాహికంబులు దాల్చి
తరలక కరపసిఁడాళుంబుఁ బూని
సిరిగుల్కు రత్నాలసింహాతలాట
బిరుదాంకముల చాల పెంపొందు జవన
తురగంబు పైనెక్కి తోరంపువేడ్క
పరుసల వీరసేనలు జల్లుచుండఁ
గొప్ప ముక్తానిబద్ధగొడుగులనీడ
నొప్పు చల్లనిగాలి యొదవుచు నుండ *
చెలువొంద జయలక్ష్మి చేకొనుకొఱకు

* నొప్పదంపుడు గాలి యొంటైనక్రింద (క)

కులుకుచుఁ జను పెండ్లికొడుకుచందమునఁ
గొవలుచు మానవపురిచెంతఁ జేరి
పదునేడులకాహాబలములమీఁద 515
గొదకక హారిణంపుగుంపుల గాంచి
కొదమసింహము చొచ్చుకొమరు చెన్నొంద
తేజిని చేసల్లిథే యని నూకి
యాజిరంగముఁ జొచ్చి యహితసైన్యముల
గకవికల్ గావించి గద్దించి నరికి 520
ప్రకటించి తనపేరు వారిపోనీక
నెదురు రావంతుల నెలమి హాజీర్ల
పొదలుదునేవాస్ల పుడమిపైఁ గొల్చి
హాత్తి వెంబడివచ్చు నవనీశు తెల్ల
తత్తరంబున వెన్కఁ దగులు పెట్టంగ 525
నిరు మొనల్ నడికిన నేదిక్కు గన్న
ధరఁ ద్రొల్లియాడెడుతలలును నెగసి
పడెడికండలు బెట్టుపారురక్తములు
పొడిదైనయలుఁగులు పొలియు రాహుతులు
గలిగి యొప్పెడుమహాకదనరంగమున 530

నళుకు బెళుకును లేక పనిసేయువేళ
వేయారు తెప గాఢి సోఁపున వెడలు
గాయముల్ మణిపుష్పకంబులుగాఁగ
వెక్కసంబుగ మేన విరిగినయలుఁగు
లక్షణంబుగ హీరహారముల్ గాఁగ 535
పెనగొని మైత్రేలు ప్రేవ్రులసొబగు
తనరు సుత్రైవజన్నిదంబులు గాఁగ
తనలక రంభాదితరుణులు మోహ
భరితలై తనబిక్క భావించి చూడ
ఆచంద్రతారార్క మగునట్టికీర్తి 540
భూచక్రమున నించి పోరిలో వెలసె.
అసహాయవీరుని నాత్మజాలందు[1]

గొంపభూపాలుని సంతానము

రామాభిరాముఁడు రణభయంకరుఁడు
వితరణకర్ణుఁడు విద్యలభోజుఁ
డతిబలశాలి దయాపయోజలధి 545

1 అసహాయమిహిరు నాత్మజాలందు (క)

ఇంపైన వాహిను లెన్నంగఁదగిన
కొలఁకులు సొంపైన కోన లెచ్చోట
గల వచ్చటికి వేగ గమనించవలయు
అనిన సంతోషించి యనిలనందనుఁడు
చనుమార్గములను గంజాతలోచనకు 755
గరుడకిన్నరయక్షఖచరగంధర్వ
వరసిద్ధసాధ్యనివాసభూములను
వనములు నదులు పర్వతనికాయములు
ఘనమైనపొదరిండ్ల కలితంబులయిన[1]
మహితవస్తువులు వేమారు దెల్పుచును 760
విహితసంభ్రమముల విహరించుచుండ
పొసఁగ నాకట నొచ్చి బొరియలు సొచ్చి
బుసగొట్టుచును నేఁగు భుజగసంఘముల
గొదకక మెడలంటి గోరికి ఖండించి
బొదలు ముంగిసల చప్పుడు లాలకించి 765
యదరుచు కన్నంబులవి లీల వెడలి

---

1 మునిజనాగణ్యతపోనివాసముల (క).

కదుపులై చనుమూపకములకు బొంచి
రాగించు బలుబిడాలములపై దూరి
మూగిన రేచుగుంపులు మీరక గొప్ప
గించు బెబ్బులులపై గినియుం భల్లూక
సంచయంబుల నొంపఁ జనువరాహముల
బోనీక మార్కొనపోవ నేనుఁగుల
పైన లంఘించి కుంభంబుల వ్రచ్చి
మనుచు వేలె నని యంభోజవదన
ననుపమానందపఱుంచి తా మోద
లలితలతాంతపల్లవపుష్పప్రతతి
వలనొప్పు శృంగారవనము సొత్తెంచి
తన కైశ్యవదననేత్రకపోలములకు
తన కాళికాధరదంతవాక్తతికి
తనకంఠబాహులతాహస్తములకు
తన కుచరోమాళితనుమధ్యదేశ
ఘనతరనాభికాకటిభోగములకు
తనయూరుజంఘాపదద్వయగతుల
కమరసమానంబు లైనవస్తువులం

కమలాకరములందుఁ గని చెలరేఁగి
కుముదకములఁ దోలి నెత్తమ్మి
గమ్మి యొమ్మె లడంచి కలువలు ద్రెంచి
పలుమారు నవచంద్రఫలకముల్ విరిచి
పొలవక కాంచనసూనముల్ వాల్చి
లలితమౌ బింబఫలంబులు డుల్చి 790
కలగక మొల్లమొగ్గలనిగ లడఁచి
చిలుకల నెగదోలి చెలగి శంఖంబు
కలిమెల్ల జోనాడి కంజకాండములు
చెలువముల్ చెకలించి చిగురాకుగిల్లి
తులకించి పువ్వుగుత్తుల నెత్తిబట్టి 795
చీమబారుల నొంచి సింగంబు దరిమి
వేమారు జిగిపొన్న విరిరేకు మడచి
కెలియంగ కర్పూరదిన్నియల్ ద్రొక్కి
చలమున కదళికాచర్మంబు లెత్తి
కరమర్ది శాలికాగర్భముల్ సించి 800
యరుణాంబుజంబుల నటు నోఁజ బరచి
యంచలంచల మించు వంచలగముల

నించుక చప్పుట విడిపోదజేసి
రవణ మహా కమలాకరంబు సొత్తెంచి
యవగాహ మొనరించి యటువినోదించి 805
తనరారు కాంచనతరుల మధ్యమున
ఘనతరకల్పవృక్షంబులనీడ
భూనుతంబై మించు పూపొదరిండ్ల
జానొప్పు గిరిగింజచప్పరంబులను
ఘనసారమృదువేదికలపొలి వ్రాలి 810
జనపతి దాను విస్తారభోగముల
విలసిల్లుకొదలేని వేడ్కల దొరలి
పొలపొంద నొకప్రొద్దు క్రీడించి
అంతట జాలించి యచ్చోటు బాసి
కుంతితనూజుండు కువలయనేత్రి 815
అంచితంబైననీలాభ్రంబు చెంత
మించులు గుల్కు క్రొమ్మించుచందమున
సత్కేలి వదలక జనవల్లభుండు
పతిదండ బాయక పాంచాలపుత్త్రి
ఎంతయు వేడ్కల నింపుసొంపులను 820

వింత వనాంతమున వెదకి చూచుచును
నెయ్యంబుతోటల నికరంబులందు
నుయ్యాల లూగుచు నొగి పొదరిండ్ల
దూరుచు మీరుచు దుమికి యాడుచును 825
నీరజాకరముల నెఱి జొచ్చి హెచ్చి
డోలలాడుచు భ్రమ నొండొరుల్ గెరలి
వేలాకువిధముల విశ్రమించుచును
కేళీకానగముల క్రీడించి మించి
మేలైనకోనల మెలఁగుచు పూల 830
బంతులవేయుచు బలుదెరంగులను
మంతనం బాడుచు మరి జన నెదుట
మహీజాతముల్ రోమమార్గముల్ గాఁగ
రహిమించుగండశైలముల బెడంగు
లలితనతా కుంభస్థలంబులు గాఁగ 835
వలరారు వలపారు టాకుల సిరులు
వలువొందునట్టి కర్ణంబులు గాఁగ
చిలకింప గిరినుండి దిగువకు సాగి
తోరమై తగచూడ తుండంబుగాఁగ

నారూఢతిలకాజటాలంబగరిమ
వరుస మహాజలవాలంబుగాఁగఁ
బరువడి నెడలేక పారు నిర్ఝరులు
దనరారు మదగజధారలుగాఁగ
లోనుండి యిల నంటు గొన బైనవిరులు
పసుపడ విలసిల్లుపదములుగాఁగ
వసలొందురా మృగవిహారమహిమ
గరమర్థి భయదలంకారంబుగాఁగ
వరుసమీరినవారణాచలాధీశు
గనుఁగొని యత్యంతకౌతుకం బడర
నెనయ నాపాంచాలి కిట్లని పలికె
యిందీవరానన యీమహానగము
మందులగుబ్బలిమలయాచలంబు
హిమపర్వతంబు హేమభూధరము
మనుకారాగంబు నరుణగోత్రంబు
[illegible] వణించుచాలి
సకలవస్తుదయంబు సకలభాగ్యంబు
సకలసౌఖ్యంబులు సకలౌషధములు

సకలవైభవము లచ్చోటఁ గల్గియుండు
నొకవంక కిన్నరు లొకవంక దివిజు
లొకపక్క గంధర్వు లొకట గింపురుషు 860
లొక తెంకి యక్షేశు లొకచెంత సిద్ధు
లొకచోట గరుడులు నొకక్రేవ మునులు
సమితమోదంబున ననవరతంబు
సమధిక క్రీడల సలుపుచుండుదురు
వనజాక్షి యిమ్మహావైఖరి గొంత 865
గనుగొందు ర మ్మని కడువడి జనఁగ
మనసిజపవమానమానవాధిప
దివపీఠ ప్రతిమానదేదీప్యమాన
గరుడకిన్నరయక్షఖచరసంతాన
నిరతకల్యాణవర్ణితసంవిధాన 870
సౌభాగ్యసంధాన సంతతానూన
శోభనవిజ్ఞాన సుకరప్రధాన
భూనుతసంతాన భూజవితాన
నానాలతాసూన నవ్యనిధాన
మానితనిరుపమమణిమయస్థాన 875

తానమానసమాన తంతస్యమాన
కలితసాంద్రనవీన గంధర్వగాన
విలసితం బగు కోనవేట్కలింపూన
గని మెచ్చి మెచ్చి యాకామినీమణికి
ఘనవినోదంబులు గణుతించి మించి 850
పశ్చిమభాగంబు పరికించి కాంచి
యాశ్చర్యచిత్తు డై యనిలనందనుఁడు
ద్రౌపది నీక్షించి తగ నిట్టు లనియె
నో పంకజానన నోముద్దుగుమ్మ
కలికి చక్కెరబొమ్మ కమ్మపూఁగొమ్మ 885
కులుకుమీటుమిటారి కోమలాకారి
యలరు మొల్లలబంతి యంగజుదంతి
కలితకైరవనేత్రి కాంచనగాత్రి
తవరుపెద్దల కొంతదవ్వుబుచ్చితిమి
మనమిపోంబు లేమనవచ్చు నబల (త) 890
కుప్పలుగా నన్నగొప్పముత్యములు
చప్పరించుచు వెదచల్లుచుఁ గొరలు
కొవమహింవాముల మాలొక్కని పోరి పోరి

కదలని శరభసంఘములఁ దోలుచును
మేకిని నేచుంగు మేతలాడుటకు 895
మోదంబుతో మిన్నుముట్టి భోరునను
చండవేగంబున జనుదెంచుఘోర
గండభేరుండపక్షిరవంబులకును
భీతి నేగెడురణభీమగృధ్రముల
ఘాతకుదిరి దిగ్గనఁ బారతెంచు 900
బైరిల చప్పుళ్ల భ్రమసి రివ్వునను
బాదలగుళ్ల నిబ్బరముల దెలిసె
చలియించి పరతెంచుసాళ్వసంఘముల
నెలవెల్ల బరికించి నెగులునఁ బారు
వారణంబులఁ గని వణఁకుచుఁ గొదలు 905
దూరుబాల్ డేగలతోరంపురవళి
కలుకుచు నులుకుచు నన్యోన్యభీతి
కలకలార్భటుల నాకసము గంపింప
బరచు నానావర్ణపక్షిసంతతుల
నిరవందఁజూపుచు నేఁగుచున్నంత 910
సింధురగమనరాజీవదళాక్షి

గంధవాహాతనూజుఁ గనుఁగొని పలికె
నవసీకమూడు మల్లపై మిన్నుముట్టి
వివిధభూరుహలతావితతులఁ బొదలి
కనకనానామణికలితంబు నగుచు[1]
కనిపించుచున్న నగంబు పేరేమి?
యని విన్నవించిన యలినీలవేణి
ననురాగమునఁ జూచి యనిలజుం డనియె

—— గంధమాదనపర్వత వర్ణనము ——

తరలాక్షి గంధమాదన మనుపేరఁ
బరఁగిన శైలమిాపర్వతమహిమ
లెన్న శక్యంబె వాణీశునకైన
పన్నగేంద్రునకైన పల్లవపాణి
మందరగ్రావంబు మణికోటినగము
మందులగుబ్బలిమలయాచలంబు
హిమవల్లోచ్చయమును హేమభూధరము

---

1. కలిత నానామణికలితంబు లగుచు

సమదశారాగంబు సరుణాగోత్రంబు
సకలంకలీల నణకింపఁజాలి
సకలవస్తుచయంబు సకలభాగ్యములు
సకలసౌఖ్యంబులు సకలౌషధములు
సకలవైభవము లిచ్చుటఁ గల్గియుండు 930
ఒకవంక కిన్నరు లొకవంక దివిజు
లొకచక్కి గంధర్వు లొకట కింపురుషు
లొకతొంక యక్షేశు లొకచెంత సిద్ధు
లొకచోట గరుడులు నొకక్రేవమునులు
నమితమోదంబుల ననవరతంబు 935
సమధికక్రీడల సంచరింపుదురు
వనజాక్షి యిమ్మహావైఖరుల్ గొన్ని
గనుఁగొందు రమ్మని గడువడిఁ జనఁగఁ
గడురమ్యముగఁ గ్రొత్తగా ననలొత్తి
వడిజలకణములు వావ్లై [?] కురిసి 940
ఫలితపుష్పగుచ్ఛంబుల వ్రాలి
కొలకెదుపూఁదేనెతోఁగూడ [?] పక్వ
ఫలరసంబులఁ జాలుపైని వర్షించి

బలుకాల్వలై పారి పండువెన్నెలల
కువలయాధిప శిలాకోటులు గరగి 945
ప్రవహించి దుముకు నిర్ఝరములఁ గూడి
పచ్చరాచలువలపై నిండి యున్న
పచ్చికస్తురికెప్పలు లోనఁగొనుచు
సొంపైన వంకల సొలపు జవ్వాది
రొంపుల మీఁద నారూఢిగా దుమికి 950
పనుపడ నేరులై పారుచు తట్టు
పునుఁగున బొబ్బిల్లి పొలుపొందు వెదురు
గుములపై వడిసొచ్చి కుసుమపరాగ
సముదయంబుల మంచిశారదతతుల (తరుల)
పొంతఁగపురంపుప్రోవుల నెల్ల 955
వింతగాఁ గలయించి వెల్లువల్ బారి
కదురవ్య మగుతరంగములచే నలరి
చెడిదంబు లగుచు నొప్పెడుపుణ్యనదుల
నవగాహనముల నెయ్యమున గావించి
కవగూడి యువల వేడ్కలుమీరఁ జనఁగ 960
దివ్యకామణిచంద్రోపలగిరులు

సన్నుతికెక్కిన సాలము ల్గాఁగ
లలితవినూత్న పల్లవరసాలములు
పసమించు మణిసౌధపంక్తులుగాఁగ
ప్రాయూషపుష్పపల్లవకింశుకములు 965
భూరిమాణిక్యగోపురములుగాఁగ
పాలుపొందఁ బూచిన పొన్నభూజములు
బలుమగరాల యుప్పరిగెలుగాఁగ
నెంచ మొగ్గలదోల్చు నీపూలసిరులు
మంచిముత్యపు మేలు మచ్చులుగాఁగ 970
బహుసూనరమ్యచంపకమహీజములు
మహనీయ హేమధామంబులుగాఁగ
సిరు లుల్లసిల్లఁ బూచిన పొకరిండ్ల
పరసంపు చిత్తరుచవికెలుగాఁగ
ధర నొప్పుగురువింద ద్రాక్షపందిరులు 975
మెరపైన చెందోవల్ మేల్కట్లుగాఁగ
కొమరు చెన్నొందు వైకుంఠంబుపోలె
సముదగ్ర మాధవసంచార మగుచు
నిటలాక్షలోచనవిలయంబుఁబోలె

పటుసర్వమంగళాభ్యంచిత మగుచు 980
వారిజాసనునినివాసంబుపోలె
నారదశారదానందంబు దగుచు
పురుహూతపట్టణంబునుబోలి యెప్పుడు
నెరయు రంభాహారిణీయుతం బగుచు[1]
పురుడింపగ నయోధ్యఁబోలె శ్రీరామ 985
భరతలక్ష్మణకళాబంధురం బగుచు
పాలుపొందుద్వారకాపురమునుబోలె
బలభద్రహారిచక్రభాసురం బగుచు
కవిరాజకల్పితకావ్యంబుఁబోలె
నవరసాలంకారనైపుణ్యమగుచు 990
సతతకవిస్తుతఛందంబుఁబోలె
యతిగణవర్ణఫలాన్వితం బగుచు
రమణీయరత్నాకరంబునుబోలె
విమలాబ్జ బహుళరత్నవిలసితం బగుచు
ఘనరామరావణకదనంబు బోలె[2] 995

---

1. నెరయు రంభాప్సరోవిగ్ణతంబగుచు.
2. 4491 లో లేదు.

ఘనచరాధిపదైత్యవర్ణితం బగుచు
ఘోరమైన భారతయుద్ధంబుఁబోలె
గురుకర్ణభీష్మసంకులమును నగుచుఁ[1]
దనరారు గంధమాదనపర్వతంబు
చనవున కమలలోచనకుఁ జూపుచును 1000
పలుచనీహారసోపానమార్గమునను
నెలమితో డిన్నగా నెక్కిపోవుచును
మదగజగమనయామార్గంబునందుఁ
బొదలు తుమ్మెదలఁ జూపుచు వేగవేగ
మలయుక మిట్టతామరలు ద్రుంపుచును 1005
విలసిల్లు సంపఁగెవిరులు రాల్చుచును
వెలచంద్రఫలకముల్ విఱిచి వైచుచును
అసమానబింబఫలాళి దుల్చుచును
కుందకోరకముల గుంజివేయుచును
పొందైన చిలుకగుంపులను దోలుచును 1010
కలిమైన పోఁకబోదియలు గీటుచును
తొలఁగక బిగిచన్నుతూండ్ల ద్రెంచుచును

1. తా491- లోపము.

నలువు మీరిన లేఁతననలు గిల్లుచును[1]
సలలితసూనగుచ్ఛముల రువ్వుచును
పదరుచు కృష్ణపక్షములఁ దోలుచును 1015
కొదమసింగముల చెంతలకుఁ బోవుచును
చక్కనిఘనసారసైకతస్థలులఁ
ద్రొక్కుచు ననఁటుల తొలఁగ ద్రొబ్బుచును
పొల్చు నిమ్మలబిల్లుపొట్టలబిగువు
నిల్పుచు తాఁజెల్లె చెదర నూఁదుచును 1020
వరుణాబ్జములుతమ్మిహంసంఘముల
నురికింపుచును మది నుల్లాసమొంది
పతికేలువదలక పాంచాలపుత్రి
పతి నందఁబాయక జనవల్లభుండు
వింతస్థలంబుల వెదకి చూచుచును 1025
సంతోషచిత్తులై చన చన నెదుట
మునిసేవనమాన మాధవస్థాన
ఘనవాసనామోహకలితనవీన

---

1. పొలుపుమీరిన లేఁతపూవలు గిల్లుచును (1578)

ఫలపక్వపోత్రాన పావనాసూన
లలితవనాళీన లావణ్యమాన 1030
మానితగాంధర్వమానిని గాన
మానస్వనాధీన మార్గఫణీన
తాండవలసమాన పాసనిధాన
పాండురద్రుమవిటపస్థలోడ్డీన
కలకంఠముఖపతగవ్యాజమాన 1035
కలకలాకీర్ణలోకస్తూయమాన
సలలితశీతలచ్ఛాయాసమాన
విలసితం బగుకోన వేడ్కఁ లింపూన
కని మెచ్చి మెచ్చి యాకామినీమణికి [1]
ఘనవినోదంబులు గనుపించె వేగ 1040
పశ్చిమభాగంబుఁ బరికించి చూచి

సూర్యాస్తమయసమయము

యాశ్చర్యచిత్తుఁడై యనిలనందనుఁడు
కంచితాంబుజపాణి యలినీలవేణి

---

1 కని మెచ్చి మెచ్చియానందంబునను (ట)

పాంచాలపుత్రి నేర్పడఁజూచి పలికె
సలలితమృదుపాణి సైకతశ్రోణి 104[illegible]
తలిరాకుఁబోణి యాద్రౌపదీరమణి
తనదు వేడ్కల నెంత దవ్వు వచ్చితిమి
మనవివేకంబు నేమనవచ్చు సబల
తిలకించి పడమటిదిక్కు వీక్షింపు
నలినాక్షి ఘడియ యున్నది ప్రొద్దు గ్రుంక 1050

భీముండు ద్రౌపదితో ధర్మజాకడకుఁబోదమని చెప్పుట

నీయకార్యసూత్రత్త లెల్లఁ జూచుటకు
వేయిగన్నులు గలవేలుపువశమె!
తడవిందు నిలిచిన ధర్మనందనుఁడు
బడిబడి యుదటునఁ బొక్కి చింతించు[1]
నాబోఁడ నీబోఁడ నరనాయకునకుఁ 1055
ప్రేమవాత్సల్యంబు ప్రియమును గలదు
మముఁగాసి నినుఁగాసి నరనాథుఁ డెంత

1 బడి బడి యుదటున బొక్కి చింతించు (క)

ఘనమైన స్వప్నభయములఁ గలఁగుచున్నాఁడొ![1]
పోవలె పద మని పొసఁగఁ జేపట్టి
పావని మరలింపఁ బాంచాలి పలికె
సన్నుతాటోప! మీసంగడి రాఁగ 1060
నన్నియుఁ గనుఁగొంటి నభిలాషదీర
కలకంఠ శుకముఖ్యకలకలధ్వనులు
విలసిల్ల వీనుల విందుగా వింటి
సురుచిరదివ్య ప్రసూనవాసనలు
గరిమ నాఘ్రాణింపఁ గలిగె నీవలన 1065
పరిపక్వమాధుర్య ఫలవితానములు
పరు[illegible]షి రుచిగొని భక్షింపఁ గలిగె
సమ్మతి నొందితి చనుఁ దన నతఁడు

---

1 కష్టపడి యిచటికి గదముచున్నాఁడో
సొమ్మద్ది నున్నాఁడో యందుని భాష్య
అర్జునుం డిచటికి నరుదెంచె నేమి
దుర్జనుం డైనట్టి దుర్యోధనుండు
విదురుల్ దలఁచుచో రొయ్యంగ రా దరిని
నేర్పు గనుమ [illegible]. (క)

ద్రౌపది యమునల కేగుట

నెమ్మితోడుత గమనించు నవ్వేళ
బాలభానుప్రభాభాసితం బగుచు 1070
లాలితామోద విలాసంబు నగుచు
కమనీయకలితశృంగారంబు నగుచు
రమణ లోకైకవిరాజితం బగుచు
సముదితఘనతరాశ్చర్యంబు నగుచు
కోమరొందు జిగిబిగిఁ గులుకుచు నలరి 1075
వేయుదళంబులు వెలయుపద్మంబు

సౌగంధికము వచ్చి వారలకడఁ బడుట.

వాయువశంబున వడి నేఁగుదెంచి
వరసౌరభము దిశావలయంబునిండ
నిరుపురిసన్నిధి నెలమి వ్రాలినను
పన్నగాశనయాన పాంచాలతనయ 1080
కన్నులపండువు గ్గాఁగ వీక్షించి
గరిమతో దనముద్దుకరముల నెత్తి
పరసతోషమంకజంబుల నొత్తి

భావించి కాంచనపద్మంబుఁ గాంచి
పావనివదనంబు పరికించి గాంచి 1035
వామలోచన ఖిన్నవదనాబ్జ యగుచు
భీమసేనునిఁ జూచి ప్రియమునఁ బలికె
ధరణీశ కనకపద్మము గనుఁగొనిన

ద్రౌపది సౌగంధికములఁ గొన్నింటిఁ దెమ్మని భీముఁ గోరుట

నసుదార మదిలోన నాఁటవాటిల్లె
గరిమతో నివ్విరిఁ గైకొందుననిన 1090
పరస మున్నెవ్వరో సవరించినారు
పరులు ధరించిన ప్రసవసంఘములు
నారులకు ధరియింప యోగ్యముల్ గావు
వనవిహారమునకువచ్చు నవ్వేళ
చనువున ననుఁ బిల్చి సత్యప్రతిజ్ఞ 1095
నడుగు మిచ్చెద వని యంటిరి మీర
లడిగెద నిటువంటిహాటకాబ్జములు
గనుఁగొని యింద్రైనఁగలదేని తెమ్ము
ఘనత మీసత్యవాక్యము నిల్పుకొంచు
చేకొని మీర లిచ్చినవరంబునకు 1100

నాకోర్కె చెల్లించు నా ప్రాణనాథ
యీవన విహారమ్ము నిచ్చోటు పాసి
నే వచ్చునది చేసి నీపాదమాన
అన విని వ్రేఁకొ ముసిలసంవసుంచు
కనకాంగి పల్కులు కపురపుల్కు లగుచు 1105
మనమున నాట ధర్మతనూజుఁడితి
ఘనముగాఁ దలపోసి కామిని చూచి
కనువిచ్చి మోము వెక్కసముగాఁ జూచి
యనువుదిక్కు వీక్షించి యిట్లని పలికె
కలకంఠి కంటివే కమలబాంధవుఁడు 1110

ప్రేయసీప్రియుల సంవాదము

పాలుపొందు పశ్చిమాంభోనిధిఁ జేర
నిగులు గ్రమ్ముచు నున్న నీకాననంబు
సురదైత్యు లిచట పెచ్చుగ మెలంగుదురు
నారీశిరోమణి నను వంటి మేటి
వీరశేఖరు నీవు వేడిరి విపుడు 1115
ఇక్కు దప్పినవేళ నెంతేసి పనులు

సమ్మతి గాని విచారంబు లనక
కోరుట కొదువలేఁ గోరినయట్టి
కోరిక లేకున్న కొదువలో కొదువ
కటకటా సమయంబుగాని యీవేళ 1120

నిటువలె నడిగిన నేమనఁగలను
నిబిడాటవులయందు నిన్నుఁబోవిడిచి
యబల యేవిధమున నరుగుదు నేను
ప్రాణపర్యంతమౌ పనులయందైన
మానంబు పోకుండ మనవలె నండ్రు 1125

అటుపోవ నిట నెవ్వరైనను గలరె
యిట నున్న నటు పన నెవ్వ రున్నారు
ఇట నిల్తు నటఁ బోదు నేన యటన్న
పటుతరవిశ్వరూపంబును లేదు
తెగువ నిచ్చోటికిఁ దెప్పింతు నన్న 1130

మగువ యాకర్షణమంత్రంబు లేదు [1]

---

1 రహిమీర నిచ్చటికి రప్పింతు ననిన
మహిమ నాకర్షణమంత్రంబు లేదుగ (క)

మాయన్న చెంత నెమ్మది నిన్ను నిలిపి
పోయెదఁ దెచ్చెదఁ బ్రొద్దున లేచి
కనకాంగి సౌగంధికములు దేకున్న
పనుపడ నామోము పరికింపవలదు 1135

లోలాక్షి ముంగురులలో గాలి దూర్చి
నేలమూర్ఛము మాను మీనాక్షి యంత
చనుదెమ్ము పోదము జాగేల ననిన[1]
వనజదళాక్షి పావని కిట్టు లనియె
అనఘాత్మ నీవంటి యసహాయశూరు 1140
నినువంటి నెరజోదు నే వెదుకొనిన
కలవరపడి చేతగాని మానవుని
వలె దూరిపలుక నెవ్వరు చెప్పఁగలరు
మునుపు యిచ్చెద నని మొనసిన వేళ
వెనుకముందఱఁజూడ నీకధర్మంబె 1145

యాగుని మీకున్న యంతయు విన్న
కోపించుకోరల కొనసాగఁబోవు

1 చనుదెమ్ము పోదాము జాగేల యనిన (క)

ముల్లోకములఁ జూడ ముగుదలకోర్కెఁ
జెల్లించఁగలఁపెకశేఖరు లెవరు
నీవు చింతిల నేల? నెగులొంది నన్ను 1150
భావించి మాఁచి కోపము సేయ నేల?
విచ్చలవిడి పల్కు వేళలు వేరు
ఇచ్చోట బరికింప నెవ్వరు లేరు
ఇచ్చోట లే దను మిపుడె నీవెంట
వచ్చెద ననిన పావని యిట్లు పలికె 1155
నళినాయతాక్షి యెంతయు బాలకన్నఁ
బలుచఁగా ననుఁదూరి పలుకఁగ నగునె,
ఈయరణ్యమున నిన్నిరవొంద నిల్పి
పోయిన నపకీర్తిఁ బొందుదు నిజము;
కపివీర వెంట దోడ్కొని పోదు ననిన 1160
పసదప్పి కార్యంబు పైకొనివచ్చు;
ముందఱ చఱి వెన్క పులి పొంచియున్న
చందమాయెను! నీదుసౌఖ్యంబు రమణి;
కలఁగక నీవంటి కాంత యీబుద్ధి
దలఁచుట యిది యెల్ల దైవయోగంబు 1165

వామాక్షి చలపట్టి పదలవు మీఁద
నేమిగా నున్నదో తెలియంగరాదు,
నిను దూర నేమి నా నేరమె గాదె!
యన విని పాంచాలి యనిలజుఁ జూచి,
అమ్మక్క చెల్లి! యో యనిలతనూజ! 1170
ఇమ్మెయి ననుఁ దూరి యేల పల్కెదవు?
ధర్మనందను కీర్తి తప్పుండ వగుట
ధర్మశాస్త్రము లాడి తప్పరా దనుచు
మొరలు వెట్టుచు నుండు మొనసిన నెపుడు
విరులు గోరుట లవివేకమే నాథ! 1175
భీముఁ డాడినమాట బొంకె నటన్న
భూమి విశేషంబు పొంకుట గాదు
చెప్పఁగా నాసలు బెట్టుటకంటెఁ
గ్రక్కున లేదనఁ గలుగు పుణ్యంబు;
పట్టినప్రతిన సేపట్టునానైన 1180
గట్టిగా వదలని ఘనధైర్యశక్తి
పరువడిఁ గాక పదునాల్గులోకముల
పొరలుట చెల్లునే యుర్వీశచంద్ర!

అన విని చింతించి యనిలనందనుఁడు,
తనమదిలోఁ గొంత తపవు చింతించి, 1185
చలపట్టి వదలదు జలజాయతాక్షి
తొలఁగఁగూడదు బహుదుర్ఘటం బాయెఁ!
గొరగానిసంగతి గూడె నే నిట్లు
ఇరుకున జిక్కితి నే మనవచ్చుఁ!
గొనకొని తాఁజేసుకొన్నంత దాని 1190
యనుభవింపకతీర దజునకునైన,
గుణతుగా మెడఁజుట్టి కొన్నట్టిపాము
గరువక విడుచునే కటకటా యింక!
కావలిరై యింతి కడనుండ నెవరు?,
దేవప్రసూనము ద్దెచ్చువా రెవరు! 1195
వనజాతములఁజూపు వార లెవ్వారు!
అనుచు వితర్కించు నాసమయమున

— శారదాగమనము —

శ్రీకాంతుచరితముల్ తెలుగు వేడుకల *

---

* శ్రీకాంతుచరితలంబికనైభవమున (2421, 4502)

ప్రకటజంత్ర గాత్రముల బాడుచును
జడలు దూగంగ బొజ్జ చటింపుచుండ[1] 1200
వడిగ రుద్రాక్షావళము[2] లల్లాడ
కరకమండలనీరకణములు చింద
సరసిజాసనుసూతి చనుదెంచుటయును ;
గని పృథాసుతులు చక్కఁగ నెదురేఁగి
ఘనభక్తి మ్రొక్కి వేడ్కలను బూజించి, 1205
వినుతులు గావించి వినయముల్సేసి
జననాథసూనుఁ డాసంయమిఁ గనియెం
సురమునిరాజ భాసురరవితేజ

— నారద భీముల సంభాషణము —

పరమదయాస్వాంత పటుసత్త్వవంత
మునుపు దేవనమార్గమున వచ్చునపుడు 1210
వనజాతపాదికి వర మిచ్చినాఁడ
వినుమిందు బాసన యిప్పు డిటువంటి

---

1 జడలు దూగెడ బొజ్జ చటింపుచుండ (2421, 4502)
2 శావళము (2421, 4502)

పొంకమ్ముమిరిగోరి పొక్కుచున్నదియు
నివియున్న నెలవు లే నెంతయు నెఱుఁగ
వివరించి తొంటైన వెదకెద ననిన 1215
నెక్కడి కక్కడి కే నొక్కరుండ
నెక్కడ దెత్తునే పేసకంజములు
కడఁకతో నిచట నొక్కరుఁడు కాపున్న
గడియలోఁ దెచ్చెద కనకపద్మములు
అనఘాత్మ దీని కుపాయ మేమైన 1220
ననుపొందఁగా వేగ నానతిమ్మనిన
జలజసంభవసూతి జనపతిఁ జూచి
నలువొందఁ జిఱునవ్వు నవ్వి యిట్లనియె
ధరణీశ మీ కసాధ్యము లైనపనులు
కపర్ది సకలలోకములందుఁగలవె! 1225
వనజాక్షి చెంత కావలి యుండునట్టి
ఘనునిఁ జెప్పెదను నాకర్ణింపు మిపుడు
సన్నుతాటోపుఁడు చండవిక్రముఁడు

{ నారదుఁడు ఘటోత్కచుని సన్మానించి
కమలములఁ దెచ్చుటకుఁ బొమ్మనుట }

వరబాహాబలుఁడు దుర్వారశౌర్యుండు
తరణితేజుఁడు ఘటోత్కచుఁడు నీతనయుఁ 1230
డాతనిసాధింప నరయ నిందునిచి
పోరాదె తేరాదె భూరి పద్మములు
కమలంబు లన నెంత లోకము లన నెంత
నిమిషమాత్రము పట్టునే నీవు దలఁప
ద్రౌపదీరమణి సంతతపుణ్యశాలి 1235
సౌగంధికాది సూనములు గనిన
నాపదల్ సుధిల్లు నవనీతలేశ
యీపుష్పభోగికి హేమకంజములు
గొనివచ్చి మదిలోని కోర్కెలఁ దీర్పు
మనుచెంద్ర నీ వేగుమార్గంబునందు 1240

{ నారదుఁడు భీమునితో నతనికార్యము
సంజీగమహాత్ముఁడు సాధించునని తెల్పుట }

పవమానుఁ డాతఁడు నీకైనబంధువుఁడు
కలకంఠము లున్న క్రమముఁ జెప్పెదని

ఘనమునఁ దగుననుమానము ల్గాని
చను మని దేవతా సంయమిగడలె
అంతట గంధవాహాత్మజుం డధిక 1245

ఘటోత్కచుఁడు భీమునికడకు వచ్చుట

సంతోషచిత్తుఁడై సతిని లాలించి
యఖిలలోకభయంకరాకారమూర్తి*

---

* అఖిలలోకభయంకరాకారమూర్తి
శుభపుణ్యకీర్తి భాసురజయస్ఫూర్తి
కమనీయసకల రాక్షసచక్రవర్తి
సమదగ్రశత్రుసంచయసమవర్తి
ఘనశౌర్యధైర్య ప్రభావ ప్రతాప
కటులోగ్రదిక్పాలకద్రిదశ
ప్రకటవిద్యాధరగరుడగంధర్వ
యక్షకిన్నరసిద్ధహారిదశ్చంద్ర
రాక్షసాధిపవరబ్రహ్మరుద్రాది
లోకచతుర్దశలోకానపరత
[illegible] (క)

సముదగ్రశత్రుసంచయసమవర్తి
ఘనబలోద్దండ విక్రమకళాస్ఫూర్తి
తనతనూభవు ఘటోత్కచుఁ దలంచుటయు 1250
దలఁచినయంత నుద్దండప్రచండ
బలశౌర్యనిధి హిడింబానందనుండు
అట్టిట్టు త్రిజగంబు లల్లలనాడ
బెట్టుగా ప్రస్థానభేరి వేయించి
గగనచుంబి ప్రచండ గండభేరుండ 1255
ధగధగద్ధగితకేతనధాళధళ్య
నానాయుధోజ్జ్వలనవరత్నఖచిత
భూనుతదళచక్రభూరిపటోత్కటి
మహనీయఘంటికామార్తాండసదృశ
మహాంశుకాంచనకుంభ భాసురప్రకట 1260
పంచాననవ్యాఘ్ర భల్లూకశరభ
సంచయభయదోగ్రచర్మసంకలిత
వితతమనోవేగవిధజవనాశ్వ
శతసహస్రాంచితస్యందనం బెక్కి
యారదవముల్ వలుబడియాయుతోల్లదుర 1265

కరిఘట లోకకోటిగడలుకొనంగ
హరులు లెక్కల కెక్కువై పిక్కటిల్లఁ
దరుచుగా బలువీరసామంతప్రౌఢులును
తమకంబు బలము నుద్దండంబు చలము
గమకమై పెనఁగొన గడువడి నేఁగి. 1270
తల్లిదండ్రులకు వందనములు చేసి
మెల్లమెల్లన లేచి మిక్కిలి పొగడి
వడముడి వదనంబు వలనొప్పఁ జూచి
కడుమోహమున ఘటోత్కచుఁ డిట్లు పలికె
పనియేమి మాయయ్య! పనియేమి దేవ! 1275
పనియేమి భూపాల! పనియేమి స్వామి!
భోరున నాలోకబుద్ధి మన్నించు
చారణ గరుడఖేచరులఁ జెండుదునా!
హరిహయ వైశ్వానరాంతక నిరుతి
వరుణ వాయు కుబేర వామదేవాది 1280
ఘనదిశాధీశుల కట్టల్కఁబట్టి
కొని వత్తునో! భూపకుంజరావళుల
గొట్టుదునో! భూతకోటులనెల్ల

పట్టుదునో! దైత్యపతుల నెంతయును
చట్టలు చీల్తునో సర్పాధినాథు. 1285
ధట్టింతునో! చతుర్దశభువనముల
నట్టిట్టు చేతునో! యంబుధులెల్ల
చెట్టుగావింతునో! భీకరఘాతి
కురుబలంబుల నెల్ల కూల్తునో! లేక
వరబల్మి పట్టి కేవలయునో! యిటకు 1290
పని బల్కునందను పక్కునఁ జేర్చి
తనరు వేడుక వృకోదరుఁ డిట్లు లనియె

ద్రౌపదియొద్ద భీముఁడు ఘటోత్కచు నునిచి
సౌగంధికముల కరుగుట

ఓవీరశేఖర! యోరాక్షసనాథ!
ఓవిశ్వభీకర! యోయింకుమార!
వనవిహారముసకు వచ్చు నవ్వేళ 1295
వనజలోచనకు నేవర మిచ్చినాఁడ
పోఁడిమి నీటునంటి భూరిపద్మములు
వేడుంచు నుష్ణది వీతఖాళ్లవదన

ఆశీనమాట లే దనిన పాపంబు
పాడి దప్పుట రాజపంతంబుగాదు. 1300

నిన్నుఁ బంపగవచ్చు, నీచేత నేను;
నన్ను వేచినది యీనాళీకపాణి
యిదిగాక రణమున కరుగుటకంటె
వదనుమానము గాచు టది మిక్కుటంబు
నాపాటివాఁడవు, నాముద్దుపట్టి 1305
వాసికెక్కిన ధైర్యవరశౌర్యనిధివి
అచ్చెరువడి వీరా రలందఱు పొగడ [1]
తెచ్చెద జాముకు దివ్యసూనములు
కనకాంబుజము గోని కలకంఠి దోడ్క
జననాథుఁ డున్నయాస్థలమున కరుగు 1310
మని దానవాధీశు నక్కునఁ జేర్చి
కనకాంగి నెంతయుఁ గౌఁగిట నలమి
పోయివచ్చెద నని భుజ మప్పళించి

1 ఇప్పుట నీవుందు మే నేఁగి వేగఁ
దెచ్చెద జాముకో దివ్యసూనములు (క).

వాయువేగంబున వాయుజుఁ డరిగె.
అనిలజుం డరిగిన నాఘటోత్కచుండు[1]   1315
మొనసేయ కున్నను మోసం బటంచుఁ
దనబలంబుల నెల్లఁ దగవేఁడు వేడ్కఁ
గొనఁగొని యష్టదిక్కుల బారు లేర్చి
పలుదిక్కులందు నెంతయు సౌవర్ణికల
పొలుపొంద గోపురంబులు పెట్టి రమణి.   1320
శోకపావరింటిలో నుంచి తా నొక్క
నికటదేశంబున నిలిచి కాపుండె
అంతట పాంచాలి యనిలజుఁ దలఁచి

— ద్రౌపది సంతాపము —

ఎంతయుఁ దల యూఁచి యిది చిత్ర మను
మనమునఁ గడు ననుమానంబుఁ బొడమి.   1325
తనలోన తాను నెంతయుఁ జింత నొంది
జనపతి వల దని చాటిచెప్పినను

1. భీముఁ డేఁగిన హిడింబీనందనుండు
వేసరి యుండుటం దిది పోవ మనుచు (క).

వినసైతి నే నింత పేఁడి నైతి
వనవిహారం బేల వచ్చితి! వచ్చి
కనకకంజము నేల కాంచితి! గాంచి. 1830

పదరి నే నెందుకు పట్టినపట్టు
వదలక పనిచితి వాయునందనుని!
మించిన నామాట మీఱంగ లేక
వెంచేసె నొంటిగా విపినభూములకు! *
కరమర్థి సౌగంధికము లున్న నెలవు. 1835

తెలుఁగున నెఱుఁగదో యేకార్య మగునా!
అకట సిగ్గు లేదాయె! యయ్యయ్యో!
నా సరివారిలో నగుబాటు గలిగె
నెలయ పెద్దలబుద్ధి వినక నే వచ్చు
ఫల మెల్ల చేకేత ఫలియించె నిపుడు. 1840

పతి నంపి యెంత పాపంబు గట్టుకొంటి!
మితిలేని యపకీర్తి మెడఁగట్టుకొంటి!

---

* పొచ్చుగ నాతోర్పు మీరంగ లేక
విశ్వసి యొంటిగా విపినభూములకు (క).

రాముని మాయాకురంగంబు జొనిపి
కామిని నెడబాపుకపటి నే నిపుడు
భూమిజాకు నెడబాపె భూరిపంకజము. 1345
వమికార్యం బానొ యిటులఁగరా దింక
తపరాక ధర్మనందనుఁ డిది విన్న
ననుదూరు, నిందించు, నామీఁద నలుగు
నని విలపించు న య్యంభోజముఖిని
గనుఁగొని యాఘటోత్కచుఁ డిట్లు పలికె. 1350
అమ్మ! నీ వీపని కడల నేమిటికి!
నెమ్మది నిదె వచ్చు నీప్రాణవిభుఁడు
ఆవీరశేఖరు నామహాబలుని
దేవదానవకోట్లు దృష్టింపఁగలరె!
అటుగాక వేరొకటైన నాకాజ్ఞ 1355
కుటిలంబు చేత నీపదములకడకు
పరలోక సురలోక నాకలోకములఁ
దిరముగ నిప్పుడె తెప్పింతుఁ జూడు
గొనిపోని యిటువంటికొడుకు గల్గఁగను
విడువమ్మ నీ కేల విచారపు భయంబు. 1360

అన విని పాంచాలి యసురేశుమోము
గనుఁగొని గద్గదకంఠయై పలికె
మాయన్న! హైతేయమండలాధీశ!
మాయయ్య నెకరోధ మిక్కిలి నీవు
విలుకాండ్ర మేటివి వీరశేఖరుఁడ 1365
వలఘుతరోగ్రమాయాప్రవీణుఁడవు
అసహాయశూరుండ వని యెఱుంగుదును
పాసఁగ నీశౌర్య మిప్పుడు గానవచ్చె!
నేకాకియై భీముఁ డేఁగు నవ్వేళ
ప్రాకట చతురంగబలములఁ గూడి. 1370
నిచ్చట నీ వుండు టిది ధర్మ మగునె!
హెచ్చైన రథికుల నిటఁ గాపుఁ బెట్టి
చనరాదె నీవు నీజనకుని వెంట!
చేనవరి వగుచు నిచ్చటను నీ వున్న
దనుజవీరులనైనఁ దగ నంపవలదె! 1375
వనవీథియందు నెవ్వరు లేనిచోట
దిద్ది మీసము దుష్టు దిగ్గన లేచి

గర్జించితే నేమి కార్యసాధనము! *
అక్కడ వడముడి యహితులచేత
చిక్కి నొచ్చిన నేమి సేయఁగవచ్చు. 1380

నటుమీఁద నీదుసాహసము నీబాణ
పటలంబు నీభుజాబలము మాకేల!
పొలసినపిమ్మట బోయి వీరాయయ్య
కొలఁదిర్చిరా మది గోరితివేమొ!
అని పల్కి విని విన్నయై తలవాంచి. 1385

కనకాంగితో ఘటోత్కచుఁ డిట్లు పలికె
నాతల్లి! యింత చింత గలంగనేల?
నాతాత్మజం డాహవమునఁ జిక్కినను
పగలు చుక్కలురాలు పద్మబాంధవుఁడు
తొగలరాయఁడు తప్పుత్రోవ నేఁగుదురు. 1390

పొగలు లోకాలోకములు బెగ్గడిల్లు
గగనోర్వ్యాల్లాడు కమలజాండములు
పటుపటపగులు సప్తపయోధు లింకు

* గర్జించినవి నేమి కార్యసాధకము (త)

శతపత్రశయన శర్వ బ్రహ్మలకును
వశమె నెన్మనముల వణఁకు వాఁడిల్లు. 1395
నశపతిమాత్రుఁడే ననుగన్నతండ్రి!
గతి దప్పి వేతోకశాక్యమానేని
సుతు నన్నుఁ జాల్కాఁగాఁ జూడంగ వలదు
బ్రహ్మాండభాండముల్ పగులఁగొట్టెడును
బ్రహ్మరుద్రాదుల బంధించి వైతు. 1400
వాలాయమునను నవనిధానములును
గాలింతు సకలలోకములు శోధింతు
కడి గొందు గులమహోగ్రాపస్పాఘముల
మఱియుంచెదను గ్రహమండలినెల్ల
భూవరు వెత్తు మద్భుజశక్తి నీవు. 1405
భావించి చూడుము పాంచాలతనయ!
నన్ను నాబల్మి నెంతయు నెఱుంగకను
కన్నతల్లివి గాన కారు లాడితివి
జనని యిందుల కేమి సంతోష మాయె
విను మింత నాకనితి విన్నవించెదను. 1410
వనలోకి యివ్వేట నను నిల్పి చనిన

జనపతి యుంచు నచ్చట నుండ కేను
యతని యానతి మీఱి యరిగితినేని
యతివరో! స్వామి భృత్యన్యాయ మగునె?[1]
మాయయ్య యపహాస్యమహితశౌర్యంబు. 1415

మాయయ్య యత్యంతసాహసధనుండు
దేవప్రసూనము ల్దెచ్చి యిమ్మనుచు
నావీరు నొక్కని యడిగితి వీవు
యతఁడు దాఁ దెచ్చెద నని మమ్ము నెల్ల
చతురోక్తి మెఱసి యిచ్చట నిల్పి చనియె 1420

నాతని కేసహాయంబుఁ బంచినను
నాతండ్రికిని ప్రతిజ్ఞాభంగ మౌను[2]

---

1 యితరుఁడా స్వామి భృత్యన్యాయ మగునె (ట).

2 అసురేంద్రు గొట్టెద నగ్నిఁ బెట్టెదను
శమను మట్టెదను పుణ్యజనుని మొట్టెదను
వరుణుని తెంచెద వాయు నొంచెదను
హరవాహు హరి మహాసేను వరించెదను
[illegible] నక్షత్రవిధానములు

నమ్మను నీమనోవల్లభుఁ బిల్వ
తెచ్చి నీవెంపక చేసనూనములు 1425
అనుమాన మిక మాను మనిన పాంచాలి
దనుజకీసని జూచి తలఁచూచి కలికె

గాలిచిచి సకలసాక్షిముల నెరిఁగి
కడిగొంచు కులతగ్రహాచారములు
మడియుంటు గ్రహాచారమునకు నెల్ల
భూపతుచేవి సమ్మతమున నీకె
ఖ్యాపించి చూడుము పాంచాలితనయ
నన్ను సాక్ష్యాతి నెంతయు నెఱుంగగను
కన్నతల్లివిగాన కాదులాడితివి
జనని యెందుల కేమి సంతోషమాయె
ఇను మిక నొకరితి విన్నవించెదను
ననుఁ జేరఁ బిలచి యెంతయు గారవించి
కనికరంబున గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి
తనయ భద్రం బని తడయక లేఁగ
యదిగాక నిజనార్క్ర యనుమాన మెందని
వదిలించి చెప్పెద వినుము నంతోషమున (౨)

అన్న సంగరశూర హాసుకుమార
చిన్నన్న నా కిన్ని చెప్ప నేమిటికి
అపజయశకునంబు లయ్యెడి నిపుడు 1430
విపరీతములు పుట్టె విశపీక్షయందు
మది తల్లడము నొందె మక్కువ దొలఁగె
నిదె చూడు మెడమక న్నిగగొట్టెడిని
నాపతి నాదాత నాపట్టుఁగొమ్మ
నాపెన్నిధానంబు నాప్రాణవిభుఁడు 1435
నాకూర్పుచెలికాఁడు నాకొంగుపసిఁడి
నాకోర్కెచెల్లించు నాకూర్మిమగఁడు
భీముఁడు రిపురాజభీముఁడు సుగుణ
ధాముఁడు పటుబలోద్దాముఁడు ఘనుఁడు
ఆయుధహీనుఁడై యడలుచు సర్వ 1440
కాయమంతయు నంపగమి గాఁడి వెడలి
పచ్చిగాయంబుల బహుళరక్తములు
విచ్చలవిడిఁ జార వెక్కసపడుచు
పొదరుచు వదరుచు బొబ్బరించుచును
నెదుట నిలిచెల రేఁగాడి నిపుడు 1445

అని యని వగచి హా యని విలపించు
ననఁబోణి గాంచి దానవనాథుఁ డనియె
వెరవకు మాతల్లి! వెరవకుమమ్మ!
వెరపు నీ కేటికి వికచాబ్జవదన!
రహిదూరదృష్టి పరాక్రమణములు
మహితమాయోపాయమర్మకర్మములు 1450
వరుస ననాగతవర్తమానములు
కరతలామలకముల్ కలకంఠి నాకు
న న్నెఱుంగక యుండ ననుఁగన్నతండ్రి
కెన్ని బాధకములు ఏటికి వచ్చు?
నపజయశమనంబు లయినవి యెల్ల 1455
చపలాక్షి మనకు విజయ మని తలఁపు

ఘటోత్కచుని సాంత్వనము

ఇంతుల కెదమఱ స్నిగమొత్తినను
నెంతయు శుభమగు నిందుబింబాస్య
కొత్తగాయంబులఁ గుందుచు విభుఁడు[1]

---

1 కొత్తగాయములతో కొరుకుచు విభుఁడు
మాత్రి విభ్నవయత్నం బంటనది వివరము

హార్తి నిల్చిన యట్టు లైనది వినుము 1460
కలితమౌ సౌగంధికప్రసూనములు
వెలది వేగమె దెచ్చి వేడ్క నీ కిచ్చు
నమ్ము నావచనముల్ నాళీకపాణి
సమ్మతి నొందుము చలియింపవలదు
సతికి నెంతయు మనోజయము గల్గినను 1465
పతికి నంతటిబాహుబలశక్తి గలదు
తిరమొంద నీదుపాతివ్రత్యమహిమ
పరమదీక్షాయుక్త పాండుసూనులకు

యదువంశకలిత క్షీరాబ్ధిచంద్రుండు
పరమదయాళుండు భక్తవత్సలుఁడు
కరిరాజవరదుండు కపటనాటకుఁడు
భవరోగవైద్యుఁ డాపద్బాంధవుండు
రవికోటితేజుఁ డార్తశరణ్యమూర్తి
మన్మథజనకుండు మదవిభేదనుఁడు
చిన్మయుం డాదిలక్ష్మీనాయకుండు
కరుణతో మనపాల గలుగ నన్నార్థ
సరసిజానన యశోజయ మేలు కల్గు (త).

వని యొక్క రథముపై యబ్జాక్షు నునిచి
కనకపంకేజంబు గైకొని వేగ 1470
చటనొప్ప బదరికావనమార్గమునను
బలములతోడ నిబ్బరమునఁ జనియె

సూర్యాస్త్రసముద్భవము

తను ప్రయోగింప నుద్దండత వెడలి
దనుజవీరులనెల్లఁ దగఁ దునుమాడి
ఘనరక్తయుక్తమై గ్రక్కున మరలి[1] 1475
చనువున పక్షిరాజరాశి యనెడి
చెలువంపు టారలోనఁ జేరు కంజాక్షు
సలలితంబగుదివ్యచక్రమునంగ
నరయ మహానటుం దనువీరముష్టి
దురమునఁ బరువల్గి త్రొక్కునవ్వేళ 1480
వలరుచు సమయకంజాక్షువాయించు*

---

1 ఘనతరరక్తసంకలితమై మరలి (క)

* ప్రతిలేని నాథునాబలశక్తిపొందు
నుతులకు వర్ణింప శోధ్యమ్ముగాక

పలుమఱు నిటువంటిపలుకులె నిత్య
పలుకను విలసింప వనజాతపాణి
యని కోటిచండమార్తాండసంకాశ
ఘనతరమాణిక్యఖచితసంకలిత
కనకదివ్యమకుటంబు ఘనకాంతి పాద
వనజాతములు సోక వరభయభక్తిఁ
బ్రణమిల్లి లేచినఁ బటుబలాధిపుని
రణరంగవిజయుని రాక్షసాధిపుని
కనుఁగొని పాంచాలి కడువిడి తాఁ
యనుపొంద దీవించి యతని కిట్లనియె
వనజేంద్ర నిటువంటి కనరాని దుండఁగను
మనసులో నా కనుమాన మేటికిని
యనుపమలక్ష్మి కటాక్షంబు గలుగ
వడవడి మఱియెంతభయము నాకేల
పంకజంబులకు నే పతి నంపినట్టి
యపకీర్తి దక్కె నెంతయుంగాని!
విజయీశములకు నే నెరువలేదన్న
యని పల్కి తనమదియుకలం వారించి
తనకౌఁగిటిలక్ష్మిగతి యున్నయంత
తన ప్రయోగింప మద్దందడ వెడలి (క)

తెలుపైనబంగారు తేగంటి యనఁగ
వినుఁడాడుదాప్రకాశితవైఖరులఁ
వనరు పంకజబాంధవుఁ డస్తమించె!
గరిమెతో ఫణిరాజకన్యకల్వేగ 1485
గుఱుతైన బుజ్జటి ప్రొవ్వులు బూని
సరసైన యస్తాద్రిపై నెక్కి నిక్కి
సురకామినులమీఁద మాఱ్కులు నిలిపి
నెయ్యముల్ మనమున నివ్వటిల్లంగ 1490
నురగకన్యలమీఁద నొగి జలకేగి
కరమర్థి దేవతాకమలలోచనలు
మురియుచు రతనంపు మొరిబిల ముంచి
గురుతుగా నించినకుంకుమో యనఁగ
సదలక దట్టమై సాంధ్యరాగంబు 1495
పడమటిదిక్కెల్ల ప్రభవించి మించె
వెడవిల్తుఁ డెంతయు వేట్కఁ గంజిల్ల
వడి పాంథులో సురవర్గంబుమీఁద
విలసిల్లు రసదాళి విల్లెక్కువెట్టి
తాలఁగక నేసిన తుది మిన్నుదాఁకి 1500

మొనలు జిక్కకయున్న మొల్లబాణంబు
లనఁ జొల్పె తారక లాకాశవీథి
రమణీయగిరిగహ్వరంబులు వెడలి
గమకమై చరుభల్లుకంబు లనంగ
గరుడవాహనుమీఁదఁ గదుదండు వెడలి 1505
పరతెంచు రాక్షసబలము లనంగ[1]
వనిలునిఁ దార్కొన నధిక వేగమున
కనలుచు చను ఘనాఘనము లనంగ
తనర నెల్లెడల తానయ్యె నిండి
కనుపించు హరిదేవకాంతు లనంగ 1510
భూనభోభాగముల్ పూర్ణమై కవిసి[2]
కానఁగానఁగ మించె కటికిచీఁకటులు

చంద్రోదయవర్ణనము

ఆసమయంబున యామినీరమణి
భాసిల్లు హరిపదపద్మావధూటి

---

1 అలఘుఘనకులవాండకరండభూరి
కలితాంధకారదిక్కస్తూరి యనఁగ (క)
2 భూనభోభాగసంపూర్ణమై కవిసి (గ)

కరుడు మీఱఁగ మంగళార్తులుపెట్టి 1515
పరఁగ నెత్తిన వెండిపళ్లెర మనఁగ
కలితమౌ పడియాడుకళలఁ జెన్నొంది
తొలిదిక్కు నడుగొంచె తుహినకరుండు
అలరుచు చందురుం డనుమాంత్రికుండు
మలయుచు దిశ లన్ని మంత్రించి కట్టి 1520
తగ నంధకారభూతంబుల దరిమి
పొగడొందఁ జల్లు విభూతి యనంగ
పొసఁగ నభోలక్ష్మి భూకాంతమీఁద
గపటుదీరగ నించు కర్పూర మనఁగ
మునుల నెల్లను దేవమునులఁ గావించి 1525
వనధు లెల్లను క్షీరవారిధుల్ జేసి
భూజాతములఁ గల్పభూజముల్ సేసి
రాజవర్యుల బలరాములఁ జేసి
నదుల నెల్లను దేవనదులు గావించి
వరలక సతులవా గ్వనితలఁ జేసి 1530
యులరుపతుల రాజహంసలఁ జేసి
కలుభృంగంబులను సింగములఁ గావించి

కడిమి విద్యలఁజూపుగారడసాని[1]
నడుమున చంద్రికాపై ఖరు ల్వెలసె[2]

---

1 (1) కడిమి విద్యలు జూపుచు గారడీగాని
(2) కడిమి వి[ద్య]ల చూపుగారడసాని
(3) కడిమివిద్యలు జూపుగారడసాని

2 పసిడి చాదరములనిపుడుకెల్ల నవ్వ
ధరణిధరములనుగాజులరాశిగరల
తరుశైల యుతముల భూతలము సహింప
లలితరాజసముల కల్పకము సెగ్గింప
కరము త్రి విధముల గంగను నొసగింప
తరుణులెల్లను గారవము జాల్కొనేయు
ఘోషముల హంసల గదుముచు దిరుగ
మృగముల సింగంబు మీరాదడ దండెత్త
కమలాప్తుడు కమలాంక కమలసంభవులు
మమతతో సతుల నేమరకుండ చేయు
కడు గారడియా మహాగారడసాని
నడుమున చంద్రికాపై ఖరుడ్ వెలసె

మలయపవమానవర్ణనము

మలయాద్రి చెంత నెమ్మి నుద్భవించి 1535
పొలుపొందు మల్లెపూఁదోఁట్టల దారలి
మొనయు పూఁదేనియ యుగ్గుల చెరిగి
పసపడ నునుమంచు బాల సీపేరి
వరుస నానాసూనవాసన లాని
శతజాకరముల ముచ్చట నోలలాడి[1] 1540
కపురంపుఁదిన్నెలఁ గడుపినోడించి
విపులమౌ చందనవృక్షంబు లెక్కి
రయిగి కల్పలతలతో నుయ్యాల లూగి
బిగిబించు తేటతేజి నెక్కి నిక్కి[2]
పంచధారాగతు లుపన్యసింపఁజేను 1545
వంచల నంచల నటు దువాళించి
చెలఁగుచు నాకవీథి చేవాగె వదలి
తొలఁగనీక కుదించి దుమికించుకొనుచు

---

1 పరములయందు ముచ్చట నోలలాడి
2 బిగియించు తేడి తేజి నెక్కి నిక్కి

వలనొప్ప మేటి రేవంతుని లీల[1]
మలయుచుఁ జనుదెంచె మలయానిలుండు. 1550
అంతకుమున్నె యయ్యనిలనందనుఁడు
సంతోషచిత్తుఁడై చన చన నెదుట
పాఠీనకర్కట బహుజలగ్రాహ

కాసారవర్ణనము

శాఠీన కచ్ఛప కమఠాళిఘోర
వారిభేక భేకీ మహోధురీఘోర 1555
కరిభీమ తిమితిమింగిలారావ
కోలాహలంబునై కొమరొందుదాని
వాళిదరుల్మించి యరుదెంచుదాని

---

1 యంతట నంతట నాగి నిల్చుచును
పొంతట చొప్పుటంబులు త్రేడెములును
నంచల నంచల నటు దుమాళించి
చెలరేఁచు నొక వీథి చేవాగె నదలి
తొలఁగక కిఱరించి మమికించుకొనుచు
వలనొప్పు మేటిరే వంతునిలీల (క)

వలఁగొనియున్న శైవాలజాలంబు
లలితమౌ వేణీవిలాసంబు గాఁగ 1560
పొలుపొందు వికసితపుండరీకంబు
కలితమౌ వదనవికాసంబు గాఁగ
కలికి నిగ్గుల నల్లకలువలరేకులు
తళుకులు గుల్కు నేత్రంబులు గాఁగ
వలనొప్పు రంజిల్లు వలముఁగిరిను 1565
కళల రాజిల్లెడు కంఠంబు గాఁగ
నలువొందు మృదుల మృణాలవైఖరుల
బలురమ్యమై యొప్పు బాహువుల్ గాఁగ
నరుదుగా వికసించు నరుణాంబుజములు
గరిమ శోభిల్లెడు కరములు గాఁగ 1570
కర మొప్పు నలరు పంకజకోరకములు
పరసంపుబిగి వాఁడిచన్నులు గాఁగ
నందమై మెలఁగెడి యావర్తసరణి
పొందుగా నలరారు పొక్కిలి గాఁగ
నారూఢసలిలవేదండతుండములు 1575
తోరంపు మెరుగు పెందొడలును గాఁగ

సంచితం బగు మన్నయాఁకచ్ఛదములు
మించులు దళుకించు మిఱుఁగాళ్లు గాఁగ
వలపుచు చెలయు ముక్తాబ్జపత్రములు
పలుచని కోమలపదములు గాఁగ 1560

సనయంబు విహరించుహంససంగతులు
వసుపుమీఱిన మందయానంబు గాఁగ
పవనవిధూతపుష్పపరాగమహిమ
రవణమౌ చిత్రాంబకంబులు గాఁగ
పరఁగు కళానదీప్రాంతంబుఁ జేరి 1565

వెరవున సంధ్యాదివిధు లాచరించి
పంతంబు నుదుట నిబ్బరము నగ్గలము
నంతకు నంతకు నధికంబు గాఁగ[1]

---

1 అంతకు మున్నె యయ్యనిలనందనుఁడు
కొంత వ్వడుదెంచి కొల నటు గాంచి
స్నానంబు గావించి సంధ్యాదివిధులు
భూనుతంబుగ సల్పిఁ జోరున కదలి
పంతంబు నుదుట నిబ్బరము నగ్గలము

శ్రీమారుతిప్రయాణము; ఆతఁడు శంఖమును బూరించుట.

మలయుచు చనుచున్న మార్గంబునందు
పులులతోఁ గలఁబట్టి పులులను మోఁది 1590
కరికుండములఁ బూని కరులను జదిపి
హరిజాలము లమర్చి హరుల మర్దించి
శరభసంఘంబుల చక్కఁగావించి
కరకరి బలుపన్నగంబుల మోఁది
ననువొందఁగా నట్టహాసంబు చేసి 1595
ఘనశైలజాలము ల్గంతులుగొనుచు
పొసఁగ మహానదు ల్వొంగి లంఘించి
మసలక గహనము ల్మరి చౌకళించి
తనపాదయుగళంబు తాకినతరుల
కనగ నెట్టటు చోఁప కట్టుగాఁ బడఁగ 1600
చరణఘాతల గండశైలముల్ పెకలి
కరమర్థి ఘొంగసి యాకాశంబు గప్ప

వంత కంటకు భూతి యధికమై మించి
తనశౌర్యలక్ష్మి యెంతయుఁ బొదువడఁగ

వరవేగసంఘాతవాతజాలములు
పొరిగి జంతువు లెల్ల సుడిగొని తిరుగ
యలవైనతేయుని యనువు జెన్నొంప 1605
ఎలమి మహోద్ధతి నేఁగుచు నుండి
గరుడకిన్నరయక్షగణము ఘోషిల్ల
గిరులెల్ల నురుల మిక్కిలి దిక్కు లవియ
ధారుణి గంపింపఁ దరువులు పెకల
భోరున శంఖంబుఁ బూరించుటయును 1610
పిడుగుమ్రోఁతలఁబోలు భెడిదంపురవము

ఆంజనేయుఁడు శంఖారావమును విని లేచుట

కడువడి విని లేచి కపినాయకుండు
వడముడి శంఖారవం బిది యనుచు
తడయక యంత నుదగ్రతఁ జూచి[1]
యతఁడు వచ్చినకార్య మంతయు నెఱిఁగి 1615
అతనిభుజాబలం బతనిశౌర్యంబు
దెలిసి పద్మము లున్న తెఱఁగెల్లఁ జెప్ప

1 తడయక చింతయుఁదా విచారించి

వలయము వటించు జవంబున లేచి
మహదేశుఁ దేశించుమార్గంబునందు
నొసఁగ కన్నులు మూసి యోగి నోరు వెరచి 1620
పలుమఱు నఱచుచు బయలు బ్రాకుచును
తలవడ కింపుచు దగ్గుచు నిలిచి
పలువిడి రోజుచుఁ బడియుండె నవట

---

1 అతిశయంబున జను సాధువేసు
గలిమొల్ల మూర్ఖ తా గన్నుల్లై తెఱచి
యంతరంగంబున నాంజనేయుండు
గొంత చింతించి చేగురుమఱిగొని
తనవ వైరాగివధ్ని తగ బ్రాకించి
నొసర కన్నులుమూసి నొగి నోరు జెఱచి
తెడవృకద్దమునడి తెలి లేవటుల
కరచరణాదులు కదలింపలేక
నును దును రాకిపి నిల్చాక్కులతోడ
బునవెట్టుదును లోదుగొందవందనమున
మూర్ఛను బొలుమాచు మునుముడుచుఁ గొరలి
పెల్లుచు వదలుచు కొరయు నన్నంత. (శ)

అలఘుబలోద్దండుఁ డాంజనేయుండు
ఆపాండుసుతుఁ డడ్డమాఁగఁగ లేక[1]

భీమునకు హనుమంతుఁడు కానుపించుట

నేపున జనుదెంచు నెలమి గన్గొనక
నడలుచు వణకుచు నడచుచు నిట్లు
బడియున్న వానరు భావించి చూచి
కరుణాకటాక్షము ఘనునిపై నునిచి
పొరిపొరి మేనెల్ల పులకి వాచుచును 1630
వెరవకు మని చేరి వెన్ను చే జరచి
యురుమైల నడలించి యిట్లని పలికె[2]

భీమహనుమంతుల సంవాదము

అనఘాత్మ! నీ వెవ్వరయ్య! యిచ్చోట
కనుమూసి పడియున్న కారణం బేమి

---

1 (a) ఆపాండుసుతు దడ్డ మాగెయుం లేక (ప)
(b) ఆపాండుసుతు దడ్డమాజ్ఞ యుం లేక (త)
2 (a) యురవాద వదలించి యిట్లని పలికె (క)
(b) యురుమందగా హెచ్చరించి యిట్లనియె (త)

మేఁటిసీకుమాచర్య! మిక్కిలి నీకు 1635
ఈదైన్య మీభయం బేటికిఁ గల్గె!
అదిగాక శతపృక్షవైరి పై నింక
గాదన వస్తువు లేమిగోరెద పిలుము
పనిఁబూని శేవచ్చు పయనంబు మాని
గొనకాని నిను గనుంగొనినది మొదలు 1640
మాయన్న నీమీఁద మమత పుట్టినది[1]
యీయున్న విధము నీవింతయుఁ దెలుపు
మని సారె సారెకు నుపలించి పిలువ
వినియును నొక్కింత వినని చందమునఁ
గనియును లేశంబు గనని మార్గమున 1645
తనదానె ప్రక్కలు తలగిరిగొనుచు
విప్పగా రెప్పలు విప్పించి నవ్వి
తప్పి త్రాలినదాడు ద్రాక్ష సిక్కించి
పెదవులు నట్టిట్టు పెట్టుగాఁ జివరి
పదరిచిందులు ద్రొక్కి పం ష్ణాగులాడ 1650

---

1 మాయన్న నీమీఁద మక్కువుగ్గడిని (క. ఖ.)

వలపు తేఁ జూచి యలుకుచు కీఁచు[1]
పలుకుల నిట్లనుపాండునందనుని
నీ వెవ్వరో యయ్య నీకుఁ బే రేమి?
యేవస్తువులకు నీ వేఁగుదెంచితివి?
గరిమతో నీపేరు గనుఁగొన్న యప్పుడె 1655

పొరిబి నాతమ్మునిఁ జూచిన ట్లాయె;
నింతింత యని మది నెన్నంగరాని
సంతోష మందితి జనపాలచంద్ర!
బడలి కెల్లను దీరె భయములు దారె
నడలు దైన్యము మాసె నాఁకలి పాసె 1660

తత్తరంబు దొలంగె తాల్మి చెలంగె
చిత్తంబు జిగురించె చెలువంబు మించె
తపమెల్ల ఫలియించె ధన్యుండనైతి
నృపచంద్ర! దైవంబు నినుఁ జూపె మాకు
మేదినీవల్లభ మీస్వరూపంబు 1665
నాదిగర్భేశ్వరువట్లు గన్పించె

1 కీచు, పలుకుల నిట్లను (ట. క.)

పలకొప్పఁగా చక్రవర్తిచిహ్నములు
తొలఁగక నీయందు దోఁచుచున్నవియు
నిక్కముగఁ గల్గి నీ వెవ్వఁడ వేక
ని న్నగపంక్తుల నియమకార్యముల 1670
జడియక యానికిసముయుంబునఁడు
కడు నొంటిగాఁ జన కారణం బేమి?
నీరాజసంబును నినుఁ జూడలేక
యీకీర్తి బహుపువా రెవ్వరు నిన్ను[1]
మనుజాధినాయక మముఁబోంట్లకైన 1675
నిను గనుఁగొన్నను నెనపు బట్టెడిని
తెలియంగ నిది దొడ్డదేవతాభూమి
మలసి మాఁదిన నీవు మానవరూపు
చండపంచానన శరభశార్దూల
గండభేరుండము ల్గల వెల్లయెడల; 1680

---

1 నిత్తర యొకష్ట ర ఇన్నిచిడు
చిత్తావధానిశై చెవియుగ్గి వినుఁ.

... ...

ధారుణి పిర్ధయబాహ్యాలగుచు (ఈ)

నదిగాక యక్షవిద్యాధరామరులు
కాదనక నినుఁ గన్నఁ గొట్టి చంపెదరు;
చనవల దోయన్న చన దనర్గాదు
ఘనుఁడవు నీచేతఁ గానిది లేదు
నీవు వచ్చినపని నిక్కంబు పలుకు 1685
నావిధం బెఱిఁగింతు నరనాథ యనిన
తనజనకునిపేరు తనయున్నపేరు
తనపేరు తనసహోదరులపేరులును
వినయమార్గంబున వేర్వేరఁ దెలిపి
వనితయుఁ దానును వనికి వచ్చుటయు 1690
కనకకంజము గాంచి కాంత వేడుటయు
వనువొందఁ దెచ్చెద నని పల్కి చనుట
పూసగ్రుచ్చినయట్లు పొసఁగఁ దెల్పుటయు
వేసాలవానరవీరుఁ డిట్లనియె
ధరణీశ; పాండునందనులకుఁ గాక 1695
వారలకుఁ దరమె యిట్లొంటిగా నేగ
జననాథ మాకతిసంతోషమాయె
కనకాబ్జములఁ జూడఁ గరపెద వెనుక

వసువన నే నింద బడియున్న తెఱఁగు
వినుపింతు విన వన్న విశదంబుగాను[1] 1700

నీవిఫలంబునను నే నిబిడాటవులకు
కావరంబున నొంటిగాఁ జనుదెంచి
మిసుమైనఫలములు నొక్కుచు వేడ్క
వనమెల్ల వెదకుచు వచ్చి యామ్రాను
పరికించి యందొక్కఫలము వీక్షించి 1705

యరుదైన ఫల మాట యాస వాటిల్ల
యరుగక యాతరు వెక్కఁగా బోయి
వరబల్లి చెడిపోయి వ్రాలి యున్నాడ
ముదిమి పైకొని నేత్రములు మాపు దరిగె
పదపడి యీపండు పడిశక్షింతు 1710

వనిప శతాబ్దంబు లయ్యె నీవరకు
మను కేళ యీమహామాయాఫలంబు
పడినది లేదాకు ఫలము పై నాస

1 వసువున నే నిందుబడియున్న తెఱఁగు
వివరంబుగా నీకు విన్నవించెదను (ట; వ)

విడిచిపోయెదనన్న వెసకొల్లఁ గావు
కోరుచుండఁగఁ బిచ్చుగుంటపై ఘనము 1715
చారుభాగీరథిఁ జనుదెంచు లీల[1]
వచ్చితి వీవు నాపాలను నిన్నడుగ
వచ్చంబులేని సత్యంబు నిన్నడుగ
మానవాధీశ! యొక్కటేఁ పండు
యీమ్రాన నున్నది యీతింపు మయ్య 1720
అనఘాత్మ! పాండవు లార్తరక్షకులు
ననుచుఁ బల్కఁగ విని యడిగెద నిన్ను
యీపండు సాధించి యిచ్చితివేని
యేపనులైన నయ్యెడిని నీచేత

---

1 (a) కోరుచుండఁగ పిచ్చుగుంటుయంగమున
చారుభాగీరథి చనుదెంచులీల
తలఁప శక్యము గాని దారిద్ర్యమును
వలువొంద పెన్నిధానం బబ్బినటుల
పిచ్చలో నాడబోయిన తీర్థ మెదురు
వచ్చి పిల్చినమాట్కి వచ్చితి వీవు (త)
(b) కోరుచుండగ పిచ్చుకుంటపై వేగ. (ర

శివర వారోర్కె విస్ఫురణముచ్చ 1725
నీరజంబులఁ జేసు నీకు శక్యంబె!
ఘాటుగ వటుత్త్వఁ వామనాఘటనుఁ
గాంచింపి గను బ్రోవి కీర్తి పహించు
శమకించి చేవేగ టుసు పెక్కు జలకు
విమలాత్మ నమునరె వృక్ష పద్మ్యవప్ర 1730
నుఁకలి కిచ్చిన యాపుణ్యనిధిని
త్రిశాంతున కెన చేయుంగవచ్చుఁ
నని సన్నుతించిన నయ్యగనాథుని
కనుఁగొని యష్టనాగ్రజుఁ డిట్లు పలికె
ఇది యెంత పని వానరేంద్ర! యీమాయ 1735
గదలించి ఫల మిత్తు ఘనశక్తి మెరపి
మెప్పుగాఁ బలుపులు ద్రెంగువానిని
యప్పుడా లనవెంత యని విజృంభించి
విల్లెక్కు వెట్టి యవ్వీరశేఖరుఁడు
భల్లె మొక్కటిఁ బూని పంపు నేయుటయు 1740
నది పీకవోయిన నైదంటకములు
గదిలించి వేసిన కదల కేఁగుటయు

పదియును నిరువది ముప్పది నారసములు
పాదివి యేసిన తప్పిపోవుటఁ జూచి
విరివిగా నూరులు వేలు లక్షలును 1745
గురుతరాస్త్రము లేసు గురి దాఁకకున్న
పాలించి కోటు లర్బుదములు మేటి
వాలమ్ము లేసిన వ్యర్థమై చనిన
నచ్చెరువును గోప మధికమై వెలయ*
విచ్చలవిడి పందు వీక్షించి చూచి 1750
ఆయెడ పొదినున్న యమ్ము లన్నియును
పోయిన బాండుభూభుజసూనుఁ డలిగి
కరవాల మంకించి గద్దించి వేయ
బెర బెర చని యది బెళికిపోవుటయు
చెరలక కరముల ధనువు సంధించి 1755

---

1 నూరు వినూర్లు నుమూర్లు నమూర్లు
ఘోరాశుగములేయు గురిదాఁకకున్న
వేలు లక్షలు కోట్లు పెస నర్బుదములు
వాలంబు లేసిన వ్యర్థమై చనిన
నచ్చెరువును గోప మధికమై చెలఁగ. (త)

పటారంబు బాఁదపి భూస్థలము దట్టించి
కనలి మిండుటను గొట్టి గిమ్మరించి త్రోయ
సుడుకుటిపాదక్రపు మునిగొనుచు గంధ
నొందుచు వేగంబ యిడి చిత్ర ముసుచు
చింతించు నరవాక్ష శేఖరుఁ గాంచి 1760
యహార్తజగంత్పేష హాజసేయుంచు
కన్నకకోరంబుగాఁగ నిట్లనియెం;
నాకసందుగోపత్తి యూరక నీవు
ప్రకటించి పదరానిమాట్లాడ బలితి
పటదుర్ఘటంబైన పాటకాల్జంబు 1765
లేటువలెఁ జెప్పిరో రొండుగంగనాడు!
అతరఘాత్రిఢి ము న్నాడినయట్లు*
చేతఁ జూపిన పీరశేఖరుఁ డంత్రి
కడప దాఁటగ లేవు కదునని మీరి
జడధులెల్లను దాఁటి పసఁ దలంచెదవు! 1770
తెగి కూటిలో రాయి తీయుగా నోఁ

* 1 అతిఘోరాత్రి ము న్నాడిన మాట. (క)
2 అతిఘోరాత్రి ము న్నాడినయంత. (గ)

వెగడుచు సంగరా వైక్లబ్యమెసవ![1]
దగదొట్టి మేనెల్ల దప్పిదమొందె
సొగసణంగెను నాఁడు సొబగెల్లఁ దరిగె[2]
పొంగు నొయ్యారంబు పొంగెల్ల నడఁగె 177
పొగడ నొప్పెడు బాణములు మాయె మాయె
మగతనం బెడలె జృంభణము వోలంగ
నగుబాటు బ్రతుకాయె నరనాథ యింక
యూహించి యూహించి యెను కను రసఁగ
నీ కేల యీపను లీ చేతఁ గాదు 1730
అవ్వంఖ మగలచే నగుఁబట్టికములు
ఇచ్చుగుం డొక్కఁడ! నేరెంబు లెందు!
కూడుకూరలు పెద్దకుంభముల్ మ్రింగి
వాడియగా తోఁపలీలి డొక్కఁ బెంచి

---

1 (a) తా. కాటిలో రాయి తీయఁగా లేదు
ఎగడుచు జంగరా వైక్లబ్యమెసవ. (మ)
(b) తా. కాటి కో రాయి తీయఁగా నోప
వెగడొందు జంగరా వైక్లబ్యమెసవ. (త)
2 [illegible] (ట)

నీల కుంతలు లెంచి నుంచి మరిగింది 1785
ప్రాణ! గడిపోతు పోల్కి సుంకేగను
నిన్ను నే నెడనడ్డి నెన్నుతో చేసు
కొన్నాళి నాపట్ల కొసర త్రైస*
ఎగనోతు గాంచి మత్తేభం బటుచు
ననువిసాంకంగా భృంగమాలికచిత్తు 1790
వాసికెక్కిన మగవాడవే యనుచు
ఆసింప నాశ నిరాశ చేసితివి
పంత నీ దేయరా! పద్ద మేయరా!
ఇంకేల వచ్చితి వేగ చేడెక!
అన విని కోపించి యమునాంధసుతుడు 1795
వనవర్తాధీశ్వరువదనంబు గాంచి
వినుడు జాడు, నాడు జాడు నీ వెంతవాడ
వనకాని మాటలి ట్లాడ నేమిటికి?
నాకిక చెప్పిన నను గనుంగొనిన
నేహారలోకంబు నిష్టము గావె 1800

---

* కొన్నాళి నావల్ల కొదువ లెంచకుము. (క)

పందన నెంత! సీసని యన నెంత!
ఖండింతు దండింతు గదగొని యిపుడె
అడరంగ నాయుపాయంబు లన్నియును
నుడిగియు, నోచెల యుడుపగకపోయె!
చెలరేఁగి యీకోతి చేష్టలుసేయ 1805
నలుక ప్రష్టవె యుంత యూర్ధ్వరెక్కైన
నవలతుణాగ్రకోటిపై బంగి ద్రుంగి
శివ మెత్తి వెంట వృశ్చికము సంధించి
పెనుబాము బంధించి పిడికిళ్లఁ జిక్కి
యునలంబు ద్రొక్కి దయ్యము లూదినపుడు 1810
వగుణంబులచేత నెసఁగుచు నుండు
నాగుణంబులు గానవయ్యె నీయందు
వానరాధీశ! నీవంత మిట్టిడియు;
తొనాట యుదుర దన్నెలుఁగక నీవు
కావనెల్లి బలుగొంటి కూబ జంకెనలు* 1815
మమెత్తపై మాస్వభావంబు తెగావె!
కలజైన బింబముల గనుఁగొన్న వాని

* కావనల్లి కలుగొంటె నాం మూంకం. (క)

పొలుపొంద నటువంటిప్రణుత్యులు మీరు
మఱిమఱిస్తుతిసేయ నీవు మర్కటాధముఁడ!
శ్రీశా యుల్లస్సిల్లవా యింతకు వచ్చె! 1820
హాకరుణాత్మక కూడి పొంగితి నిపుడు!
తెగి నిన్ను మోదిన దిక్కెవ్వ రింక?
వానసునై యుంట వాశ్రిత మాట
నానాతకులయూఁకు నడుచె యూనపకు
తలకెక్కి యుండుట తడవని నుంచి 1825
యలసి నిరాహారివై యుంట నిన్ను
మెగ్గు లెన్నగ చెల్ల దిక నొక్కఁడైన
నుగ్గునూచంబుగా నులిమిపోవైతు;
నావిని పాండునందనుని వీక్షించి
యావానరాధీశుఁ డనియె నెంతయును; 1830
ఓరి మూవవ! యింత యుద్దండ మేల?
యూరక యిటుపడి యున్నా నటంచుఁ
గొనకొని యిటువంటిమాతలు గూయఁ
జనునేక! నావంటి పాపాత్ముడకు
ముడిమి వాటిల నెంత మోసంబువచ్చె! 1835

తుదిమొద లెఱుఁగక తూలనాడెదవు!
మునుపు నే నీప్రాయమునఁ జేసినట్టి
పనులెల్ల శ్రీరామచంద్రుఁడే యెఱుఁగు;
వలవద నాదిత్యు నైన మ్రింగుదును
నలఘుశక్తిఁ బయోధు నైన దాఁటుదును 1840
మేరుమహీజము నైన పెల్లగించెదను
వసుమంద బలుఁగిరు లైన నెత్తుదును
ఈసున నిప్పు నైన నేమి యింకొక్క
దాసరితోఁ పాటు తెలపడగలను
అచ్చుగాముకు పచ్చులాడవు బిరుదు* 1845
పిచ్చుకతో సరి పెనఁగఁ జూచెదవు
చెనకఁ గూడనివారి చెనకి యావెనుక
వినుక నేటికి లేనిధిమసం బేల
తగఁటిమి గలిగిన మగవాఁడ నైన
తెగువతో నాసందు దెచ్చి నాకిమ్ము; 1850
గరిమ నీవని చేత గాకుండెనేని

---

* 1 అచ్చుగాముండు పచ్చులాడవు బదులు. (ట)
2 అచ్చుకతో శేల నవలించవచ్చు. (మ)

[illegible]
[illegible]
[illegible]
[illegible] 1855

ఘన మెఱుంగని పెద్దవారాడ నా పెద్ద
ముందె వాసుదేవు, మునిమిం నోదు
కుంపేటి నెక్కొనె మేలు మేలు!
ములుచవాసవ పేదముంద కోసంబు
తలంచ నెదవ్వులేటమాత్రంబె* 1860
పాటించి నోటికి బగిసికి దగిన[1]
మాటలాడెద నెంత మడియుడ పిత్రు[2]
వరుస గూర్చుండి లేవగ లేవు గాని

---

* [illegible]
[illegible]
[illegible]

1 పాటించి నోటికి బనిపాటిగిన (త)

2 మాటలాడెద నెంత మడియవు పిత్రు (ప)

పరువడి పేరము ల్వారఁ బోయెదవు
విదిత మెఱుంగవు వెక్షపక్కటము 1865
వదరిన సంహ్లాదమై చెన నిపుడు
నీ వవఁగా నెంత! నీ పని యెంత!
దేవేంద్రముఖ్యుల తృణముగాఁ జూతు
పోలుపొందఁగా నిన్నుఁ బుట్టించినట్టి
యలికలోచనునైన నదలింపగలను 1870
దిక్కు పగ్గెల నింక ప్రేలితివేని
చిక్కించుకొని సిగ్గు చెరచక విడువ
యికమొంద నన్ను ప్రార్థించి వేడినను
నెనయ నాశల మిత్తు నీయాశదీప్త
నరసురయక్ష కిన్నరసిద్ధసాధ్య 1875
వరు లడ్డమై యున్న వనజము దెత్తు
ననుఁ జూడు మని సింహనాదంబు చేసి
తనరు దక్షిణభుజాదండంబునందు
మలని మేదోమాంసము స్రవ్యద్రక్త
కలితమై చెలువొందు గద ధరియించి 1880
పరువడి సాటిగా పందు పిడించి

నవబాహుశక్తి పెనగి నైచుటయు;
అతి మహాశ్చర్యమున నటు పరికించి
పరుసవేది ఫలము నిశ్చయముగ జూచి
కైసేసి బంగారు చెంబుగా జేసి 1335
గడలోడ నెగడి యాకాశమార్గమున
నడయింపుమను యోజనము బరికించి
యటుపోక నిటురాక సంతస నిలిచి
ధామువై ఖచసిద్ధవ్యాఘునిలీల
భూమత ప్రభలచే బొలుపొందుచున్న 1890
ఫలవిలాసమును నా ప్రతిభ వీక్షించి
పలుమరు చింతించి ప్రాప్తి చాలించి
మదిలోన డోలాయమానుడై యంత
యిది యేమి మాయయో! యీభూమిలేరా ![1]
తెలియరా దని తనదెస జూచుచున్న 1895
బలశాలి గనుగొని పలికె వానరుడు
ఓహోహా! యాగడ నుంచి నీచంద

1 ఇది భూమికెంతో ! యాళోలివహిమ్ము ! (క)

బాహాబలంబు నీబగిదెల్ల దెలిసె
కూతలు కొట్టుగా గూసినవాని
చేతగా దనుమాట చిక్కంబుగాదె 1900
జగతిలో వింతగా జలజసంభవుండు
మగపుట్టుఁ బుట్టించె మాయన్న! నిన్ను
పాలుమాలిన యట్టిపాపపుబుట్టు
వేల బుట్టఁగనదె నీలోకమునను
జననాథ సకలదేశములఁ గాంచితిని 1905
నినువంటిపందల నే నెందుఁ జూడ!
నీఠావు నీజిగి నీయొప్పసాహసము
భావింపఁ గన్నులపండు వయ్యెడిని!
ఓరి! నీ కేమాయె! నేరమైన పెద్ద
బూరుగవృక్షంబుఁ బోలె యున్నావు! 1910
నిన్నుఁ జూచిన నిల్వు నీరు వండెడిని
అన్న నీసాహసం బంతయుఁ దెలిసె[1]

---

1 బలమును నీ భుజాబలము గనుగొన్న
దంట్రాంద నాకును నవ్వుబుట్టెడిని. (త)

పాలువుమీరిన మేనసోకుగంభీర
కులు సాగ నిక ని[illegible]ను మూర్త మానవుఁడ!
[illegible] సూత్రులు మాని [illegible] కష్టగొంటి 1915
[illegible]తలు కూడ వెరవ నే నింక[1]
ముదిమిచేఁ గన్నులు మూసుక యున్న
నవరక తొంతరే దని [illegible]ది నన్ను
కోతి కోతి యటంచు కొదువ [illegible]న్నెవవు
కోతు లేమైనను గొంచెమా నీకు 1920
వననిధి లంఘించి వరకీర్తి మెరసి[2]

---

1 దిష్టదేశములేక [illegible]
పెట్టిమాపులు మాని పెదకష్ట[illegible]. (క)
2 వననిధి లంఘించి వరకీర్తిమించి
దనుజేశుపురి గాల్చి దైత్యుల [illegible]
రావణు జయించి [illegible]కీర్తి మించి
[illegible] లంకాధిప్తి [illegible]
[illegible]
వనచర రాఘవ [illegible]
[illegible] రామభూకాంతుడు మెచ్చ. (క)

దనుజేంద్రపురి గాల్చి దైత్యుని గూల్చి
ఘనుఁడెన్న రామభూకాంతుఁడు మెచ్చ
గొనియాడించినవాఁడు కోతులుగారె
యాకాలమునఁ జేసె రాజసేయుంచు 1925
వకశరికమై మొలచు పుండుకుసుము
మడియఁగ నీకేల మనుసంటివారి
గొడవ ఛిన్నాసనఁ గొట్టి చంపెదరు
తగనిమాటఁ వచ్చుఁ దడవిటి జేసి[1]
పగుల నొంచక మాన మాడు నాచెయ్యి[2] 1930
గొదవలువచ్చిన కూతలు మాని

1 చెప్పగ లజ్జల చెప్పితి నింక
తప్పు నామీదల నింతయు లేదు లేదు
తలలేని. తెలిసుంటు తనమఁగల్గినద
పాలువక నొకచెయ్యి మాడు నామీఁద
నడిగాఁడ టంటివే యుధమ మానవుఁడ
గదవినాడి మోహమున్ గదలించి కదలు. (క)

2 (a) పగుల చేంచక మానఁ జాడు నాచెయ్యి. (ఘ)
(b) పగుల బెదరించెదఁ జాడు నాచెయ్యి. (చ)

గనమైన మోహముల్ గప్పించి కదలు
అట్టి విని వనచరాధ్యక్షుని మోము
గనుగొని సదమున కను తొత్తదెచ్చి
మద్భాగ్యబాధకు! యిన్ని మాయలు నన్ని 1935
మాయల్గని మొంతేని మాటలాడెదవు
ముదితోతి వనియున్న మోహంబునద్ద్పు[1]
నిదిమొల్ల నీమన్న మిష్టము దెలిన
సకమంబు లెట్లాడి బకహింసంబాడి
నరభోజనులు హొలినాసి నాపేత 1940
దనుజాడ వేమొ! గంధర్వాడ వేమొ!
వనచరాధమ! చావదలను నాపేత
ఆరసి నీబాము లన్నియు జూచి
యారూపుతో నిల్చి యచ్చోటనుండి
యనువొంద మాయచ్ఛ యాంజనేయుండు 1945
వనధిలంఘించిన హైతునిపోడ
దాటిన శోకజంగడాటినా నిన్ను
మీటిన మిన్నంట మీదద నాప్రేల

1 ముదితోతి యనియున్న మోహంబునవ్వి. (ట)

వాలంబుతోఁ బట్టి వడఁకముఁ ద్రిప్పి[1]
నేలలోఁ గొట్టినా ని స్సత్త్వకాంబు 1950
నిముషంబులోపల నీపసిగొన్నఁ
దుమురుగాఁ జేతును దుర్మదా! యనిన
తరుచరాధ్యక్షుఁ డంతఁ ఘనభీమసేనుఁ
పరికించి యిట్లనుఁ బకపక నగుచు
పాండునందన నీప్రభావంబు బలిమి 1955
పండువెన్నెల గాసఁబడినది గాదె!
నిన్ను జూచితిగాని నీసాహసంబు
లెన్న మండెడివారి నెవ్వరి నెఱుఁగ
బలమున నిశ్శంక సాహసు లెల్ల
పలుకరు నీసువంటి పందలుగాని 1960
కెల్లమిగలనరుల్ తిన్నగా బారు
కిల్లవంకలు మొరల్బెట్టుచు దుముకు
మను దాటఁజాలవు వసు మీఁటలేవు
ఘనశక్తి వాలంబు గదలింపఁగలవె.
యానీచవాక్యంబు లేల వారోము 1965

---

1 వాలంబుతోఁ బట్టి వడిగ విత్రిప్పి.

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] 1970
పుడిన పొంకుతమూర్తిఁ [illegible] హ్రమొంది
ఘనగిరుల ద్రువశంఖంబు పూరించి
అట్టహాసము చేసి హా త్ర్యమున
గట్టిగా వాలంబు కలిగించిపట్టి
ఉదుటున వడి ద్రిప్ప నుంకించుటయును; 1975
గదలకయున్న నాగ్రహమున గెరలి
వదము లూనంగఁ ద్రొక్కి పవసంబుఁబట్టి
యుదలించి యెత్తుచో నప్పు డింతైన
మొదలకుండుట గాంచి మెయిదించి నిగుడి
గుదికొన్న కినుకతోఁ గుదియించి యలమి 1980
పిలమాంతకునిలీల వెస నార్చి పేర్చి
చలమున నడికిన చలియింపకున్న
మొనసి నానామార్గములఁ జూచి యలసి

తనమదిలోఁ గొంతతడవు చింతించి
ఘన మిది సాధ్యంబుగా దని యెంచి 1985
యనఘాత్ము దేవసహాయము లేక వెగసి
పలుమరు దశదిశల్ పరికించుచున్న
నలువెల్ల దెలిసి వాసవనాథుఁ డనియె
జగదీశ! యింతైన చాలింపరాదె!
దగ దొట్టి దగిలించి తడబడనేల[1] 1990
వరబాహుబలిమి నా వాలదండంబు
దరలింప లేవు పద్మములు లేఁ గలవె!*
నిను నీవు తెలియవు నీచేతఁ గాని
పనులకు వత్తువే పనులకు నిటకు[2]
పొలుపొంద పవమానపుత్రుండ వనుచుఁ 1995
దలఁతురు సన్ను భూతలమున నెల్ల
కలమాట నిజమైనఁ గరువలిపట్టి

---

1 (a) దగదొట్టి దగిలించి తడబడనేల (ట)
(b) తగదిట్టు గదలింపఁ దడఁబడనేల. ప్రాతలిఖితప్రతి
* దరలింపఁగలవె లెమ్ము భూనాథచంద్ర (ట)
2 పనులకు వత్తువె పనులకు నిటకు (ట)

కాపురుషుఁడైనను నిల్వఁ జెప్పనే యకట!
అన్నియు లబ్ధంబుఁ గాదు! నాగక బోదు!
కష్టకష్టముల కెట్లు గనలెద వింక! 2000
గోచర నీచేయుదుముకు లన్నిఁ బూను
గాచి రక్షించితి గడణతో నిప్పుడు
దగ్గలబొందలఁ బడదక లేని[1]
పిగ్గలబడక వచ్చిన ప్రాణసము
ప్రాణము ల్దలిగిన భాగ్యలు గలవు 2005
బాణముల్ గాంచిన పద్మముల్ గలవు
భూవర! యీ వెక్కిబుద్ధులు మాని
పోవోయి నీవు నీపొందుపట్టకును;
అన విని కమువిన్న నై తలవాంచి
మనుజ వల్లభుఁడు నెమ్మది చింత నొంది 2010
తలఁక ఘోరకాంతారభూములకు
నెలత దోడ్కొని చన నీతిగా దనుచు
చిత్తి వేమరు బుద్ధిచెప్పిన వినక

1 ప్రగ్గలబొందలఁ జెడకఁ బేఁ (క)

వారిజాక్షుని దోడ్క వచ్చుచు గోడుఁ;
వేడు మిచ్చెద నని వేడిన పిదప 2015
పోడిమి నీ కున్న బొందు పాపములు;
వనజము స్త్రీనిపోక గనిత యున్నెడకు
జనిన సద్భాగ్యతి; సకియ దుఃఖించుఁ;
కాయని యశక్తి భరమున కోర్చి
పోమొద ననినాఁడు బోసియుఁ జితఁడు; 2020
సకలాయుధంబులు చనుటయు మోస
మకట! యీతఁడు చేసె నాబాణహాని;
యితని జంపుదు లేక నితనిచేఁ జత్తు
నితరంబు లే దని నెంచి క్రోధించి
తలప లోకములోన ధర్మనందనుఁడు 2025
వల నొప్పగా సత్యవంతుఁ డౌనేని
గోపాలకృష్ణుండు గోరినయపుడె
మాపాలగల్గి యేమరకుండునేని;
యువయుగము వేడ్కతో నంజనహార్తి
తనయుఁడు నామీఁద దయ గలఁడేని; 2030
పసిడిబంగరుచోలు పాంచాలపుత్రి

[illegible]
[illegible]
[illegible]
[illegible]   2035
[illegible]
[illegible]
[illegible]
బాహుగ గర్జించి భుజంబులు వెట్టి [illegible]
[illegible] మొకపాలవృక్షంబు వెదకి   2040
తనమిూఁద దయ సేయు ధాత్రీశేంద్రు

ఆంజనేయుఁడు భీమునకు పొడసూపుట

యనువిన్న బరికించి యాంజనేయుండు
యనుపమామోఘవాక్యము దప్ప దనుచు
ఘనమైన వృక్షమర్కటరూప ముడిగి
వెనరున నెంతయు నిజరూపు దాల్చి   2045
యనుజని మ్రోల ప్రత్యక్షమై నిలిచె[1]

1 [illegible]
[illegible]

అన విని జనమేజయావనీశ్వరుడు
మునినాథుఁ గాంచి కేల్మొగిచి యిట్లనియె
ఇనతేజ మౌనీంద్ర యీపవిత్రంబు
విన విన మదిలోన వేడ్క బుట్టెడిని ౨౦౫
తరుచరాధిపుఁడు ప్రత్యక్షుఁ డైయున్నఁ
దరువాత కథ లెల్లఁ దగఁ జెప్పు మనిన
జనమేజయునకు వైశంపాయనుండు

సాధకుం డన కెంత దగునో యూహింపక
నగకేతనుండో సన్నుతధామకుండో
గజరాజముఖుండో గంధవాహుండో
గజబిరుదుడో మర్కట[illegible]
కేసరిపుట్టిన పావకమండలి పుడుక
వశవర్తియై నిలిచె వనచరాధిపుఁడు
పాండవుని జేరి రాజసూయంబు
ఇలలోన మనుజుల కేల సిద్ధించు
సన్నుతాటలం మీరి యతిమనోధనలం
విఘ్నఫలం బెల్ల వేగ ఫలించె, ...
హనుమంతు తెరువు యనవరతంబు
ఘనదార నామీద దయగలదొ. (శ), ...

విరచించు [illegible] తద్వ్యాప్తాంత మేలమి
అరి యుగంబా [illegible] కాకీశ [illegible][1] 2055
సజాత విరతసేవా [illegible][2]
భావజ [illegible] త్ర [illegible]
[illegible]
పతి మేఘవాహో [illegible] పుత్ర
వితరణ [illegible] కోవిద [illegible] 2060
శతమఖపాటన శారదాహీర
శతధృతినందన శారదాహీర*(?)
గగనకల్లోలినీ కౌముదీకర
నగరాజ [illegible] రాజ [illegible]

---

1 (a) అరి యుగంబ [illegible] (చ)
(b) అరి యుగంబ [illegible]
(c) అరియు [illegible] (క)
2 (a) సజాత [illegible] (బ)
(b) సజా [illegible]
*1 శతధృతినందన [illegible] (బ)
2 శతధృతినందనా శారదా[illegible] (క)
3 [illegible]

తరకీర్త్తిపేర మేఘానిధిపేర 2065
పరసకళాపూర్ణచంద్రునిపేర
సుకవిపోషణుపేర శిష్టపాత్రుపేర
సకలపురాణార్థసంగ్రహుపేర
నాదనీరదుర్గహారణునిపేర
చేదిభూపాలర్త్తింపాతలాటు 2070
కరవాటనృపదత్తకనకపతాక
బిరుదాంకుపేర గంభీరాబ్ధిపేర
కరణొప్ప జగనొప్ప గండనిపేర
శతనృపాలకశైలశతకోటిపేర 2075
కటినచౌరాసి దుర్గవిభాళుపేర[1]

---

1 విలసిల్లు శ్రీరాయ వేశ్యాభుజంగ
కులపుత్రపుందు సద్గుణపుణ్యరాశి
జగనొప్పుకోరాడి శైలసాంద్ర
దండికోదాద్యుండు సంగ్రామధీరుండ
దగు పట్టణాధారుఁ డార్యపోషకుండు
అగణిత భోగేంద్రుఁ దక్షిణండాడు
శత నృపాలశైల శతకోటిపేర

మానితధాముఁ డంబాసుతుఁ డస్త్ర[1]
ధాముఁ డేపార వైభవ దక్షుఁ డేఁగి
దానవక్షోణీంద్రదానుకులంగ
భూభృన్మణిచేత బుధులు గా నసంగ 2030
నంకించుఁగ నని మానిని ద్రౌపద
లంకాని బహువిధలక్షణోపేత
తనదు వేడుకలు ద్వారకాకృష్ణ
ఘుమఘుమల్ గా సాలసత్కృవి శేఖరుండు
వనవాస క్రమించె సౌగంధికాఖ్య 2035
హాటకావ్యంబునం బాండుసుతులు
వలనొప్ప బదరికావనముఁ జేరుటయుఁ
నలరు ద్రౌపది కోర్కె ననిలనందనుఁడు
వనభూమి కరుగుట వనజంబు గనుట[2]

ప్రతిభగల్గినయట్టి ప్రౌఢిమ్యాపేరి
శ్రీకాంతాదిమగ్నఖాళపేర
పటుబలపరాక్రమ పృథ్వీశాలియగుచేత .(టు)

1 మానితధామ్యురాంబామునఃపద్మ

2 వనభూమియందుకల వసించి చనుట

ననదోఁచె యమసుతుఁ డారసి పవాని 2090
వేవేగ వచ్చుట వికచాబ్జముఖికి
కావలి యాఘటోత్కచుని బెట్టుటయు
ననిలతనూభవుం డలరుచుఁ గాత్రి
తనయుఁ బలంకుట తడయక నతఁడు
వచ్చుట పాంచాలీవస్త్ర నాథుని 2095
మచ్చికతో నుంచి మసలక వేగ
నెంతయు నేఁగుట నింతి దాఁ గొంత
జింత సేయుట పట్టి చింత బాపుటయు
నలమార్గమునుండి యాంజనేయుండు
బలుమాయ గల్పించి భ్రమల దూలించి 2100
వలసి యన్యోన్యవివాదము ల్సేసి
చెలువంబుతో భీమసేనుని మ్రోల
నలవడ ప్రత్యక్ష మైనట్టి కథల
నలరుచు నిది ప్రథమాశ్వాస మయ్యె. 2104

ప్రథమాశ్వాసము సంపూర్ణము.

తనయుండను టిప్పుట దగుచు భ్రమయున (౮)

ద్వితీయాశ్వాసము



అవధరింపు కృపాళు సుస్వశీలాఢ్యులు
పవమానతనయుండు ప్రత్యక్షమగుచు
నిలిచినఁ గనుఁగొని నృపకుమారుండు
పులకలానందాశ్రుపయములు దొరుగ
కరయుగంబున నున్న ఘనపాలభూజ 5
మురువడి ధరణిపై నొగి బారవైచి
భయభక్తివినయసంభ్రమచిత్తుఁ డగుచు
రయమునఁ బ్రణమిల్లి రహిఁ గేలు మొగిచి

—{ భీముఁడు హనుమంతుని విశ్వరూపమును జూపఁగోరుట. }—

జయదయాపాథోధి! జయపుణ్యమూర్తి!
జయజయ దశదిశాసాంద్రసత్కీర్తి 10
జయదీనపోషణ! జయసత్కృపాంగ!
జయజయ శ్రీరామ! చరణాబ్జభృంగ!

జయజితదైత్యేశ! స్మృతివిశేష!
జయభక్తఫలదాయ! జయయాగజనేశ!
యపరాధి సహస్రాక్షి సముపదోషకుఁడ 15
కపటచిత్తుఁడ నన్నుఁ గాచి రక్షింపు
మని పన్నుతులు సేయు వాసాంఘసుతుని
కనికరంబున గ్రుచ్చి కౌగిటఁ జేర్చి
మోదంబులో జెక్కు ముద్దు ఘటించి
యాదరింపుచు నున్న నగ్రజాసకును 20
దోరంపుబేడ్కలు దనిఁ బొందులాడ[1]
సేవపుతో మ్రొక్కి నిలిచి యిట్లనియె
వనచరకులచంద్ర! వరదయాసాంద్ర!
మునిదేవ సుకీర్తి! మోహనమూర్తి!
శ్రీరామపాదరాజీవంబు లక్ష్మిఁ 25
తా సేవింపుచుఁ జెలఁగుచు నున్న
యానాటి ఘనతావకారమహిమ
లేదు చూడఁగఁ గోర యేప్రొద్దు నంచు

(a) దోరంపుబేడ్కలు దనిఁ బొమ్మలాడ (క)
(b) దోరంపుబేడ్కచేఁ దనిఁ బొందులాడ (చ)

శాశ్వత మానంద మావిశ్వమూర్తిఁ
జ్ఞానినిఁ గరుణింపు సుజనపోషాక 30
యనఁ బేర్కొన్నట్టి యాపాండురాజ
తనయుని లాలించి తనర వేవ్యాసుఁడు
ఆకాలమున నున్న యట్టిమానంబు
నీకాలమునఁ జూప నెట్లగు నన్న?
పెక్కుమార్గంబుల భిన్నంబు లగుచు 35
నొక్కవిధంబున నుండవు నిలిచి;
తిరమొందఁగా గృతత్రేతాయుగములు
గరిమతో ద్వాపరకలియుగంబులును
వెలయు నసంఖ్యలై వేర్వేర నుండు;
నలచరాచరకోటు లాప్రకారములు 40
భిన్నమార్గంబులై పృథివి వర్తిలును;
నున్నతోన్నతములై యొప్పరుచు నుండు
జనిన నాయుగముల నాచారనిష్టల
భువనవర్తనలు దెల్పఁగా దగు నని
కురుకుమారునిమీఁద గూర్మి నెక్కొల్పి 45
మునివరాధీశుండు దగ నిట్లు పలికె

హనుమంతుఁడు చెప్పిన యుగధర్మములు

పోలుపొందు గృతయుగంబున నాల్గుపాద
ముల ధర్మ మలరుచు భూమండలమున
వర్తిల్లు వరశుక్లవర్ణుఁ డచ్యుతుండు
కర్తగాఁ బ్రాహ్మణక్షత్రవిట్కులము 50
లట నేకవేదక్రియాయోగ్యు లగుచు
పటుపుణ్యలోకసంపదలఁ బొందుదురు
మఱియుఁ గామక్రోధమదమత్సరముల
మసఁగరు రోగదుర్మరణముల్ లేవు;
ధర్మజానుజుఁడ త్రేతాయుగమ్మునను 55
ధర్మంబు మూఁడుపాదముల వర్తిల్లు;
కట్టిగా స్ఫటికరక్తవర్ణుఁడై విష్ణు
భట్టారకుం డుండి ప్రజల రక్షించుఁ;
బొదలుచు జనులు తపోదానసత్య
విహితయోగంబుల వెలయుదు రందు 60
ద్వాపరంబున ద్విపాదముల ధర్మంబు
మాఁటుట్టుచుండు నచ్యుతుఁ డుండు బీత
వర్ణుఁడై జనుల నుర్వార బ్రోచుచుండు

వర్ణాశ్రమంబుల వర్తనల్ వెలిగి
శ్రుతివేదశాస్త్రచోదితములు నగుచు 65
ధరఁ సత్కర్మముల్ ధర్మముల్ బరగు;
త్రేతను గామాదు లావేశించి యుండు;
కల సత్యనీతిమార్గంబులు దఱుఁగు
ప్రాపిగా కలియుగంబున ధర్మ మేక
పాదంబున మెలంగు పటుగృష్ణవర్ణుఁ 70
డగుచు విష్ణుండు ప్రోచు వసుధాతలంబు
నాఁగి జను ల్గాంతమోహయుక్తులై యెపుడు
కామాదిదోషసంగతులై యధర్మ
శీలకర్మముల ఱంపిల్లు చుండుదురు[1]
పాలుపొందునట్టి తపోదానమహిమ 75
లిల బహుఫలములై యొసగుచు నుండు.
నని యుగభేదంబు లన్నియుఁ దెల్పి
యనువొంద దీవించి యరుగు మిం కనిన
యనుమోదమున మ్రొక్కి యభినుతుల్ సేసి
వనదేంద్రునకు భూవరుఁ డిట్లు బలికె 80

1 శీలకర్మముల మోసపెట్టుచుండుదురు (వ)

హనుమంతుఁడు విశ్వరూపమును జూపుట

ఆనాటి విరాడ్రూప మారసి కాని
పో నన సంజీవిభర్తుఁ డవ్వేళ
నపరిమితం బైన యాకారరేఖ
నిపుణత మెఱయ నాన్నృపతికిఁ జూపె
గగనంబుఁ గబళించు కనకాద్రివోలె 85
తగిన గాత్రము దిగంతము లెల్లఁ గప్పి
యలమిన వాలయుతాకార మవని
కలఁగి విస్మయమంది కనుదోయి మొగిచి[1]
చింతించి యాభీమసేనుఁ డంతయును
మంతుకెక్కిన హనుమంతుని కనిరం 90

అతిభీషణం బతి యత్యద్భుతంబు
వితతంబునగుచు పృథ్వీగగనంబు
లలమియున్నది నీమహాకారరేఖ
సొలయక కనువిచ్చి చూడఁగా నోప
జాలింపుఁ డనిపవనసహజుఁ డుపల్కు 95

1 కలఁగివిస్మయమంది కనుదోయి మూసి (1378)

వాలించి మునుపటి యాకృతి నిలచి
మనుజేంద్ర! రక్కసుల్ మూకొన్నవేళ
నిపుణని మున్నటి నేరంపు నేను
అప్పటి నిజరూప మిప్పుడు జూపితిని
తక్కక మహిమము ధరణిజ యనిన 100
విని కాంచి భీమము విస్మయమంది
హనుమంతునకు బ్రేమ హస్తము లొగ్గిచి
కనుఁగొంటి నేఁడ మహోన్నతమూర్తి
నిటువంటిబలశౌర్యసిద్ధి గల్గియుండ
వల రాఘవులు రావణాదిరాక్షసుల 105
గెలుచుట చోద్యమే కేసరితనయ!
అనయమ్ము పలుమాట లాడితి నిన్ను
కరుణించి నను బ్రోవఁగాఁదగు ననిన
మున్నతో హనుమంతుఁ డిట్లనియె
నన్ను నీ వాడిన నయమింతలేక 110
నిన్ను నేవాడిన నేరము ల్గలవె!
అన్నదమ్ములపట్ల నరమర లేల?
జనకజ కన్నులు చల్లఁగా నిన్ను

గనుఁగొనఁగలిగె నాకాంక్ష లీడేరె
అహికేతనునిఁ గూర్చి హస్తినాపురము 115
సహితంబుగా నిచ్చు నెమ్మితో వీడు
మక్కువ నీవింక మలఁగుచునుండు
గ్రక్కున సౌగంధికములు నేదెత్తు
అనిన సంతోషించి యంజనీసూతి
తనయుని పాండుసంభవుఁడు వీక్షించి 120
కపినాథ నీకటాక్షంబున మేము
యపరాధి యగు కౌరవాధీశుఁ దునిమి
ధర్మనందనుచేత ధారుణి యెల్ల
వర్ధిలి యేలింతు మనఘచారిత్ర
తగులక నరునికేతనమున నిల్చి 125
పోరికి మాబలశ్రీ మాకుఁగాని
గరిమతోఁ గాంచనకమలము లున్న
తెలుఁగు లామార్గము దెలుపవే యనిన[1]

1 a. తెలుగున మార్గము దెలుఁగదే యనిన (క)
b. తెలుగుల మర్త్యము దెలుపుడీ యనిన (1378)
c. తెలుగుల మర్త్యము దెలుపుడీ యనిన (చ)

హనుమంతుడు సౌగంధికము ఉన్న
సెలవు చెప్పుట

మహేంద్ర గగనపద్మము ఉన్న సెలవు
బ్రాహ్మణ చెప్పిన విను ముత్తరంబునను 180
రజతాచల ప్రాంతరమ్య దేశమున
రజతకాంచన నవరత్న సంఖచిత
ప్రాంత గోపుర ధామ సౌధజాలములు
భాగ్యకల్యాణసంపదలు
నవనిధానంబులు సర్వభాగ్యములు 185
వివరింపగారాని వివిధవస్తువులు
సార్వభౌమునిసాటి సామజేంద్రములు
రథ్యమహారథ్య ఘటసమూహములు
పరికింప పుష్పక ప్రతిమానమైన
వరస నానావిధ వాహనములు 190
కలవాస్య నవరత్నములు గేహ జాలు
లలిత రంభాసంభ్య రంభాణవయము
రతప్రతియైన నెంచగరానియట్టి
యతిశోభధనులు యమునాదినాయకులు

గలిగి పర్వంబు లక్కశాముని సిద్ధుడై 145
బాలుపొందు [illegible] యుసంగ
నగశ్రేష్ఠపుటశ్వేతసంగతి దనర్చు
నగజితంబై పొల్పుగల కాపురంబు
పట్టణంబున కధిపతి [illegible]
దీపితాటోపుడు [illegible] రాజశేఖరుడు 150
దమితదిక్[illegible] ఘనభయంకరుడు
సమర నిర్భర ప్రచండ ప్రతాపు
డతిబలశాలి ధనాధినాయకుడు
ప్రతిభచే సకలదిక్పతులలో నెల్ల
ఘనకీర్తి గాంచి [illegible] 155
శితికంధరుని చెల్మి చేయుచు నుండు
నతని యాధీనమై యఖిలమహీజ
వితతుల వనయంబు విలసిల్లుచున్న
[illegible] ధర్మమున [illegible] ప్రజాకరంబు
భువనైక శోభా విలాసమై వెలయు; 160
[illegible]
[illegible] సౌగంధికమ్ములు గలవు;

పొలుఁగ నాకొలనికిఁ బూర్వభాగమున
పవమానబలశౌర్యు లగునట్టి యక్ష
[illegible]సము ముక్కోటి నల్వదివేలు గొలువ 165
బలముతోఁ గావలి జాంబిషుఁ డుండు
కనకాద్రి యాతులక్షుల పదివేలు
దనుజవీరులతోడ దక్షిణంబునను
గంటికి రెప్పగాఁ గాపాడినటుల
నంటి కావలియుండు హాటకాక్షుండు; 170
నెలకొని సాహసాన్వితు లైదుకోట్ల
నలుబదివేలుగంధర్వులు గొలువ
బలుపొచ్చరికలతోఁ బశ్చిమంబునను
వెలఁగి కావలియుండు చిత్రరథుండు;
నాలుగుకోట్ల కిన్నరసేనతోడ 175
కాలకంఠాభీలఘనపరాక్రముఁడు
హర్తి మాణిక్యరథాహ్వయుఁ డగుచు
నుత్తమోజ్జ్వలుఁ డుండు నుత్తరమునను;
పటుపంబులో వారి పాలించి నీవు
కమలము దెచ్చుట గానఁగా రాదు; 180

వారితోఁ గలఁచి శివాంశలు దెలిపి
చేరిక గావించి చెలిమిఁ బాటించి
వినుతులు ప్రకటించి వినయముల్మీఱి
వనజము గొనిపోవ వలదు కార్యంబు;
మసలఁ జెల్లదు! నీవు మానవపతివి 185
వసుధాతలాధీశ! వారు దేవతలు;
మహి బలి హోమసమస్తార్చనంబు
మహిత భక్తిజ్ఞానమతులచే వారి
సాధింప నగుఁగాని సాహసక్రియల
సాధింపఁగూడ దాచారంబువలన 190
ధర్మంబు జనియించుఁ దనరారునట్టి
ధర్మంబువలన వేదములు వర్ధిల్లు
నారువేదముల యజ్ఞములు వర్ధిల్లు
వారక యజ్ఞంబువలన దేవతలు
పరితృప్తు లగుదురు పార్థివోత్తంస; 195
స్థిరబుద్ధిచేఁ గాలదేశంబు లెఱిగి
సాధింప నగునయ్య సామాద్యుపాయ
సాధనంబుల సాహసము సేయవలదు

మహాశక్తి నిగ్రహానుగ్రహ ప్రతిభ
ఉత్థ క్రియాశక్తి నీయందును గలవు 200
అటు నాప్రసాదము వశ్యమ్ము లంపటు నీకు
ఇటమునఁ జేకొంచి తెత్తు శస్త్రములు
శస్త్రముల్ పట్టిచో దైవంబు గలదు
శస్త్రవర్తను లన్నదస్త్రులు మీరు
తలపోసి మీ కసాధ్యంబులు గలవె! 205
తెలిసి పల్కుచు గౌఁగిటఁ జేర్చి యతని
కవచ బాణాసన గదాసాధన ప్రతతి
మరి గొన్ని పరదివ్యమార్గణంబులును
ధర నీకు లేపకోదండంబు నొకటి
కర మొండఁగా నిచ్చి దీవించి పనిచె. 210
పనిచినం దగ మ్రొక్కి పవనవేగమున
చని చని పాండురాజతనూభవుండు
కరిఘటానీకఘీంకార రావములు
వరుదైన తురగ హేషారవంబులును
ఘనతర భేరీభాంకార రావములు 215
ఘనపదములై వ్యవీరాలాపములును

చటుల శతాపసద్యానినాదములు
పటుజయశంఖగంభీరధ్వానములును
వీనుల విందుగా వినుచు నేతేర
పూనిన నరుఁ డెంచు పుత్త్రునిచలము 220
బలము చలంబు గంధర్వవిభాసంబు
వెలయు నుద్దండంబు వీక్షించి మెచ్చి
యనిలుండు కనకరత్నాభిషేకములు
తనివిదీరఁగ జేయఁ దలఁచి వేగంబ
యామతపడి యున్నతాకారములుగఁ 225
బోయి కాంచనరత్నములరాసు లనఁగ
వినుతికెక్కిన బహువిధమహీజములు
తనరారు నానాలతానికుంజములు
పరిపూర్ణ కోరక ప్రసవజాలములు
బరగు వన్యావనభూమి భావించి చూచి 230
గరుడగంధర్వరాక్షసయక్షబలము
వారించి జృంభించె ఖాండవదహనము
కలహంస కుర శారికాలోకశుక
జలకతంగరవాంగజలయుతం బగుచు

భీముఁడు సౌగంధిక జలాకరము సమీపించుట

విలసితామోదముల్ వెదచల్లుదాని 235
పలుతావిసౌగంధిజలజాకరంబుఁ
గనుఁగొని చాల ప్రయాణించి పొగడి
వనజాకరముఁ జేరవచ్చు నవ్వేళ
యక్షరాక్షససేన లనిలనందనుని
వీక్షించి యత్యంతవిస్మయు లగుచు 240
ఔరౌర! యీతని యాకారశౌర్య
పౌరుషోద్దండసంరంభగరిమ!
పరుసడి మనల నేపట్ల నింతైన
సరకుసేయక యిదె చనుచున్నవాఁడు!
పటుపటం దన బాణబాణాసనములు 245
పదపడి దాల్చి నిబ్బరమున నేఁగి
యవ్వీరశేఖరు ననువెల్లఁ దెలిసి

భీమ, యక్ష రాక్షస సంవాదము

యెవ్వరివాఁడ వీ వెవ్వఁడ! విచటి
కెవ్వఁడు పనిచెఁ! నే రెయ్యది నీకు?

దివ్యసభూమికి దేలనిచ్చితే? 250
తప్పులు దక్కె! తత్త్వైకదక్ష
నిక్కంబు బలుకుమా న్యాయకులోత్తంస!
యనిన నాకేశుం డందనుఁ జూచి
వినయముప్పై బల్కె నాకిజయాగ్రజుండు
విన నయ్య నే విన్నవించెద మీకు; 255
జననుతుం డగుపాండుజనపాలసుతుఁడు;
సకలధరాధీశసందోహరత్న
మకుటప్రభాజాలమహితపాదాబ్జ
విందుఁడై జగతిపై విలసిల్లు ధర్మ
నందనుఁ డమ్ముఁడ నను భీముఁ డంద్రు; 260
వనములోఁ గాంచనవనజంబుఁ గాంచి
వనబోఁడి యటువంటి వనిన మిమ్మనిన
నిచ్చెద నని పల్కి యీజాడ దెలిసి
వచ్చితి; గృహుఁ జూచి వనజ మీవలయు;
అన విని పాండురాజాత్మజుఁ జూచి 265
దనుజాధినాథుఁ డెంతయు నిట్టు లనిరి
మానవ్య తెల్పుఁడ! మహనీయదేవ

సాహసము పెక్కుఁడ! సుఖమె నీకు!
నీలకాంతము లిట నిచ్చువా రెవరు?
పౌలస్త్యుఁ డున్నాఁడు ప్రభుఁడు దండకాటవిని; 270
నాయుక్తి కావలియున్న వారలకు
నియ్యఁగ స్వతంత్రంబు లేదెటఁ గల్గు?
విశ్వేశుఁడు ధననాథు వేషము శ్రీమఁ
బిచ్చిన దైగొను మటు నీల్గెఁ బెళ్ల
జనిన పాండుతనూజుఁ డాపదలఁ 275
గనుఁగొని యుట్లను గలికిల నగుచు
గురుతైన క్షత్రియకులమునఁ బుట్టి
శరశాసనములు చాలఁగఁ బూని
ధూర్తాళిఁగోటులఁ ద్రుంచి నల్గడల
వార్తకు నెక్కి యావైఖరినుండి 280
నడిపిప్పి నే నర్థి వర్యగ్గచందమున
నడుగంగఁ జెల్లువా నాబలంబునకు
నుడుగక కావలి యున్నవా రగుట
నడిగితి మీము రాజ నడుగంగ నాఁడు; 285
ఇచ్చిన చే లగుఁ నియ్యక యున్న

చొచ్చి నేఁగాని పోదు సూనంబు లనఁగ;
గనుగవ విస్ఫులింగము లుప్పతిల్ల
జననాథుఁ గనుఁగొని సైనికు లనిరి
చనువరివలెనె యిచ్చటికి నేతెంచి
మనుజకీటమ! ద్రోహి, మము సత్తగొనక 290
శంకలేక మదించి శౌర్యంబు మించి
పంకజాకరపరభాగంబుఁ జేరి
కొంకక బొంకించి కొని పోఁదలంచి
చంక దుష్టుఁడు వెంచి శరణార్థి దగునె![1]
నరుఁడవు నీవు దానవులము మేము 295
వెరువవు ప్రజ్ఞలు విడువవు నిన్ను
కరవాలముల కడికండలుగఁ జేసి
పరమహర్షంబున భక్షింతు మనుచు
వడిగముల్ ఝళిపించి యత్యుగ్రు లగుచు
వడిఁ జుట్టుముట్టిన వాయునందనుఁడు 300
కనుఁగొని ఝడిపెట్టి కను వెల్లఁ జేసి

1. చంక దుష్టుని వెంట శరణార్థి యగునె (క)

ధను వంటిగో కుశాగ్రమి చేసి యార్చి
ఘనదీర్ఘ గాకారాదిభీమహాసతుల
వసుకాశ్యప్త చైత్యములు గాంచి
కంటిరాతులు గుణసాధ్యులుగారు 305
వందసాధ్యులు మహోత్సవంబులు మీరు
గాచంపు బుద్ధులు గనియుక ముంచి
మాటల మీరు కష్టము తెమ్యంగలరె!
చేటుబుద్ధులు మాని చెప్పితి వేగ
పాటుకాబ్దము లిచ్చి యనుపుడు లెస్స! 310

శివుఁడు యమధర్మరాజుతోఁ బోరుట

కాపేవి నానందకాండజాలముల
ఖేదింతు నని యొక్కభేదకాస్త్రంబు
నారి పారించి యమానరనాథమౌళి
ధీరత చెవిచూన దివియు నవ్వేళ
యుక్త రాజపసేన లదువడివ్రాల్గు 315
లడ లోకులృష్టి లావు రెట్టించి
అద్దిరో! యాతని పాంకారమహిమ!

కొద్దిగా దని రొంచి క్రోధించి మించి
తరుణదాడిదముల్ తళతళ మనఁగఁ
గదుపడిఁ ద్రౌపది యొక్కటఁ జట్టుముట్టి 328
పొడువుఁడు పొడువుఁడు పోటీక గదిసి
యడువుఁడు నడువుఁ డత్యంతశస్త్రముల
నేయుఁడు డాయుఁడు నింతింత దునెలు
సేయుఁడు గూయుఁడు చీకాకుపడక
పట్టుఁడు గొట్టుఁడు బలిమి ఖడ్గములఁ 329
గట్టుఁడు చెట్టుగా ఖండించివైవుఁ
డని యార్చిపేర్చి మహాక్రూరు లగుచు
గొనకొని యత్యంతఘోరశస్త్రముల
ముసలజాలంబుల ముద్గరంబులను
నిశితశూలంబుల నిష్ఠురఫించి 330
బాలంబులను గదావలులకుంతములఁ
గోలాహలంబుగాఁ గుప్పి యుప్పొంగి
విక్రమింపుచు నున్న విబుధారి యుక్తి
వక్రంబుఁ గని పాండుజనపాలసుతుఁడు

[illegible] [1] 335
సింహనాదము చేసి [illegible]
[illegible]
[illegible]
[illegible] బట్టించి
[illegible] ద్రుంచి 340
యూపములు [illegible] ద్రుంచి
[illegible] ఖండించి పెక్కులు [illegible]
కవచములు [illegible] చించి
చరణము [illegible] చేసి జనక
తురగసంఘముల రౌతుల నగ్గలఁజేసి 345
కరిసమూహంబుల [illegible] గూల్చి
రథికుల జంపి సారథుల మర్దించి
రథ్యాశ్వచయము మూర్ఛంబు గావించి
గదఁ బూని విజయశంఖంబుఁ బూరించి

1. [illegible] గగనంబు గర్జిలుచుండగ (క)
2. గగన[illegible] గర్జిలుచుండగ
జగమెల్ల [illegible] ద్రుంచి (చ)

యదరించి బెదరించి యటునిటుఁ బఱపి 350
బిట్టుల్క వెన్నాడి భీకరస్ఫూర్తి
నట్టహాసము చేసె నస్త్రహాబలుఁడు
అంతట వాసవసుతుసైన్యములు
పంతము ల్వాపించి ప్రతిభలు డించి
యదరి పాఱెడువారు నడచెడివారు 355

బెదరి చూచెడువారు భీతిల్లి నేలఁ
బడి కావు మనువారు పదరిల్ చెదరి
తడఁబడువారు పొద ల్దూఱువారు[1]
తరువు లెక్కెడివారు ధైర్యము ల్దూలి
కర యనువారు విచ్చలవిడి దిశల 360

పరువు లెత్తెడువారు పసిసగాత్రముల
మఱువు చేరెడువారు మఱిహాయ వెఱచి
కన్నులు ముకుళించి కదలనివారు
అన్నన్న! యింకఁ ద్రోవ యనియెడువారు

---

1. వడి కావు మనువారు బదలికల్ నట్టి
కొండల సాగి పొద ల్దూఱువారు (చ)

వడి వచ్చె నిదె వచ్చె ననియెడువారు 365
గుండెగొన్న దిగులున గుండెడివారు
బొగులుచు బిగుల వాపోయెడివారు
నగుచు దైత్యాళిప్రసంగముఁ జేరి
హాహారవంబుల నడల నీక్షించి
సాహసబలశాలి జాంబవుఁ డప్పు 370
డోహో! భయం బేల! యుడుగుఁ డంచు
మోహరంబుగ బలంబుల నేర్పరించి
పేర్మైన రక్షకులఁ బెంపు చేయించి
భోరున బోరికిఁ బురికొల్పి తాను
పదరుచు సేనాధిపతులతోఁ గూడి 375
కదియ సన్నద్ధుఁడై కపియు నేతెంచె;
అంతటఁ జెలరేఁగి యసురాదిబలము
కొంకేయుమీఁద నగ్గలికతో నురికి
కనలుచు గర్జించి కరకరి నొరసి
తవరాక సింహనాదములను జేసి 380
కరవాల ముసల ముద్గర భిండివాల
శరపరంపరలచేఁ జలమున నరికి

క్రుమ్మి రొమ్మియు జిమ్మి గ్రుచ్చి నాటించి
చిమ్మటి గొనతేన దెప్పరాకటులఁ[1]
గదిసిన యడిసి హాకించెనుఁ జూచి 355

దైత్యక హరు రేఁగి పెనుగేనుచు
దురుసుగా నెదలేక తొలుకాఱువాన
గురియుచందంబునఁ ఘోరబాణములు
పదలక నేయుచుఁ బంధించుటయును;
గదు వెలుంగకయుండఁగా నప్పళించి[1] 360

పక్కలు బొక్కలు పాదము ద్రొడలు
చెక్కులు ముక్కులు చేతులు చెవులు
నడుములు మొదలును నరములు శిరము
లుడుగని గినుకఁ నొక్కుమ్మడి చిదిమి
ఘటుల నెల్లను బటాపంచ గావించి 365

చటుల భయంకరజాగ్రవం బెసఁగఁ
గమకించి తురగసంఘములు నూటాడి

---

1. చిమ్మర గొని తేన పెరమూగివటుల (చ)
1. కదు వెలుంగకయుండగా గట్టి పంచి (క ; చ)

వసుదేశ్వరకోటులఁ జలమునఁ జంపి
సంతసు నేర్పు మానవతుల జెండి
నంతంబుతో దైత్యసతుల నుగ్గాడి 400
నేత్రైన పక్షులఁ జంబు లనవి
ఘోరపాశనయుతకోటుల నెల్ల
హారిణంపుగుంపులఁ గదలించి గదుము
హారిశ్రోణము లిల నార్చి తోలుటయుఁ;
గలఁగి నేనుఁగులు చీకాకయ్యె బలము 405
బోతిపిరి కోటలు పట్టుండు మాని వారలు
నరదము లొప్పించియుఁ జెయ్యె వాతు వైరి రథికు
లరిమురి కూలె మహాయోధకోటి;
అంతటఁ బోక్క్రూరప్రావేశుఁ డగుచుఁ
కుంతీతనూజుండు కులిశబాణమున 410
నాహార్తరి వాటకాతుని ద్రుంచి
సాహసు నుత్తమోజ్జ్వలు గంధవాహుం
శరమున వధియించి జటిష రాస్త్రమున
ధరచిత్రరథుఁ గూల్చి దర్పంబు మెరసి
కవలి బాంధీరుపైఁ గవిసి కేతనము 415

ఘనశిలీముఖములఁ ఖండింపఁబడుచు
మలసి జాంబవుఁడు మార్గణత్రయము
విలయాంతకునిలీల వింట సంధించి
రోరి నరాధమ! రోరి దుర్మార్గ
యీరీతి పోఁగెద వేల నాచేతఁ 420
చావక పోవోరి చచ్చెదవేని
పోవక నిల్చి నీ పొంగెల్ల నణఁతు
నను జూఁడు నిను జూఁడు నాచేఁత జూఁడు
పనుపడ నాదివ్యబాణము ల్గాఁడు
మనుచు నాకర్ణాంత మగునట్లు దిగిచి 425
గొనకొని నేయ నాఘోరబాణములు
పెలుచ నేతెంచి యాభీమునకుంబు
గలయించి విలునారి ఖండించి గళము
ఛేదించుటయుఁ గాంచి పెట్టుగా నార్చి
పాదము ల్ధట్టించి బాహువు ల్చఱచి 430
గదఁ బూని పదచి యుగ్రత మోదుటయును;
అదియు ఘాతకుఁ గూలె జాంబవుఁ డంత
ఘనతరం బైనసంగరభూమి నిల్లఁ

గనుఁగొని భీముఁ డాగ్రహము చాలించి
వనజాకరము చొచ్చి వనజము ల్దెచ్చి 435
మునుపటి కేతెంచి యమ్ములపొది నించి
తన సమ్ము రాక యాధనపతి వినక
పసఁజెళ్లి దరుచు సచ్చోట నిల్చి యుండె
నంతట వారలేపు లదిగి కుబేరు
నంతయుఁ గనుఁగొని యటునటుఁ దోట్రు 440

{ పాండవులు కుబేరునకు భీమునివృత్తాంత మును దెలుపుట }

పడి మ్రొక్కి ధర్మసూనుఁడు లేచి
గడగడ వడఁకుచుఁ గలగి యిట్లనెను
ఓ దేవ వినవయ్య యొకవింత నేఁడు
మోదంబుతో నృపమూర్ధన్యుఁ డొకఁడు
చనుదెంచి బలములఁ జంపె జాంబీరుఁ 445
డనిమి యోధులఁ గూల్చి తోయజప్రతతిఁ
గొనిపోవుచున్నాఁడు గురుశక్తి మెరసి

యని సారె సారెకు పలుకుచుఁ దెలుప
విని ధరాత్మజుఁడు విస్మయ మొంది
కనుఁగవ మిణుఁగుఱ్ఱు గ్రమ్మ నిట్లనియె. 450
వింటిరే! యిటువంటివింత లెందైన!
కంటిరే! యొక్కడైన గాకత్తో మున్ను
విన్నకన్నది గాదు విచారించిచూడ!
కిన్నరగంధర్వగీర్వాణసిద్ధ
పన్నగదైతేయపాలకులైన 455
వన్నెఁ జెన్నుఁగ లేదు నయఁ బొక్కుఁడంట!
దేవతాభూమి కేతెంచినాఁ డంట!
కావరంబున యోధగణములఁ గూల్చి
గొనకొని కమలము ల్గొని చనె నంట;
కనఁగ నీవార్త నిక్కం బనఁదగునె! 460
యని దిట్టుగా నట్టహాసంబు చేసి
ఘనయుద్ధవాంఛలఁ గనుఁగొన నప్పుడు
మఱి వగ్గలించి యా నలకూబరుండు

కలిగె నా కిది కన్నె కయ్యం బటంచు[1]
గొలువుచావడినుండి గుప్పున దుమికి 465
[illegible]
[illegible]
[illegible]
[illegible]
గొనివత్తు నిపుడె నీకొలువులోపలికి 470
మఱి నాతోఁ గొంత మాఱ్కొనెనేని
బలమునఁ గలసిలోఁ జమ్ముగావింతు
నన విని ధననాథుఁ డగుఁగాక యనుచు
వినుతధైర్యశౌర్యవిక్రమాన్వితుని
బొంగలు రావించి సకలసైన్యముల 475

నలకూబరుఁడు యుద్ధమునకు వెడలుట

పొంగుచుఁ బిలిపించి భూషాదు లొసఁగి

---

1. a కలిగె నా కిది వేగ కయ్యం బటంచు
కొలువుచావడినుంచి గుప్పున దుమికి; (చ)
b కలిగె నా కిది...కన్నెకయ్యం బటంచు
కొలువుచావడినుంచి గుప్పున దుమికి (క)

వలకూబరునిఁ జూపి నయవాక్యసరణి
చెలఁగి వేమరు జెప్పి సెల విప్పించుచు;
నంతయుఁ గెరలి యక్షేశనందనుఁడు
వింతఁగా రణభేరి వేయించి వేడ్క 480
నరుణవస్త్రంబులు నరుణభూషణము
లరుణమాల్యంబులు నరుణగంధములు
ధరియించి చండమార్తాండసంకాశ
నిరుపమమాణిక్యనికరసంఖచిత
ధగధగద్ధగిత విస్ఫురత్ప్రదీప్తి 485
నగణితంబై మించు నరదంబు నెక్కి
తనచెలికాండ్రెల్లఁ దగ నలుగడల
ఘనరథారూఢులై గర్వము ల్మీఱుచు
వెలమితో గిన్నరు లిరువది గోట్లు
బలమునఁ గెరలి విచ్చలవిడిఁ జనఁగ 490
యక్షులు పదికోట్లు లరువదిలక్ష
లక్షణసాహసులై యేగుదేర
గంధర్వవరులైదు గర్వము లొప్పదలి
బంధురసత్కీర్తి వెంబడిఁ జనుదేర

పటుపటి గరుడులు పదియారుకోట్లు 495
ధరణి గంపింప నఖండత నడువ
దాసిబ లక్ష్యదికోట్లు దర్పము క్రమ్మరి
పొరి కయ్యమునకు గోరుచు నడువ
వరచతుర్దంతుల లక్షిదె వెంట లక్ష
లుకుమదాహాశి మహోద్వృత్తి గదలి 500
కాటుకకొండల కరణి శోభిల్ల
పోటి కరు ల్లైక్యమీరి హెచ్చేర
జవనసైంధవముల సంఖ్యలు మించి
భువి తల్లడిల్ల నద్భుతముగా నేగ
విలసిల్లు కయ్యంపు వేడ్క చెక్కంద్రు 505
మలయుచు యుక్తకుమారకు ల్నడువ
పదరుచు మొనల నేర్పరచుచు లక్ష
పదివేలు సేనాధిపతులువే జనఁగ
గొడుగులు పడగలు కోటులు మించి
కడువడి వెనువెంట గ్రమ్ముకురాఁగ 510
గంభీరభేరికా కాహళధ్వనులు
కుంభినీగగనము ల్ఘూర్ణిల్లి నిండ

కరదీపమణిదీపకాంతులు దిశల
పరువడి గడుఁబట్టపగలుగావింప
వెలుఁగి ముత్తైదువ శేసలు జల్లి 515
యలవడ గెలిచి రమ్మనుచు దీవింప
వలనొప్ప తనదు లావణ్యవైఖరులు
నలువొంద యక్షకన్యాసమూహంబు
గని పౌథవీథులఁగదలనియట్టి
కనకపుఁబొమ్మల గతి నిల్చి చూడ 520
ఘనబలోద్దండవిక్రమవైభవములఁ
జనుదెంచుచున్న యాసమయంబునందు

— తూర్పుతెల్లవాఱుట —

తనవచ్చురాక మార్తాండుండు వేగఁ
దనబాంధవులకెల్లఁ దగఁదెల్పు ననుచు
వనిచిన రయమున నరుదెంచు దూత 525
యనఁగ శుక్రుఁడు దోఁచె నతికళాస్ఫూర్తి
పనుపడ పక్షిపరిణయంబులకు
దివరాజవేడ్క వేకించు నవ్వేళ

సతిమీఱ గుడయానలంబుగుఫదన్ని
విలసితకాశ్మీరవేదికయందు 530
నిదుర్రి నవుడు నిం బెలుఁగంగ నిల్చి
తిర మొంద నెలనల్లదొరమో యనంగ
నలరఁ జోలజవానంద ముగుడు
తొలుత్త మీఱంగ తూర్పున తెల్లవారె

సూర్యోదయము

అలరుచు నాసమయమున భాస్కరుఁడు 535
మలయక నేతెంచు మార్గంబునందు
ధీరత నెదిరి మందేహాదిదైత్య
పీడలు బోరిలో విశిఖజాలముల
నలుకచే ఖండింప నప్పుడు దుముకు
గళగళద్రక్తసంఘాతం బనంగ 540
పరభసప్రతిభల జను దెంచి పంచ
శరుఁడు ముల్లోకము లాస్వాధించి వచ్చి
వేవేగ శుకపికవీరసైన్యముల
రావించి తగువనురాగంబుతోడ

నందంద రావించి యలరు వేడుకల ౫౧
విందులు గావించి వెస మది గోరి
బలుబింబముల నవపల్లవప్రతతి
నెలమితో నాకి బోయించెనో యనఁగ
పసుపడ నరుణప్రభావైభవములఁ
గనుపించె నుదయరాగంబు తూర్పునను ౫౨
ఏపునఁ జెలరేగి యింద్రజాలికుఁడు
రూపించి పసుపు గారుడవిద్యవాఁడు
సుకలెల్ల భావించి చూచి మెచ్చఁగను
హరిహాయ! బహుపరాకని హెచ్చరించి
రంగు మీరంగ నెజ్జగఁ గాగినట్టి ౫౩
బంగరుగుండ్లను బరువడి మ్రింగి
వడుము వే నులిబెట్టి నాలుక సాచి
మొదట గొంత నిక్కించి మిక్కిలి గొంతు
పరమూచు చేతులఁ జప్పట్లిడుచు ,
మురలఁ దెప్పించి విస్మయముగా నగుచు, ౫౪
చెలఁగుచు మునిపండ్ల చేఁ గొంత నల్పి
రొలమితో నింగికి యుగమూపె నసఁగ

సముదగ్రకరపద్మప్రభాజాల
మెఱుఁగుగా నమరించె నబ్జబాంధవుఁడు

{ పాండవులు ప్రాతఃకాలోచితములైన
కర్మానుష్ఠానములు }

అనఘాత్మ వినవయ్య యటుపిమ్మట ఘను 565
గాఁబొంద తొలినాఁడె యాఘటోత్కచుఁడు
తోడలును పాంచాలపుత్త్రిఁ దోడ్కొనుచు
పదరి కావనము నిర్మాణముఁ జేసి
యమసుతాదులకు సాష్టాంగంబు లెరఁగి
క్రమమొప్పఁ గాంచనకమల మిచ్చుటయుఁ 570
బరమవాత్సల్యంబున పాండవాగ్రజుఁడు
పరికించి సంతోషభరితుఁడై యుండె
ప్రేమ నందరి జూచి భీమసేనుండు
లేమికి బెగడి నద్దివ్యులుఁ జూచి

ధర్మజాదులు భీమసేనుఁ దేవముని యడుగుట

కాంచనాబ్జముఁ జూచి కలఁగుచునున్న 575
పాంచాలిమోము తప్పక చూచి పలికె

చెలువరో మే మెంతఁ జెప్పిన వినక
చలపాఱి కాననసంచారమునకుఁ
దొలఁగక భీముని దోడ నేఁగితివి
తెలిసె మీకంత చే తెంచితి రిటకు ౨౩౦
కరుణాంబునిధి దానికారణ మేమి?
పరువడి నతని నే పనికిఁ బంచితివి?
అదె నాభుజాదండ మదరుచున్నదియు;
తుదలేక కన్నీరు దుముకుచున్నదియు;
ఇనుఁడు తేజము దక్కి యినుపబిల్లవలె ౨౩౫
గనుపించుచున్నాఁడు కడలనుత్పాత
ములు దోఁచుచున్నవి పొలతి నిక్కంబు
బలుకుమటన్న నాపాంచాలతనయ
కలఁగుచుఁ దెలికన్నుగవ నశ్రు లొలుకఁ
దల వాంచి ధర్మనందనున కిట్లనియె. ౨౪౦

ద్రౌపది భీమునివృత్తాంతము ధర్మజుతోఁ జెప్పుట

జననాథ మీయాజ్ఞ జనుదెంచి ఘోర
వనమధ్యమున వాయువశమున వచ్చి

యాశకులము వ్రాలె నిదె మాది నేడు
నీకూర్మి తమ్ముని నిజజన్ములకుఁ
జనిచితి చనెమె నాబలశౌర్యధనుఁడు; 598
అనఘ! నన్నిటకుఁ బొమ్మనిన నమ్మితిని!
అనిన చింతించి యామరుత్తనూభవుఁడు

సత్యకేతుడు ఘటోత్కచుల సంవాదము

ఘనశౌర్యనిధి ఘటోత్కచుఁ జూచి పలికె.
దనుజాధినాథ మీతండ్రి దానొంటిఁ
జనుచుండ యక్షరాక్షసపిశాచసాధ్య 600
గరుడగంధర్వశేఖరు లెల్లరుండల
జరియించు దివ్యని సౌవర్ణజలజ
ములు దెచ్చి చేసితి! మోస మే మగునో!
ఎలమి నచ్చటఁ గావ లెవ్వ రున్నారొ!
తలఁకెద మీయయ్య తడవాలసించె 605
కలహంబు బహుళంబుగాఁ గల్గె నేమొ!
అప్పటి కరిగి నీ వామేలువార్తఁ
జెప్పిన నామది దిగులు దీరెడిని

అని యానతిచ్చిన యమసూతిమోము
గనుఁగొని యాఘటోత్కచుఁ డిట్లు పలికె 610
పరమపావనమూర్తి బంధుసత్కీర్తి
గురుకటాక్షనిరీక్ష కురుకులాధ్యక్ష
చెలువొంద మీపాదసేవఁ జేయుచును
గొలిచి నే నుండఁగాఁ గొంకు మీ కేల?
కందర్పుఁ గన్నయ్య కమలలోచనుఁడు 615
ఇందిరారమణుఁ డహీశతల్పకుఁడు
భవరోగవైద్యుఁ డాపద్బాంధవుండు
రవికోటితేజుఁ డార్తశరణ్యమూర్తి
మదనగోపాలుండు మనపాలఁ గలుగఁ
బెదరి పల్కఁగ నేమి పృథ్వీతలేంద్ర! 620
అరయంగ యుష్మద్దయావీక్షణములు
నెరవజ్రకవచంబు నీతమ్ములకును;
నొవర నీసన్నిధి నున్నవారలను
జెనకఁగా శత్రుఁడె శితికంఠుఁడైన?
అవనీశ నీయెడ ననుమానమైన 625
పవనజా చెంతకుఁ బనుపు పోయెదను

ఎవని ముల్లోకములు [illegible] నేని
అవలింతు నేని మాయామృగముఁ జూప
నను గారవింపుము నాభక్తి మెచ్చ
కనకాంబుజములంటి [illegible] 630
[illegible]
[illegible] నని [illegible]

— నారదాగమనము —

పొలుపొందు నిద్దంపుభూతి మైఁ బూసి
కలితమౌ జపమాలికయుఁ గేలఁ దాల్చి
తళుక్కైన చెళుకు బెత్తము చేతఁ బూని 635
విలసిల్లు పెన్జడ ల్వీపున వ్రాల
సరిగమపదనిస స్వరములఁ బెంచి
వెరవొప్పు ఘనదండవీణె మీటుచును
హరి నమో నారాయణాయ యన్మంత్ర
మురవడి పాడెడు నుగ్గడింపుచును 640
పారద నీహార పాటీరహార
తారకామందార తారాచలేంద్ర

శారదాశారద శశి సుధాసార
సారవర్ణుఁడు దేవసంయమీంద్రుం డపు
చనుదెంచుటయుఁ గాంచి శమనసంభవుఁడు 645
వినయంబుతో మ్రొక్కి వేడ్కఁ బూజించి
నలువంద నుచితాసనంబున నునుప
నలరి ధర్మజుఁ జూచి యమ్మౌని పలికె
వసుధాతలాధీశ! వాయునందనుఁడు
మసలక కుసుమకోటికిఁ గోర్కెఁ దివ్యఁ 650

నారదుఁడు ధర్మజునకు భీమసేనుని యుద్ధము
సంగతిని జెప్పి సహాయముసేయఁ బొమ్మనిచెప్పుట

గమలంబులకు నేఁగి కాననభూమి
నమితమోదంబున నంజనీతనయుఁ
గనుఁగొని యతనిచేఁ గమలంబు లున్న
యునికి నెల్ల నెఱింగి రయ్యంగ వేఁగుదెంచి
వనజాకరం బున్న వనవీథి యందు 655
దనుజగంధర్వులఁ దార్కొని పోరి
యుక్కుమీరిన వీరయోధులఁ గూల్చి

రక్కసబలములఁ జక్కంబు లడఁచి
కయ్యంబునకుఁ జాల కాలుద్రవ్వుచును
నయ్యెడ మఖము గాఁ జెరలించెదరు; 660
ఎటువంటి వారలకైన సిరి చెన్న వెలికి
కలహాప్రియుండు నైష్ఠికులలోన
నని వెనుకొనిపోవ కటు గెల్చి
తడయక నీవు నీ తనూజులలోన
ననుజులతోడ నీయాజ్ఞతోడ 665
మునులతో విప్రసమూహంబుతోడఁ
జనఁదగు; మీఁద లిప్పట నిల్వఁ జెల్ల
దని పల్కి త్రిదశమహాముని జనియె
శమనసంభవుఁ డంత సంతోషమంది
యమరారి కులనాథు నాననాబ్జంబుఁ 670
గనుఁగొని యిట్లను గటకటఁ బడుచు
దనుజేంద్ర వేగమే తలఁగావలయు
నలకూబరుఁడు వాయునందనుఁ డాఁడ
మలసి పోరక మున్నె మన మేఁగఁ దగును.
అనిపల్కె నంత నా యమునాయకుఁడు 675

ఘటోత్కచుఁడు తండ్రిసహాయార్థ మరుగుట

జనకుల నల్వుర జలజాతముఖిని
ధారుణీసురల రక్షంబున నునిచి
వీరాగ్రగణ్యుల వేర్వేఱఁ బిలిచి
బలములతోఁ గూడ బారులు దీర్చి
నలుదిక్కుల నమర్చి నరపతి మెచ్చ 680
తనసరి చెలికాండ్ర దైత్యపతుల
మొనచేసి బలిమిగా ముందఱ నిల్పి
రణభయంకరు లగురక్షకులతోడ
ప్రణుతి కెక్కిన మూలబలములతోడ
ననుపమ హేమరథారూఢుఁ డగుచు 685
వెనుక దా నిలిచి పృథ్వీమండలంబు
గ్రక్కతిలంగ దిగ్గజములు మ్రొగ్గ
గ్రక్కునఁ గదలె రాక్షసకులేశ్వరుఁడు
చనుమార్గమున రథచక్రఘాతముల
ఘనదైత్యబలపాదఘట్టనంబులను 690
హరిఖురాహతుల వేదండప్రచండ
చరణోద్ధతంబుల శైలముల్ ఘోర

[illegible]ములు [illegible] గలిగి [illegible]

నంత మహోత్సవ వృత్తి [illegible]గను;

[illegible]

[illegible] కయ్య[illegible] 695

[illegible] హ[illegible]

గుణ[illegible]

గుణ[illegible]

[illegible] గ్ర[illegible]

ధరణీశుఁ డప్పుడు తమ్ములు దాను 700

నెదురేఁగి పూజించి హితభక్తి మ్రొక్కి

ముందమున మణిపీఠమునఁ దగ నుంచి

మునినాథ యేపని వూని వచ్చితిరి

నను దయఁ బ్రోచి యానతి యియ్యవలయు

నన విని కౌరవాధ్యక్షుని మోము 705

గనుఁగొని యిట్లను గలహాభోజనుఁడు;

నారదుఁడు భీమునివృత్తాంతము, ధర్మరాజాదుల

[illegible]యము [illegible], [illegible]

అలకాధిపతి సేవ [illegible]

గలనైన నెఱుఁగని కయ్యంబు గలిగె
నావార్త విని భూసురావళితోడ
పావనశీలయౌ పాంచాలితోడ 71
తక్కక కవలును ధర్మనందనుఁడు
పొక్కుచు నిదె యిదె పోవుచున్నారు
సమరభీకరుఁడు నిశ్శంకుఁ డర్జునుఁడు
అమరేంద్రుపురి కేఁగె నతఁడు రాఁడాయె;
మంతు కెక్కిన యోధమండలి చేత 715
నింతకు పవనుజుం డేమెయి నగునొ!
యెట్టి వీరునకైన నిద్దరి కోకఁడు
కట్టిన గౌరియయుఁ గాదె భూపాల;
యనిఁ జా నిడిపించి యఖిలదిక్కులను
వినుతకీర్తుల నించు వీరాగ్రగణ్యు 720
లన్నదమ్ములలో నలుక లెన్నైన
మన్నను బరసేనను దరింపఁదగవు;
ధర నీడు లేని భూతలపతి వీవు
నెర యోధు లున్నారు నీసమ్ముఖమునను
దెలిపితి మన్నంతఁ దేటగా నీకు; 725

[illegible] కేల!
[illegible] వేడి [illegible] ప్రభువిక
[illegible]
[illegible]
[illegible] యోమలకు [illegible] 730
కొలువు చాలించి [illegible] నగుచు
జలజాక్షసుతుని [illegible]. శేక్షు
[illegible] నొకయంతరంగమ్ము [illegible]
క్రమములో [illegible]
[illegible] పాహావ [illegible] 735
కనులా క్షణంబునఁ గనుఁగొని కలఁగె
నోహిఁ శేషరా! యోయిరా దేవ!
యీవేళ మనకొచ్చె [illegible] నిదేర!

[illegible]

వెలకొన్న కంటిలో నెనసులునోలె
విలసిల్లు నిశ్శంక విక్రమాన్వితుల 740
భీమార్జునులఁ గన్న భీతి వాటిల్లు

మా మదిలో ననుమానంబు దీర
ధరణిపై భీముండు ధననాథు నెదిరి
దుర మొనరించినఁ ద్రుంగుట నిజము;
కోలదీర్చవలె నని గోరుచుండఁగను 745
లలిమీఱ కాకతాళీన్యాయమయ్యె;
నర్జునుం డొకఁ డున్న నావాసస్థలిని
నిర్జింపఁగా వచ్చు నిజసేనఁ గూడి
తడయక మన మేఁగి ధర్మజుఁ గవలఁ
బడనేసి పాంచాలిఁ బట్టి తేవలయు 750
నని పల్క విని క్రోధుఁడై నరనాథుఁ
గనుఁగొని గద్దించి కర్ణుఁ డిట్లనియె.
మేలయ్య కురురాజ! మెచ్చితి నిన్ను!
స్థూల సూక్ష్మంబుల సుళు వెఱుంగుదువు
బలమఱి బ్రాహ్మణపల్లియఁ జేరి 755
తలచెడి యిండిండ్లు తప్పక తిరిగి
తిరుపమెత్తక తిని ధీరత్వ ముడిగి,
పరదేశులై గుళ్లపంచల నొఱఁగి[1]

1 పరదేశులై గుళ్లపంచల మడిగి (క. చ)

దామములకై వేడబోకైరై పరున్న
భీమాంగుల నొకవిస్తుఁ జేసెనప్రు 760
పాతుజేయుక నామనాహాప్రతిభ
గుఃప్పేఁగలవాఁడు గొలుగఁడు నిన్ను
కఃడిగ్గా సింహ్గఁ గాన్పు నవ్వెర
నొక యెసవాఁడైన గాఁడి చూ నున్న!
పోరాడి యాయుధముల పోయునపుడు 765
కూరత్వ మున్నను జాలకుండుదువె!
కొలువులో నిల్చిలి కోక లూడ్చినను
దలపడవే బంటుతనము గల్గినను!
పల్లముల్ ఖేదిల్ల నుడికించి పురము
వెళ్లగా ద్రొబ్బించు వేళల నయిన 770
నొక్కింత జెనకక యుందురే యకట!
ముక్కున చెడి దొడ్డమలలోనఁ జేరి
గతిమాలి యున్న యా కష్టమానవుల
ప్రతిభ లెన్నెదవు నా బాహాబలంబు
తెలిసియు నొక్కింత తెలియవు నీవు; 775
కలఁగడివాఁడ నెక్కడ నిల్వ వోవు;

చెల విష్ణు నరనాథశేఖర నాకు
కలికి వీనులవిందుగా విందు వధిప
నరభీము లేల పద్మాక్షు లోకంబు
లరుదెంచెనేని చక్కాడిపై చెదను; 780
దలపడి గవలను ధర్మజుం డునిమి
బలువేగ పాంచాలి బట్టి తెచ్చెదను;
నావిని రారాజు నగుచు నేతెంచి
వేవేగ రాధేయు వెస గౌఁగిలించి
నుర భీము లన నెంత నాయన్న నీకు!, 785
హరిహర బ్రహ్మాదు లైన సమంబె!,
తిరమొంద నీమది తెలియంగవలసె
వెరువక నే నంటి వీరాగ్రగణ్య!,
మలయక నేరము ల్మన్నించు! మనుచు,
వెలయంగ వాక్యాన్ని వినయము ల్చేసి, 790
భూషించి, నవరత్న భూషాదు లొసఁగి,
భీమాంబుగ రణభేరి వేయించె.

[illegible]

[illegible]
[illegible]
హితులు బంధులు భూతదే[illegible] చేరఁ, 795
సతులున [illegible]ణేక్షణములు [illegible],
తరలి [illegible] నవ్య[illegible]లు నడువ,
నటు[illegible]పురమై యాత్మజా ల్లడువ,
వితతనానావాద్యవిభవమై ఖరులఁ
చతురంగవాహినీ సహితుఁడై గదలె. 800
ఇంద్రుని బోలె నాగేంద్రకేతనుఁడు
సాంద్రవైభవ మహోత్సాహియై వెడలి
వడి నేగి బదరికావనమున కరిగి

పాండవు [illegible]

తదయుక పాండునందనుల శోధించి
యెవ్వరు లేమి వా రేఁగినజాడ 805
దవ్వుగాఁ గదలి మార్తాండనందనుఁడు

తనయుల హితుల బాంధవుల సోదరుల
గనుఁగొని చేజూపి కడిమి యిట్లనియె
ఇదె యిదె పోయెద రిపుడు పాండవులు
కొదకక వెన్నంటి కూడ నేతెంచి 810
శమనతనూజునిఁ జక్కఁగా గావించి
క్రమమున నకులుని ఖండించివైచి
సమరాంగణంబున సహదేవుఁ దునిమి
రమణీయగుణధామ, రామాభిరామ
అలికులవేణి రక్తాంభోజపాణి 815
సలలితమృదుపాణి సైకతశ్రోణి
కాంచనసుమనాస, కౌముదీహాస
పాంచాలపుత్త్రిని బట్టితెమ్మనిన
కౌరవాధిపుమాటలు గనుఁగొని కనలి
భోరున నరదంబు తోనిచ్చి యతనిఁ 820
గూడఁ జేతెంచి సక్రోధుఁడై ముంది
దాఁకించి చూచి గాంగేయుఁ డిట్లనియె

విష్ణుఁడు మార్కండేయునకు హితము చెప్పుట

గురుతైన యాగమా ఘోరపాపములు [1]
కురురాజ! నిను గట్టి కుడువఁ బోవు!
మందివాఁడవు పోరె మఱచి యేతెంచి [2] 825

కొంచక యిటువంటి కుటిలముల్ మీరె!
పట్టి శత్రుఁడవై పగఁ దీర్పవచ్చు
సఖ్యత చెరచుట న్యాయమ్ముగాదు [3]
ఈ రేడుజగములు నీచేటుబుద్ధి
వారక దలచినవారికే హాని 830

పరికించి చూచిన పాండుతనూజు
లరుదైనసాహసుల్ వారి కృప గలదు
వారితోఁ బోర నెవ్వరికి శక్యంబు!
నేరని యీపను ల్మానితి గాదన్న
యెందరిలోఁ బెద్ద వైరరు లేరె రె 835

---

1. గురుతైన యాగమహాఘోరపాపాలు. (క)
2. మందివాడవుపోరె మఱచి యేతెంచి. (ఖ)
3. సఖ్యంబు చెరచుట న్యాయంబుగాదు (1378)

యందరు జనులు మాయపకీర్తిఁ బాపు
కడిమిచే మాబుద్ధి గాదంటివేని
యడరు దుష్టచతుష్టయంబును గూడి[1]
పొలియుసేన లటంచుఁ బుల్లఁ డా విరిచి[2]
కొలమితో జేతికి నిచ్చు నవ్వేళ[3] 840

కర్ణగాంగేయ సంవాదము

కెరలి కర్ణుండు గాంగేయుని దిక్కు
మరలి పావకు లీల మండి యి ట్లనియె
గంగాతనూభవ కటకటా యిట్టి
వెంగలిపలుకులు వెస పల్కఁదగునె!
అందఱికిని దాతవై యున్న యట్టి 845
మందె వేళంబున మము సడ్డఁగొనక
ప్రల్లదంబులు పల్కి ప్రభువున్నధిని
కెల్లించుకొంటివి చేగాచినాఁడ

1. యడరు దుష్ట చతుష్టయంబుఁగూడి (4491)
2. పొలియుసేన లటంచు పుడక డా విరచి (చ)
3. కొలది మీరఁగఁ జేతి కిచ్చు నావేళ (4491)

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] 855

క్రూరత్వ నేఁడు కూఁతలు గూసి
మదమున గర్వించియును మాపలుకుల్ [illegible]
[illegible] [illegible] [illegible]
పరిపంథి యనాపాండవేయులఁ బొగడి
పక్షపాతంబులు పలికితివి 860

గురుఁడును గృపుఁడును గురుపుత్రుఁ డివ్వ
రిది దుష్టచతుష్టయంబు నాచేత
నెదుట నిల్వ వని చేచాచి చాటి
కడిమి మీరఁగ బల్కి గద్దించుటయును
కురురాజు నీక్షించి గురుసూనుఁ డనియె 865

కురురాజ గురుసూనుల సంభాషణము

ధరణీశ నీయెడ తప్పేమి లేదు
నలువంద కమలాక్షనందనుం డనెడి
పలుకొంటె చేసిన పాప మొక్కటియె?
ఇన్నరాధము పల్కు లిచ్చగించుటకు
నిన్నుంచి యిది యొక్క నేరంబు గలిగె 870
మెలఁగుచు నీపాలిమృత్యువై చేరి
పొలవక నాసలఁ జూపి నమ్మించి[1]
శంకింప కిట నిన్నుఁ జంపింతు ననుచు
గంకణం బిదె చేతఁ గట్టి యున్నాఁడు
అదిగాక రాధేయుఁ డనువెల్ల వినుము; 875
కదలని నెరబంటుకై వడి వదలి
కదనంబునకు నిన్నుఁ గదియించి మీఁద
పదపడి కార్యంబు పైకొన నేని
యనిలోన నిను డించి యరుగు వేగంబె;
మన మెఱుంగమె! కర్ణు మగతనం బెల్ల 880

1. తొంగక యుండిచుఁ దోర్బలంబునను (1378)

పడుచు సీతాప్రాణేశ్వరు సంయమంబునకుఁ
గొరలిలోపల భూపతీశు గృహముకు
నలుదండ దుర్వ్యసనలు మాని వారి[1]
గలసి మహోద్యమంబు గప్పు చేసేగ
జగన్నాథ వివాహమున కోపముతోడ ౩౩౫
యువతీయూజనంబులా యాశీస్ లకును
సకల దోషక్రోధన యమీహ్రాజుల
ఘనరోమవిచ్ఛేదనై కష్టం ది ష్టవిడు

కృష్ణ గుణసూతుల సంవాదము

ముది ముది దప్పిన ముదుకఁ దటించు
వదరిసఁ గాచితి వాహినీసుతుని ౩౪౦
కాపడ పిన్న నీపని యన నెంత;
భూపతి వినుచుండఁ గొంగొట విప్రుడు[2]
కోపించి నిన్నంటి గూల్చక యున్న
నాపంత మేటికి ననుఁ జూపు మనుచుఁ

---

1. నలుదండల యాత్రవ్యసనలు మాని వారి
గలసి మహోద్యమంబు గప్పు చేసేగ (క)
2. భూపతి వినుచుండఁ గొల్చెడ విప్రుడు (2421)

గరమున బెడిదంపు ఖడ్గ మంకించి 895
గురుతనూభవునిపై గుపుశక్తి నడచె
కవలి యశ్వత్థామ కర్ణునిమీఁద
ఘనకరవాలంబు గైకొని కెరలి
యరదంబు దుమికి చయ్యన నేగుదేర
గురుఁడుఁ గౌరవరాజు గొబ్బున నరిగి 900
కర మర్థి నెడసొచ్చి ఘనుల నిర్వురను
నరికట్టి వారించి ననునయింపుచును

ద్రోణుఁడు దుర్యోధనుఁడు వారి నిద్దఱిని వారించుట

బరువడి నలుగడల్ భావించి చూచి
గురుఁ డిటులను నృపకుంజరుఁ గాంచి
పరవర కంటివే నాచేతిదిక్కు 905

{ ద్రోణుఁడు దుర్యోధనునితోఁ బ్రసంగించుట, అతఁడు చెప్పినహితము }

వారధూమకేతువువలె మిన్నుముట్టి
గాఢవిస్ఫూర్తులు గనుపట్టెనదిగో
రూఢిగా గండభేరుండ ధ్వజంబు

వాఁడెపో భీముని వరనందనుండు
వాఁడి మించిన మహా వరబలాధికుఁడు 910
అరిది ఘటోత్కచుం డరుదెంచె నింక
హరిహర బ్రహ్మల కైన శక్యంబె!
యీకర్ణసాహసం బెంతైనఁ గలదు!
చేకొని యొకబుద్ధి చెప్పెద వినుము
ఎవరైనఁ దనబల్మి యెదుటి బల్మియును 915
వివరించి చూడక వేగిరపడిన
మనుజేంద్ర మోసమౌ మానుము కినుక
చెనకిరో నిన్నేమి చేసిరో వారు
వారితో నీ కింత వైర మేమిటికి ?
ఘోరరాక్షసులతోఁ గూడి యున్నారు 920
గరిమెతో బంధువర్గమ్ములు వీరు
వరుసతోఁ బురిఁ జేరవలసితి రేని
పదుచుబుద్ధులు మాని పాండవేయులకుఁ
గడిమి సహాయంబు గందు వేవేగ;
అది పరిపోదేని యవనీతలేంద్ర! 925
కదలు శీఘ్రంబునఁ గరిపురంబునకు

మనము వచ్చినయట్టి మర్మము ల్వినిన
నిను సాగనీయఁడు నిర్జరాహితుఁడు;
అన విని కోపించి యాచార్యమోముఁ
గనుఁగొని యి ట్లను గమలాప్తసుతుఁడు. 930
పరమాన్న మొబ్బట్లు పప్పు బూరెలును

కర్ణుఁడు ద్రోణుని దూషించుట

బరువంపుశిఖరులు పచ్చళ్లు తేనె
లోరపైనకూరలు నూరగాయలును
బరకాలిపెరుఁగుతోఁ బరిపూర్ణములుగ
బారణ ల్గావింపఁ బ్రౌఢులు గాని 935
మీరిన పనులకు మీ కెంత దప్పు!
అధికు నల్పునిఁజేయ నల్పమానవుని
అధికునిగాఁజేయ నటునిటుఁ బోరల
విరివోటుఁ గల్పింప వికలము ల్సేయ
విరుదువాక్యము లాడ చెక్కులు ప్రేల 910
వేలాదువిధముల విమతులఁ బొగడ
యేలిన పతికార్య మెంతయుఁ జెరుప

మీరె సమర్థులు! మీము నెఱ సప్త
ధారుణీపతి వచ్చెఁ డా వెఱ్ఱిగాఁడె!
గొంటుసుద్దులు చేరి గూయనే గాని 945

బంటుపంతము లేల బాపనయ్యలకు!
అదె ఘటోత్కచుఁ డని యదరు గల్పింప
బెదరునే కర్ణుఁడు! ప్రేల నేమిటికి!
మొనమాట లనిన భీష్ముని గుండె లవియ
విను సీతనూజుండు వికలంబు నొంద 950

నీవు సిగ్గువహింపఁ గృపుఁడు ఖేదిల్ల
గోవిందుఁ డెందము గొందల మంద
గరుణ పాండవులపైఁ గలవారికెల్లఁ
విరవిర హృదయముల్ ప్రీతి చెగ్గిల్లఁ
దలపడి శకుననందనుని ఖండించి 955

మలసిన మాద్రికుమారులఁ జూపి
తెగువ ఘటోత్కచుఁ డెగటార్చుచున్న
నగరె! మీ రందఱు నను జూచి నపుడె
ఘోష విని కృపుఁడు మార్తాండనందనుని

కనుఁగొని దగ్గరి గద్దించి పలికె. 960
మేలు! మేలుర! కర్ణ! మేదినీరమణుఁ
డాలించి వినుచుండ నాడితి వెల్లె
వదరెదు ద్రౌపదీపతులకు నీకు
మది నెంచఁగా హస్తిమశకాంతరంబు;
వారి యేవురిలోన వాసవతనయుఁ 965
డీరేడుజగముల నెనలేని మేటి;
అరయంగ నీకు దైత్యాధీశునకును
మరి తృణ మేరుసమానంబు లగుట;
నిరవొంద భీముని నెంచ నేమిటికి?
వరయ హిడింబ బకాసురు ల్సాక్షి 970
మారిపుత్రుబలిమికి యంత్రమత్స్యంబు
వరుడైన చిత్రసేనాదులు సాక్షి
పాండునందనులతోఁ బగఁ గొనుటెల్ల
గొండతోఁ దగరు ఢీకొనునట్లు గాదె;
ఎందైన ఘనులచొ ప్పెఱుఁగంగరాదు 975
పందలకే పెద్ద బారెడునోధ

మాయురే! నినుబోలిమగఁటిమి బంటు
ఈయోధవరులలో నెవ్వరు లేరు!
మీ వెలుంగవు కష్టపుమాటననులు
గాదన్నవారలఁ గడుఁ బోనిత్తు! 930
కలఁగవు సిగ్గెలుంగవు మొత్తఁ దెచ్చి
వలసి పైఁబెట్టిన పైఖరి నీవు
తలవెట్టి పదవెత్తఁ దలఁచుకొన్నాఁడ
విల నీకు నగచు నా రెవ్వరు లేరు
నీపల్కు నెర నమ్మి నిక్కువ మనెడి 935
భూపతి కొకయింత బోక్కాద మిపుడు?
నెలవైన మాబుద్ధి నీ వేల వినెదు
చెలఁగి దైత్యుఁడె బుద్ధిఁ జెప్పెడు నీకు
కలఁకపుబైడిని నిక్కంబుఁ బల్కినను
నిలుకడగా నీతి నేరనివారి 990
గంగమ్మ కొనిపోవుగాని మాకేల!
అంగరాజ్యాధిప యనుగు పాష్మనిన

— కర్ణుఁడు కృపునిపై మండుట —

నాడిరి కోపించి మహోగ్రుఁడై కర్ణుఁ

దుదుటునఁ గృపునిపై జరికి ఖడ్గంబు
ఝళిపించి వేయ నశ్వత్థామ గినిసి 995
తళతళ మనుగదాదండంబు బూని

అశ్వత్థామ కర్ణుని శిరము మోదుట

వాలు చూర్ణముచేసి వనజాప్తసుతుని
ఫాలంబు ప్రయ్యలై పగల మోదుటయు
బెడిదంపుమూర్ఛల బెట్టుగా ధాత్రిఁ
బడి లేచి యినజుండు ప్రళయమార్తాండ 1000
సదృశుఁడై పేర్చి యాచార్యనందనుని
గోదుకళ నడిరొమ్ము గుప్పునఁ బొడువ
నది దాకి గురుసూనుఁ డర్కనందనుని
గుదికిలఁ బడద్రోచి గుండియ ల్బగులఁ
బిడికిటఁ బొడిచిన ఖేదిల్లె కతఁడు 1005

కర్ణ అశ్వత్థామల యుద్ధము

తదయుక చంగున దాటి వేరొక్క
కరవాలు కేడెంబు గైకొని నడ
కురువీరు లద్రువ గగ్గోలంగా నా

యడిదంపు పలక పయంబునఁ బూని
నడతెంచె యాచార్యనందనుం డపుడు; 1010
తడఁబడి కార్యంబు దప్పె నటంచుఁ
దోసిబడి నరదంబు డిగ్గి యేతెంచి
నరపతి యుయుత్సనసుతుఁ డాఁ నిలిచి
గురునందనునకు మ్రొక్కుచు నుత్తరించి[1]
గరిమతోఁ గర్ణుని గౌఁగిటఁ జేర్చి 1015

— దుర్యోధనుఁడు వారిని వారించుట —

సరసోక్తులను వారి సమ్మతిపఱచి
పలుమరు కర్ణుని భావించి చూచి
పలికె నెయ్యంబుతో ఫణికేతనుండు
ఇదియేమి రాధేయ యేల పోరెదవు
పదుగురు గాదన్న పని సేయఁదగదు 1020
విహితం బెఱుంగవు వినుము నాబుద్ధి
బహుజనద్వేషంబు భావ్యంబు గాదు

---

1. గురునందనునకు...మ్రొక్కుచు నుత్తరించి (క)
2. గురుసుతునకు మ్రొక్కి కోపంబు మాన్పి (వ)

తనర నీ వేగి శాత్రవులఁ గెల్చినను
మనపెద్ద లెల్లను మనలోని వారె
అటుగాక వేరొక్కరైన నీపుణ్యు 1025
లటువలె గావలె ననియెడివారె
ఈమహాత్ములమాట లెన్నైనఁ గలవు
నామాట మీఱకు నాయన్న నీవు;
అని బుద్ధిచెప్పిన యటువలె కర్ణ
ననుజులసుతులసేనాధినాయకులఁ 1030
గనుగీటుటయు మహీకాంతునిబుద్ధి
విననికైవడిఁ గురువిభు ధిక్కరించి
ధనువులు మ్రోయించి తమకము ల్మించి
ఘనవాహినులతోడఁ గదలి రెంతయును;
మచ్చరంబున మహోన్మత్తులై కెరలి 1035

{ ఘటోత్కచుఁడు ధర్మజునితోఁ గౌరవులరాక నెఱింగించుట }

విచ్చలవిడి కురువీరపుంగవులు
వచ్చు వగ్గలిక భూవరుల మోహరము

లచ్చెరువుగొని చూచి యనురాగమొంది
శౌర్యవిస్ఫూర్తి నాకంపక్రీత్తి
తూర్యము ల్వాయించి దోశ్శక్తి మించి
శేషలు మ్రోయించి కృషిని గంటిన
నామణిమానాసములు చేయించి
దంతివాహులనెల్లఁ దగ నేర్పరించి
పాండవేయులచెంత ఛత్రము ల్వేసి
బలుపడి డక్కిన బలముల నెల్ల 1045
నేఁగోలుగావించి హెచ్చి క్రోధించి
తనరార ధర్మనందనునకు మ్రొక్కి
జననాథ కురువీరసైన్యంబు గెరలి
ప్రాకటంబుగ సత్త్వపాథోధు లెలమి
యేకార్ణవంబుగ నేతెంచులీల 1050
కొలదీర జగడంబుఁ గోరి వచ్చెదరు
తలకక మీకూర్మితనయుని కిపుడె
నెల విమ్ము కరిపురి చెచ్చి వచ్చెదను
తొలఁగక నిల్చినఁ దునిమి వైచెదను
నావిని ధర్మనందనుఁడు చింతించి 1055

భావించి కౌరవబలము వీక్షించి
దిటము దొలంగించి తెగువ చాలించి

ధర్మజుని భయసంతాపములు

కటకట పడి ఘటోత్కచున కిట్లనియె
దనుజాధినాథ యెంతటికార్య మొదవె
ధనపతిచే వాయుతనయుండు చిక్కె
ఘనము దుర్యోధన మండలేంద్రునకు
ననిలోనఁ జిక్కితి మయ్యో కుమార
యక్కటా నిల్చి పోరాడఁగా నోప
మెక్కడఁ జనఁగల మెవ్వఁడు దిక్కు
చండబలోద్దండసాహసాంకుండు
గాండీవి వచ్చినఁ గాచుగా మనల
కవ్వాడిదక్క యీ కౌరవావళుల
నెవ్వరు గెల్వలే రీధరాస్థలిని
మారిమి చెక్కలి గొట్టితే పాలు
గారెడుబాలవు గదవన్న నీవు
ఘను భీష్మ కృప కర్ణ గురుతనూభవులు

సురలతోఁ బోరి మెచ్చులు గన్నవారు
ధార్తరాష్ట్రులు సోమదత్త బాహ్లికులు
వాస్త కెక్కిన శౌర్యపరబలాధికులు
శకుని భూరిశ్రవ సైంధవాదులును 1025

మకరాంకవైరితో మార్కొనఁ గలరు
పరువడి నిటువంటి బలియురతోడ
సమమైన నేలయోధావళితోడ
నేఁటఁ బోరెద వెట్లు గెల్చెదవు
వీరాగ్రగణ్య యేవిధ మింక ననిన ? 1030

—{ ఘటోత్కచుఁడు ధర్మరాజునకు ధైర్యముఁ జెప్పుట }—

మేనెల్ల నిక్కించి మీసము ల్దీటి
పూని పెల్లుగ నార్చి భుజములు సరచి
ధారుణీపతిమోముఁ దప్పక చూచి
ఈరీతి చింతింప నేలయ్య మీకు
అక్షీణబలశాలి యానాసుసుతుఁడు 1035

యుతుల ఖండించి యురు దెంచు నిప్పుడె

దుర్జను లగువీరిఁ దునుమ సోదరుమ
నర్జనుం డేల! యోధరాధీశచంద్ర
కురుబలంబుల నెల్లఁ గూల్చి నే నిపుడె
మెరువడి నీచేత మెచ్చు లందెదను 1090
వలనొప్ప నే చిన్నవాఁడను మీకు
కలనిలో రిపులకు గాలమృత్యువను
ఈకురుబల మెంత! యెల్లలోకంబు
లేకమై వచ్చిన నేగెల్తు నిపుడె!
కలనిలోఁ జంపక గౌరవాధిపుల 1095
బలిమిచే పట్టుగ బట్టుకవచ్చి
కడిమి మీపాదపంకజములచెంత
బడవైవకున్న మీపట్టిని గాను;
ననుఁ జూడుమని సింహనాదముచేసి
జననాథు ననుమతిఁ జయ్యనఁ గదలి 1100
తనసైన్యముల కెల్లఁ దగఁజేయి చూపి
కనలుచుఁ గలనికిఁ గదియించుటయును
ఆరొండ దనుజసైన్యము లేపుమీరి
కో యని దిశలు గగ్గోలుగా నార్చి

ఘుమ్మనైన హాటింపు ఘంప్రములు మీఁద 1105
గమకించి దనుజుల కింకరులుదండమునఁ
కొండలచొయిల రెక్క కొప్పులు చెరచి
మహితతోఁ జింతకంఠ ద్యుతి
పదియు నిర్భరయు నేఁడు మూడు వేల
పడవేలఱుండిని బల్లి యెమ్కొని 1110
గిటుగిటు కోఁరలు గీటించి తలలు
పటుకు పటుక్కన పగులంగ గొరికి
తుటుముగా హయములఁ ద్రొక్కి వేదండ
ఘటలశిరంబులు కబళించి నమలి
వీరసేనలమీఁద వెగదండ నురికి 1115
పేరెము ల్వారించి ప్రేవులు దూరి
గళములు గఱచి రక్తము లూర్పువిడక
గళగళఁ ద్రావి బెగ్గడిలఁగఁ ద్రేల్చి
జుఱ్ఱున మెదడులు జుఱ్ఱి మరించి
గుఱ్ఱుగుఱ్ఱున రొప్పి గుండెలు నమలి 1120
కనుబొమ ల్ముడివెట్టి గద్దించి గదిమి
ధనువులు విరిచి సాధనములు వెట్టు

చేసి ఛత్త్రంబులు చించి ధ్వజంబు
లాసించకుండ బోకార్చి శంఖములు
పూరించి బెట్టుగా బొబ్బలువెట్టి 1125
భేరులు మ్రోయించి భీతి పుట్టించి
పగటున చతురంగబలములఁ దరమి
పొగరెక్కి యటు బోకు పోకుఁ డటంచు
వెన్నంటి యరికట్టి వికలము ల్సేసి
మిన్ను పిట్టలుపార మెరిసి యార్చినను 1130
కావు కావు మటంచు గర్ణుఁ డున్నెడకు
వేవేగ గౌరవవీరసైన్యములు
పరతెంచుటయుఁ గాంచి, పావనిపట్టి
శరశరాసనములు సంధించి నిగుడి

కురుపాండవుల యుద్ధము

తక్కక కర్ణునిఁ దా విజృంభించి 1135
పెక్కుబాణంబుల భేదించి పలికె
మాయయ్యలకు నీకు మాయనిపగలు
పాయని క్రోధముల్ బలసి యుండఁగను

గనుపడు వేళల [illegible]

[illegible] 1140

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] 1145

ఘనవైభవంబులఁ గరిపురి కరిగి

గట్టిగా పాండవాగ్రజుని నే నిపుడె

పట్టంబు గట్టుదుఁ బటుశౌర్య మెసఁగి

అసితనయరదంబు వరటుగాఁ దోలి

ఘనశిలీముఖములు కప్పనిమాఁడఁ 1150

గురిపించి పడగలు గొడుగులు సించి

వరధనుర్బాణముల్ వ్రయ్యలు చేసి

యరదంబు సారథి వాజులఁ జెండాడి

కరవాలమును వల్క కవచంబు దునిమి[1]

---

1 కరవాలమును పల్క కవచంబు దునిమి (ట)

పరువడి శకుని వెంపరలాడి గదిమి 1155
పరయోధవర్యుల వరుస ఖండించి
దొంగి దుస్ససేనుని యుదుటెల్ల నడచి
తెగి విజృంభించుదైతేయునిఁ గాంచి
వేఱొక్కరథ మెక్కి విల్లొండు దాల్చి
ధీరత నెదిరి రాధేయుఁ డిట్లనియె 1160
ఓరి నిశాచర యుప్పొంగ నేల
శూరతచే నెందు చొచ్చిన నిన్ను
మడియించి ధర్మజు మర్దించి కవలఁ
బడనేసి పాంచాలిఁ బట్టుకపోదు
నని నారసంబుల నతనివిల్దునిమి 1165
ఘనతరధ్వజము చీకాకు గావించి
గొనకొని యురదంబు గూల్చి దైతేయు
తను వెల్ల జర్ఝరితంబు గావించి
బలముల శరపరంపరల జక్కాడి
తలపడి రథికులతలలు ఖండించి 1170
కవల జాడింపు నాగ్రహమున నొంచి
కవిసి ధర్మజుమీఁద గమకించుటయును;

అలుక రెట్టించి యా యసురేశ్వరుండు
ప్రళయకాలాంతక ప్రతిమాను డగుచు
పృథివి భేదిల నార్చి పేర్చి మాణిక్య 1175
రథ మొప్ప నెక్కి బలాధిపులఁ బంపి
రవిసుతుఁ దాఁకి నానాశరాలముల
కవచంబు విలు తురంగముల సారథిని
చెలరేఁగి యింతింత చిద్రుపలు చేసి
మలసి యొక్కమ్మున మకుటంబుఁ గూల్చి 1130
యొక్కొడునరదంబు లెత్తెడువిండ్లు
చెక్కలు గావించి శరములు నఱికి
సాయకప్రతతిచే జగము పుట్టించి
కాయంబు జల్లెడగండ్లు సేయుటయుఁ;
కలగి రాధేయుఁడు కౌరవాధిపుని 1185
బల మున్నయెడకు నిబ్బరమున బెగడి
తలపీడ బారఁ నత్తఱి దైత్యవిభుఁడు
నిలునిలు మని యార్చి నిగుడి వెన్నంటి
యనసూత వాఁడె ని న్నేలినవాఁడు
గావఁగాని నిన్నుఁ గాచుఁగానిఁ బిలువు 1190

తలఁపు నేవేళ మంత్రములు బోధించు
చెలి వీవు గాపాడఁ జెల్లదె నిన్ను
మీరాజు జెగడ మా మేటిసైన్యరుఁడు
గారవింపఁగ నిన్ను ఖండింతు నేఁడు
భాసిల్లు నొకదివ్యబాణంబు వాడిగి 1195
యేసిన మూర్ఛిల్లి యిలఁ ద్రెళ్లె నతఁడు
ప్రకటించి కర్ణుని పాటిల్లఁ జూచి
శకుని దుశ్శాసనుల్ సైన్యంబుతోడ
రథివేరుగల మహారథులతోడ
వహికెక్కు నెరయోధవర్యులతోడ 1200
దనుజాధినాథు నెంతయుఁ జుట్టుముట్టి
పునిశితాస్త్రంబుల నోస ముంచుటయుఁ
గనుఁగొని యాఘటోత్కచుఁ డుక్కుమీరి
ఘనతరదివ్యమార్గణజాలవృష్టి
గురియించి బలము గగ్గోలుగా నటికి 1205
కరివాజిరథయోధగణములఁ ద్రుంచి
చేరి యొక్కట దుష్టసేన మర్దించి
ధారుణి నతిరథోత్తములఁ బడ్చాడి

పిశాచాధిపనవాంబిపులఁ జంపి
కౌణపాధిపునిపై గడఁకించుచుండుచుఁ; 1210
అసహాయశూరత నదరించుచున్న
వనచరభర్తృని సన్నద్ధుడై నిల్చుచుండుచుఁ;
వానరవరుఁ గూల్చి వచి నేఁడు దేవ
ఘాటశరాస్త్రసంధానములు పెక్కింతి
గ్రక్కున నెడసొచ్చి గడిసి పోకటయు; 1215
నక్కుమారులనెల్ల నవలీలఁ దునిమి
సమరాంగణమున మూర్ఛలఁ బడియున్న
ద్యుమణితనూభవ దుశ్శాసనులను
కదువడి శిరములు కబళించిపట్టి
బెడిదంపుఖడ్గంబుఁ జెరికి చెట్టార్చి 1220
కడిమితో గంఠముల్ ఖండింపఁబూని
తడయక మదిలోన దంష్ట్రుల ప్రతిన
దలఁచి యంతట వారితలలు మన్నించి
వలువొంద నొకయోజనప్రమాణంబు
భోరున ద్రిప్పి నంభోవీథి వైచి 1225
కౌరవాధిపుమోముఁ గనుఁగొని పలికె

క్రూరాత్మ! దుర్మార్గ! కుటిలమానసుఁడ!
వీరె నీతమ్ములు వీరె నీసుతులు
వాఁడె నీయనుజుఁడు వాఁడె కర్ణుండు
పోఁడిమి జముఁ జేరఁ బోవుచున్నారు; 1230
గొనకొని విడిపించుకో పోదు రమ్ము;
జననాథ నీసాహసంబుఁ జూచెదను
అలిగి వీరలఁ జంపునప్పుడుగాక
ఎలమితో నీశౌర్య మెపుడు చూపెదవు
చెలరేఁగి నీవు వచ్చిన పని యేమి? 1235
యులుకుపట్టక నూరకుండుట యేమి?
యీకలుషాత్మకు లీల్గినఁ జేరి
నీకు దుర్మంత్రముల్ నేర్పువా రెవరు?
ఇటువంటి చెలికాని నెడఁబాసి రాజ్య
మెటువలె నేలెద వీబ్రదు కేల? 1240
మావారి మును బలుమాయలఁ గెలుచు
కైవసంగరమున గెలువుమీ నన్ను
మున్ను నీ దుర్గుణంబులు చాల విందు
మన్నించి యెంత శాంతగుణంబు గలిగె!

దురమున నను డాసి తొడరలేవని 1245
కరిపురికై యేప గదలించి చనుము;
అనుచు నుగ్గ్రాసంబు లా రాజు నాడి
వనజాక్షసుతుని భూవరుసహోదరుని
ఫలమిరాఁదఁబడిరేని యాల్గుచు దనుచు
నలుకుచుఁ బట్టి వేఱొకచోట నునిచి 1250
శకునికై దూరి నిశాతబాణముల
వికలంబుచేసిన వెన్నిచ్చుటయును
ఘాతచే నదలించి గర్జించి గోర్చి
నీతిగా దిది నీకు నృపతి మాడంగ
పోదువా? వె న్నిచ్చి పోరిలో నిటుల! 1255
నేడిక్క నేఁగిన వేల పోనిత్తు
ఆనాఁడు బలుసహాయంబు చేసితివి
యీనాఁడు నినుఁ జావ నిచ్చునె రాజు!
అదిగాక నీకు మేనల్లుఁడు విభుఁడు
కదనంబులో నిన్నుఁ గావఁగా లేఁడె! 1260
పిలువుము యోధుల పిలువ రా రాజు
దలవుము నీకులదైవంబు నిపుడె

ఖ్యాతికి నెక్కు సంగరభూమిగాని
తాతయ్య మాయజాదంబులు గావు;
వలనొప్ప ఘోరాహవస్థలి గాని 126
చలపట్టి పోర నీచావడి గాదు;
పొలుపొందు ఘనశరంబులుగాని నీవు
పలికిన ట్లనె బడ బాచిక ల్గావు
నలువంద దానవనాయకు ల్గాని
బలుమాయలను బన్ను పాండవు ల్గారు; 127
పోకు పో కిటు రెండుఁ బోయిన నిన్ను
చీకాకుపరచక చేగాచి విడువ;
నని పల్కి ఘోరదివ్యాస్త్రంబుఁ దొడిగి
గొనకొని రథముపై గూల నేయుటయు
గనుఁగొని గురుఁడు గంగానందనుండు 127
కవలి మిక్కిలి ఘటోత్కచునిపై దాకి
విలు ద్రుంచి యరదంబు వికలము ల్సేసి
చలమున్న హయముల సారథిఁ దునిమి
ఘనతరదివ్యమార్గణములు చొనిపి
దనుజేంద్రు దేహ మంతటను నించుటయును

కనకతనూజనిపట్టి [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] 1285
[illegible]
నవి రెండుచండమార్తాండ తేజములు
వివిధాగ్నికీలలు విస్ఫులింగములు
గ్రక్కుచు దశదిశల్ గ్రమ్మ యేతేర
మక్కువ గాంచి భీష్మద్రోణు లపుడు 1290
గరుడపావకరౌద్రకమలాస్త్రకులిశ
వరుణపన్నగమేఘవాయుబాణములు
నిగిడింప నవి యెల్ల నీఱు గావించి
తెగువ నేకెంచిన దివ్యాయుధములు
గనుఁగొని గూరుఁడు గంగానందనుండు 1295
జననాథుసోదరు ల్జగతీశ్వరుండు
గురుతనూభవకృపుల్ కుంభినీధవులు
పరువడి భగదత్తబాహ్లికముఖ్య

లవిరళ దివ్యశస్త్రాస్త్రము ల్జొనుప
నవిరొల్లఁ బొడిసేసి యరుదెంచుటయును; 1300
అదిరొల్లఁ బరికించి యాచార్యుఁ డుదిరి
యిదె మహాప్రళయంబు లేతెంచె నింక
వడి నాయుధంబులు వాహనంబులును
విడిచి కరంబులు వెస ముకుళించి
యెదురుగా నిలిచిన యీసేన లన్ని 1305
బ్రదుకుట నిజము శౌర్యముఁ జూపఁ జెల్ల
దని యెలుగెత్తి సైన్యంబుఁ జాటి
జననాథురథముపైఁ జంగున దాటి
కౌరవాధీశుని కర మప్పళించి
ధారుణి లంఘించి తగ నిల్చుటయును; 1310
చిటిముడివడి యోధశేఖరు లెల్ల
దంటుకున నరదముల్ దుమికి సేన
లటువలె గరితురంగాయుధావళులు
పటుగతి విడిచి చొప్పడ నిల్చుటయును
నతిరయంబున నమ్మహాయుధద్వయము 1315
ప్రతిభ వెలించి కుంభద్రష్టి మించి

బాలాతపములీల బలములమీఁద
కీలలు బర్వించి కేడించి మఱలె
దనుజాధినాథుఁ డంతటఁ బోక గెరలి
ఘనరథ మెక్కి సత్కాండాసనంబు 1320
కరమున సంధించి కాండజాలముల
కురురాజానుకుటుంబు గూలంగ నేసి
గంగాతనూజు నొక్కట స్రుక్కఁజేసి
సంగరంబున రెంట సైంధవు నొంచి
గురుని మూఁడింట గగ్గోలు గావించి 1325
గురుసుతు నాల్గింట గుదియఁగా నేసి
దారుణంబుగ భగదత్తు నేనింట
నాఱింట శాల్వాఖు వని దూలసేసి
కృపు నెన్మిదింట భూరిశ్రవు పదింట
నృపసహోదరుల పూనికల నేనూట 1330
వలుకమై నేసి సైన్యము నుగ్గుచేసి
బలసి యాశికునిపై మరలి క్రోధించి
చలపట్టి రథముపైఁ బంగున దూఁకి
తలద్రెంప గమనించు ధనుకంబు గాంధి

యరదంబు నూకి డాయంగ నేతెంచి 1335
కురురాజుఁ గనుఁగొని గురుఁ డిట్లు పలికె;
మనుజేంద్ర యీ మేరమాను యవస్థ
దనుజాతినాథు నుద్దండంబు జూడు
సాగవు మనసాహసంబు లిచ్చోట
ఏగతి నిది మాన్ప నెవ్వరివశము 1340
కోపంబు చాలించి గురుబంధుజనులఁ
గాపాడి నిను నీవ గాచుకొ మ్మింక
చేరి రక్కసునితోఁ జెలిమి వాటించు
పోరాటములు మాని పురి చేరవలయు
పడుచు పాపఁ డటంచుఁ ఘాటించవలదు 1345
పిడుగు కొంచెంబైన బెడిదంబె గాదె
ఈ నరభోజనాధీశ్వరు నొచ్చ
నానాటి రావణు సంతతి మేటి
యనిన నంతయు నిశ్చయం బని తెగడి
తనమది చింతించి ధరణీశ్వరుండు 1350
తనయులు హితులు బాంధవులు సోదరులు
[illegible] లు గలవఁ గూలుటయు

దనుజారాతి [illegible] దనుజ
[illegible]
[illegible] 1355

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] 1360

[illegible]

అవధూర్త మీకు సహాయంబుగాఁగ
జరుపెంచువారితో సాహసం బేల
కాదుగా పాండవకౌరవు లనెడు
భేద మే మున్నది! ప్రేమ భావింప
నొగి వారు మేము నీ కొక్కటి గాదె! 1365
పగవానివలె నెంత పనులు జేసెదవు
మలసి యుద్ధముచేయ మా మీఁదఁగాక

బోలుపొంద దూరము పోయివచ్చెదవె
చను నింటగెల్చి రచ్చల గెల్వవలయు
ననెడిసాటువ నిజ మాయె మాయన్న 1370
ధనపతిమీఁద యుద్ధమునకు మనము
చనుటకు నీదివ్యశరకౌశలంబు
నీసాహసప్రౌఢి నేఁజూడవలసి
మాసైన్యముల నెల్ల మరలింపనైతి
విన్ము నీశౌర్యంబు నీకౌశలంబుఁ 1375
గన్నులపండువగాఁ జూచినాఁడ
మాయయ్య వౌదువు మాయురే! మేలు
నీయంత ఘను లవనిస్థలిఁ గలరె!
యని ఘటోత్కచుఁ దన యక్కునఁ జేర్చి
తనరంగ శిరమునిపైఁ దముకంబు మూర్చి 1380
దమ్ముభీమునితోడఁ దనసేనతోడఁ
జని ధర్మతనయునిచరణాబ్జములకు
గరిమతో మ్రొక్కిన గని ధర్మసుతుఁడు
గరిమతో దీవించి వారి కందఱికి
[illegible] 1385

ధర ద్రుల శంఖనాదంబు పూరించె
తతకీర్తి ధర్మసంపద నార్జఁ బూని
యతివేగ ముభయసైన్యంబులు గదలె
కేజాత్రితసయదున్యాసను హ్రాస్ఫ
లరయంగ దెకిసి దివ్యాలదిక్తి లగుచు 1390

మొలకపిక్కలు మొగంబుల గావహింపఁ
దలలు వంచుకయున్నఁ దగ నిరీక్షించి
గురుసూనుఁ డంత నర్జుని సుతుఁ గాంచి
విరుగుట దిరుగుట వీరుల కెల్లఁ
గలదు నీతరమునఁ గలుగునే కర్ణ[1] 1395

అల ఘటోత్కచుని సాహసముఁ జూచితివి
నెలవుగా మాబుద్ధి నిజమాయె నింక
ములును దాకఁగఁగాని మొగ్గ రెవ్వారు[2]
వాటుకంబుగ మించి నాడరా దనెడి

1. విరుగడ తిరుగడ వీరులకెల్ల
గలదు నీ తెరగున గల్గనే కర్ణ (శ)
2. ములుకుల దాకినగాని ముగ్గ రెవ్వారు (శ)

మాట యొక్కటి గాక మఱియొండు గలదె 1400
పొలుపొందఁగా మించిపోయిన సిగ్గు
తలపోసి కొన్న నెంతయు రాదు వినుము
పెక్కుమాటలు నేర్చి ప్రేలెడువాని
కెక్కుడిసిగ్గు నీ కేల చింతింప
పొగరు నుద్దండంబుఁ బుట్టక యుండ 1405
సుగు లడఁగించె రక్షోవల్లభుండు
నిలుపుము శాంతంబు నీతిధర్మంబుఁ
దలఁపుమీ యింకనైనఁ దలదాకె నంత
అనుచుఁ జెల్లెలు వావ నాడినమాట
తెనయంగ చిలుకులై హృదయంబు గాడి[1] 1410
వెనకముందఱఁ జూచి వికలంబు నొంది
వినియును విననట్లు వెస నేగుటయును

— నలకూబరుఁడు యుద్ధమునకు సన్నద్ధుఁడగుట —

అక్కడ సకల సైన్యసమేతుఁ డగుచు
జక్కులరాపట్టి చనుదెంచుటయును

1. తెనయంగ ములుకులై హృదయంబుగాడి (క. చ)

దుర్వార శౌర్యుండు దోహప్రచండ 1415
గర్వితారి మదేభకంఠీరవుండు
భీమబాహాస్త్రుండు భీమసేనుండు
భూమి బిట్టదరంగ భుజగేంద్రుఁ డదర
శైలు ద్రుళ్ళ దిక్కులు వ్రక్కలింప
భీషణ శంఖంబుఁ బూరించి యార్చెను; 1420
తనమది నుప్పొంగి తమకించి ధర్మ
తనయుండు నాగకేతను వీక్షించి
అదె విను భీమశంఖారావమహిమ
కదనంబు చాల నగ్గల మయ్యెనేమొ
పదపదం డని బెట్టు పలికిన వేగ 1425

— ధర్మరాజాభిమన్యులు వచ్చుట —

గదలి యాభీముని గడియఁగా జేరి
తనకు మ్రొక్కిన వాయుతనయుని గ్రుచ్చి
యొనరఁ గౌఁగిటఁ జేర్చి యుప్పొంగె రాజ
పావని యప్పు డాపాంచాలిపుత్రి
భావించి సంతోషభరితుఁడై చూచి 1430

యరదంబు డించి నెయ్యమున లాలించి
తరుణికి గమలముల్ దండలు గూర్చి
గుఱుతుగా నొకకొన్ని కొప్పున నునిచి
మరికొన్ని చిత్రదామములు గూర్చి
కరుణతో నిఖిలాంగకముల సమర్చి 1435

అరవిందముఖనుతు లంగీకరించి
కవల ఘటోత్కచుఁ గౌఁగిట నలమి
కువలయాధిపుఁ జెంతఁ గొలిచియున్నంత

అమరావతిలో నర్జునునకు నారదుఁడు భీమునకును గుబే
రునకును సంభవించిన యుద్ధముసంగతిని దెల్పుట.

తిలకింప నమరావతీపురంబునను
బలుదెఱఁగుల దిశాపతులు గొల్వఁగను 1440
తొలుగక రంభాది తోయజాననలు
పలువుర చెలరేఁగి నాట్యము ల్సలుప
నాక గంధర్వ కిన్నర యక్ష గరుడ
[illegible]సంఘములు [illegible] దెలుప
[illegible] [illegible] [illegible] యర్జునుండు 1445

వ్రాలఁ గూర్చుండి యామోదింపుచుండ
వలనొప్ప బలువైభవంబులతోడఁ
గొలువున్న సురరాజు గొలువులోపలను
నకని కీర్తించి యానారదమౌని
వెరవొప్ప నందఱు వినఁగ నిట్లనియె 1450
నరనాథ పవమాననందన యతఁడు
గరుడ వాసవులకుఁ గదనంబు గలిగె
నది విని మీయన్న యనుజులతోడ
మదవతితోడ భీమతనూజుతోడఁ
జనుచున్నఁ గురుపతి చయ్యనఁ గదలి 1455
యనిచేసి పిదప సహాయుఁడై యేఁగ
నలకూబరుండు సేనలగూడి వచ్చి
కలహంబుఁ గావింపఁ గదిసి యున్నాఁడు
బలుకయ్య మగుఁగాని పరిపాటి గాదు
అలకాపురము చెంత కరుగు పొమ్మనిన 1460

— అర్జునుఁడు ధర్మరాజానుమతిఁ గైకొనుట —

జనరేంద్రునకు మ్రొక్కి యాపాండుతనయుఁ

డమితవేగమున రథారూఢుఁ డగుచుఁ
జనుదెంచి సాష్టాంగవిధు లాచరించి
భీమసేనాచార్య భీష్మాదులకును 146
సామోపమున వందనాదు లమర్చి
తివిరి పెద్దలచేత దీవన లంది
కవలు మ్రొక్కిన వేడుకల గారవించి
యంచితం బగు తన యరదంబుమీఁద
పాంచాలపుత్త్రినిఁ బటుగతి నునిచి 147
సురపతి యొసఁగిన సుమబాహుకములు
చిరమణిహారముల్ చిత్రాంబరములు
కరుణతో నొసఁగి వేడ్కల నాదరించి
ధరణీశుచెంతఁ బంతము మీఱ నిలిచె
ఆసమయంబున యమతనూభవుఁడు 148
ఖ్యాసిల్లు కిన్నరపతిసేనఁ జూచి
తమబల మున్నచందము విలోకించి
యమరవదీసూను నాననాబ్జంబుఁ
గనుఁగొని మ్రొక్కి యోకరుణాపయోధి
భువనహిత రాక్షస గరుడగంధర్వ 149

బలముల రక్షకుల బరికించు మమ్ము
నిల గొల్చి మాకు దయసేయు మన్నన
మోహము రానీక మున్నె శస్త్రాస్త్ర
నానాస్త్రశస్త్రముల నెల్ల నేర్పుమీఱ
బలుకటి సేనాధిపతివి నీ వగుచు 1485
నిలిచి తత్కార్యంబు నెఱవేర్పు మనఁగ
అన విని గాంగేయుఁ డౌఁ గాక యనుచుఁ
దనరాముదత్త ప్రశస్తాస్త్రములఁ
గనుఁగొని మొన నలగోలు గావించి
ఘన యోధవరులఁ జెంగట భద్రపఱచి 1490
హయలను నిరుకొప్పులందు సమర్చి
కదులను బాహ్యభాగంబులఁ జేర్చి
కరిసైంధవపదాతిగణముల చెంత
సురవైరి గురుసుతార్జునుల నేమించి
వారి చెంగట ద్రోణ వసుధాప్తతనయ 1495
భూరిశ్రవుల సద్భృతముగా నునిచి
వారికిఁ బ్రాపుగా వలనొప్పఁ గవల
ఘూరుతి బాహ్లీక మగధుల నునిచి

ధాత్రీశ్వరుల సత్కీర్తులు వినిచి
వాసిని రెండుమొత్తముల నెక్కి 1500
మేల్మైన గాత్రుల మరల రేఁగించి
యాహాంకారాగ్ని తాపిధం బంత
గనిపించి విజయశంఖంబు బూరించి
ధనువు న్మ్రోయించి సాధనములఁ బూని
పనుపడ సేనాధిపతి తానె యగుచు 1505
మొన నిల్పియుండె తెంపును పెంపు మిగుల
నలకూబరుండు మానవనాథుబలము
చెలరేఁగి యాశ్చర్యచిత్తుఁడై చూచి
చెంగటఁ జేరి మచ్చిక గొల్చియున్న
జాంగలు వదనాంబుజము గాంచి పలికె 1510
అన్న కంటివె దానవాధీశుబలము
లున్నచందంబు నాయోధులతెఱఁగు
గమనించుచున్నారు కదనంబునకును
కమలంబునకును నొక్కండు వచ్చి యొంత
పని చేసె నటువంటిబహుయోధవరులు 1515
మొనచేసినారు సముద్రంబువోలె

ఆప్త యోధుల నలఘుతేజంబు
భావింపఁ గన్నులపండు వయ్యెడిని;
మానవులే యని మసలఁగా వలదు
మీ నేర్పుఁ జూచెద నేకయోధవరుల 1520

బలముల సేనాధిపతుల నేర్పఱచి
కలనికి యరిమొనగా నిల్పి మనినఁ
జని సర్వసేనల సమకట్టి నిలిపి
ఘనభేరికాహళఘంటికారావ
ములఁ బెట్టుగా మిన్నుముట్ట మ్రోయించి 1525

కలఁగి పద్నాల్గు లోకములు భేదిల్ల
తరుచుగా సింహనాదములు సేయించి
నిరుపమాటోపుఁడై నిఖిలసైన్యముల
పేరైన యోధుల పేరులు వాడి[1]
భోరున కలనికిఁ బురికొల్పుటయును 1530
భీష్మప్రతాపజృంభితశౌర్యధనుఁడు

---

1 a. పేరైనయోధుల పేరులు చాపి (క)
b. పేరైనయోధుల పేరులఁ జీరి (చ)

భీష్ముఁ డుద్ధతి రణభేరి వేయించి
ఘనసైనికుల నెల్ల కదనంబునకును
గనలుచు వేవేగ గదియించుటయును
నురవడి నీరీతి నుభయబలంబు 1535
ఉరుదార మార్కొను నాసమయమున
భేరులు దశదిశల్ భేదిల్ల మ్రోసె
దారుణసింహనాదములు సెలంగె
కరిబృంహితములు వెక్కసముగాఁ గూడె;
హరిహేష లద్భుతంబై నింగి నిండె; 1540
వరరథనేమిరావము లుర్విఁ బర్వె;
గురుతరకోదండగుణగుణధ్వనులు
వెలసె పరాగంబు వినువీథిఁ గప్పె;
నిల తల్లడం బంది నెలగోలు గవిసె
వీరు వా రని యింత వివరింపరాని 1545
పోరు ఘోరం బయ్యె భూతలాధీశ!
భల్లంబులను మించి పట్టిసంబులను
కెల్లుబ్బి సురికి మిక్కిలి దానిపెద్ద
బల్లెములను గ్రుమ్మి బాకులఁ జిమ్మి

వెల్లుగా గదలచే భేదించి భిండి 1550
వాలమ్ములను గూల్చి పటిసేగి ముసల
జాలమ్ములను మోది చక్రసంఘముల
వపుములు ఖండించి నరములు త్రెంచి
తొడలు భేదించి కుత్తుకలు వ్రక్కించి
కరములు ద్రుంచి పక్షములు పోటాడి 1555
సరభసప్రతిభటచలమునఁ గినిసి
పావలి ఖడ్గాఖడ్గి పోరెడివారు
యెదిరి ముష్టాముష్టి సేసెడివారు;
బాకులచే గ్రుచ్చి బరులు ప్రేవులును
చీకాకుఁ గావించి చెండెడివారు; 1560
చూరీలచేకరామూరీలచేతఁ
జెరిచి చిందరలుగా జేసెడివారు;
కడుమెరుంగుల చివ్వగడలచే బొడిచి
తడయక చెంగున దాటెడివారు;
జగి పెద్దయీటెలచే గుదుల్గ్రుచ్చి 1565
పగటున దూరము పడఁజిమ్మువారు;
తెగువతో సురియల తగనేసి డాసి

లగువుల దవ్వుగా లంఘించువారు;
చేరి పెద్దకట్లాన్లచే కొద్ది గ్రుమ్మి
కేరి చివ్వున గుప్పళించెడువారు* 1570

ప్రేలుచు క్రొవ్వాడి పిడెముల నూని
లీలమీఱంగ చౌకళించెడువారు;
ఘోరున పొడిచినపోటు గండ్లబడి
దూరి యావలదాటి దూపెడువారు;
గుంపులు నొంటిగా గోరించువారు; 1575

గుంపుగా నొక్కని గ్రుమ్మెడువారు;
నివల కవ్వల నుంచి యేతెంచువారు;
నవల కివ్వల నుంచి యరుదెంచువారు;
నాథ పరాకయ్య ననుఁజూడు మనుచు
యోధావళుల మీఁద నురికెడువారు; 1580

తలలు ఖండించి వింతగ నెగవైచి
కిలగో యనుచు నార్చి చేయెత్తువారు
అరుదొంద కల్లిల్లి కార్భటుల్చేసి

* కేరి చివ్వున గుప్పుంచెదువారు (క)

ఎరిగి పాడుప్రం దని వెన్నంటువారు
నలకూబరుం డేడి నరపతి యేఁడి 1585

పాలయింతు మని వచ్చి పోయెడివారు
నలకూబరుఁడ నేనె నరపతి నేనె
మలసి నిల్వు డటంచు మార్కొనువారు
తేజీల తేజీల ధే యని నూకి
నేజెలచే గ్రుమ్మి నిగుడి వెన్నంటి * 1590

పాటించి రౌతును బల్లంబు వాయము
వేటారుదునెలు గావించి ఛేదించి
కో యని యార్చి కగ్గోలుగా నరికి
హాయి! బాబు! శబాసు! రని వ్రేలు గరచి
ఆలె సివేముస్తైదు లరి మురి ద్రుంచి 1595

తులెములపైఁ జౌరఁ దోలు రాహుతులు
గజముల గజముల గజిబిజి గొనఁగ
నిజభుజాబలశక్తి నిగుడి కవ్వించి

---

* a. నేజలచే గ్రుమ్మి నిగుడివెన్నంటి (క)
b. నేజలచే గ్రుమ్మి నిగుడివెన్నంటి (చ)

కొమ్ముకత్తుల మొనకొమ్ము లాడించి
యిమ్ముల కురికించి యేపు గల్పించి 1600
హేరాళ జయకాంక్ష లిచ్చలఁ బొదల
వారక పోరు మావంత వర్గములు
వదరుచు హయముల ఘటులపై నుఱికి
తుది చాపకట్టుగాఁ ద్రొక్కించువారు;
మొగముల నరకుల ముపెయుచుఁ జొచ్చి 1605
మొగి హల్లకల్లోలముగ నార్చువారు;
కెల్లుబ్బి హయముల కేడించి తగ్గి
చిల్లాడముల కొద్ది చిమ్మెడువారు;
నూకించి గజముల నొదికల బడఁగఁ
జేకొద్ది జముదాళ్లఁ జెండెడివారు; 1610
తెగువ సామంతులఁ దెగటార్చువార
లగుచు కై వ్నొందె మహారణభూమి
అప్పుడు గాంగేయుఁ డమరేంద్రసుతుఁడు
తప్పక చూచి యుద్ధండకోపముల
భోరున శరదముల్ బోనిచ్చుటయును 1615
మారుతి ద్రోణుండు మార్తాండసుతుఁడు

శకుని దుశ్శాసనులు సైంధవకృపులు
ఇనసుతుఁడు ద్రోణాశ్వత్థామ సోమ
దత్తులు రథము లుఱికి బోర నిచ్చి
మత్తిల్లి బహుశస్త్రమార్గణంబులను 1620
ముసురుగా నెడలేని పెనువానవాన
గిరులపై గప్పించు క్రియను బర్పించి
తఱిమిరి తురగవేదండసంఘముల
గరుడుల యక్షుల గంధర్వఖచుల
నరభోజనులను గిన్నరకులాధిపుల 1625
పురుడింపరాని కింపురుషశేఖరుల
రథికుల దొరల సారథుల మావతుల
రథకేతనచ్ఛత్ర రథ్యసంతతుల
ఖండించి దండించి గనెలు గావించి
చెండాడి ఛేదించి చిద్రుపలు చేసి 1630
సమయించి తెగటార్చి చంపి మర్దించి
తుమురులు గావించి త్రుంచు నవ్వేళ
అవి కరు లివి హరు లివి రథావళులు
అవి ఛత్రసంఘము లివి కేతనంబు

లివి ముక్కు లివి చెవు లివి మస్తకంబు 163
లివి పక్క లివి పిక్క లివి భుజాలతిక
లివి హస్తపద్మంబు లివి కాళ్లటంచు
నవయవచ్ఛేదంబు లనయంగ రాని
సంగరం బొనరించు జనపాలవరుల
బొంగుచు ధననాథపుత్త్రుండు గాంచి 164
సారె సారెకు మౌర్వి సారించి దివ్య
నారాచ మంకించి నయనాంబుజముల
మిన్నుకైన మినుగుర్లు మెండుగా రాల
తనయోధవరులతోఁ దద్దయుఁ బలికె
నోయన్నలార యామానవాధిపులు 165
సేయుకయ్యములు వీక్షించితి రిపుడు
ఆరూఢి వీరు యదూధీశుతోడ
సారె పల్కిన ప్రతిజ్ఞలు చెల్లవలయు
మసల సామాన్యపు మానవుల్గారు
కసిదీర యుద్ధంబు గల దిం దరికిని 166
ధవళవాహనుఁ డల్లతాళకేతనుఁడు
త్రిపురహుఁ గెరలి నాదిక్కు చూచెదరు

వారితో నేఁడోరవలయు వేగంబె
ఘోరాజిఁ జెంకి గొన రెంతవారి
రణభూమి తక్కినరథికులతోడ 1655
గణుతింప నని గెల్వఁగాఁ దగు విూకు;
అని తనసారథి నదలించుటయును
గనుఁగొని యా విచిత్రగాత్రుఁ డిట్లనియె
అనఘాత్మ మానవు లన నెంత నీకు
పనుపులచేత దిక్పతుల గెల్చితివి 1660
తెలిసి పిచ్చుకలపై దివ్యనారాచ
ములఁ బూనఁ దగవౌనె! మోహావికార
కవలి కోపింప లోకప్రభుల్గారు
నిను మ్రొక్కి పనిగొల్తునే నేను గలుగ
మనుజాల దనుజాల మర్దించి వత్తు 1665
నను(జూడు మానవనాథులఁ జూడు
మని పల్కి గంధర్వు లర్వది కోట్లు
కడఁకతో నడువ గాంగేయుని దాఁకె
కరకరకదనభీకరులైన గరుడు
లిరువదికోట్లు బెండెక్కి యేతేర 1670

చెలఁగి కవ్వడిదాఁకె చిత్రసేనుండు
వలువదికోట్లు పద్నాలుగు వేలు
కిన్నరబలముతోఁ గేయూరభుజుఁడు
చెన్నొందఁగా భీమసేనుని దాఁకె
దిశలు ఘోషిల నార్చి తెగి విజృంభించి 1675
దశకోటిమతులు లుద్దండత నడువ
మణికేతనుఁడు దాఁకె మార్తాండసుతుని
రణభయంకరపరాక్రమ బలాన్వితులు
ఘోరసాహసు లారుకోట్లదై తేయ
వీరులతో పృథ్వి జలింపఁ గదలి 1680
ఘోటకాసురుఁడు దార్కొనియె నాచార్య
ఘాటిగా బహుచతుర్దంతులతోడ
పనుపడు జయసాహసాంకుఁడై మీఱు
కొనియె జయంతుండు గురుతనూభవుని;
ముప్పదికోట్ల కింపురుషులతోడ 1685
నిప్పులు గ్రక్కుచు నిరుపమశూల
ధారియై నిగుడి మార్తాండకేతనుఁడు
శతపంబునను బాహ్లీకుని దాఁకెఁ

తక్కిన యస్త్రయోధులు యోధవరులు
తక్కక వారికి యుద్ధము సేయుచుండ 1690
నాసమయంబున నంబుధు ల్గలఁగ
భాసురకశవిశాఖాగము ల్వ్రిల
మహితశౌర్యుఁడు హిడింబానందనుండు
బహుభేరి తప్పెటపటహానిస్సాణ
ఢాంధణ దంధణ ధణధణాంధాన 1695
బంధురారావముల్ పరఁగ మ్రోయించి
అతిబలోద్దండదైత్యాదినాయకులు
హితులు నెచ్చెలికాండ్రనేకులు గొలువ
కరకరి నొరసి సంఖ్యల కెక్కుడైన
కరిసైంధవపదాతిగణములు నడువ 1700
జని మహోద్ధతి యక్షసైన్యంబు దాకి
గనలి దానవకోటి గవియించుటయును;
మేటిరక్కసు లుక్కుమీరి యయ్యక్ష
కోటుల ఘోరరక్షోబలంబులను
గరుడసైన్యముల జీకాకుగాఁ జంపి 1705
వరుసతో గంధర్వవరులఁ జెండాడి

కిన్నరసేవల గీ టణఁగించి
పన్నగా వారణ ప్రతతులఁ దునిమి
పొలుపొందునట్టి కింపురుషులఁగూల్చి
నలకూబరుని మీఁద నడకెంచుటయును 1710

జాంగళుఁ డొనర్చిన యుద్ధము

ఆవేళ జాంగళుం డధికరోషమున
వేవేగఁ జని దైత్యవీరులఁ జూచి
రణదక్షు లగు నతిరథమహారథుల
గణనకు మీఱిన కరితురంగముల
దానవమానవదళములమీఁద 1715

పూనికఁ గదియించి భోరునఁ గదలి
ఘనతూర్యభేరిశంఖములు మ్రోయించి
వనదముల్ గిరులపై వర్షించులీల
చండకాండములచే సకలసైన్యములఁ
జెండాడి చట్టలు చీల్చి గర్జించి 1720
కాండలు దునిమి పక్కలు చక్కుచేసి
గుండెలు వలిచి పుంటెక్కలు చెక్కివైచి

తొడలు పాదంబులు తునియలుచేసి
నడుములు మెడలు భిన్నములు గావించి
మెండైన రథికుల మేదినిఁ గూల్చి 1725
మండలాధీశుల మదము లణంచి
సురవైరిపై నంపసోనలు నించి
ధర ప్రేల సింహానాదములు సేయుటయు,
వనభయభ్రాంతి నిల్పఁగ లేక చెగడి
పరువెత్తెనఁ దైత్యబలము నగ్గడల 1730
కడువేగ తురగసంఘంబులు జరిగె
నెరయోధవర్యులు నీల్గిరి ధరణి;
అలిగి యంతట కోక నాజాంగలందు
బలువేగ ధారుణీపతులపై నడిచె
కనుఁగొని యాఘటోత్కచుఁ డేపుమీరి 1735
పెనఁచేసి నిజసైన్యములఁ బురికొల్పి
రాకురాకుఁ డటంచు రథి నార్చి పేర్చి
దీకొని నిల్చి గద్దించి పల్కుటయుఁ;
తమకించి మదగజేంద్రములపైఁ బొదలి
గమకించి దుముకు సింగముల చందమున 1740

మొనసి రాక్షససైన్యముల జొట్టుముట్టి
ధనువులు దివ్యసాధనములు గూల్చి
పరువడి గొడుగులు పడగలు ద్రుల్చి
యరదము సారథి హయములు నల్చి
రథచక్రవితతి ధరాస్థలిఁ గూల్చి 1745
రథికశేఖరుల బీరము లణఁగించి
యరిముఱి సురవైరి కడ్డమై వచ్చు
నరదైత్యపతుల పద్మాల్గుపద్మముల
చెట్టుగా పీనుంగు పెంటలుచేసి
కట్టల్కతో ఘటోత్కచుఁడు కుటంబు 1750
పొట్టు గావించి నేర్పున విల్లు ద్రుంచి
దిట్టయై కవచ మిం తంతలు చేసి
హయసారథులతోడ నరదంబుఁ గూల్చి
రయమున జనుదేర రాక్షసేశ్వరుఁడు
శౌర్యరథ మెక్కి వి ల్లొందు దాల్చి 1755
నారాచ మొక్కటి నారి సంధించి
పోరకై శ్వానరసద్మృశుఁడై నుండి
కోరుగా బాంగలు దిక్కు వీక్షించి

ఒకఁ డతపోధనుఁ డొగి నిన్నుఁబట్టి
ఘోరబాణంబులఁ గాల్పక విడువ 1760
నని యార్చి చేసిన సమ్మహాశరము
ఘనరత్నమకుటంబు ఖండించుటయును ;
సురవైరి మఱికొన్ని సునిశితాస్త్రముల
హరులను సరథంబు నవనిపైఁ గూల్చి
సారథి మడియించి చక్రము ల్ద్రుంచి 1765
ఘోరాస్త్రముల మేను గుదిగొన నేసి
యూనిన యరదంబు నొగి నుగ్గుచేసి
పూనిన విం డ్లెల్ల పొట్టు గావించి
కడకతో ఖండించి కాండజాలమును
నడిమికి రెండేసి నఱకి చెండాడి 1770
యతనికి సడ్డమై యరుదెంచునట్టి
శతకోటియతుల చక్కు గావించి
పన్నుగా నెదసొచ్చు పటియూరకోట్ల
కిన్నరశ్రేష్ఠుల గీటణఁగించి
మొనసొచ్చి పరకెంచు మఃప్పవికోట్ల 1775
ఘనసిద్ధసాధ్యుల గమెలు గావించి

గరుడుల పడిఁగొట్టఁ గరకరిఁ జంపె
ఉరగగంధర్వులఁ బడిఁగొట్ట దునిమి
వేయుట తొడుగుట లెఱుఁగ రాకుండ
సాయక వృష్టిచే సకలసైన్యముల 1780
గదిమిపారఁగ దోలి గద్దించి యార్చి
యెదు రెవ్వరును లేమి యోచి శాంగలుని
గదిసి మించులు గుల్కు కాండరాజమున
నెద దూర నాటించి యిలఁ గూలనేసి
కనలుచు మొల నున్న ఖడ్గ మంకించి 1785
యొనర కంఠము ద్రెంచ నుంకించుటయును;

నలకూబరుని యుద్ధము

నలకూబరుండు దానవనాథుఁ గాంచి
యులుకుచు నొకవీతిహోత్రబాణంబు
నారి సంధించి దానవనాథుమీఁద
ప్రారూఢిమంత్రపూర్వకముగా నేయ 1790
[illegible]తరవిస్ఫులింగప్రకాండములు
[illegible] దశదిశాభాగముల్ నిండ

రవిసహస్ర ప్రభాభాసితం బగుచు
పవనజాతనయుపైఁ బరతెంచుటయును
నయఁ డది గాంచి శౌనారాచ మొక్క 1795
వరుణాస్త్రమున ద్రుంచి వైచినఁ గెరలి
నలకూబరుం డింద్ర నందనుమీఁద
నలుక రెట్టించి బ్రహ్మాస్త్రంబు సొనిపి
నలువంద వాయుబాణంబు సంధించి
బలుక్రోధమున దైత్యపతి వేయుటయును 1800
సురరాజసూనుండు సురనదీసుతుఁడు
సరగున నాదిత్యశరము వీక్షించి
యవలీల బ్రహ్మనాగాస్త్రజాలముల
నవి రెండు వారింప యక్షేశసుతుఁడు
గంగాతనూజుపై గరుడాంబకంబు 1805
పొంగుచు నరునిపై భూధరాస్త్రంబు
పవననందనుపట్టిపై మేఘశరము
తివిరి పెల్లార్చి గద్దించి యేయుటయుఁ
అరసి భీష్ముండు రౌద్రాస్త్రంబుచేత
గరుడసాయకమును ఖండించి వైచె

కులిశమార్గణముచే గురుతనూభవుఁడు
పొలియించె నప్పు డాభూధరాస్త్రంబు
గంధవాహాశరంబు గాండీవి పూని
కంధరాశుగము వ్రక్కలు సేయుటయును
రూఢిగా బ్రహ్మశిరోనామకంబు 1815
గాఢవిస్ఫూర్తుల గాండీవిమీఁద
ప్రాకట దివ్యనారాయణాస్త్రంబు
భీకరప్రతిభచే భీష్మునిమీఁద
కలితోగ్రచండాంధకారబాణంబు
సొలవక నాచార్యసుతునిపైఁ జొనిపి 1820

ఘటోత్కచుఁడు కూలుట

చలమున నలిరేగి శక్తి సంధించి,
యలఘటోత్కచునిపై నలయించి యేసె
వంచింపక కిరీటి వైష్ణవాస్త్రమునఁ
ద్రుంచె నా బ్రహ్మశిరోనామకంబు
నగణితం బైన నారాయణాస్త్రంబు 1825
మిడి తచ్ఛరమున నిలిపె భీష్ముండు

హరిదశ్వశరమున నంధకారాస్త్ర
మరుదుగా దునుమాడె నాచార్యసుతుఁడు
గురుఁడు మహాదివ్య ఘోరబాణములు
బఱపిన నవియెల్ల భగ్నము ల్సేసి 1830
కమలభవాండము ల్గలఁగ మార్తాండ
రమణమై చని శక్తి రాక్షసేశ్వరుని
ఫాలంబు దాఁకిన పతిముల్ విరిగి
శైలంబు గూలిన చందంబు దోఁప
పాలడిండి మూకలు భూతలాధిపులు 1835
గలగి బెగ్గిల ఘటోత్కచుఁ డిలఁ ద్రెళ్లి
తనతనూభవుపాటు ధననాథుతనయుఁ
ఘనతరోద్దండవిక్రమశక్తి గాంచి

భీముని యుద్ధము

యనిలతనూభవుం డశ్రుసంఘములు
కనదుగ్రవిస్ఫులింగముల కాండములు 1840
పెనఁగొని కన్నుల బెట్టుగా రాల
ఘనువస్త్రచయము రథంబుపై వైచి
నిట్టూర్పువేఁడిమల్ నిగిడి యుప్పొంగ

ఘట్టించి యలదండధరుఁడో యనంగ
గిరినుండి యుఱకు లంఘించి యేతెంచు 1845
హరికిశోరములీల నరదంబు దుమికి
యదలించి శాదలి కో యని యార్చి పేర్చి
గద కరద్వయమున కబళించి నడచి
చని మహోద్ధతి యతఁ సైన్యంబు దాఁకి
మునుమున నెదిరిన మొనల ముట్టాడి 1850
రథికసారథుల ధరాస్థలిఁగూల్చి
యధిక వేగంబున నరుదేరఁగాంచి
నలకూబరుఁడు ఘోరనారాచతతుల
చలమున ములుదూర్ప సందు లేకుండ
కాయ మంతయు నించఁగా నవి సడ్డ 1855
సేయక గని భీమసేనుఁ డాఘునుని
రవికోటి సంకాశరమణీయరథము
నవలీల రేణువులై రాల మోదె
అట మున్న రాజరాజాత్మజుం డుదిరి
దుటుకున నరదంబు దుమికి పోనురికి 1860
వేఱొక్కరథ మెక్కి వెస జన నదియు

ఘోరగదాహతి గూల్చి మోదుటయు
ధననాథుసూనుఁ డంతకుమున్నె దుమికి
చని యొక్కరథ మెక్కి చయ్యన నడువ
ధీరుఁడై భీముఁ డాతనిపై నురికి 1865
భోరున నొగలంట బోసఁగ సంధించి
గిరగిరఁ ద్రిప్పి మిక్కిలి పైకి నెత్తి
కరకరి భగ్నంబుగా ధాత్రి మోదె
అటు మున్నె దాటి యక్షాధిపుపట్టి
పటువేగమున వేగ పవమానసుతుఁడు 1870
అద్భుత నాతని యరదంబుమీఁద
గూర్చుండనీయక గోరించుటయును
యక్షరాక్షసయోధవరు లరువదికోట్ల
యక్షతనయున కడ్డ మేతేర
తమకించి తనగదా దండఘాతమున 1875
నిమిషమాత్రంబున నీరు గావించి
నలకూబరుని మీఁద నడువ నా ఘనుని
జెలికాండ్రు పది కోట్లు శితసాయకముల
ఖనశి మార్కొనిన బాలియుర నెల్ల

ధరఁగూల్చి నడుమ గంధర్వులు వాల్గు 1880
కోటులు గ్రమ్మిన గోరించి మోవి
ఘోటకంబులఁ గూల్చి కుంజరఘటలఁ
గరకరి వధియించి గద ద్రిప్పుకొనుచు
పరబలోద్దండుడై వచ్చుచుండఁగను
దనుజుల యక్షగంధర్వులఁ గూల్చి 1885
వనజముల్ గైకొన్న వాఁడితఁ డనుచు
దెప్పరంబైన భీతిని దల్లడిల్లి
చప్పుడుల్ చాలించి చలములు డించి
చతురంగబలము లచ్చట నిల్వ వెరచి
పతి నొప్పగించి నిబ్బరమున నరిగె 1890
అంతట నాకువేరాత్మజుం డలిగి
పంతంబుతో సార్వభౌముపై నెక్కి
మహితమాభవుపై గవియింప
గవిసిన కామ త్తకరిమీఁద దూరి
పటుగదాహతిని కుంభస్థలం బవియ 1895
వ్రేటువేయఁగ చండవేదండంబు దెగడె*

* [illegible] చండవేదండంబు దెగడె.

కళవళమంది ఘీంకారము చేసి
తలకి యొక్కించుక దవ్వుద వెంచి
ఆర్తిఁ దెలి వొంది యాదిగ్గజంబు
మత్తిల్లి భీముపై మరలి యేతెంచి 1900
కరమున గట్టిగాఁ గబళించిపట్టి
చరణముల్ గదియించి చలము రెట్టించి
కొమ్ముల గేడించి కుమ్మిన నతఁడు
పమ్మి తుండంబులోపల నింత వెలికి
జిలిబిలి రాహువుచేఁ జిక్కి వెడలి 1905
యలరారు చండమార్తాండుని లీల
దప్పించి మరలించి ధైర్యంబు మించి
గుప్పున గదగొద్ది గుమ్మి పోనీక
వాల ముంకించి యావరణముల్ ద్రిప్పి
వేలారువిధముల వేసలు పెట్టి 1910
పాదముల్ తుండంబు బంధించి ధాత్రి
మీఁద నెంతయు పిల్ల మెరముగా నూకి
దీనత్వ మొందించి దిటము దూలించి
పోనీక సర్వాంగములు గుద్ది వైచె

నలకూబరుండు నంతకు మున్నె కలఁగి 1915
తొలఁగి వేదండంబు దుమికిపో నురికి
గురుదివ్యరథ మెక్కి కోదండ మొకటి
ధరియించి ఘనగుణధ్వనిచేసి కదిసి
వరశరాసారముల్ వర్షించుటయును
కరిహరిరథయోధగణములు గ్రస్సి 1920
అంతట జాంగలుం డతిమూర్ఛఁ దెలిసి
యంతకు గతి నట్టహాసంబుచేసి
పరువడి యేతెంచి పవనజు డాఁకి
సురుచిరాంబకముల సోనలు ముంచె
అదరి నియంతుఁ డత్యంత వేగమున 1925
కదుపార్శ్వభాగముఁ దగ్గరఁ జేర నేఁగి
హస్తంబు కరంబు మహితాంగకములు
హస్తించుచు దుర్వి మదము గల్పించి
ధైర్యంబు తమకంబు దర్పం బవార్య
శౌర్యంబు చలము రోషంబు దెప్పించి 1930
[illegible]చు గజరాజుపై నెక్కి నిక్కి
కదిసి భీమునిమీఁద గవిసించుటయును

అంతట నశ్మేటి యందజేమీఁద
వింత కయ్యముచేసి వెస విజృంభించి
మొనలు ఖేదించి తెంపున పెంపు మించి 1935
ఘనసైనికులఁ గూల్చి గజములఁ వ్రేల్చి
యరదముల్ చెండాడి హరుల నుగ్గాడి
పోరిపోరి కాల్బలంబుల జక్కుచేసి
యోధుల జంపి మహోద్దండశక్తి
సాధనావళుల విచ్చలవిడి ద్రుంచి 1940
కరవాలములఁబట్టి కరులతోఁ గరుల
హరులతో హరుల రయంబున మోది
కట్టల్కతో నార్చి కవియవచ్చుటఁయు
చెట్టుగా నుండి కుబేరనందనుఁడు

——అనలహూంకృతి మాలికుల సంవాదము——

బ్రహ్మాండభాండముల్ పటపట పగుల 1945
బ్రహ్మాస్త్ర మరిపోసి పావని కనియె
ధరణికి యక్షగంధర్వాదు లేయ
వరుల జాతుముగాని వరశాహాంకృతి

నినువంటి బలశౌర్య నిధిని మే మెందు
గనలేదు వినలేదు ఘనుఁడవు నీవు 1950
నీ సాహసస్ఫూర్తి నీబాహుబలిమి
నీ సముద్దండత నీగదాప్రతిభ
నీ మహాటోపంబు నేఁ జూచినాఁడ
భీమసేనుఁడ నీకు భీముఁడే సాటి
కాక యన్యులయందు గలదె యీ మహిమ 19:5
మాకు నిన్ జూచిన మది సంతసిల్లె
గట్టివాఁడవు తల్లిగర్భంబునందు
బుట్టిన నీవలెఁ బుట్టఁగా వలయు
మఱసి నిన్ను వధింప మదిఁ దోఁచదయ్యె
కలుగఁడు నినువంటి ఘనుఁడు లోకముల 1960
పరదంబు బాణబాణాసనంబులను
నెరశక్తి జూడంగ నీయందు లేదు
హరిహర బ్రహ్మాదు లటు నిల్వఁజాల
రరుదుగాఁ జూడు బ్రహ్మాస్త్ర మీ శరము
ఇన్నారసంబున నిల్వఁగా వలవ 1965
దన్ను నీ వెందైన నరుగుము వేగ

అన విని యి ట్లను ననిలనందనుఁడు
ధననాథతనయ యెంతటి బల్మి నాది
నీపావాసం బెంత నే నెంతవాఁడ!
దోసంబు వన్నించె ద్రోణుఁ డుండఁగను 1970
గురు కృప కృత వర్మ గురుసుతు లుండ
వరఘటోత్కచ సింధునాథు లుండఁగను
తగిన బాహ్లీక సోమదత్తు లుండఁగను
బాగడొందు భూరిశ్రవుం డుండఁగాను
జగదేకవీరుండు శకుని యుండఁగను 1975
నగణితం బైన మాయన్న యుండఁగను
పరశురాముని గెల్చి ప్రఖ్యాతి గనిన
బిరుదాంకమూర్తి యాభీష్ము డుండఁగను
వన్నె కెక్కిన యోధవరుల్ లుండఁగను
వన్నెవ్వఁ డగుదె కిన్నరనాథతనయ 1980
వీరుండ వనుచు నీవే నన్నుఁ బొగడి
పోరిలో వెన్నిచ్చి పొమ్మన్న దగునె!
మొనసిన వేళల మొన నిల్వలేక
పెనుఁ దీసిన వారె వీర వీర వగరె

వల నొప్పఁగా రాచవారము మేము
కలనైన విరుగడ గాన మోయయ్య
తొలఁగక నీసేనతోఁ గూడ నిన్ను
కళవళపఱచి చీకాకుగాఁ దరిమి
పూనికమీఱ మీపురము గన్గొనక
నే నెందుబోయెద నిటు చూడు మనుచు
కొదకక కాలాంతకునిలీల నార్చి
గద ద్రిప్పుచును మహోగ్రతవచ్చుచుండ
నలకూబరుఁడు వాయునందనుమీఁద
నలుకమై కమలభవాంశుగం బేసె
వేసిన నది పటుహేరాళ భాను
భాసురపావక ప్రతిభాసమాన
మగుచు పంకేజభవాండముల్ నిండి
తెగువతోఁ గూడి నేతెంచు నవ్వేళ
కని యర్జునుఁడు పంకజభవాస్త్రంబు
ధనువునఁ బూని మంత్రయుతంబుగాఁగ
కడకతో వేసిన ఘనసాయకములు
తడవు పోరాడి యంతట శాంతి బొందె

మారుతి యప్పుడా మహనీయశరము
భీకరాకృతిఁ దాల్చి ఘట్టిగా నేసి
పలకహాటకనిర్మిత నలు పగ్గలించి 2005
చలమున గవియ నాబాంగలుం దపుడు
ఎడ సొచ్చి యరికట్టి యిషుపరంపరలు
జడివాన గురిసినచందంబు దోఁప
పటుశక్తి నిగుడించె బహుయోధవరుల
భటు లశ్వములు గజపంక్తులు గవిసె 2010
ఆసమయంబున ననిలనందనుఁడు
ఆసైన్యముల నెల్ల నవనిపైఁ గూల్చి
బాంగలునరదంబు జక్కుగా మోది
పొంగుచు ధననాథుపుత్త్రుపైఁ గవిసె
అగ్గలికనువచ్చు నాభీముఁ గాంచి 2015
బెగ్గిల్లె సేవలు భీతిల్లెఁ గరులు
వీరపుంగవు లెల్ల వెన్నిచ్చి చనిరి
పారిరి యోధులు పరచె నశ్వములు
వేఱైరి రథికులు వెంపైరి దోరలు
తీఱైరి చాలికాంత్రు దిక్కుదిక్కులను 2020

చెదరిపోవుట గాంచి చెలఁగి భీముండు
కొదలుచు యక్షేశుపుత్త్రుపైఁ గవిసి
గదహస్తయుగమున గట్టిగాఁ బూని
పదరుచు నమ్మహాబలియునిరథము
తొలగిపోనీయక తుమురుసేయుటయు
తలకి యక్షేశనందనుఁ డటమున్న
వెన్నిచ్చి పారిన వెసనంట దరిమి
యన్నరాగ్రజుఁడు మహారౌద్రుఁ డగుచు
గదియ నేతెంచి వెక్కసముగా నార్చి
గదగొని మోదిన కళవళమంది
దంభోళిధారచే ధారుణీధరము
కుంభినిఁ గూలిన కొమరు దీపింపఁ
చెట్టు మూర్ఛిలి లేచి చేర్చి కుబేరు
పట్టి రెయొక్కరథంబు పైకి లంఘించి
ధనువు సంధించి సాధనములు పూని
యనిలాత్మజునిమీఁద నరుదెంచుటయును
గాంచని యంతఁ దత్క్షణవేగమున
[illegible] వాడిద్ధ కెంద్రము నెక్కి

వెస ముస్త్రరించి కవించి నూఁకుటయు
వసుధాతలాధీశు వదువున నేఁగి 2040
తలవాంచి తుండంబు తగసాచి పొడువ
తలఁకక మారుతి ధైర్యంబు మెఱసి
పెలుచ నొక్కింతయు బెళుకక యోరైన
తొలఁగనీక గజంబు దుమికి ప్రస్ఫుటయు
అది దప్పి ముష్టి వేదండకుంభములు 2045
గద గ్రొద్ది జడిపిన గకవిక నొంది
యాఁకోన తెలివొంది యాదిగ్గజంబు
కీలున మేలున గేడించి మించి
చిమ్మి త్రుమ్మినను జదిక్కున నాల్గు
కొమ్ము కత్తులు గాడికొనలు వెల్వడలి 2050

భీముఁడు మూర్ఛిల్లుట

మొనలు చూపిన బెట్టు మూర్ఛిల్లి పవన
తనయుండు రోఁజుచు ధరణిపై వ్రాలె
పవనతనూజుని పాటిల్లఁ జూచి
భువనైకవీరుండు పురుహూతసుతుండు

కెరలి వైశ్వానరు క్రియమండి యార్చి 2055
తరుచుగా దేవదత్తంబు పూరించి
గురుతరగాండీవగుణము మ్రోయించి
గరుడసేనలతోడ ఘనచిత్రసేను
దురమునఖండించి తోశ్శక్తి మించి

ఆర్జుని యుద్ధము

యరదంబు రాజరాజాత్మజు మీఁద 2060
పరువడి దరిమి కోపంబు రెట్టింప
శరపరంపరల రాక్షసయక్షబలము
నురుమాడి హయముల నుగ్గుగావించి
కరి ఘటావళి నెల్ల గనెలు గావించి
పార్శ్వభాముని నొక్కసాయకంబునను 2065
యుర్వీతలంబున నొగి ద్రబ్బనేసె
జాంగలతోఁగూడ శతకోటి రథిక
పుంగవులను బొట్టు పొట్టు గావించి
క్రూరత్వమున నలకూబరు మేన
ఘోరనారాచములు గుప్పించి మించి 2070

యతని నెచ్చెలికాండ్ర నరువదికోట్ల
శితసాయకంబుల జీకాకుపఱచి
గరుడ కిన్నర యక్ష ఖచరుల నూట
యిరువదికోట్ల రౌద్రావళిఁ దునిమి
మునుమున్న మున్నూట ముప్పదికోట్ల 2075
దనుజగంధర్వయోధుల చిక్కుపఱచి
ఆపదంపు పీనుఁగు పెంటలుచేసి
తడయక దేవదత్తంబు పూరించి
యరదంబు రాజరాజాత్మజుమీఁద
పరవుమ పడియున్న పావనిఁ గాంచి 2080
యమరేంద్రనందనుం డడరి శోకించి
క్రమమున గొంత ధైర్యస్వాంతుఁ డగుచు
నరదంబు డిగి యెత్తి యక్కునఁ జేర్చి
తొరగు నెత్తురులు పోదుడిచి హా యనుచు
మోముమోమునఁ జేర్చి మూర్ఛిల్లి తెలిసి 2085
భీమరంబున నలుదిక్కులు జూచి
యుల శ్రీదనందను వదలించి గడిమి
యులవడ కన్నులు వక్త్రులు దుమంత

పలుమరు వీక్షించి పాంచాలి చెంత
వలనొప్పఁగా నుంచె వాయునందనుని 209

ద్రౌపదిశోకము

పాంచాలపుత్త్రియుఁ బవమానసుతుని
గాంచి శోకించి కన్గవ నీరు నించి
విలపించి విలపించి విధిఁ దలపోసి
తలయూఁచి తలయూఁచి తడఁబడి వగచి
ముప్పిరిగొను పెనుమూర్ఛలఁబొదలి 2095
తెప్పిరి యడలుచు దీనత్వమొంది
పవనపందనుమీఁదఁబడి మోదుకొనుచు
కవగూడి యుసిరికెకాయ లంతేసి
కలికాశ్రుకణములు కన్నులదుముక
వలదింబముల బోలు నధరము ల్వణక 2100
'హావీరశేఖర! హాప్రాణనాథ!
హావిక్రమాటోప! హావంశదీప!
హాపాండునందన! హాపుణ్యమూర్తి!
హాపావనచరిత్ర! హాదయాజలధి!

పూని కౌఁగిటఁ జేర్చి పాసగ లాలించి 2105
నానావిధముల నయములు పలికి
వినయము ల్పేసిన వినక నేనిన్ను
పనిచితి నెంత పాపము గట్టుకొంటి
తిరమొంద నెంతైన స్త్రీలకు బుద్ధు
లౌరపుగా పెడతల నుంపుట నిజము 2110
నీమీఁద నామీఁద నీరజాక్షుండు
కామసచిత్తుఁడై దయదప్పెనేమొ
చేకొని నాకు నీశివ మిచ్చితివి
నీకు నా ప్రాణము నిజముగా నిత్తు
భూనాథ నే చలపోరినందులకు 2115
ప్రాణహానియుఁ జపఖ్యాతియుఁ గలిగె
కువలయాధిపుబుద్ధి కొంత కొంతైనఁ
జెవిఁ జేర్చ కనుభవించితి నింత ఫలము;
పతుల దీకొని మారుబలుకుచు మెలఁగు
సతులకు చెక్కు మోసములు రాకున్నె! 2120
యనుచు దుఃఖించు నయ్యంభోజముఖని

ద్రౌపదిని అర్జునుఁడు ఓదార్చుట

గనుఁగొని లాలించి గాంఢీవి పలికె
మానినీమణి యనుమానంబు వలదు;
ప్రాణంబు లున్నవి పవనజుమేన
పూనిన బలుమూర్ఛ పొంది యున్నాఁడు; 2125
కాని విచారంబు కలనైన లేదు
మీనాక్షి వెరవకు మిక్కిలి యతని
ప్రాణంబునకు నాదు ప్రాణ మిచ్చెదను;
అనుచు దుఃఖము మాన్పి యక్కునఁ జేర్చి
నను జూడు మని సింహానాదముచేసి 2130

నలకూబరార్జునుల సమరము

నలకూబరుని గాంచి నారి మ్రోయించి
తలకొని దేవదత్తంబు పూరించి
యరదంబు దోలించు నాసమయమునను
సురవైరి పడియున్నఁ జూచి యర్జునుఁడు
అతుల మిణుఁగురు లశ్రుసంఘములు 2135
వడియుచుండఁగ ధాత్రి నవఘళింపఁగను

ధననాథసుతుని క్రోధమున వీక్షించి
తనయుని దనయుఃస్థలమున నలమి
యరదంబుపై నిడి యలి వేశి తాను
వరుసతో పలవించి వగపు చాలించి 2140
కరకరి నాగనాగల్ గదిసి తార్కొనిన
వరదంబు బోనిచ్చి యర్థేశసుతుని
వివిధాస్త్రశతముల బన్వాడి ముంచుటయును;
అవియెుల్ల దునిమి యక్షాధీశుపట్టి
యమితసాయకముల యర్జునుమీఁద 2145
గమకించి వేయ నాగాండీవధన్వి
యలఘు బాణంబుల నవి దునుమాడి
నలకూబరుని మూఁట నాటనేయుటయు;
నలకూబరుఁడు దొడ్డ నారసంబునను
నలిరేగి నరుని కంఠము దూరనేసె 2150
అదియెుల్లఁ బరికించి యమతనూభవుఁడు
చెదరి యశ్రువులొలుక భీష్మునిఁ జూచి
కనుఁగొంటివే దేవ గాండివి తెఱఁగు
యన భీమసేనుండు మారుతిసుతుఁడు

పడినచందము మన బలములు తొట్రు 2155
పడెడిమార్గము, యతిపతిపుత్త్రు చెలువు
నించుక దడసిన నింద్రజుం డొరగు
పాంచాలనందన పనియేమి యగునొ!
అని పల్కి వగనొంది యందరి జూచి
తనరథం బురువడి దరిమిన యపుడు 2160
తమనుజు వెనువెంట శతవర్మ శకుని
యమరనదీసూనుఁ డర్కనందనుఁడు
గురుఁడును గృపుఁడును గురుతనూభవుఁడు
కురురాజు సకులుండు కురుకుమారులును
పొగడొందు భగదత్తభూరిశ్రవులును 2165
తగ దుస్ససేన సైంధవబాహ్లికులును
కడు సహదేవమాగధసోమదత్తు
లెదపక తమమీఁద నెదిరించి పోరు
వీరయోధవర్యుల నిమిషమాత్రమున
బిరుపడి ఖండించి బలములఁ గొల్చి 2170
రాజశేఖరశౌర్య రజతాద్రిధైర్య
రాజరాజితమాజి రమణీయ తేజ

నాహూశి దాకి దివ్యాస్త్రజాలములు
భోరున బుంఖానుపుంఖముగ్గాఁగఁ
గురియించి కెరలి గర్గోలుగా నార్చి 2175
ఖరక్ష్వేల సింహనాదములు బర్వించి
కమనుజుఁ డవ్వీదు సారథి జంపె
కముఁకించి భీష్ముండు కవచంబు ఱించె;
వరదంబు నలిచేసె నక్కనందనుఁడు
తురగంబులను గూల్చె దుశ్శాసనుండు 2180
గురుఁడు కిరీటంబు గూలంగ నేసె;
గురుతనూజుఁడు గొడుగులఁ గూలనేసె;
శకులుండు పడగ చూర్ణంబు గావించె;
'కుని కోదండంబు చయ్యన దునిమె;
'రవాలు దుమురులుగా జేసె కృపుఁడు; 2185
ఁరురాజు పలక గ్రక్కున తుక్కు డంచె;
౦ధిపతి కడ్డమై యార్చుచువచ్చు
రథికుల మూఁడుఖర్వంబుల దాకి
నరరాజతనయుండు మునిశితాస్త్రముల
ఱగించి రూపు లేర్పడకుండఁ జేసె 2190

దానవ మానవదళము లవ్వేళ
నానాదిశల సింహనాదము ల్నించి
యనువొంద క్లిల్లి కార్ష్కటుల్చేసి
చని గరుడ యక్ష రాక్షసబలంబులను
గోరవి ద్రిప్పినమాడ్కి గోరించుటయును 21
తిరుగలేనట్టి భీతిని దల్లడిల్లి
దెసచెడి దగదొట్టి దీనులై బెగడి
కుసిదప్పి బలుస్రుక్కి కూఁతలు మాని
యలకాపురము త్రోవ నరుగు సైన్యముల
నలకూబరుఁడు గాంచి నగుచు నిట్లనియె 220
ఏలపోయెద రన్న యిపుడు నాలావు
పోలించి కనుఁగొని పోదురుగాని
నిలు నిలుఁడని చాల నిగుడివెన్దగిలి
బలముల మరలించి భయముల మాన్పి
వలువొంద నూతననవరత్నఖచిత 221
కలిత కాంచనస్యందనం బెక్కి
మహనీయ తరచండ మార్తాండకోటి
విహితతేజో వార్య వీర్యుఁడై కెరలి

వనజాప్తసూనుఁ డుద్దండవేగమున
ఘనకోపచిత్తుఁడై గదియ నవ్వేళ; 2210
కనుఁగొని చెలరేగి గాండీవధన్వి
ఘనదివ్యశరవృష్టిఁ గప్పిన నతఁడు
నవియెల్ల పొడిపొడియై రాలనేసె;
నవశిలీముఖముల నరుని గప్పుటయు
విలయాంతకునిలీల విజయుఁ డవ్వేళ 2215
నలకూబరుని దొడ్డ నారసంబులను
పటువడి గరిమూరి పారనేయుటయు
వెరగొంది మూర్ఛిల్లి వేవేగఁ దెలిసి
యమరేంద్రసుతునిపై యలుక రెట్టించి
రమణీయ దివ్యనారాచజాలములఁ 2220
గడిమి పింజాపింజ గదియ నేయుటయు
నవల భీష్మద్రోణు లాదిగాఁగల్గు
రథికోత్తములు రాజరాజ తనూజు
నధిక రౌద్రాకారులై చుట్టుముట్టి
ముసుకొని నవమేఘములు నేక మగుచు 2225
ఘనపర్వతంబుపై గప్పినలీల

విరివిగా బలుశరవృష్టి ముంచుటయు
గురుబలాఢ్యుఁడు నలకూబరుం డలిగి
వివిధమహాఘోరవిశిఖజాలముల
నవిరొల్ల నవలీల నవనిపైఁ గూల్చి 2230
పాండవేయాగ్రణి పదిట నొప్పించి
గాండీవి నారింట గళవళపరచి
గురుని మూఁడమ్ములఁ గుదియంగ నేసి
గురుసుతు నాల్గింట గోరించివేసి 2235
పరువడి కృపుని డెబ్బదిముల్కు లేసి
గాంగేయు నేడుమార్గణముల నొంచి
యంగాధిపుని దొమ్మి దమ్ములఁ గలఁచి
శకుని పదేనింట చట్టలు సీల్చి
నకులుని పదిరెంట నకనకల్జేసి 2240
శతవర్మ నైదింట జక్కుగావించి
ప్రతిభఁ చే సహదేవు పదమూట నొంచి
చెలగి మూటను దుస్ససేనునిఁ గూల్చి
బలుబదేనింట సైంధవుని జెండాడి
భగదత్తు ఖండించి బాహ్లికుఁ జంపి 224

తెగి సోమదత్తుని తెగటార్చి యార్చి
భూరిశ్రవుని ధాత్రి బోరలంగ నేసి
వీరసైన్యముల పృథ్వీస్థలిఁ గూల్చి
శరనిధు ల్గలఁగ నక్షత్రములు రాల
ధర వ్రీల విలుగుణధ్వని సేయుటయును; 2250
అమరేంద్రసుతుఁడు గంగాత్మజుఁ జూచి
సమహితచారిత్ర చూచితే యతని
శౌర్యమాటోపంబు శరకౌశలంబు
ధైర్యంబు వీర్య ముద్దండంబు చలము
నలినలోచనునిదీ టనవచ్చు నతని 2255
నలముక దోష్మి కయ్యంబు చేసినను
మనల మెచ్చరు మేటిమగలు చూచినను
వినుమయ్య సాహసవిహితంబు గాదు
ఇవ్వీరు నందఱు నేకమై గొలువ
నెవ్వరిప్రాభవం బెఱుగంగకాదు 2260
ఇత డందఱిని గెల్చువేని దేశాధి
పతు లంకెకును రారు ప్రతిభలు తొలఁగు
తగవుగా దిదియె ఘాతకహేతు వండ్రు

నగుబాటుసేయక నన్ను మన్నింపు
నలకూబరుని మేలు నావిలు నేర్పు 2265
పొలవక కనువిచ్చి చూడుఁడు మీరు;
చెన్నొంద నన్నుఁ బెంచిన నీవు మెచ్చ
మన్ననఁ బెంచిన మాయన్న మెచ్చ
విలువిద్య నేర్పిన వీరపుంగవుఁడు
సలలితతేజుఁ డాచార్యుఁడు మెచ్చ 2270
నతని నే గెలిచెద నాయతుసుతుఁడు
చతురత్వమున నన్ను సాధించెనేని
యప్పు డాతనిమీఁద ననిసేసి గెలువ
విప్పుడే పనిసేయ నెన్నిక గాదు
నిలుఁ డని యందఱ నిలిపి గాండీవి 2275
నలకూబరునిఁ జూచి నగుచు నిట్లనియె
నీచక్కఁదనమును నీరాజసంబు
చూచి మా ప్రద్యుమ్నుఁ జూచిన యట్ల
నుండఁగా నిందాక నోర్చుక యుంటి
నిందు పాహాసశక్తి నీవు చూపితివి 2280
నీపెంపు నీతెంపు నీవిక్రమంబు

చూపుము నామీఁదఁ జూచెద నిపుడు
మీవారు నినుఁజూచి మేలు మే లనఁగ
మావారు ననుఁ జూచి మాయురే యనఁగ
పోరాడవలె నని పురుహూతసుతుఁడు 2285
నారసంబుల నూట నాటనేయుటయు
నవశిలీముఖముల నలకూబరుండు
కవిసి యర్జునుమేను గాడ నేయుటయు
కళవళ ఘుందఁగా గాండీవధన్వి
బలునారసంబులు బరపినఁ గెరలి 2290
నలువొంద వేయుబాణములు సంధింప
యిల నవి గూల్చి యత్రేశనందనుఁడు
పదివేలశరములు పరపిన క్రీడి
పదరక నవిరొల్ల ఖగ్నముల్ సేసి
లక్షసాయకముల లక్షించి యేసె 2295
యక్షవల్లభపుత్రుఁ డవి దునుమాడి
కోటిబాణములు దిక్కటముగా నేసె
పాటించి కనుగొని భళి యని మెచ్చి
శత మన్యుసుతుఁ డవి చక్కఁగావించి

శతకోటిశరములు చలమున నేసె 2300
దోర్బలంబున నవి ద్రుంచి నిగుడ్చె
నర్బుదాంబకములు యక్షేశసుతుఁడు
పర్వనేయక నవి భంజించి వైచె
ఖర్వసాయకములు గాండీవి సొనిపె
యన్నింటి పొట్టు పొట్టయి రాలనేసె 2305
కిన్నరాధిపుపట్టి గేరి యుప్పొంగి
పద్మసాయకములు పావకాశుగము
పద్మారికులజుని పై నేయుటయును
దొలఁగ నన్నింటిని దునిమి కిరీటి
జ్వలనబాణప్రభాజాలంబు జూచి 2310
వరుణాంబకమున వారించి కినిసి
యరివైన సమ్మోహనాస్త్ర మేయుటయు
మరునైనమార్బలు దొట్రుకొనంగ
వరదంబుపై వ్రాలె యక్షేశసుతుఁడు
అంతట నిలువక యమరేంద్రసుతుఁడు 2315
పంతంబు శౌర్యంబు బాహుబలంబు
మిగులువం తంతను మిక్కుటం బగుచు

నిగనిగఁ గులికెడి నిశితాంబకముల
గరికరి మెరయంగ గడు నిగుడించి
గరుడుర్వ్యదికోట్లు గదిసిన దునిమి 2320
సింధురంబుల కోటి చించి చెండాడి
గంధర్వులను నాల్గుఖర్వంబు లైదు
లక్షలపదివేల లవములు చేసి
రాక్షసాధిపుల నిర్వదికోటు లైదు
లక్షల ధరణీతలంబునఁ గూల్చి 2325
యక్షాధిపుల పదియారుఖర్వముల
నిరువదికోటుల నిలఁ గూల నేసి
యనయ సంఖ్యకు నెక్కు డైనకిన్నరుల
భువిఁ గూల్చి పెక్కుకింపురుషులఁ జంపి
దివిజేంద్రతనయుండు తేజంబు మెరసి 2330
నారసం బందుట నారి పూనుటయుం
ధీరత నేయుట దెలియరాకుండ
నెడలేక గాండీవ మెప్పుడు గన్గొనిన
గుడిబడి యుండంగ గ్రోధించి కవిసి
మిక్కిలి కరు కెక్కి మించి యేసినను 2335

ఎక్కడఁ గనుఁగొన్న నెందుఁ జూచినను
ఎచ్చోటఁ బరికింప నెచట వీక్షింప
హెచ్చు గాయంబుల నీల్గెడిభటులు
సమయు నేనుంగులు చచ్చుగుఱ్ఱములు
తుమురు లౌనరదము ల్మునియు సారథులు 2340
మ్రగ్గెడి యోధులు మడియు దానవులు
మ్రొగ్గు మావంతులు మురియు కిన్నరులు
వరుదుగా బలు డొల్లియాడెడుతలలు
పరువు లెత్తుచు మిట్టిపడెడిగాత్రములు
పచ్చడల్ దరిగి గుప్పలు బోసినటుల 2345
వచ్చ టచ్చట రాసులైన మాంసములు
గాటంపు పెనురొంపిగా దండి నిండి
పేటులై దగుక్రొవ్వు మెదడునెత్తములు
మూల్గెడువారును మొరలిడువారు
నీల్గెడువారును నెరిదూలువారు 2350
పొరలెడివారు వాపోయెడివారు
గొరలెడువారు డగ్గుత్తిక నురికి
[illegible]వారు వెల్లార్చెడువారు

ఘోర ప్రాణముల బండ్లు గొరికెడువారు
కలువరించెడివారు కనులార్చువారు 2355
పలువరించెడివారు భ్రమసెడివారు
బెబ్బరించెడివారు ఛేదిల్లువారు
తబ్బిబ్బులై నేల తడవెడివారు
కలగి ఘూకాదిక కలకలం బగుచు
నలఘు భయంకరం బయ్యె నావేళ 2360
వరకేశచయము శైవాలమ్ముగాఁగ
కర మొప్ప గొడుగులు కమలముల్గాఁగ
రమణ నానారత్నరథనికాయములు
కమనీయకర్కాటకంబులుగాఁగ
నెరిదేలు క్రొవ్వుడిండీరంబుగాఁగ 2365
కరిగాత్రములు జలగ్రహములుగాఁగ
కలితరథాంగముల్ కమఠముల్గాఁగ
మెలుపొందుఖడ్గముల్ మీనముల్గాఁగ
వనుపొంద బాణబాణాసనప్రతతి
ఘనతరజలపన్నగంబులుగాఁగ 2370
పొరిపొరిఁ దేలెడు పురియలపిండు

సిరిగుల్కు ముత్యంపు చిప్పలుగాఁగ
సరసంపుశల్యముల్ శంఖముల్గాఁగ
మరికొన్ని సాధనమండలావలులు
గురుతరజలచరకులములుగాఁగ 2375
తరుచైనతరువులు ధ్వజములుగాఁగ
నదరి మెండైన గాయముల బెల్లుబ్బి
గడుజాలుకొని సాగి కాల్వలై వంక
లై వాగులై యేరులై నదు లగుచు
రయమున గడుబారె రక్తవాహినులు 2380
అత్తరిఁ జెలరేగి యతిమాత్రరక్త
మత్తిమ్మనవమాంసమత్తవిస్ఫూర్తి
కేలాకెల్లంబులై కేక లేయుచును
వేలలు బాడుచు నెగిరి యాడుచును
మేలైన పరువుల్లు మెరువుల్లు మెరయ 2385
సోలుచు వ్రాలుచు సొక్కుచుఁ గెరలి
తూలి తూలి యటంచు నొనర నార్చుచును
వాలోలగతి నీడులాడె భూతములు
కాళమల్ గైకొని తగుపీనుఁ బూని

తాళము దరువులు దప్పక యుండ 2390
పాళిపదక్రమవంతుమార్గముల
లాలితస్వరకాంలయకాలగతుల
వేలారువిధముల వీణమీటుచును
మేలని తనుదానె మెచ్చుచుఁ గెరలి
రోలలు వెట్టుచు నుదరంబు గదల 2395
హోలల్ల యని నాట్య మాడె నారదుఁడు
బెడిదంపుమూర్ఛ దెప్పిరిలి వేగ
చిడిముడిపడి లేచి శ్రీదునందనుఁడు
తనసేన భూతలాధ్యక్షుని బలము
కనువిచ్చి చూచి వేక్కసమైనరోష 2400
మున లేచి శంఖంబు పూరించి కనలి
ధనవంది దివ్యసాధనములు బూని
చెలికాంద్ర రథికుల సేనల నెల్ల
నలరుచు లాలించి యనికి నిల్పుటయుఁ
చెలరేగి యాసునాసీరనందనుని 2405
బలము నుద్దండంబు బాణలాఘవము
తెగువయుఁ జౌరవయుఁ దేజంబుఁ జూచి

తగధర్మతనయుఁ డెంతయుఁ గౌఁగిలించె;
గురుఁడు మూర్కొనియెఁ; నక్కున జేర్చె భీష్ముఁ
డిరవొందఁగా జంక నిడుకొనెఁ గృపుఁడు; 2410
కూర్మితో ముద్దాడె గురుతనూభవుఁడు;
నర్మితో మ్రొక్కి రలరుచుఁ గవలు;
మెచ్చెఁ గౌరవరాజు మేలనె కర్ణుఁ
డచ్చెరుపడి యెంచి రతిరథోత్తములు;
కన్నులపండువు ల్గాఁగ వీక్షించి 2415
మున్నుగా నెంచె జీమూతవాహనుఁడు

కుబేరుఁడు యక్షవీరులఁ బొగడుట

అంతకుమున్నె యక్షాధినాయకుఁడు
వింతకయ్యంబు బొట విని రౌద్రుఁ డగుచు
మలసి మణిగ్రీవమణిమంతులాది
గలమహారథికులు ఖర్వముల్ నడువ 2420
ఘనాసంఖ్యలౌ మూలబలములు గొలువ
కవాశవార్భటుల నాకాశంబు బగుల
పదఘట్టనలకు భూభాగంబు వ్రీల

నదనకాహాళభేరికారిగంభీర
రావంబు లరికులగ్రావముల్ గ్రుంగ 2425
శివిచే శౌర్యపాండిత్యుఁడై వేగఁ
జనుదెంచి ఘనరణస్థలము వీక్షించి
వినుతించి యత్యంత విస్మయుం డగుచు
నందను నాలింగనంబు గావించి
యందలిరథికుల నందంద బొగడి 2430
సమధికవాహినీసహితంబుగాఁగ
సమరసన్నద్ధుఁడై చయ్యన నిలచె
అనిలతనూభవుం డాతని ముద్దు
తనయుండు తెలివొంది తడయక లేచి,
యన్నకు మ్రొక్కి భీష్మాచార్యులకును 2435
జెన్నొంద ప్రణమిల్లి, చేరి పాంచాల
తనయును గవల నెంతయు నాదరించి
ఘనరథారూఢుఁడై గగనంబు ప్రేల
దరములు బూరించి, దారుణాకృతిన
శరశరాసనములు సంధించి, నిలిచి 2440
రనిన నాజనమేజయావనీశ్వరుఁడు

మునినాథునకు గేలు మొగిచి యి ట్లనియె
అనఘాత్మ యాహిడింబాత్మజు ప్రతిభ
అనిలనందనుని మహాటోపమహిమ
ధననాథసుతుని యుద్దండశౌర్యంబు 2445
జనసుతుం డగుధనంజయుని సాహసము
కురుయోధవర్యుల గురుపరాక్రమము
గరుడగంధర్వరాక్షసయక్షయోధ
వరుల విక్రమకళావైఖరు లెల్ల
నరుఁడు గా వింటి యక్షాధినాయకుఁడు 2450
చనుదెంచి సంగరస్థలమున నిలిచె
వని పల్కితిరి మీఁద లవ్వలికథయు
వినుపింపవలె నన్న వేడ్క నిట్లనియె
జనమేజయునకు వైశంపాయనుఁడు
అని శ్రీభువనానందనాధీశ్వరాంఘ్రి 2455
వనరుహానిరతసేవానందు పేర
భామినీజనపంచబాణుని పేర
అఖిలకారుణ్యగుణానిధి పేర
కేళీపావీరకోయద్రవిళ

సౌరాష్ట్ర జననాథసన్నుతు పేర 2460
పరగు శ్రీరంగ మాంబాగర్భజలధి
సరసకళాపూర్ణచంద్రుని పేర
ననుపమ రాయమన్నె కుమారు పేర
ఘనదాననిర్జితకర్ణుని పేర
భూరినానాకళాభోజభూవిభుని 2465
పేర దీనశరణ్యు పేర దేవేంద్ర
విభవుని పేర రావిళ్ల శ్రీకొండ
విభుచంద్రు లింగపృథ్వీభర్త పేర
దినరాజసంకాశ తేజుని పేర
అనఘవర్తను పేర నంకితంబుగను 2470
జననుతసత్కీర్తి శౌర్యచాతుర్య
ధనుడగణ్యుండు రత్నాకరకొండ

భల్లాణరాయ శుంభత్సత్తపాండ్య
వల్లభ ఘూర్జర వసుధేశ హృదయ
భల్లాగ్ర బిరుద ప్రభావుని పేర
సల్లలితాచార సంపన్నుని పేర (క)

ఘనుని కృష్ణమరాజకవిసుతుఁ డార్య
వినుతుఁడు గోపాలవిద్వత్కవీంద్రుఁ
డెనయ వేడ్కల రచియించినట్టి 2475

ఘనతరసౌగంధికప్రసవాప
హరణకావ్యమునందు నాంజనేయుండు
పరువడి దీవించి పాండునందనుని
చెలఁగి తమ్ముల బెంకి జెప్పిపుచ్చుటయు
తలఁగక నతఁ డేగి దనుజుల యక్ష

వరుల ఖండించి యవ్వాని నిల్పుటయును
తరుచుగా నది విని ధననాథసుతుఁడు
పవననందనువిరోధ బరతెంచుటయును
దివిజారిపాంచాలి ధృతి నేగి ధర్మ
తనయుని యెదుట పద్మము నిల్పుటయును, 2485

అనిలజు లేమికి నన్న గుందుటయు,
సురముని పవమానసూనుకార్యంబు
తెలిపించి చనుట మహీవల్లభుండు
తడవు చింతించి ఘటోత్కచునితోఁ గూఢ

తడయక నచటి కందఱు నేగుటయు 2490
కురురాజు బలముల గూడి యేతెంచి
సురవైరితో బోరి సుగుణెల్ల నడగి
సమరంబు చాలించి సంధి యొనర్చి
శమనునందను నాజ్ఞ సమ్మతి బూని
సకలసేనలుగూడి సామీరి కడకు 2495
ప్రకటించి చేరుట ఫల్గుణుం డపుడె
పరతెంచుటయు ధనపతినందనుండు
గరిమెతో గ్రక్కునఁ గదలివచ్చుటయు
బారులు దీర్చుట బలుదెఱంగులను
పోరొనరించుట బోరిలోపలను 2500
అనిలజుం డసురేశు డర్థేశసుతుఁడు
మొనసిన మూర్ఛల మునిగి వేగంబె
తెలివొంది యనిసేయ దివురుచుండుటయు
నలకాపురాధీశుఁ డావహం బగుట
విని సైన్యములతోడ వెస నేగుదెంచి 2505
మొనసిన రిపుసైన్యముల నెల్లఁ జూచి

తనబలంబులఁ జూచి ధరణీతలమునఁ
బెనగొన్న పీనుఁగు పెంటలు జూచి
యధికవిస్మయ మంది యుర్వ్యాలి యవలి
రథికుల సుతుని భూరమణుని బొగడి
కలన నిల్చుటాదిగాఁగల కథల
పలుకుచు నిది ద్వితీయాశ్వాస మయ్యె. 2512

తృతీయాశ్వాసము

అవధరింపుము వసుధాధీశచంద్ర
యవలి కథాక్రమం బది వివరింతు
ధనపతి వచ్చునుద్దండంబుఁ గాంచి
మనమున నులికి ధర్మతనూభవుండు
మొన నిల్చి యున్నతమ్ముని ముఖాంబుజంబుఁ 5
గనుఁగొని నియమొందఁగా నిట్లు బలికె

ధర్మరాజు సంధి సేయఁ బూనుట.

బాలునితోఁ జేయు బవరంబునకు
చాలు చాలై యుండె సమసె సైన్యములు
పడిరి యోధులు తగ్గె బలము గుఱ్ఱములు
చెడిదంపుబలములు చెంచి యేతెంచె 10
శ్రీదుఁడాతని వాజిఁ జెనకి జయింపఁ
గాఁ దీర దెంతటి-ఘనులకు నైన
పరికింపుము ధనాధిపతి సేనలోన

బిరుదధ్వజంబులు బెక్కెంటి నవియు
వారెల్ల నరయోధవర్యులు గారె! 15
పోరేలసంధియై పోవఁగుట లెస్స
నాపిని శమనసందనుని వీక్షించి

గాండీవి దానికొడఁబడకుండుట.

దేవేంద్రపుత్త్రుండు ధృతిమీరఁ బలికె
ముందుగా కయ్యంబు మొనసేయకున్నఁ
బొందు సంధి యొనర్పఁ బొసఁగుఁ గా కిపుడు 20
అదియేల దీరు మీయాత్మలో నింత
బెదరేల ననుఁజూడు పృథ్వీతలేంద్ర!
అరమర లొకయింత యైనను లేక
కురుపాండవులు జతగూడయుండగను
నొరవి కయ్య మొనర్ప నుగ్రునికైనఁ 25
దరమె నాభుజశక్తి ధననాథుకడిమి
కను మని శత్రులు గడగడవణక
తవరెడి దేవదత్తంబుఁ బూరించి
వల కేల విలు గుణధ్వని జేసి యార్చి
కలనికి బలములు గవియించుటయును 30

{ కుచేలుండు పాండవులతో యుద్ధము
సేయుంట కిష్టపడ కుండుట. }

అంతయును వీక్షించి యతివల్లభుండు
మంతుకెక్కిన మణిమంతుని గాంచి
అన్న! కంటివె మానవాధీశుసేన
లున్న మోహారము మహోద్దండవృత్తి
మున్ను చేసినకయ్యముల తెంపుబెంపు 35
గన్నను నిటువంటికయ్యంబుఁ జూడ
నందుకు బడియున్న యతులు పాతిక
కుందెడి గంధర్వకోటులు పాతిక
నలినలి యైనకిన్నరసేన పాతిక
బొలిసిన చెక్కుకింపురుషులు పాతిక 40
ధరణిపైఁ బడియున్న దానవుల్ పాతిక
యొరలుచుఁ బొరలెడి యోధులు పాతిక
కమలంబు లిచ్చి వేగమె బంపకున్న
సమరంబు సంధిల్లు సమయుం సైన్యములు
వరు లని యెంతయు నెంచఁగాఁ దగదు 45
ఘరులేక దాఁ మున్ను కదనంబునందు

రావణకుంభకర్ణాదిప్రముఖులను
తీవి నెదిర్చి ఖండించినవారు
అంతటి బలసాహసాంకు లీధరణి
కాంతులు వీరితో కలహించి రొదిరి 50
చెలరేగి యనిసేయఁ జెల్ల దటన్న
నలకూబరుఁడు యతినాథున కనియె
అయ్య! యీపని యెంత! యీబల మెంత!
వెయ్యారువిధముల వినుతులఁ బొగడఁ

— మణిమంతుఁ డొప్పకుండుట. —

దగవాన! కాంచనోదరు డుండగాను 55
మగటిమిఁ గలమణిమంతుఁ డుండఁగను
వార్త కెక్కిన హరిధ్వజుఁ డుండఁగను
గీర్తిఁ గాంచిన మణిగ్రీవుఁ డుండఁగను
వీరల కెనగ్గైనవీరులు లెక్క
మీరి యుద్ధము సేయ మీకాసెంతనుండ 60
వారలు గొట్టుచు సర్వసేన లుండఁగను
ధరలోఁ [illegible] డుండఁగను

ఆవలివారు కయ్యమె కోరుచుండ
నీవేళ కములంబు లిచ్చుట గాదువ
దీనత్వ మొంది ప్రార్థించి వేడినను 65
బూనికౌగిటఁ జేర్చి పొం దొనరించి
వలుఁవొందకమలముల్ నవనిధానములు
నలకాపురంబైన నర్పింపవచ్చు
నేపున గర్వించి యెదిరించినపుడు
నీపాదములయాన నేత్రుణ మియ్య 70
ననిన సందఱు యోధు లటువలె బలికి
కనలుచుఁ గదలి శంఖములు పూరించి
దారుణసింహనాదములు బర్వించి
పోరికి సేనలఁ బురికొల్పుటయును
వారి వీరికి నింత వర్ణింపరాని 75
ఘోరాహవం బయ్యెఁ గురుకులాధీశ!

ఉభయపక్షములకును సంకులసమరమగుట.

మదకరు ల్మదకరు ల్మారొకనుకరణి
ఘాదలి పులుల్ పులు లొబ్బరుచందమున

గళఁగళ ఘొలఘొల గండభేరుండ
ములు గండభేరుండములు దూరులీల 80
శరభముల్ శరభముల్ సమరంబు సల్ప
సరణి హరుల్ హరుల్ సరిపోరుమాడ్కి
ధరణీధరంబులు ధరణీధరములు
తలకక నెమ్మరేగి తాఁకొనునటుల
పొడుచుట నరుకుట పొదలి మోదుటయుఁ 85
దొడఁబడి నాటుట తునియుట బెట్టు
దాకుటల్ దెలియక దర్పంబు మెరసి
యాకాంక్షలనుబోరె నఖిలసైన్యములు.
ఆసమయంబుననె నలుక రెట్టించి
వాసవి విలుగుణధ్వనిచేసి నిగుడి 90
యరుదైన కిన్నరయక్షదైతేయ
గరుడగంధర్వుల ఘనయోధవరుల
కలిమిం వీక్షించి యేకడలఁ జూచినను
వెలయు మోపులుగట్టి వేయుచందమున
వంచితదివ్యశరావళి ముంచి 95
ఘీంకృతి ఘోషింపఁగూలె పెంటియేనుఁగులు

రథములు బోడియయ్యె రథికులు మడిసి
రథికులు సమసిరి హయచయములు మ్రగ్గె
కొద్దిమీఁగిన గొడుగులు కేతనములు
గద్దలాడిన లీల గగనంబు నిండె 100
మెండైన యెలగోలు మేదిని యణఁగె
దండిబారులు గ్రుంగె దర్పముల్ దొలఁగె
బలియురపై దూరి ఫల్గుణుం డపుడు
వలనొప్పు శరలాఘవస్ఫూర్తి మెరసి
కరములు నొక ప్రోవు కాళ్లొక ప్రోవు 105
శిరములు నొక ప్రోవు చెవు లొక్క ప్రోవు
కండలు నొక ప్రోవు కను లొక్క ప్రోవు
గుండెలు నొక ప్రోవు క్రొవ్వొక ప్రోవు
మెఁడుగా నిండార మెద డొక ప్రోవు
తుండంబు లొక ప్రోవు తొడ లొక ప్రోవు 110
ఒక ప్రోవు శల్యము లొక ప్రోవు ప్రేవు
లొక ప్రోవు చర్మంబు లొక ప్రోవు నరము
లొక ప్రోవు కేశంబు లొక ప్రోవు నాస
లకలంకగతి పర్వతాకారములుగఁ

గటికవాఁడును వోలి గాండీవధన్వి 115
కటికపోగులు వైచె ఘనభీకరముగ
నలిగి యంతటఁ బోక నాసవ్యసాచి
చెలఁగి యక్షబలంబుఁ జెదరించి నరికి
యొండొండ ఖండించి యోజలు గోసి
నిండారు నెరపిన నీటువాటిల్ల 120
తలకొని చిర్లాడి తప్పిపోనీక
నలినలిగాఁగ సైన్యముల ఛేదించి
ఘనరథంబులు మహోగ్రావము ల్గాఁగఁ
దనర కేతనములు తరువులుగాఁగ
ధనురాదులు లతావితానముల్గాఁగఁ 125
దనువులు భీకరస్థాణువుల్గాఁగఁ
నేనుఁగుల్ గండశైలేంద్రముల్గాఁగఁ
నానాయుధంబులు నాగముల్గాఁగఁ
దురఁగముల్ హరిణసందోహముల్గాఁగ
వరమాత్నబహుచిత్రవర్ణవస్త్రములు 130
పొలుపొందఁబూచిన పొదరిండ్లుగాఁగ
సలలిత బహురత్నచయభూషణములు

చటుల జాజ్వల్యపాషాణములఁ గాఁగఁ
బటుభేరిరథనేమి బలఘోషణములు
ఖగమృగారావసంకరములుగాఁగఁ 135
దగి యొప్పు ధననాథు దళమహాటవులఁ
దలపడి తనబాణదావాగ్ని చేతఁ
జలమున ముంచి భస్మంబుఁ గావించె
వెస నార్చి ధనదుని వెన్నంట నేసి
మసలక నేనూట మణిమంతు నొంచి 140
యెలమి మణిగ్రీవు నిన్నూట జడిపి
నలకూబరుని నూట నాటంగ నేసి
వరబలోద్దండదుర్వారప్రచండ
నిరుపమపాండిత్యనిజభుజాదండ
సారుఁడై తగు సవ్యసాచి నీక్షించి 145
ధీరతో ధనాధీశుఁ డిట్లనియె.

కుబేరార్జునుల సంవాదము

నరుఁడ వటంచు నెంతయు నిన్ను నేను
పరువ నేయకయున్న పైకొనివచ్చి

శరలాఘవస్ఫూర్తి సాహసప్రతిభ
సరిసన్నవాడ వహ్వారె మాయన్న 150
మెచ్చితి నిను మేలు మేలు కిరీటి
పొచ్చెంబుగా దొకబుద్ధి చెప్పెదను
కచ్చుకపడి యీడుగాని కయ్యంబు
విచ్చలవిడి సేయ వెర్రితనంబు
మచ్చరంబున నన్ను మార్కొనవలదు 155
తచ్చనల్ సాగ విత్తరిని వేవేగ
వచ్చినయట్టి మీవారును నీవు
విచ్చేయుఁ డనిన నవ్విజయుఁ డిట్లనియె
ఓరాజరాజ! నాదొకవిన్నపంబు
వేరె చిత్తములేక వినుఁడు తెల్పెదను 160
వీరకర్మమునకు వెరచువారలకు
మీరు చెప్పినబుద్ధి మిక్కిలి నిజము
సమధికభీకరసమరరంగముల
మిమువంటి ఘనులతో మెలఁగెడివాఁడ
వలవేళనాకు నింతింతయు నొకటి 165
యిలదొడ్డ కొంచెమే నెన్నఁడుఁ జూడ

వచ్చిన యట్టి మావారిలో నొకడు
మెచ్చడు నీ వెట్లు మెచ్చెదు నన్నుఁ?
కూరిమి ధర్మజుకొలువులో నున్న
వారిలో నేఁగొలువాడను నేను 170
ఘనయోధవర్యులు గదియకమున్న
కనుగల్గి యొకబుద్ధి గని వేవేగ
పరిణామమున నీవు పట్నంబు జేరు
తరువాత మేము మాస్థలము జేరుదుము
నరులను గెల్చె కిన్నరనాథుఁ డనిన 175
సురదానవుల కిది చోద్యంబుగాదు
వరులు గుబేరు నెంతయుఁ గెల్చె రనిన
సరకుసేయరు నిన్ను సకలలోకముల
మూకుఁ జెప్పినయట్టి మహనీయబుద్ధి
నీ కింతయును లేదు నేను నేమందు 180
నని వారిమొనలుగా నాడినయట్టి
ఘనుని కుబేరుండు గనుగొని పలికె
అర్జున నీపల్కు లవి యథార్థంబులే
వర్జింపదగినవి వర్జింపవలయు

నల్పసాంగత్యంబు నల్పయుద్ధంబు 185
నల్పమానవసేవ నల్పాయుధంబుఁ
గ్రొవ్వునఁజేసినఁ గొదువలౌ నిజము
కవ్వడి విను కొంచెగాఁడవా నీవు
ధరణిపై దివ్యకోదండపాండిత్య
శరకౌశలరణోగ్రసాహసుం డనుచు 190
కాలకేయనివాతకవచాదిదైత్య
జాలభిద్బలమహోత్సాహి వనుచు
వాతాత్మజునితోటి వాదుకై యంప
సేతువు కట్టి గెల్చిన ధీరుఁ డనుచు
వరఖాండవవనంబు వహ్నికి నిచ్చి 195
సురరాజుదరిమిన శూరుఁ డంచు
హెచ్చుగా శంకరు నెదిరి పోరాడి
మెచ్చులు గైకొన్నమేటి యటంచు
నారదుచే మున్ను నానావిధముల
నారూఢిగా విని యధిప నీతోడ 200
నని సేయఁ దలఁచి నే నరిగితి నిటకు;
వినుమిది నిశ్చయము గావింపగా నిపుడు

కనుగొంటి నీపరాక్రమకౌశలంబు
ఘనయోధవరులలో ఘనుడవు నీవు
కే నినుగెల్చిన నెగడు నాకీర్తి 205
నే నీకు నోడిన నేకొద్ది గాదు
వనధిలంఘించి రావణుపురిగాల్చి
చనుదెంచు కపికులచంద్రునికంటె
నగముల గూల్చి దానవుల ఖండించి
జగముల నుతిగాంచు జంభారికంటె 210
అంగజు హరియించి యజాతల ద్రుంచు
గంగాధరునికంటె ఘనుఁడనే నేను!
కేవున వారల గెలుచు నీలావు
చూపుము నాబల్మి చూతువుగాని
అని పల్కి క్రోధించి యాగ్నేయశరము 215

కుబేరార్జునుల యుద్ధము

ఘనమంత్రయుతముగా గాండీవిమీఁదఁ
బనిపిన పటుపటఁ బగిలె నంబరము
ధరణి వణంకె దిగ్దంతులు మ్రొగ్గె

బెదరె శేషుండు గిరుల్ పృథ్విలో గ్రుంగ
నది మహాప్రళయమార్తాండప్రకాశ 220
మండితం బగుచు శుంభత్ప్రౌఢి నిగుడె
గాండీవధన్వుఁడాఁగని విజృంభించి
ధారుణీతలము దిక్తటము లల్లాడ
వారుణాస్త్రము బూని వైచె వైచుటయు
నది మహావిలయకాలాంతకాభీల 225
విదితగదాదండవిలసితం బగుచుఁ
జనుదెంచి రవికోటిసన్నిభమైన
యనలఘోరాశుగం బవలీల దునిమె
అమరేంద్రసుతుఁడు యక్షాధీశుమీఁద
సముదగ్రతరవాయుసాయకం బేసె, 230

— ఉభయపక్షముల పోరాడుట —

అలకాధిపతిమీఁద నలిని గాంగేయుఁ
డలఘుమహోగ్రనాగాశుగం బేసె
నది పొందఁగాఁ గిన్నరేంద్రునిమీఁదఁ
[illegible] గోవిందుఁడు బ్రహ్మాస్త్ర మేసె

నరవాహనునిమీఁద నాగకేతనుఁడు 235
కరమర్థి జలధరకాండంబుఁ జొనిపెఁ
గూర్చి కుబేరుపైఁ గురునందనుండు
నార్చుచుఁ గినిసి రౌద్రాంశుగం బేసె
కర్ణుండు శ్రీదుపైఁ గవిసి దేవతలు
వర్ణింపఁ బావకోజ్జ్వలబాణమేసె 240
మఱియు దక్కిన యోధమండలావళులు
గురియించి రాశుగఘోరవర్షములు
సరగున నాదివ్యశరపరంపరలు
గరికరి నొరిసి లోకములు బెగ్గిల్లఁ
బ్రళయభైరవమహాపటహానిర్ఘోష 245
కలితభూతేశ ఢక్కా ఢమత్కార
శతకోటి శతకోటి సంకులాఘోష
తతమహావ్యవహాభీమధామంబు నగుచుఁ
దనరుచు భూనభోంతరములు నిండి
చనుదెంచు నాదివ్యశరములు గాంచి 250
నాగాశుగముచేత నలకూబరుండు
బాగుమీఱిన వాయుబాణంబు దునిమె

కడు మణిగ్రీవుండు గరుడాంబకమున
పొడిపొడిగా నేసె భోగిశరంబు
మణిమంతుఁ డొగి బ్రహ్మమార్గణంబునను 255
గణుతింపఁ గమలజకాండంబు నేసె
అనిలాంబకము బూని యల జయంధరుఁడు
కనలి మేఘశరంబు ఖండించివైచె
వరుణసాయకమున వహ్నిబాణంబు
పరియలు గావించె భానుకేతనుఁడు 260
ధనదుఁడు పొంగి మార్తాండబాణమునఁ
దనరారఁ గూల్చె రౌద్రశిలీముఖంబు
రహిమీర తక్కినరసికశేఖరులు
మహిఁగూల్చి రత్యంతమహితశస్త్రముల
అరిమురి గెరలి జయంధరుం డపుడు 265
సురనదీతనయుని జూచి క్రోధించి
ఘనదివ్యశరవృష్టి గప్పి నొప్పించి
జనసుతతాళధ్వజంబు ఖండించి
యాతఁ డేయుశరముల నన్నింటి దునిమి
యతులితం బైవట్టి యరదంబు గూల్చి 270

విలుగుణధ్వనిచేసి వెఱ నార్చుటయును;
గలఁగకఁ దొలఁగకఁ గాంగేయుఁ డపుడు
మరియొకరథ మెక్కి మార్గణవృష్టి
గురియించి మణిమంతుఁ గూర్మినందనుని
తనువెల్ల నించినఁ దర్పంబు మెఱసి 275
కనలి జయంధరగంధర్వవిభుఁడు
కడుఁవడి భీష్ముని కవచ మింతింతఁ
బొడిపొడిచేసినఁ బొంగి గాంగేయుఁ
డెనసిన కినుక నర్ధేందుబాణమునఁ
గనకకిరీటంబు ఖండించుటయును 280
చిత్రాంగదుండు విచిత్రకేతనుఁడు
ధాత్రి వ్రీలఁగ నార్చి దర్పముల్ మెఱసి
యవలీల గాంగేయు నరదంబుఁ గూల్చి
వివిధసాయకముల విలు ద్రుంచి వైచి
సారథి హరులను సమయించి ఘోర 285
నారాచముల మేను నాట నేయుటయుఁ
దమకించి యొండు రథంబుపై నెక్కి

యమరనదీసూనుఁ డర్ధచంద్రాశు
గములచే నిరుపురి కంఠముల్ ద్రుంచి
రమణ జయంధరు రథముపై కురికి 290
కరవాల మంకించఁ గని మణిగ్రీవుఁ
డురవడి నెడసొచ్చి యొక్క భల్లమున
వాలు చూర్ణము చేసి వరదివ్యబాణ
జాలంబులను మేను జల్లెడగండ్లు
చేసిన వీక్షించి చెలఁగి కర్ణుండు 295
భాసిలుఘనదివ్యబాణత్రయమున
నెరలి యేసిన మణిగ్రీవుండు మూర్ఛ
నొరగిన సారథి యొక్కింత దవ్వు
దొలఁగింప సూతపుత్రుండు పోనీక
బలువడి వెన్నంటి పరతెంచుటయును 300
కంచురథంబుల గంధర్వపతులు
కొంచింప కరువడి కోట్ల మార్కొనియె
తేమకించి యుక్కురథంబుల యతఁ
రమును వెంబడి కోట్లు రాధేయు గ్రమ్మె
పాటించి కిన్నరప్రభులు ముమ్మారు 305

కోటులు కర్ణుఁ డార్కొని పోరి రపుడు
అందరిమీఁద యయ్యధికుఁ డంభోధి
ముందరనగము దా మథియించు లీల
పరువడి బహుదివ్యబాణజాలముల
నరదంబులను గూల్చి యధికుల దునిమి 310
తురగంబుల వధించి దొరల మర్దించి
కరకరి సూతుల గళముల జిదిమి
ప్రళయకాలమునాటి భానుని సరణి
కలయించి యలయించి గగ్గోలుపఱచి
పరువులు వారించి భయము పుట్టించి 315
గరిమెతో విజయశంఖంబుఁ బూరించె
నటమున్న చయ్యన నరదంబు నెక్కి
పటురోషమున భీష్మపార్థివేంద్రుండు
వలుదిక్కులు గలంగ నారి మ్రోయించి
పొలుపొంద మణిమంతుపుత్త్రునిమీఁదఁ 320
జలమునఁ నొకయర్ధచంద్రబాణంబు
కలితమంత్రయుతమ్ముగా నేయుటయును
యు తెూధినాయకుఁడావిధమంత

వీక్షించి పావకవిశిఖంబుఁ బూని
యదలించి యేసిన నమరేంద్రసుతుఁడు 325
ముదమున వరుణాస్త్రమున ద్రుంచుటయును
నలకూబరుం డైంద్రనారాచమునను
నులుకుచు నభిమంత్రయుతముగా నేయ
సొలవక నప్పు డాసూతపుత్త్రుండు
చెలువుమీఱఁగ శక్తిచే నది గూల్చ 330
నంతలో నర్ధచంద్రాశుగం బరిగి
నెంతయు నా కిన్నరేంద్రుండు బెగడ
ధరణిపై వేస జయంధరుని మస్తకము
గురుఘోషణములతోఁ గూల్చెఁ గూల్చుటయు
ఖండనంబున తనపట్టికూలుటయు 335
నిండుగాఁ గన్నుల మిణుగుర్లు దుముక
సురనదీసూనునిఁ జూచి రోషించి
యురుదుగా మణిమంతు డరదంబు ద్రొప్పి
రణధౌరేయోదగ్రనారాయణాస్త్రంబుఁ
గణుతింప మంత్రయుక్తంబుగా వేసె 340
[illegible] వెస బ్రహ్మాండ మాక్రమింపుచును

నుదుటున జనుదేరఁ నొయ్యనఁ గాంచి
వలనొప్ప భీష్ముండు వైష్ణవాస్త్రమున
నిలిపె నాబాణంబు నిమిషమాత్రమున
అప్పుడు మణిమంతు డమ్మహాశరము 345
తప్పిపోవుటఁ గాంచి ధైర్యంబు మించి
కులిశనారాచంబు క్రోధించి యేయ
సొలవక సురనదీసుతుఁ డేపుమీరి
యవలీల నైంద్రసాయకమునఁ దునిమె
కవిసిపోనీయక గంధర్వవిభుఁడు 350
సర్వాంగముల నించెఁ జటులబాణముల
నుర్వీతలాధీశుఁ డోడక నిలిచెఁ;
నతులితఘోరశస్త్రాస్త్రజాలముల
ధృతి నించె మణిమంతు దేహ మంతయును
కలఁగక తొలఁగక గవిసి యిర్వురును 355
నిలు! నిలు! గాంగేయ! నిలు నిలు మనుచు
మలయుచు నన్యోన్యమాత్సర్యములను
తలపడి పోర రక్తంబులు దుముక
సలలితమాణిక్యశైలంబు లవఁగఁ 360

పొలుపొందఁ బూచిన మోదుగు లనఁగ
బలువైన కాలవిపర్యాసములను
తరకొని యుభయసంధ్యారాగములను
పరిపడి సమరంబు సలిపి రాఘునులు
అక్కడ రాధేయుఁ డాహవస్థలము 365
గ్రక్కున శోధించి కదిసి వెన్నంటి

కర్ణుని బలపరాక్రమములు

కేక వేయుచు మణిగ్రీవునిరథము
పైకిని లంఘించి పౌలస్త్యుఁ గాంచి
యక్కటా! యిటువంటి యతిరథో త్తముని
చిక్కించి చూడంగఁ జెల్లునే మీకు! 370
చిడిముడి పులినోటఁ జిక్కిన వేగ
విడిపించుకొనునట్టి వీరులు లేరె!
తోట్టిన వగగొర్ల దొడ్డి సొచ్చినను
బట్టి నియ్యరుబంటు పంతంబు మెరసి
యిన్నెన్నిపలికిన నేవ లే దింత 375
యెన్నాళ్ల పగ యుండె నీతనిమీఁదఁ

జత్తురు నొత్తురు సరియౌదు రింత
నిత్తెరంగున నుండ నే నెందుఁ జూడ
నట మున్న కమలంబు లర్పింతు రేని
యిటువంటి యాపద లేటికి వచ్చుఁ 380
గరుణతో నికనైనఁ గాఁచెద వేగ
సరసిజాతములఁ బాంచాలి కొసంగి
కౌరవేంద్రున కలకాపురం బిచ్చి
వీరధర్మము మాని విపినభూములకుఁ
జనుఁ డని పలుక రోషంబు రెట్టించి 385
ధననాథసుతుఁడు రాధాపుత్త్రుఁ దాఁకి
యిరవంద గద బూని యినతనూభవుని
కరమందు వెలుఁగొందుఖడ్గంబు దునిమి
విరథుఁడవై యుండి వీరవాక్యములు
తరముగా దిది నీకు తరలుము కర్ణ! 390
యరదంబుపై నెక్కి యస్త్రముల్ పూని
బిరుదువాక్యము లాడి బెదరింతు మమ్ము
చెడుగ! ని న్నీవేళఁ జేఁగాచినాడఁ
జెడిపోవ వలదు నీవేనది క్కురుగు

అధికుఁడ వైనఁ జయ్యన నేగి యొక్క 395
రథ మెక్కి రమ్ము దురమ్ము సల్పుటకు
ప్రాణంబుపై నీకు భ్రమ కల్గెనేని
మాను మీమాటలు మరలిపొమ్మనినఁ
నరిగి రథం బెక్కి నలఘుకోదండ
ధరుఁడై కుబేరనందను వడి దాఁకె 400

కర్ణమణిగ్రీవుల యుద్ధము

అపుడు మణిగ్రీవుఁ డతిమూర్ఛ దెలిసి
తపనీయదివ్యకోదండంబుఁ బూని
చపలాలతికెబోలు శరము సంధించి
కుపితుఁడై కర్ణునిఁ గ్రోధించి చూచి
వలకాబరుని యాననము విలోకించి 405
వలదయ్య యిట కేల వచ్చితి వీవు
మానవుం డనుచు నేమరియుంటిగాని
యీనృపాలకు ద్రుంప నెక్కుడె నాకు
వాహిని కెవ్వ సావరశక్తి యితని
బాహాబలము నీవె పరికింపవలయు! 410

నన విని యినసూనుఁ డామణిగ్రీవుఁ
గనుఁగొని యిట్లనుఁ గలకల నగుచు
మీరాజు మారాజు మీయోధవరులు
మారథికోత్తముల్ మాసాహసములు
ప్రతిభలు మునుమున్నె పరికింపలేదె! 415
ఇతఁడు చూడకయున్న నేమిటఁ గొదువ!
నిన్నుఁ జూచిన నిల్వ నీరు బండెడిని.
ఎన్నఁడుఁ బరికింప నిటువంటివాని!
సామజేంద్రముతోడ సయ్యాటలింత
దోమకు సాగునే! తొలఁగుము వేగ 420
నెరవుగా బల్కెదె! నీయీడువారు
కలరు మాసేనలోఁ గదనంబు సేయ;
నస దీరకున్న యానలకూబరునకుఁ
గొసరుగా నిచ్చెదఁ గోరి నిన్నిపుడె
యని నారి సంధించి యరదంబు గదిమి 425
కనకపుంఖోజ్జ్వలఘనసాయకముల
నిరువుర నొప్పించె నిషుపరంపరల;
నరదముల్ దివ్యశరాసనంబులును

దురగసారథులతోఁ దునియలఁజేసి
కరు కెక్కి విజయశంఖంబుఁ బూరించె 430
మహనీయ మాణిక్యమయరథ మెక్కి
బహుళశరంబులు కర్ణుపైన సంధించి
నెరి నొవ్వ జేసి మణిగ్రీవుఁ డపుడు
హరుల సారథిఁ గూల్చి యరదంబు ద్రుంచి
మలయక నవరత్నమకుటంబుఁ దునిమి 435
విలునారి తెగటార్చి విల్లు ఖండించి
కలహించి క్రోధించి కాయ మంతయును
పొలవక నెత్తురు జొత్తిల్లఁ జేసి
యమ్ముల ముంచిన నళు కింత లేక
నమ్మేటి వేరొక్క యరద మెక్కుటయు 440
అది పొట్టు చేసిన నదరక కినిసి
గదఁబూన నది గూల్చ ఖడ్గంబు పలుక
కరముల సంధించి కడియ నేయుటయుఁ
దిర మొంద నవి రెండు తెగటార్చుటయును
తారకరాత్మజుఁడు చక్రంబు సంధింప 445
వరశిలీముఖముల వారించి కర్ణు

సురము ప్రీలంగ మహోగ్రబాణముల
నెరి దూరనేసిన నిట్టూర్పు విడుచు
సారిది నల్దిక్కులుఁ జూచి భీతిల్లి
పరువడి వెన్నిచ్చి పరతెంచుటయును 450

కర్ణనిపలాయనము

గని మణిగ్రీవుండు గదియ నేతెంచి
యినసుత! నిలు! నిలు! మేల పోయెదవు
మలయుచు విూవారు మావారు జూడఁ
దలచెడిపారుట ధర్మమే నీకు!
బిరుదువాక్యము లాడి పెక్కులు ప్రేలి 455
పరులందఱును జూచి పకపకనవ్వ
పోయిన నిన్నేల పోనిత్తు నేను
మాయన్న! తొలఁగని మగవాఁడ వీవు!
చలియించి నీ విట్లు జరుగుట కేను
తలపోయ నినుఁ జూచి తక్కినయట్టి 460
నెరయోధు లీబుద్ధి నేర్చెద రింక.
నెరి సాహసం బెల్ల నీటఁ గల్పితివి

ఎద గాయముల ధాత్రి నీల్గువారలకు
నెదురుగా వచ్చుగు బేరప్రుష్పకము[1]
కుపితచిత్తుండవై కురువంశమునకు 465
నపకీర్తి దెత్తువే! యన్న! రాధేయ!
పారక తిరుగుము బవరంబు నేయఁ
దేరువిండ్లమ్ములు దెప్పించి యిత్తు
ననుపల్కు విని విననట్లు ఖేదిల్లి[2]
చనుకర్ణుఁ జూచి యాచార్యనందనుఁడు 470

అశ్వత్థామ కర్ణునికి సాయపడుట

అధిక వేగంబున నరిగి వేరొక్క
రథముపైఁ జే పట్టి రాధేయు నునిచి
యొలమి మణిగ్రీవు నేడంబకములఁ
గళవళంబడ నేసి కవచంబు చించి
నలకూబరుని పదునాల్గు బాణములఁ 475

1. a. నెదురుగావచ్చు దేవేంద్రపుష్పకము (త)
b. నెదురుగా వచ్చు సురేంద్రపుష్పకము (ట)
2. ననుపల్కు విని విననట్లును జెవరి (త)

గలగించి సారథి ఖండించి వైచి
భానుకేతనునిఁ దొంబది నారసములఁ !
బూని ఘోరాహవంబునఁ జక్కఁ జేసి
సకలబలంబుల సైన్యాధిపతుల
ప్రకటించి చీకాకుఁబడఁ జెండివైచి 480
కుండలీకృతముగాఁ గోదండమమరఁ
గాండముల్ పూనుట కడిమి నేయుటయుఁ
దెలియఁగూడకయుండఁ దేజంబు మెరసి
బలియుర యోధుల భంజించి గదిమి
వెలయమణిగ్రీవు వికలంబుఁ జేసి 485
నలకూబరుని ముంచె నవభల్లములను
నలకూబరుఁడు గురునందనుమీఁద
నలువది దివ్యబాణంబు లేయుటయుఁ
బొడియయ్యె నరదంబు బొలిసె గుఱ్ఱములు
మడిసె సారథి విల్లుఁ మాఱె కేతనము 490
తెరలక వేరొక్క తేరిపై నెక్కి
గురునందనుఁడు నలకూబరుఁ గదిసె
నల కూబరుఁడు గప్పె నానాశుగమ్ముల

నిల మణిగ్రీవుఁ డనేకబాణముల
ముంచినఁ గని ద్రోణముఖ్యులౌ యోధు 498
లంచితశరవృష్టి నపుడు గప్పుటయు
నవి యెల్లఁ దునిమిన నాచార్యసుతుఁడు
వివిధాస్త్రములు యక్షవిభునిపైఁ బరపెఁ
బెట్టు నార్చుచు భీమసేనుండు
ఘట్టించి గద కరద్వయమునఁ బూని 500
నడతెంచుటయుఁ జూచి నలకూబరుండు
బెడిదంపుటమ్ముల భీముని ముంచె
నవి సడ్డసేయక ననిలనందనుఁడు
కవిసె పక్షులమీఁదఁ గన్నె సాళ్వంబు
గోరించుగతి యక్షకోటుల మోది 505
ఘోరదానవుల మార్కొని చక్కుచేసి
గరుడుల ఖండించి గంధర్వవిభుల
ధరఁ గూల్చి కిన్నరదళములఁ జంపి
నలకూబరుని తేరు నలినలిఁ జేసి
యల మణిగ్రీవునియరదంబు దునిమె 510
దండధయాంకరపరాక్రమశాలియైన

మణిమంతుతోఁ గొంత మసలక పోరి
సురనదీతనయుండు సూర్యబాణమున
సరగున నతని మూర్ఛ మునుంగఁజేసి
మరలి పౌలస్త్యకుమారునిఁ దాఁకి 515
శరవృష్టిఁ గురియించి చలియింపఁజేసె
అక్కడి కలకలం బాలించి చూచి

కుబేరార్జునులయుద్ధము అర్జునునిమూర్ఛ

జక్కుల ఱేకమీఁదు సాహసప్రతిభ
శరదంబు మరలింప నమరేంద్రసుతుఁడు
పరికించి యక్షాధిపతికి నిట్లనియె 520
ఇక్కడ నే నుండు టెఱిఁగియు మీరు
అక్కడఁ జనఁ జెల్లు నా కిన్నరేంద్ర!
చలమున ననుడాసి సమరంబుచేసి
గెలిచి పోదువుగాని కేడించి నిలువు
మిన్నక నామాట మీఱిపోయినను 525
వెన్నుగాయంబుల వేధింతు నిన్ను[1]

---

1. వెన్నుగాయంబుల వెలయింతు నిన్ను (క)

అని గుణధ్వనిఁ జేసి యరదంబు గదిమి
తనరారు దేవదత్తంబుఁ బూరింప
విని ధనాధీశుండు వేగంబె మరలి
వనజభవాస్త్రంబు వాసవిమీఁదఁ 530
బరగింప నమ్మేటి బ్రహ్మసాయకము
కరమర్థి మంత్రయుక్తంబుగా నేసె
నది నిల్వ కిన్నరాధ్యక్షునిమీఁదఁ
వదలించి యేసె నారాయణాస్త్రంబు
కని కుబేరుఁడు మహాగ్రహమున నపుడు 535
ఘనవైష్ణవాస్త్రంబుఁ గైకొని దాని
వారించి కవ్వడి వక్షంబు దాఁక
నీరజాప్తశరంబు నిగుడించుటయును
బలువిడి నదిగాక ఫల్గునుం డపుడె
తెలియని మూర్ఛల తేరుపై వ్రాలె 540

ఘటోత్కచునియుద్ధము అతఁడు మూర్ఛిలుట

కనుఁగొని యాఘటోత్కచుఁ డుగ్రుఁ డగుచు
కనుఁగొని వాడి యమ్ముల విలుద్రుంచి

భూరికిరీటంబు పొట్టు గావించి
క్రూరత రథముపై కుప్పించి దుమికి
కరవాలు బెరికి వెక్కసముగా నార్చి 545

నరవాహనుని బెట్టు నరకిన నతఁడు
నరదంబుపై వ్రాలి యంతలోఁ దెలిసి
కోదండమునఁ బట్టు గొట్టిన నతఁడు
పోదట్టి వక్షంబుఁ బొడువ శ్రీదుండు
కళవళ మంది రాక్షసకులేశ్వరుని 550

ప్రళయాంతకుని లీల బలుగదఁ బూని
మోదిన నది దాఁకి మూర్ఛిలి యపుడు
ఆదైత్యకులమౌళి యవనిపై వ్రాలె
వేమరు పరికించి వికలంబు నొంది
సామజేంద్రము నెక్కి శమననందనుఁడు 555
ప్రకటించి నడచె తురంగంబు నెక్కి;
నకులుండు నడచె తురంగంబు మ్రోల[1]
దుర్యోధనుండును దుశ్శాసనుండు ,

1. నకులుండు నడచె మానవనాథుతోడ (ట)

శౌర్యంబు లుప్పొంగ జనిరి వెంబడిన;[1]
మహికెక్క నెరయోధవర్యులతోడ 560
సహదేవు డరుదెంచె జనపతి వెంట;
చతురంగబలములు సమకట్టి మొనను
చతురుడై వెస కృపాచార్యుడు నడచె;
అటమున్న పడియున్న యర్జును జూచి
పిటపిట కోరలు బెట్టుగా దీటి 565

హనుమంతుడు కుబేరునితో యుద్ధము సేయుట
ఉభయపక్షములవారికిని జరిగిన చిత్రయుద్ధము

కేతనంబున నున్న కేసరిసుతుడు
భూతలం బదుర నద్భుతశక్తి దుమికి
నక్షత్రమండలోన్నతమైనయొక్క
వృక్షంబు కూకటి వ్రేళ్లతో బెరికి
కరముల సంధించి గద్దించి నడువ 570
పరికించి చతురంగబలములు పగిలె
చిడిమండి పడి సర్వసేనాధిపతులు

1. శౌర్యంబు లుప్పొంగి జనిరి వెంబడిగ (ట)

జడిసి కూతలు మాని జరిగిరి వేగ
వేరైనదారులు కుబేరుని విడిచి
జారిరి యోధులు చనిరి బెగ్గిలుచు 575
అలకాధినాయకుఁ డాభూరుహంబు
తాలగక శరముల దురము సేయుటయు
పోలించి కాంచి యద్భుతమైన యొక్క
శైలంబుఁ బెరికి యక్షకులేశుమీఁద
వైచిన నమ్మేటి వ్రక్కలు సేయ 580
జూచి కో యని యార్చి సురలుం ఖేదిల్ల
కనకాచలములీల కాయంబుఁ బెంచి
ధనపతిమీఁద నుద్దండత నడిచె
తెలివొంది గనుఁగొని దేవేంద్రసుతుఁడు
యలివేణి లాలించి యరదంబు దుమికి 585
వలగొని యాకపివరునకు మ్రొక్కి
చెలువొంద గీర్తించి చేతులు మొగిచి
కపికులాధీశ! జగన్నుతచరిత!
విపులబలాటోప! వీరాగ్రగణ్య!
వలనొప్ప వైరయోధవర్యులలోన 590

చులకసేయుదురె! నాశూరత్వ మిపుడు
కలయక్షకిన్నరగంధర్వపతుల
నలకాధిపతితోడ నని గెల్తుఁ జూడు
కినుకమాను మటంచుఁ గీర్తించి యతని
తనధ్వజంబున నుంచి ధర్మజాదులను 595
వారించి యరదంబు వైళంబ యెక్కి
దారుణశంఖనాదంబు బర్వించి
యక్షవల్లభునిపై నరదంబు నూకి
యక్షయదివ్యశరావళుల్ నించె
ఆలోన కెలి వొంది యనిలాత్మజుండు 600
కాలునిగతి నార్చి గర్వంబు పేర్చి
యలకాధిపతిమీఁదఁ నరుదెంచుటయును
తిలకించి కాంచి యాదేవధ్వజుండు
పటుతరాంచితదివ్యబాణజాలముల
చటులత ముంచె రాక్షసకులేశ్వరుని 605
మకుటంబు దునిమిన మండి సురారి
వికలంబు నొందక వికవిక నగుచు
దేవధ్వజుని ముంచె దివ్యబాణముల

వేవేగ విలు ద్రుంచి వీరులఁ జంపి
సూతునిఁ దెగటార్చి సూర్యబాణమున 610
నాతని నొప్పించి యదలించుటయును
తనశార దేవకేతనుఁడు జృంభించి
జననుతం బైనట్టి స్యందనం బెక్కి
మెరసి ఘటోత్కచుమీఁద దంషురికి
పరగించె బహుఘోరబాణజాలముల; 615
నవి యెల్లఁ బొడిసేసి యసురనాయకుఁడు
తివిరి యమ్ముల ముంచె దేవకేతుని
ఈరీతి నొండొరు లేపు దీపించి
పోరుచునుండి రద్భుతశక్తి మెరసి;
అంతట మణిమంతుఁ డతిమూర్ఛ దెలిసి 620
యంతకు లీల సాహస మగ్గలించి
శరు కెక్కి యరదంబు గాంగేయుమీఁదఁ
దరిమినఁ గర్ణుఁ డుద్ధతి నెదు రేఁగి
శరముల నరదంబుఁ జక్కు సేయుటయు
నురవడి నతఁడు వేరొక్క రథంబుఁ 625
బిరుసడి నెక్కి యాఘాసునవంధమున్

నిరుపమాంబకముల నించు సవ్యేళ
మార్తాండసుతునకు మణిమంతునకును
కీర్తింపఁదగు రణకేళి సంధిల్లె
తివిరి ఘటోత్కచదేవధ్వజులకు 630
బవరంబు చాల దెప్పరమయ్యె నపుడు
అమరేంద్రసుతునకు యక్షనాథునకు
సమరంబు గద్దె నాశ్చర్యంబు గాఁగ
నలకూబరునకు ద్రోణతనూజునకును
గలితభయంకరకదనంబు చెల్లె 635
నెరయ గాంగేయమణిగ్రీవులకును
గర మొప్ప ఘోరసంగరమువాటిల్లె
మారుతాత్మజునకు మణికేతునకుఁ
దారుణంబైన యుద్ధము సంభవించె
హరికేతునకు ద్రోణాచార్యునకును 640
వరుదంద నాహవం బగ్గల మయ్యె
చెలువొందఁ గృపునకుఁ జిత్రకాయునకుఁ
బలువైన జగడంబు ప్రకటించి మించె
విలసిల్లు కురురాజవీరసేనలకు

నలరి చూడఁగ నాల మధికమై మెరసె 645
నకులునకును సదానందున కప్డు
ప్రకటంబుగాఁ బోరు బలసె నెంతయును
తక్కిన యట్టి యోధులకు యోధులకు
నక్కజంబైన కయ్యము సంఘటిల్లె.
అరయ భటుల్ భటుల్ మారులును మారులు 650
కరులును గరులును గడిసి పెంపెక్క
రథికులు రథికు లుగ్రత చలపోరి
యధికజయాకాంక్ష నని సేయుచుండ
అప్పుడు నారదుం డధికమోదమున

నారదుఁడు ద్వారకాపురమునకు వచ్చుట

గప్పునఁ జని ద్వారకాపురి సేరి 655
నిరుపమమౌక్తికనీలవైడూర్య
మరకత ఘనహీరమాణిక్యఖచిత
సప్తసాలముల మచ్చటలు చూచుచును
తప్తకల్యాణసౌధములు చూచుచును
గంగాతరంగిణీ కనకాబ్జముకుళ 660
సాంగత్యకలితకాంచనకుంభనికర

భూరిగోపురచయంబుల విలాసములు
సారె వీక్షింపుచు సకలసౌభాగ్య
మందిరంబుల మేలు మచ్చులు గనుచుఁ
జందన క్రముకరసాలజంబీర 665
మాలూర శారద మాధవీ పనస
తాలతమాలతాకుంజమంజు
పల్లవకోరక ప్రసవఫలాది
వల్లరితామోదసంయుతం బగుచుఁ
గలకంఠ శుకశారికాహంసచక్ర 670
విలసిత మధురవాగ్వైభవంబుఁ గనుచు
వలనొప్ప శృంగారవనమధ్యమునను
వెలఁదులు పదియారువేలు గొల్వఁగను
వెలఁగుచు దివిజరాజీవలోచనలు
సలలితనాట్యప్రసంగము ల్నెరప 675
త్పాలకన్యక ల్చామర ల్వీవ
గోపికాజనములు గొడుగులు బూనఁ
జూపుల రుక్మిణీపతి మొదలైన
యాదవమంత్రసతులతో నింపు మీఁ వెసఁగ

కేళి కామహిమలఁ గ్రీడించుచున్న 680

కృష్ణదర్శనము

తాలాంకసోదరు తతకీర్తిహారు
నలఘునీరదదేహు నాజానుబాహు
కలితత్రిదశగేయు కనకకౌశేయు
లీలావిలాసు లాలితతరహాసు
బాలికామదనగోపాలుని చెంత 685
నిలిచిన గనుఁగొని నెలతలుఁ దాను
బొలుపొందఁ బ్రణమిల్లి పూజలు సేసి
యురురత్నపీఠిపై నుంచినఁ జెలఁగి
సురమౌని వసుదేవసుతుని కిట్లనియె

నారదకృష్ణ సంవాదము

ఓపావనచరిత్ర! యోపాండుమిత్ర! 690
యోపుండరీకాక్ష! యోజగద్రక్ష!
కడకతో నొకవార్త గలదు దెల్పెదను;
కడుపావఘానంబుగా వినవలయు
పరగ ధనాధీశ పాండవేయులకుఁ

దరుణమైన ఘోరయుద్ధము సంఘటిల్లె 699
ఇపుడు సేనలతో ఫణీంద్రకేతనుడు
కపటసహాయుడై కలిసి యున్నాడు
సొలవక నిలుకలో సొలుకుమంత్రంబు[1]
దలపెట్టగలడు డల ధార్తరాష్ట్రుండు
మదమత్తుడతని మర్మము మీకె తెలుసు 700

మది నింక నొకయనుమాన మొయ్యేడిని
అలకాధిపతికిని హరునకు దొడ్డ
చెలిమియగా నీవార్త చెవిబడెనేని
యల శ్రీదునకు సహాయంబు గాగలడు
పొలుపుమీరంగ నాభూతనాయకుడు 705

తలపోయ మీదయ తప్ప వేరొండు
గలదె పాండవులకు గమలాధినాథ!
అనువంద మీరు సహాయంబు గాగ
జనుడని దేవతాసంయమి వెడలె

---

1. a. పొలవక నిరువులో సోకు మంత్రంబు (త)
b. పొలవక నిలువులో సోకు మంత్రంబు (ట)

ఫలలితరథచక్రచయముల క్రింద
నళుకుచుఁ జోరబారి రథికయోధులును
చెదరుచుఁ బీనుంగుపెంటలలోన
నొదుగుచు డాగిరి యొగి వీరభటులు 1445

ఘటోత్కచుఁడు శివునితో యుద్ధంబు సేయుట

అంతట బోక నయ్యసురవల్లభుఁడు
కంతువిద్వేషిపై గమకించుటయును ;
కనలి శంభుఁడు పినాకం బెక్కుపెట్టి
వనధు లింకఁగ గుణధ్వనిచేయుటయును ;
ఘనరోషచిత్తుఁడై గణనాయకుండు 1450
వినుతప్రతాపుఁడై వీరభద్రుండు
ప్రళయాంతకునిలీల బాహులేయుండు
ఇలమహోద్దండుఁడై భృంగీశ్వరుండు
జగదేకవీరుఁడై చండీశ్వరుండు
నగణితాటోపుఁడై యర్ధనాయకుఁడు 1455
నగభిత్ప్రతాపుఁడై నందికేశ్వరుఁడు
నతులరణాద్యుక్తుఁడై మణిగ్రీవుఁ

డతిబలవిక్రముఁడై మఖమంతుఁ
డాదిగాఁ గలుగుమహాయోధవరులు
మేదురంబుగఁ బన్ని మిన్నుగ్రక్కదల[1] 145
బెట్టార్చుచును నొకపెట్టున నేఁగి
కట్టల్కఁ గగనభాగం బెల్లఁ గప్ప
ననలానిలాదిదివ్యాస్త్రజాలముల
ఘనతఁబింజాపింజఁ గడియనేయుటయు ;
ఆవిధమంతయు నరుదార నపుడు 146

— అభిమన్యుఁడు యుద్ధమునందు మూర్ఛిలుట —

భావించి గాంచి సౌభద్రుండు గెరలి
జగములు పదునాల్గు జలదరింపఁగను
గగనంబు వగుల శంఖంబుఁ బూరించి
దారుణసింహనాదంబుఁ బర్విగించి
ధీరత వారేయుదివ్యబాణముల 147
నన్నింటిఁ బొడిచేసి యురదంబు నూకి
యొన్నఁగాఁ భృంగీశు నేడంబకముల

1. మేదురంబుగఁ ధాత్రి మిన్నుగ్రక్కదల (ట)

నారూఢి సేనాని నైదుబాణముల
వీరభద్రునిఁ జండవిశిఖత్రయమున
గణనాథు శితసాయకముల నారింట 1475
మణిమంతు నెనిమిదిమార్గణంబులను
గినుకతో నలమణిగ్రీవు నాల్గింట
ధననాథసుతుని బద్నాల్గుశస్త్రముల
వరవాహనుని ఘోరనారాచతతుల
నెరి నొవ్వ నేసి సైనికుల ఖండించి 1480
యతిరథోత్తముల మహాయోధవరుల
జతురంగబలముల సమయించి మించి
శంభునిపై మహాశక్తి సంధించి
గంభీరముగ నార్చి కనలి యేయుటయు;
ఆమహాసాయకి మరుదారఁ గాంచి 1485
వామదేవుండు పావకశరంబునను
ఖండించి కులిశమార్గణము సంధించి
చండకోపాటోపసంరంభుఁ డగుచు
నభిమన్యుపై నేయ నరి శతకోటి
రభసంబుతోడఁ బార్థతనూజు నురము 1490

దాఁకిన ఘనధరాధరముకై వడిని
భీకరంబుగ నార్చి పృథివిపై వ్రాలె
అభిమన్యుపాటు దా నంతయుఁ జూచి
రభసంబుతో నేఁగి రాక్షసేశ్వరుఁడు
ఉభయసైన్యము లెల్ల నోగి బెగ్గడిల్ల 1495
త్రిభువనంబులు స్రుక్క దిశలు గంపింప
దారుణంబైన కోదండరాజంబు
జ్యారవం బడరించి శక్తి సంధించి
యనలసాయకమును నద్రిబాణంబు
ననిలశిలీముఖం బమరేంద్రశరము 1500
వరుణమార్గణమును వనధరాస్త్రంబు
గురునిశాశుగమును కులిశబాణంబు
పన్నగారిశరంబు భాస్కరాశుగము
పన్నగబాణంబు పటురౌద్రశరము
వలరేగి యొకపరి నారి సంధించి 1505
యలిగి కోపించి యాహరున కిట్లనియె
భూతేశ ! నీకేల భూరియుద్ధంబు ?
నాతో నెదుర్పడ నాదిటు గావు ;

పునుకపాత్ర యు బెద్దపులితోలు కాశ
మినుకులుగలగాలి మేఁతలసొమ్ము 1510
పూని ధరించిన పురియలపిండు
ఏనుఁగుచర్మము హేయ్యంపుపటము
జడలు మెండుగఁ దాల్చి జడియక రేలు
బడుగు కల్లరికాటి పాపనిలీల
భూతిమై పూసి యాఁబోతు నెక్కి 1515
జాతిమాలిన వేషభాషలు నేర్చి
దయ్యాలరాజవై తగ కాడు గాచి
యయ్యెడ నుండక వనికి రాఁ దగునె!
పోడిమి ఘనులతోఁ బోరాడు టెల్ల
వేడుక కుడుముల వేట్లాటగాదు 1520
పొమ్ము శ్రీకైలాసభూధరంబునకు
నిమ్మహాశరముల నీల్గఁగావలదు;
అని యార్చి యేసిన నతిభీకరముగఁ
జనుశిలీముఖముల శంభుఁడు గాంచి
ప్రతిబాణముల నవి భంజించి వైచి 1525
యతులసాయకముల నతని నొప్పించి

కనలి యంతటఁ బోక కందర్పవైరి
దనుజనాథుని మాయ దలగింతు ననుచు
బలువొంద వాయు బాణంబు సంధించి
వలనొప్ప మంత్రపూర్వకముగా వైచె 1530
అది రెండు నాలుగై దారును నగుచుఁ
బదియు నల్వదియు నర్వది నూరు నగుచుఁ
గడు నేఁగి వేలు లక్షలు గోటు లగుచుఁ
దడయకఁ జని యర్బుదంబులు నగుచు
ఘనఖర్వములు మహాఖర్వము లగుచుఁ 1535
జని శంఖములు మహాశంఖము లగుచు
ఘనపద్మములు మహాపద్మము లగుచు
మహి వనంతానంత మహిమల నేఁగి
దనుజాధినాథునిఁ దద్బలంబులను
దవరు తేజంబులఁ దాఁకె; తాఁకుటయుఁ 1540
పరువడి సురరాజుపై దండు గదలు
గురుతైన కాటుకకొండలో యనఁగ
[illegible]మొంద మదనుండు దివిజులమీఁదఁ
[illegible] నీలోత్పల బాణంబు లనఁగ

గగనతరంగిణీ కంజవాసనల 1545
కెగయు నిందిందిరబృందంబు లనఁగ
నమరారిసైన్యంబు లాకాశమునకు
నమరులు భేదిల్ల నవరూఢి నెగసి
పురహారు ఘనరోషమున కోర్వలేక
పరువు లెత్తెడు దేవభామల మెడల 1550
సరములు ద్రెవ్వి విచ్చలవిడి దిశల
నెరసి రాలెడు నింద్రనీలంబు లనఁగ
కడిమి జంఝానిలఘాతంబువలన
పడెడు జంబూఫల పంక్తు లనంగఁ
గొందఱు దనుజులు ఘోరదుర్గములఁ 1555
గొందఱు దానవు ల్వ్యూహంబులందుఁ
గొందఱు రాక్షసుల్ గుహనదీతతులఁ
గొందఱు రక్కసుల్ కొండలయందు
గొందఱు దీవుల కొందరు దిశలఁ
గొందఱు జలధులఁ గొందఱు చెఱుల 1560
వాపోవుచును బెట్టువడఁకుచు జెలఁగి
చాపకట్టుగఁ గూలె సకలసైన్యములు

వహికెక్కు నెరయోధవర్యులతోడ
రహిమించు బంధువర్గంబులతోడ
మేరుధీరులు నగు మిత్త్రులతోడ 1565
భూరిబలాఢ్యులౌ పుత్త్రులతోడ
బిరుదులు పోనాడి భీమనందనుఁడు
గురుతైనరణభూమిఁ దోలె నంతయును
గనుఁగొని కనలి పంకజలోచనుండు
కను లెఱ్ఱచేసి శంఖంబుఁ బూరించి 1570

— ఘటోత్కచుఁడు మూర్ఛిలుట —

బిరుదారిసందోహభీముని భీము
సరసతేజోధనంజయు ధనంజయుని
ప్రాకటబలజగత్ప్రాణుని ద్రోణు
భీకరారాతివిభీష్ముని భీష్ము
తరలని యభిమానధను సుయోధనుని 1575
ధరణిగణ్యభ సైంధవు సైంధవుని[1]

1 a. ధరణిగణ్యాభిప సైంధవు సైంధవుని (ట)
2 b. ధరణిగణ్య భుజవధవుని సైంధవుని (ట)

రమణ బాహాబలాభిరాముని రాము
కమనీయనతుల పుష్కరుని పుష్కరుని
పరికించి పురికొల్పి పాంచజన్యంబు
తరచుగాఁ బూరించి తమకించి మించి 1580

ధనువున నైదుశస్త్రములు సంధించి
ఘనరోషచిత్తుఁడై గదిసె కృష్ణుండు
నరవాహనుని ఘోరనారాచములను
విరథుని గావించి విష్వచ్చుఁ డపుడు
గుణరవం బడర నుగ్రునిమీఁదఁ గదిసి 1585

కృష్ణుఁ డొనర్చినయుద్ధము

మణికేతనునిఁ గూల్చి మణిమంతుఁ జంపి
పవమానతనయుండు పశుపతిమీఁదఁ
గవిసి నిష్ఠురతరకాండము ల్జొనిపి
గురుభీష్మ గురుసుత కురురాజముఖ్యు
లురుశరావళిముంచి రుగ్రునిమీఁద 1590
భీమార్జునులమీఁద భీమప్రతాప
శాలుఁడై సేనాని తలపడి పోరె

పెలుచ నుగ్రతగురుభీష్ములమీఁదఁ
బలుచిత్రగతి వీరభద్రుండుపోరె
సాత్యకి ప్రద్యుమ్నసహదేవవరుల 1595
నత్యంతబలశక్తి నాగె కుబేరుఁ
డాచార్యతనయతాలాంకులతోడ
నేచివిఘ్నేశ్వరుం డెదిరి పోరాడె
చలమున పుష్కరసాంబులతోడ
జలదరింపఁగఁ బోరెఁ జండీశ్వరుండు 1600
వరుస తక్కిన యోధవరులు యోధులను
బోరిపోరి జయకాంక్ష బోరు నవ్వేళ
అంతట నెరలి రథాంగధరుండు
కంతువిద్వేషిపై గదిసి యుప్పొంగి;
చటుల శిలీముఖసారము ల్నించి 1605
పటుతరానిలవహ్నిబాణము ల్దొడిగి
భాసురంబుగ వీరభద్రునిమీఁద
[illegible] నవి దాఁకి యిలఁ గూలె నతఁడు
నారాయణాస్త్రంబు నారి సంధించి
[illegible] 1610

పై నేయ నది మహాప్రళయప్రచండ
భానువై శ్వానరభాను ప్రకాశ
మగుచు నేతెంచి క్రౌంచారివక్షంబు
పగటున దూరి దెప్పరముగాఁ బడిన
నసుదార నైంద్రాస్త్ర మరిబోసి డాసి 1615
పరువడి విఘ్నేశుఁ బడ నేయుటయును
ధరణిపై నొరగిన తనయులవంక
పరికించి క్రోధించి ఫాలలోచనుఁడు
హరిమీఁద ఘోరశరావళి ముంచి
గరుడధ్వజంబుపైఁ గడు కొన్ని బరపి 1620
యనలాంబకమునఁ దాళాంకుని నొంచి
యనిలసాయకమున ననిరుద్ధుఁ గూల్చి
ద్రోణుని శక్తిచేఁ దునుమాడి పంచ
బాణుని శరపరంపరల మర్దించి
కులిశమార్గణమున గురుసుతు నొంచి 1625
జలధరాశుగమున సాత్యకి ద్రుంచి
సాంబుని ఘనరౌద్రశరమున నణఁచి
కుంభకత్రయమున ననిలజు గొడపి

భూధరాశుగమునఁ బుష్కరుఁ డనిమి
యోధావళులనెల్ల నొడిఁ ద్రెళ్ళనేసి 1630
గాండీవి నొక్కట గళవళపరచి
పుండరీకాక్షుపై భోగిశరంబు
బరపిన హరిరోషభరితుఁడై మండి
గరుడాంబకంబున ఖండింప దాని
గౌరీశుఁ డధికవేగమున సంధించి 1635
శ్రీరమాధ్యక్షుపై శిఖిసాయకంబు
పరువడి జొనిపిన పంకజాక్షుండు
వరుణసాయకమున వారించి కినిసి
కనలుచు ఘనఘనాఘనబాణ మేయ
ననిలశరంబున నవి ద్రుంచివైచి 1640
భవుఁడు మహారౌద్రబాణంబు పరప
నవలీల నారాయణాస్త్రంబుచేత
నలినేసి సమ్మోహనాస్త్రంబు వేయ
చెలఁగి శంభుఁడు శక్తిచే నది ద్రుంచి
యక్షాక్షుమీఁద మహాశస్త్ర మేయ 1645
వక్షభవాండము లట్టిట్టు లదరఁ

జనుదేర శౌరి యాశరము నీక్షించి
వనజాసనాస్త్రంబు వైచి నిల్పుటయుఁ;
గజచర్మధరుఁడు డగ్గర జేర నేఁగి

— హరిహరసంవాదము —

గజవరదునిమోముఁ గనుఁగొని పలికె 1650
సరసిజలోచన! జగములఁ బ్రోవ
ధరణీభారము మాన్పఁ దనర నిర్మింప
నీవు నేనునుదక్క నిఖిలలోకముల
భావింపఁగలరె! యీప్రతిభలు వారు
ధవనాథ పాండురాట్తనయులవలన 1655
భువిలోన మనకింత మాత్సర్యమొదవె
జగతి నెవ్వరికైనసరి జంపరాని[1]
పగ గెల్వరా దను పటువాక్యసరణి
నెరయ చింతించిన నిక్కవంబాయె;
పరిహార నిది ధర్మసంకట మాయె; 1660

---

1. a. జగతి నెవ్వరికైన సాధింపరాని (ట)
   b. జగతి నెవ్వరికైన పఁజెప్పరాని (క)

జగముల నింకొక సాటువ గలదు;
తెగి పూ(టబడినచో దిద్దగావలయు[1]
తగ(దోడుపోయిన(దచ్చునల్ దగదు
జగడంబులోన వంచనసేయరాదు
నిన్ను నమ్మినవాడు నెమ్మి ధర్మజుడు
నన్ను నమ్మినవాడు వరవాహనుండు
నీవె గెల్తువటంచు నే గెల్తునంచు
భావింపుచున్నారు బవరంబు మాని
వారికి వేడుకల్ పాటిల్ల ఘనము
పోరి న్యాయ మెరింగి పోట్లాడవలయు
గరిమతో సాధుకయ్యముల్ సేయ
పరికించువారెల్ల(బకపక నగరె!
సొలవక నీనేర్పు(జూచెద నేను
కలగక నానేర్పు గనుగొను నీవు;
అని కేల కేలికేరాభీలజాల
జనితతేజఃకాండచండస్ఫులింగ

1. తెగిపూ(టబడినచో దీర్పగావలయు (24

మూలికాలంకార మహిత త్రిశృంగ
పాలితఖురాలక పాలమై వెలయు[1]
శూలంబుఁ గైకొని సూటిగాఁ బూని
షాలించి శౌరిపైఁ బూని నిల్పుటయుఁ 1680
కనకాంబరుఁడు మహోగ్రహమున గెరలి

— హరిహరుల సమరము —

కనలి శంకరుని యగ్గలిక వీక్షించి
తగవు లెంచకు మింక ధర్మంబుగాదు
తెగి మరికొంచించితే కార్యహాని
యని పేర్చి పాంచజన్యంబుఁ బూరించి 1685
ఘనర దక్షిణభుజాదండంబునందు
మధుకైటభాసురమ స్తకకంత
రుధిరానులేప నారుణిమసంక్రాంత
బహుతరాజ్యాహంత ప్రకటప్రయోగ
పహనమహితాశనజ్వాలికాజాల 1690

1. a. పాలికరాలవ పాలమై వెలయు (ట)
b. ఫాళికాకరాలఫాలమై వెలయుఁ (త)

విలయావసరమధ్యవేలాతివేల
చలిత చరాచర జగదంతరాళ
తంతప్యదుష్ణసంధాన సహస్ర[1]
కాంతిచ్ఛటాంశుప్రకాండప్రచండ
సముదయద్వాదశసంఖ్యావిధాన 1695

తిమిరహారాదిత్య దేదీప్యమాన
దశశతసారారధారానుసార[2]
నిశితరథాంగంబు నీటుతోఁ బూని
వలువందపాంచజన్యంబుఁ బూరించి
సొలవక హరునిపైఁ జూడ్కి నిల్పుటయుఁ; 1700

ఆచక్రవాళపర్యంతవిశ్వంభ
రాచక్రమంతదుర్వారవేగమున
వరుస కుమ్మరసారెవై ఖరి వొరసి[3]

---

1. తంత ప్తమానసంధాన సహస్ర (త)
2. a. దశశతసారసంధానానుసార (ట)
   b. దశశతసారాంధధారానుసార (త)
3. వరుసకుమ్మరసారెవైఖరి దిరిగె (త)

గిరగిర గిరగిర గిరగిర దిరిగె;
పటుతర బ్రహ్మాండభాండజాలములు 1705
పటపట పటపట పటపటఁ బగిలె;
తనరారుచున్న పద్నాల్గులోకములు
ఘనభయంబుల హల్లకల్లోలమయ్యె;
పొలుపొందునట్టి యంభోనిధానములు
పెలుచ నీరము లింకి బీటలు వారె! 1710
కులలంబుతో సప్తకులపర్వతములు
గతితప్పి బలుక్రుంగి కానరావయ్యె
ప్రకటించి చీకాకుబడె ఫణిరాజు;
కకలిక లగుచు దిగ్గజములు బెగడె;
సురసమూహంబెల్ల చూడ్కులు మాని 1715
వరువడి వడి పటాపంచగా నేఁగె;
ఆవేళ తల్లడమందె పద్మజుఁడు

బ్రహ్మదేవుఁడు హరిహరులకడ కేతెంచుట వారల స్తుతించుట

వావిరి దగదొట్టివడి దొట్రుకొనుచుఁ
గ్రక్కున హంసతురంగరాజంబు

నెక్కు యక్కుజముగా నిలుచు నేతెంచి 1720
మచ్చరంబున నున్న మాధవహరుల
విచ్చలవిడి మది వెరగంది చూచి
యిరువురనడుమ దా నెంతయు దుమికి
శరణంబు శరణంబు శరణం బటంచు
నటు మల్లి యిటు మళ్లి యటు నిటు మరలి 1725
పటుభయభక్తితోఁ బ్రణమిల్లి లేచి
నయ మొందఁగా హస్తనలినము ల్మోగిచి
జయజయ కమలాంక శరశిలాటాంక[1]
జయజయ సితగాత్ర సత్యచారిత్ర
జయజయ గోరాజ సన్నుతతేజ 1730
జయ దైత్యశిక్షపుష్కరహితాబ్జాక్ష
జయజయ గోత్రాత్మజామనోరమణ
జయ రాజశేఖర సలలితోదార
జయజయ వరఖగజానేయజనక[2]

---

1. a జయజయకమలాంక శశిలలాటాంక (త)
   b జయజయకమలాంకశరశిలాటంక.
2. జయజయ భర్గ గజాననజనక (త)

అని యిట్లు మురహరహరుల నెంతయును 1735
వినుతించి భారతీవిభుఁ డిట్లు పలికె
విలసిల్లు వేదాంతవేద్యులు మీరు
ఘట్టింపఁ గిట్టింపఁ బోషింప మీరు
పాలుపొంద కర్తలు భోక్తలు మీరు
పట్టుఁ గొమ్ములు మీరె ప్రభువులు మీరె 1740
నూతనలీలావినోదులు మీరె
యీతెఱంగునఁ గలహింపధర్మంబె?
సకలజీవులు మీకు సరిగావె తలఁప
ప్రకటింప హితు లేరి? పగవార లేరి?
తెరలలోఁ బ్రతిమల తెరఁగున జనుల 1745
నొరపుగా నాడించుచున్నారు మీరు
యమసుతుఁ డెవఁడు? యతృాధీశుఁ డెవఁడు?
సము మె మీరిద్దరు జగదీశులార
ఖాండవ నొకవిన్నపము సేతు వినుఁడు;
మీలోన మీకేల మేటికార్యంబు 1750
భువి నావులావులను బోట్లాడి కెరలి
కవిసిన లేగలకాళ్లల విరుగు

మీ కేమి పనిలేదు మిగిలినయట్టి
లోకముల్ హాల్లకల్లోలముల్ గావె;
కోపము ల్వారించి కూర్మి పాటించి
చేపట్టి మమ్ము రక్షింపఁగావలయు;
నని దైన్యరసమున నడలుచుఁ బలుకు
వనజాసనుని గాంచి వరదయానిధులు

— యుద్ధము మానుట —

తగవిచారించి మాత్సర్యముల్ డించి
యొగి మహాయుధముల నుపసంహరించి
గజరాజవరదుండు గజచర్మధరుఁడు
గజిబిజి చాలించి ఘనత నేతెంచి
కొలమింతోడ విరించి యొడదయ లుంచి
యలుకు వారించి చయ్యన గౌరవించి
యిరువురు నొకపరి యిరవందఁ జేరి
కరము రంజిల్ల గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి
మొనకట్టై ముద్వారు నుండి యాలోన
[illegible] మాధవుం డనియె

అనఘాత్మ నీవు నే నను భేద మేమి
మనవినోదవిలాసమహిమలుగాక 1770
నెనయ వేరొండులే దెన్నటికైన
చనిన కార్యంబులు చనఁ గని మింక
ధననాథునకుఁ బాండుతనయుల కిపుడు
కనకాబ్జములనుంచి గలిగె కయ్యంబు
గరిమ రెండును రెండుకన్నులు మాకు 1775
మరి వలపక్ష మేమాత్రము లేదు
వారల వీరల వైరముల్ మాన్పి
గారాపు వియ్యంబు గల్పింపవలయు;
నని పాండవాగ్రణి నర్థనాయకుని

హరిహరులు ధర్మయక్షనాథులకు సఖ్యమును జేయించుట

జనువునఁ బిల్చె నాచక్రాయుధుండు 1780
పిలిచినయంతనె ప్రియసంభ్రమములు
దళుకొత్త శ్రీదుండు ధర్మనందనుఁడు
క్రమమున నేతెంచి ఘనభయభక్తి
రమణ హరిహర హిరణ్యగర్భులకు

వినయమార్గంబుల వేర్వేర మ్రొక్కి 1785
వినుతులు గావించి వెస నిల్చుటయును;
వేడుక మువ్వురు వీరశేఖరుల
పోడిమి దీవించి పొసగ లాలించి
గారవంబున వారికలక వారించి
గారాపు వియ్యంబు గల్పించి చెలఁగి 1790
హరుఁడు ధర్మజువదనాబ్జంబుఁ జూచి
కరుణారసము చిల్కఁగా నిట్టు లనియె
పాండవాగ్రణి నీద భాగ్యంబు ధరణి[1]
మండలాధిపతుల కీమహిమలుగలవె !
తనయులు చండప్రతాపవిక్రములు 1795
వనుజులజేయు లగణ్యసాహసులు
వలఘు ధీరోదారు లరిభయంకరులు.
బలశౌర్యవిభవులు బాంధవాశ్రితులు
వెలయంగ హయ్యంగవీనాపహరుఁడు
చెలికాఁడు చుట్టంబు చేరిక మరఁది 1800

1. పాండవాగ్రణి నీవు ధరిత్రపుణ్యుఁడవు (క)

దైవంబు భృత్యంబు దాతరై మెలఁగ;[1]
నీవు చేసినపుణ్య మెన్న శక్యంబె!
నీశాంతగరిమంబు నీసత్యమహిమ
నీశౌర్యవిస్ఫూర్తి నీధర్మగుణము
నెరయ నీతాలిమి నీనేర్పునోర్పు 1805
వరుసనార్గురుచక్రవర్తులందైన
నమర చూడము విన్న యదిలేదురాజ!
మెచ్చె కృష్ణుఁడు నిన్ను మెచ్చితి నేను
యిచ్చకువచ్చిన యేవరంబైన
నడుగు మిచ్చెద నన హరునకు మ్రొక్కి
తడయక నాధర్మతనయుఁ డిట్లనియె; 1810

— ధర్మజావరము —

పార్వతీవల్లభ భవరోగవైద్య
శర్వ మహాదేవ శంకర భర్గ
భూతనాయక ఫణిభూషణ సర్వ
భూతదయాపర భువనప్రతాప 1815
జలజనాభుఁడు మీరు సద్వినోదములఁ

1. దైవంబు భృత్యంతు దాతరై మెలఁగ. (ట్యా క)

బొలుపొంద సూత్రంపుబొమ్మలలీల
నాడింప మాడెద మంతియకాని
పోడిమి మాకింత బుద్ధులు గలవె
పరమమునీంద్రులు భక్తసంఘములు 1820
వర దేవకోటులు వర్ణింపలేరు;
పరఁగ మీమువ్వురిపాదపద్మములు
వరుస గాంచుటకంటె వరములు గలవె;
యాపద దొలఁగె సౌఖ్యము లబ్బె సకల
పాపముల్బారె సంపదలు చేకూరె 1825
నన్నియు ఫలియించె నైనగిరీశ
చెన్నొంద మీర లిచ్చినవరం బేను
వెరువక వేడెద వినుము మాకొరకు
నరవాహుపైని పంతములతో వచ్చి
కవనిలోఁ జీకాకుగాఁ బడియున్న 1830
బలములనెల్ల నెప్పటివిధంబునను
గలఁగక దొలఁగక కసిగందనీక
వలరంగ బ్రతికింపు మదిరా నావరము
[illegible] విని మోదించి యాతని వేడుటకు

[ornament] యుద్ధమున జచ్చినవారు మఱల బ్రతుకుట [ornament]

మనమున హర్షించి మాధవహరులు 1835
అరుదైనకరుణాకటాక్షమాధుర్య
వరసుధాసారము ల్వర్షించుటయును
వరుసతుత్తుమురులై వ్రాలినయట్టి
నరయక్ష దనుజకిన్నరముఖ్యబలము
లనువందఁగాఁ గోమలాకారు లగుచు 1840

మునుపటికంటెను ముదమునఁ బొదలి
ఘనమైన నిద్ర మేల్కాంచినచందముల
నెలయు వేడుకలవాహిను లెల్ల లేచి
వెలయు వైభవముల వితతవైఖరుల
నలువందు బంధురానందులై రప్పుడు; 1845

సురలు వర్షించిరి సూనవర్షములు
దురుసుగా దేవదుందుభులు ఘూర్ణిల్లె
ఘనముగా గంధర్వగానము ల్బరఁగె
వినవయ్యె తుంబురువీణారవములు
ఘనితమై తగె నారదాదులనుతులు 1850

నమరె రంభాదినాట్యప్రసంగములు
నలినలోచనుఁడు పన్నగకంకణుండు
జలజాసనుండును సంతుష్టులైరి
అప్పుడు ధననాథు నాననాంబుజము
తప్పక చూచి కందర్పారి పలికె 1855

{ శివుఁడు కుబేరునితో సౌగంధికములను బాండవుల కిమ్మనిచెప్పుట }

ధననాథ వింటివె ద్రౌపదీరమణి
కనకాబ్జములు గోరి కాంక్షించె నిపుడు
వనజాతములనుంచి వారికి మీకు
ఘనతరం బైనసంగరము వాటిల్లె
పాండునందనులు మాభక్తశేఖరులు 1860
పుండరీకాక్షునిఁ బొందినవారు
మనము నేయనిబహుమానము ల్పాండు
తనయుల కెవ్వరు దగఁజేయఁగలరు
వనితాలలామకు వలసినయన్ని
[illegible]చ్చి దామముల్ గూర్చి యర్పించు 18[illegible]

వహి కెక్కు భూషణావళులమన్నించు
బహువిచిత్ర కాంచనాంబరము లిప్పించు
కినుక చాలించి మిక్కిలి గారవించు
మనవంద సెలవిచ్చి యనుపు మన్నంత
వారునివాక్యములకు నంగీకరించి 1870
నరవాహనుండు నానందంబునొంది

కుబేరుఁడు సౌగంధికములఁ దెచ్చి యిచ్చుట

ఘనతరసౌగంధిక ప్రసూనములు
వినుతభూషణములు విమలాంబరములు
తరుచైన దివ్యగంధంబులు మరియు
తిరమొంద వేవేగఁ దెప్పించి యపుడె 1875
చనవున బిలిచి యజాతశత్రునకు
ననిలనందనున కర్జునునకు నకుల
సహదేవులకును బాంచాలపుత్రికిని
రవిమీరఁ జెలఁగి యలంకరించుటయు
వారివారు లుప్పొంగితానందులైరి 1880

హరిహరుల సంతోషము

అరుదంది యుభయసైన్యంబు లుప్పొంగ
ధనపతి యాపురందరతనూభవుని
గనుఁగొని యనురక్తి గౌఁగిటఁ జేర్చి
క్ష్మాతలాధిప! హరిశ్చంద్రాదిసర్వ
భూతలాధిపులందు బురుహూతముఖ్య 1885
దివిజనాథులయందు దిక్పతులందు
వివరింప నీసాటివీరులు గలరె
మును నిన్నుఁ జెప్ప నొంపున విందు నేఁడు
గనుఁగొనఁగలిగె కన్గవ చల్లనాయె;
పరశురాముఁడు నీకు ప్రతి యనవచ్చు 1890
శరలాఘవప్రౌఢిసంధానగరిమ;
నిటలాగ్నినయనుఁడు నీదీటువచ్చు
చటులబాహాటోపసాహసప్రతిభ;
జలజనాథుఁడు నీకు సరివచ్చు సమర
తలమున చిత్రయుద్ధంబులు నెరప; 189
విపులాజి గలధరావిభు లెవ్వరైన

నృపచంద్ర నినుఁ జూచి నేర్పుతోఁ గలరె
నిజబల్మి యున్నది నీరజాక్షుండు
విజయనీకాప్తుఁడై వెలయుచు నుండ
నాలంబులోన బాహాశక్తిఁ జూప 1900
నీలోకములను నీకెదు రెవరయ్య
యనుచు మెచ్చుచు బునరాలింగనంబు
లొనరించి తగు వేడ్క నున్నంతలోన;

బ్రహ్మసత్యలోకమునకుఁ బోవుట

ఆవేళ పద్మజుం డధిక మోదమున
భావజజనకుని బార్వతీధవుని 1905
కడకతో సన్నుతు ల్గావించి మ్రొక్కి
తడయక పాండునందనుల దీవించి
యరుదైన హంసవాహనముపై నెక్కి
కరమర్థి సత్యలోకంబున కరిగె

కుబేరుఁ డలకాపురమునకుఁ బోవుట

శంకరునకు నమస్కారంబుఁ జేసి 1910
పంకజాక్షున కట ప్రణమిల్లి పొగడి

నలువంద పాండునందనుల దీవించి
పొలుపొంద పాంచాలపుత్త్రి దీవించి
చెలువంబుతో సర్వసేనల గూడి
యలకాపురంబున కరిగె శ్రీదుండు 1915
ప్రేమతో ధర్మజభీమార్జునులను
వేమరు కృప గారవించి దీవించి
యదువంశభూషణుం డనుప నత్యంత

శివుఁడు కైలాసమునకుఁబోవుట

ముదమున కైలాసమున కేఁగె హరుఁడు

దుర్యోధనుఁడు కరిపురంబునకుఁబోవుట

తలఁప ధర్మజునకు దండంబువెట్టి 1920
వలనొప్ప శౌరికి వలనొప్ప మ్రొక్కి
యురుదార సకలసైన్యసమేతుఁ డగుచుఁ
గరిపురంబునకును గదలె రారాజు;

కృష్ణుఁడు ద్వారక కేఁగుట

ధర్మసూనునకు వందన మాచరించి
యర్మిలి భీమార్జునాదుల నెల్ల 1925

బరఁగ దీవించి ద్రౌపది నాదరించి
సరసోక్తులను నుపచారముల్ చేసి
యొలమి ఘటోత్కచు నెసగ లాలించి
యలరి వారలనుతు లంగీకరించి
యదువాహినులతోడ నబ్జలోచనుఁడు 1930
పొదలుచు ద్వారకాపురమున కరిగె;

— ఘటోత్కచుఁడు వెడలుట —

ఎలమితో జనకుల కెల్లను మ్రొక్కి
పొలుపొంద బాంచాలపుత్త్రికి మ్రొక్కి
రాజిల్లు మౌనివిప్రకులంబునకును
దేజంబుతో మ్రొక్కి దీవనలంది 1935
జనకుల యనుమతి సైన్యంబుతోడఁ
దననివాసముఁ జేరె దానవేశ్వరుఁడు

— శర్యాతిభారతకథ —

ధరమహోన్నతులైన తమ్ములతోడ
పరమసాధ్వీమణి పాంచాలితోడ
వలనొప్ప బాంధవవర్గంబుతోడ 1940

నలరుచు నున్న ధౌమ్యాదులతోడ
షోడిమి నావనభూమి గొన్నాళ్లు
వేడుకల్ మీరంగ విహరింపుచుండి
కడుద్వాదశాబ్దము ల్గడచినపిదప
తడయక నసుజాలు ద్రౌపది గాను 1945

వెలయంగ నొకయేడు విరటునియొద్ద
కొలువుండి తర్వాత గురుతులు దెలిపి
యలరుచు నుత్తర కభిమన్యునకును
జెలగి వివాహంబు చేయించి వేగ
విరటుండు ద్రుపదభూవిభుం డాదిరైన 1950

వరవరులరుదేర నలినలోచనుడు
ఘనతసహాయుండై గరిమతో నడువ
జని కురురాజుపై చల మగ్గలించి
మునుకొని సుముహూర్తమున సేనతోడ
మొనసి కురుక్షేత్రమున దండు విడిసి 1955

వెలుచసంగరమున భీష్ముం జెండాడి
[illegible] కలనిలో నాచార్యుం దునిమి

కరకరి బోరిలోఁ గర్ణునిఁ జంపి
సరభసం బగు నని శల్యునిఁ గూల్చి
కలఁగక నొంటరి కయ్యంబునందు 1960
తలపడి యురగకేతనుని ఖండించి
యురవడి తక్కిన యోధుల నెల్ల
వరుసతో ఘోరావహమున మర్దించి
పరువడి యందుండి పాండునందనులు
సరసిజాక్షుని కటాక్షంబునఁ జెలఁగి 1965
సకలభాగ్యంబులు సకలసంపదలు
సకలసౌఖ్యంబులు సకలవైఖరులు
ప్రకటించి సకలభూభాగమంతయును
బలువిడి సకలభూపాలకుల్గొలువ 1970
నెలమి మహోన్నతి నేలుచు నుండె
-ఈమహాచరితంబు హితసంభ్రమముల
వేమరు చదివిన వినిన వ్రాసినను
ప్రేమ లిఖించిన పృథ్వీతలమున
నామహామహులకు నాయురారోగ్య 1975
బహుపుత్త్రపౌత్త్రసౌభాగ్యసంపదలు

మహనీయభూషణాంబరవస్తుతతులు
కరితురంగాందోళికానికాయములు
కరిరాజవరదుండు కరుణతో నొసఁగు.
అని జనమేజయక్ష్మానాథమణికి
జనసుతుం డైన వైశంపాయనుండు
వినిపించె పాండవవిజయకావ్యంబు
తనరు వేడుకలవిస్తారంబుఁగాఁగ
నెన్నాళ్లు రవిచంద్రు లెన్నాళ్లు తార
లెన్నాళ్లు గగనోర్వు లెన్నాళ్లు జగము
లెన్నాళ్లు కులగిరు లెన్నాళ్లు జలధు
లెన్నాళ్లు వేదంబు లెన్నాళ్లు ధర్మ
మెన్నాళ్లు హరిచర్య లెసఁగుచునుండు
నన్నాళ్లు సకలరాజాస్థానములను
సకలవిద్వజ్జనసమ్మతం బగుచు
నకలంకలీలల నలరుచు నుండు
అని యిట్లు కురుకరూశాంగకాశ్మీర
[illegible]కీర్తిత సత్కీర్తివీర

రహాటకర్ణాటగౌళనేపాళ[1]
ధరణీశ వినుతప్రతాపుని పేర 1995
వహికెక్క నశ్వరేవంతుని పేర
మహనీయచిత్రహేమధ్వజు పేర
పరసారుణోజ్జ్వలచ్ఛత్రుని పేర[2]
గురుతర వెల్లుట్లగోత్రుని పేర
నరపతి దత్తనానారత్నభూష 2000
కరితురంగళతాంగఘనభాగ్యు పేర[3]
సింధురాజార్పితసింధురఛత్ర
సైంధవ బంధురస్యందను పేర
సౌరాష్ట్రనృపదత్త సలలితరత్న
హారుని పేర దీనావను పేర[4] 2005

---

1. కరహాటవరహాటగౌళనేపాళ (త)
2. a. పరసారుణోజ్జ్వలచంద్రుని పేర (త)
   b. పరసారుణోజ్జ్వలచల్వుని పేర (ట)
3. కరితురగళతాంగగణభాగ్యు పేర (త)
4. a. హారుని నవవేగినాయము పేర (ట)
   b. హారుని వరవేగివాయుని పేర (చ)

రణవీరఘుంటానిరాతంకమల్ల[1]
ప్రణుతసింహాతరాట పరభలభీమ
నిత్యాభిరామ నిర్నిద్రప్రతాప
సత్యహారిశ్చంద్ర సంగడిరక్ష
పాలకగాయగోవాళహంపీర[2] 2010
కేళా౧రాయ సత్కీర్తికలాప
చలమర్తి వరగండ జగనొబ్బగండ
కలితాదవనిదుర్గగర్వవిభాళ
హాత్తుమువ్వరగండ హర్యక్షశౌర్య
మత్తారి మదభంగ మదనావతార 2015
కనక వసంతాంక గగ్గోలురాయ[3]
ఘనతరప్రజ మెచ్చుగండాంకఘోర
బిరుదాంకుపేర గంభీరాబ్ధిపేర[4]

---

1. రణవీరఘుంటానిరాటంకమల్ల (త)
2. a. పాలక రాజగోపాల హంపీర (ట)
   b. పాయక గాయగోపాల హంపీర (త)
3. కనక వసంతాఖ్య గగ్గోలురాయ (త)
4. బిరుదాంకుపేర గంభీరునిపేర (త)